www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

16

ప్రకాశం

బుధవారం 16 ఆగస్టు, 2017



జాతీయ జెండాను ఆవిష్కరించి అభివాదం చేస్తున్న మంత్రి నారాయణ, కలెక్టర్, ఎస్పీ



అద్దంకిలో జాతీయ జెండాతో విద్యార్థుల భారీ ప్రదర్శన



స్వాతంత్ర్య సమరయోధులను సత్కరిస్తున్న మంత్రి నారాయణ



సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న విద్యార్థులు

ప్రగతి పథాన ప్రకాశిద్దాం

- స్వాతంత్ర్య వేడుకల్లో ఇన్‌చార్జి మంత్రి నారాయణ
- పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో జెండా ఆవిష్కరణ, గౌరవ వందనం స్వీకారం
- ప్రభుత్వ పథకాల లబ్ధిపై వివరణ
- రూ 128.85 కోట్ల యూనిట్ల పంపిణీ
- 387 మందికి ప్రశంసాపత్రాల అందజేత
- జిల్లా వ్యాప్తంగా ఘనంగా 71వ స్వాతంత్ర్య వేడుకలు

ఒంగోలు, ఆంధ్రజ్యోతి

వివిధ వర్గాల ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలతో జిల్లాను ప్రగతి పథాన నడిపించాలని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖల మంత్రి పి. నారాయణ పిలుపునిచ్చారు. భారత 71వ స్వాతంత్ర్య వేడుకలు మంగళవారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. ఆయా ప్రాంతాల్లో ప్రభుత్వ, ప్రభుత్వేతర, విద్యా, ఇతరత్రా సంస్థల ఆధ్వర్యంలో వేడుకలు జరగ్గా ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు, వివిధ వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అందులో భాగంగా స్థానిక పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో జిల్లా యంత్రాంగం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఇన్‌చార్జిమంత్రి పి. నారాయణ పాల్గొన్నారు. ఉదయం 9గంటలకు పరేడ్ గ్రౌండ్‌లో జాతీయ పతాకాన్ని ఎగుర వేసి పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం పోలీస్ కల్యాణ మండపంలో జరిగిన సభలో పాల్గొని స్వాతంత్ర్య దినోత్సవ సందేశాన్ని, జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. పరేడ్ గ్రౌండ్‌లోనే సభ నిర్వహణ ఇతర వేడుకలకు యంత్రాంగం భారీ ఏర్పాట్లు చేసింది. అయితే గత రాత్రి కురిసినభారీ వర్షంతో అక్కడ కార్యక్రమ నిర్వహణకు ఆటంకం ఏర్పడటంతో జెండా ఆవిష్కరణ; గౌరవ వందన స్వీకరణ అనంతరం కల్యాణ మండపంలో సభా

మిగతా 15వ పేజీలో...

నేతలే ఇసుకాసురులు


7 లో

పాలేరు అడ్డాగా ఇసుక అక్రమ వ్యాపారం

అధికార , ప్రతిపక్ష నేతల కుమ్మక్కు

యథేచ్ఛగా రవాణా

పాలేరు నది అడ్డాగా ఇసుక అక్రమ వ్యాపారం, రవాణా యథేచ్ఛగా సాగుతోంది. జరుగుమల్లి మండలంలోని అధికార, ప్రతిపక్ష నేతలు కుమ్మక్కై తవ్వకాలు చేస్తున్నారు. రోజూ వందలాది ట్రాక్టర్లతో ఇతర ప్రాంతాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు.





పీడీసీసీ కార్యాలయం (ఫైల్)

ఇప్పటికే రెండు జిల్లా స్థాయి సహకార సంస్థలు పీకల్లోతు నష్టాల్లో..

లాభాల్లో ఉన్న బ్యాంకుపై ఆర్‌సీఎస్ వేధింపు ధోరణి

సీఎంకు ఫిర్యాదు చేసిన బ్యాంకు చైర్మన్

రంగంలోకి ఇంటెలిజెన్స్

పీడీసీసీపై కక్షసాధింపు

ఒంగోలు విద్య : జిల్లా సహకార రంగంలో సంక్షోభ పరిస్థితులు నెలకొన్నాయి. ఇప్పటికే రెండు జిల్లా స్థాయి సహకార సంస్థలు పీకల్లోతు నష్టాల్లో కూరుకుపోయి విలవిల్లాడుతున్నాయి. ఈ తరుణంలో లాభాల్లో నడుస్తున్న పీడీసీసీ బ్యాంకుపై రాష్ట్ర సహకార సంఘాల కమిషనర్ (ఆర్‌సీఎస్) కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారన్న ఆరోపణలున్నాయి. రైతులకు అవసరమైన

మిగతా 15వ పేజీలో...



తిరుపతిలో త్రివర్ణ శోభ







స్వతంత్ర స్ఫూర్తితో మువ్వన్నెల పతాకం రెపరెపలాడింది. తిరుపతి వేదికగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన 71వ స్వాతంత్ర్య దిన వేడుకలు అంబరాన్నంటాయి. పోలీసు, ఎక్సైజ్, సైనిక్ స్కూలు, ఎన్‌సీసీ, స్కౌట్స్ అండ్ గైడ్స్, సాంఘిక సంక్షేమ పాఠశాల విద్యార్థులు, రెడ్‌క్రాస్, మాజీ సైనిక బృందాల కవాతుతో ఎస్వీ యూనివర్శిటీ స్టేడియం కొత్త శోభను సంతరించుకుంది. సంప్రదాయ నృత్యాలు, వాహన విన్యాసాలు ప్రేక్షకులను అలరించాయి.



గ్రానైట్ క్వారీలలో భద్రత డొల్ల

● కనీస భద్రతా చర్యలు, నిబంధనలు పాటించరు ● నెలవారీ మామూళ్ళతో మైనింగ్ ● పోలీస్ అధికారుల మొక్కుబడి తనిఖీలు
● గాలిలో కలుస్తున్న కార్మికుల ప్రాణాలు ● భద్రతావారోత్సవాలలోనూ మొక్కుబడి కార్యక్రమాలు ● ప్రమాదాలు జరిగినప్పుడే హడావుడి

అద్దంకి: గ్రానైట్ క్వారీలలో భద్రత డొల్లతనమే అని తేటతెల్లం అవుతుంది. కనీస జాగ్రత్తలు కూడా లేకపోవటంతో తరచూ ప్రమాదాలు జరుగుతునే ఉన్నాయి. కార్మికుడు మృతి చెందితే మా త్రమే విషయం బయటకు పొక్కుతుంది. చిన్నపాటి ప్రమాదాల గురించి అసలు బయట ప్రపంచానికి తెలియనివ్వరు. తరచూ తనిఖీలు చేయాల్సిన మైనింగ్ అధికారులు నెలవారీ మాముళ్ల కు అలవాటు పడి మొక్కుబడిగా మా త్రమే తనిఖీ చేస్తుంటారు. క్వారీలలో లోపాలను అధికారులు ప్రత్యక్షంగా చూసినా కనీస హెచ్చరికలు కూడా చేయకపోవడంతో క్వారీల నిర్వాహకులు ఇష్టారాజ్యమయ్యింది. భద్రతా వారోత్సవాలు జరిగే సమయంలో కూడా మైనింగ్ అధికారులు ప్రత్యేకంగా చేపడుతున్న చర్యలు శూన్యమనే చెప్పవచ్చు. ప్రకాశం జిల్లాలో బల్లికురవ, సంతమాగులూరు, చీమకుర్తి మండలాల్లో పెద్ద ఎత్తున క్వారీలు ఉన్నాయి. క్వారీలలో పనిచేసే కార్మికులు ఇతర రాష్ట్రాలకు చెందిన వారు కావడంతో ప్రశ్నించే పరిస్థితి కూడా ఉండటం లేదు. బల్లికురవ, సంతమాగులూరు మండలంలోని గురిజేపల్లి ప్రాంతాల్లో 40 వరకు గ్రానైట్ క్వారీలు ఉండగా సుమారు 5 వేల మంది కార్మికులు పనిచేస్తున్నారు. క్వారీలలో కార్మికులకు ప్రమాదాలు జరగకుండా క్వారీ చుట్టూ బౌండ్రి ఏర్పాటు, ప్రతి కార్మికుడికి హెల్మెట్, బూట్లు, మాస్కులు, గ్లౌసులు క్వారీల నిర్వాహకులు అందజేయాల్సి ఉంది. రాత్రి సమయంలో క్వారియింగ్ చేసే పని అయితే పూర్తి స్థాయిలో విద్యుత్ వెళుతురు ఉండే విధంగా అవసరమైన చర్యలు చేపట్టాలి. క్వారీలలో కార్మికులు పనిచేసేటప్పుడు క్షేత్రస్థాయిలో ఫస్ట్‌క్లాస్, సెకండ్ క్లాస్ మేనేజర్లు,


క్వారీలలో ప్రమాదపుటంచున పనిచేస్తున్న కార్మికులు


గురిజేపల్లిలో ఆపరేటర్ మృతికి కారణమైన క్రేన్

మేట్‌లు పర్యవేక్షణ ఉండాలి. క్వారీల్లో పనిచేసే ప్రతి కార్మికుడు శిక్షణ పొంది ఉండాలి. అ యితే ప్రస్తుతం క్వారీల్లో జరుగుతున్న పనులను పరిశీలిస్తే కనీస రక్షణ చర్యలు ఉండవు. కనీసం హెల్మెట్ కూడా ధరించకుండానే కార్మికులు పనులు చేస్తుంటారు. శిక్షణ పొందిన కార్మికులు అతి తక్కువ మంది మా త్రమే ఉంటారు. క్వారీ పైన డంపింగ్ ఉండకూడదన్న నిబంధన ఉన్నప్పటికి వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ పోస్తున్నారు. బల్లికురవ సమీపంలోని ఓ క్వారీలో జూన్ నెలలో ప్రమాదం జరిగి మేనేజర్ ఫలని శ్రీనివాస్‌తో పాటు మరో కార్మికుడు, 10 సంవత్సరాల బాలుడు కూడా మృతి చెందారు. ఇక సంతమాగులూరు మండలం గురిజేపల్లి వద్ద ఓ క్వారీలో 6 నెలల క్రితం ఓ రాజస్థాన రాష్ట్రానికి చెందిన కార్మికుడు మృతి చెందగా ఆ విషయం కనీసం బయటకు కూడా పొక్కకుండానే సెటిల్‌మెంట్ జరిగింది. ఇక సోమవారం గురిజేపల్లి వద్ద ఓ క్వారీలో క్రేన్ ఆపరేటర్ ఏసుబాబు అక్కడి కక్కడే మృతి చెందాడు. క్వారీలలో ప్రమాదాలు జరగడం నిత్య కృత్యమయ్యింది.

నెలవారీ మాముళ్లతో సరి

గ్రానైట్ క్వారీలు మైనింగ్, పోలీసు అధికారులకు కల్పవృక్షాలుగా మారాయి. నెలవారీ మాముళ్లు అందుతుండటంతో అధికారులు అటు వైపు కన్నెత్తి చూసేందుకు కూడా ఇష్టపడటం లేదు. మైనింగ్ అధికారులకు ఒక్కో క్వారీ నుండి నెలకు సరాసరిన రూ.30 వేల వరకు ముట్టు చెబుతున్నట్లు తెలుస్తుంది. ఇక పోలీసు అధికారులకు కింది స్థాయి నుండి పైస్థాయి వరకు రెండు మండలాల నుండి 5 నుండి 6 లక్షల వరకు ముడుతున్నట్లు తెలుస్తుంది. ఇక రవాణా శాఖ అధికారులకు కూడా టిప్పర్ల నిర్వాహకుల నుండి నెలవారీ మాముళ్లు ముడుతున్నట్లు సమాచారం. ఇలా నెలనెలా లక్షల మాముళ్లు అధికారులకు చేరుతుండటంతో గ్రానైట్ క్వారీలలో భద్రత గురించి పట్టించుకోవడం లేదన్న విమర్శలున్నాయి. గ్రానైట్ క్వారీల వద్ద ప్రమాదాల నివారణపై కూడా మైనింగ్, పోలీసు శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.


నిందితులను పట్టుకున్న ఎక్సైజ్ పోలీసులు

19.2 కిలోల గంజాయి పట్టివేత - నిందితుల అరెస్టు

దర్శి : దర్శి పట్టణ సమీపంలోని సాగర్ కాలువ వద్ద గంజాయి రవాణా చేస్తున్న ఇరువురి నిందితులను ఎక్సైజ్ పోలీసులు మంగళవారం పట్టుకున్నారు. దర్శి ఎక్సైజ్‌సీఐ ఆర్. విజయభాస్కరరావు కథనం ప్రకారం దర్శి పంచాయతీలోని శివరాజ్‌నగర్‌కు చెందిన తమ్మిశెట్టి ఏడుకొండలు, కొత్తరెడ్డిపాలెంకు చెందిన బి. ప్రతాప్‌రెడ్డిలు 2 ద్విచక్ర వాహనాలపై సాగర్ కాలువ కట్టమీదగా పొదిలి వైపు గంజాయితీసుకు వెళ్తున్నారని సమాచారం అందడంతో సిబ్బందితో దాడి చేసి నిందితులను పట్టుకున్నారు. వారి వద్ద ఉన్న 19.2 కిలోల గంజాయి, 2 మోటారు సైకిళ్ళు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ నిందితులు విశాఖపట్నం సమీపంలోని తాడేరు మండలం మద్దిగిరి గ్రామం నుంచి గంజాయి తెచ్చి పొదిలిలోని కొంతమంది వ్యక్తులకు విక్రయిస్తున్నట్లు ఎక్సైజ్ సీఐ విజయభాస్కరరావు వివరించారు. మద్దిగిరిలో గంజాయి కేజీ రూ.2వేలకు కొనుగోలు చేసి ఇక్కడ రూ.4వేలకు విక్రయిస్తున్నట్లు నిందితులు తెలిపినట్లు పేర్కొన్నారు. గంజాయి వ్యాపారం ఎంతకాలం నుంచి కొనసాగుతుందన్న విషయం, ఏఏ ప్రాంతాలకు సరఫరా చేస్తున్నారన్న విషయం విచారణలో తేలుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్‌ఐ పద్మజ, అంజయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఆలయ పూజారి మృతి

బల్లికురవ: మోటారు బైకు అదుపు తప్పడంతో కొండాయపాలెంకు చెందిన ఆలయ పూజారి స్వర్ణ హనుమంతరావు(54) సోమవారం అర్ధ రాత్రి మృతి చెందాడు. చెన్నుపల్లి శివాలయంలో పూజలు అయినా తదుపరి స్వ గ్రామానికి వెళుతుండగా మార్గమధ్యంలో మోటారు సైకిలు అదుపు తప్పడంతో క్రింద పడిపోయి అక్కడికక్కడే పూజారి హనుమంతరావు మృతి చెందాడు. మృతుడు కుమారులు లక్ష్మీదీపక్ ఫిర్యాదు మేరకు స్టేషన్ హౌస్ ఆఫీసర్ పివి సుబ్బారావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మద్యం విక్రయిస్తున్న వ్యక్తి అరెస్టు

కంభం : స్వాతంత్ర్య దినోత్సవం రోజు కంభం పట్టణం కందులాపురం సెంటర్‌లో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసి అతని వద్ద ఉన్న 105 మద్యం బాటిళ్ళను స్వాధీనం చేసుకున్నట్లు కంభం ఎక్సైజ్ సిఐ మెహామియా మంగళవారం విలేకరులకు తెలిపారు. కందులాపురంకు చెందిన కె.మాణిక్యాలరావు అనే వ్యక్తి కందులాపురం సెంటర్‌లో మద్యం విక్రయిస్తున్నట్లు సమాచారం అందుకుని గాలించగా మద్యం బాటిళ్ళతోసహా దొరికినట్లు తెలిపారు. మాణిక్యాలరావుపై కేసు నమోదు చేసి కోర్టుకు హాజరుపరుస్తున్నట్లు సిఐ తెలిపారు. ఈదాడిలో పాల్గొన్న ఎస్‌ఐ శ్రీనగేష్, సిబ్బందిని సిఐ అభినందించారు.

హత్య కేసులో భర్త, అత్తమామల అరెస్టు


అరెస్టు అయిన భర్త, అత్తమామలు

కంభం : భార్యను మానసికంగా వేధించడంతోపాటు ఈనెల 10వ తేదీ అతి కిరాతకంగా భార్యను గొడ్డలితో నరికి చంపిన కేసులో నూనె రమేష్, అతని తల్లిదండ్రులైన లక్ష్మయ్య, తిరుపతమ్మలను అరెస్టు చేశారు. మార్కాపురం సీఐ శ్రీనివాసరావు మంగళవారం సాయంత్రం వివరాలను వెల్లడించారు. పదేళ్లక్రితం గిద్దలూరుకు చెందిన వరలక్ష్మికి, కంభంకు చెందిన నూనె రమేష్‌కు వివాహమైంది. ఒక ఏడాది కాపురం సజావుగా సాగినా ఆ తరువాత తల్లిదండ్రులు లక్ష్మయ్య, తిరుపతమ్మల ప్రోద్భలంతో భార్యను తరచూ మానసికంగా వేధించేవాడు. మంగళవారం నిందితులు ముగ్గురు బేస్తవారపేట మండలం చింతలపాలెం పెట్రోల్‌బంకు వద్ద ఉండగా అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. సీఐ వెంట ఎస్‌ఐ రామానాయక్ తదితరులు పాల్గొన్నారు.

భర్త ఉన్మాద చేష్టలకు భార్య బలి

ఒంగోలు క్రైం : భర్త ఉన్మాద చాష్టలకు భార్య బలైంది. ఈ సంఘటన ఒంగోలు మండలం కరవదిలో సోమవారం జరగగా మంగళవారం వెలుగులోకి వచ్చింది. ఒంగోలు మారుతీ నగర్‌కు చెందిన వల్లెపు దుర్గను కరవదికి చెందిన న్యాయవాది యర్రమాల చక్రదర్ తొమ్మిది నెలల క్రితం వివాహం చేసుకున్నాడు. అప్పటి నుంచి దుర్గ తల్లిదండ్రుల పట్ల చక్రధర్ హేయభావంతో ఉండేవాడు. అమెను పట్టింటికివెళ్ళనీయకుండా వారితో కనీసం ఫోన్‌కూడా మాట్లాడనీయకుండా మానసిక క్షోభకు గురిచేశాడు. చక్రధర్ బయటకు వెళ్ళేటప్పుడు దుర్గను ఇంట్లో ఉంచి తలుపులు వేసి వెళ్ళేవాడు. సోమవారం ఉదయం భార్యభర్తల మధ్య చిన్న వివాదం చోటు చేసుకుంది. మధ్యాహ్నం చక్రదర్ వచ్చేసరికి ప్యానుకు ఉరివేసుకొని వేలాడుతుందని కిందకు దించి తన బంధువులకు సమాచారం ఇచ్చారు. దుర్గ తల్లిదండ్రులకు సోమవారం రాత్రి పొద్దుపోయిన తరువాత విషయం తెలిపారు. సంఘటనా స్థలంలో దొరికిన సూసైడ్ నోట్‌ను పరిశీలిస్తున్నామని మహిళా పోలీస్‌స్టేషన్ డీఎస్పీ లక్ష్మీనారాయణ తెలిపారు. ఒంగోలు మండల తహసీల్దార్ కె.వి.ఎస్ శశికుమార్ పంచనామా నిర్వహించారు. భర్తే హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరించేందుకు యత్నిస్తున్నాడనే అనుమానాలను బంధువులు వ్యక్తం చేస్తున్నారు.

కందుకూరులో రూ.80వేల అపహరణ

కందుకూరు : పట్టణంలోని 19వ వార్డు పరిధిలోని రాధాకృష్ణ ట్రేడర్స్‌లో దొంగతనం జరిగింది. యజమాని అజాగ్రత్తగా షట్టరు వేసి తాళం వేయకుండా బయటకు వెళ్లి తిరిగొచ్చే లోపు క్యాష్ కౌంటరులో ఉన్న 80వేల రూపాయలను దుండగులు అపహరించుకుపోయారు. షాపు యజమాని షాపు షట్టరు కిందకు దించి భార్యతో కలిసి గుడికి వెళ్లి తిరిగొ చ్చేలోపు సోమవారం రాత్రి ఈ దొంగతనం జరిగింది. బాధితుని ఫిర్యాదు మేరకు మంగళవారం ఉదయం దుకాణంలో పరిశీలించిన రూరల్ ఎస్‌ఐ ప్రభాకర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. క్యాష్ కౌంటర్‌లో ఉన్న రూ. 500, రూ. 2వేల నోట్లు మాత్రమే 80వేలు తీసుకెళ్లిన దొంగలు పది వేలకు పైనే వంద, ఇతర చిన్న నోట్లు ఉండగా వాటి జోలికి వెళ్లకపోవటాన్ని బట్టి బాగా తెలిసిన వారే ఈ దొంగతనానికి పాల్పడి ఉంటారని భావిస్తున్నారు.

భర్తపై భార్య దాడి

చీరాలటౌన్ : కాపురానికి రమ్మని వేధిస్తున్న భర్తపై భార్య దాడికి దిగిన సంఘటన సోమవారం రాత్రి చీరాల బస్టాండ్‌లో చోటుచేసుకుంది. చీరాల అవుట్‌పోస్ట్ పోలీసులకు బాధితుడు తెలిపిన వివరాల మేరకు చీరాల ప్రసాద్‌నగర్‌కు చెందిన దినేష్ ఐదుసంవత్సరాల క్రితం కారంచేడు మండలం కుంకలమర్రుకు చెందిన దీనమ్మను ప్రేమించి వివాహం చేసుకున్నాడు. సంవత్సరకాలంగా వీరిద్దరూ మనస్పర్థల కారణంగా వేరుగా జీవిస్తున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం రాత్రి భార్య దీనమ్మ చీరాల బస్టాండ్‌లో కనబడింది. దీంతో మనస్పర్ధలు మర్చిపోయి తిరిగి కాపురానికి దినేష్ రమ్మన్నాడు. తాను రానని ఖరాఖండిగా చెప్పిన భార్యతో వాగ్వాదానికి దిగాడు. దీంతో ఆమె ఆగ్రహంతో దినేష్‌పై దాడికి దిగింది. ఈమెతో పాటు కుంకలమర్రు ఆర్టీసీ బస్సు డ్రయివర్, మరికొందరు తనను కాళ్ళు చేతులతో దాడి చేసి గాయపరిచినట్లు బాధితుడు అవుట్‌పోస్ట్ పోలీసులకు ఫిర్యాదు చేయగా వారు నమోదు చేసుకున్నారు.

అధికంగా మద్యం సేవించి మృతి

గిద్దలూరు : కొమరోలు మండలం నల్లగుంట్ల గ్రామానికి చెందిన కుందూరు శిఖామణి (45) అనే వాయిద్య కళాకారుడు అధికంగా మద్యం సేవించి మృతిచెందిన ఘటన గిద్దలూరు పట్టణంలోని నరవ రోడ్డులో జరిగింది. సోమవారం అర్ధరాత్రి అధికంగా మద్యం సేవించి మత్తులో రోడ్డు పక్కన మద్యం షాపు సమీపంలో పడిపోయాడు. గొంతు ఆరిపోవడంతో నిద్రలోనే మృతిచెందాడు. మంగళవారం ఉదయం అటుగా వెలుతున్న వారు గుర్తించి పోలీసులకు సమాచారం అందించగా వారు కుటుంబీకులకు సమాచారం అందించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

వైభవంగా కల్యాణ మహోత్సవం

గిద్దలూరు : కృష్ణాష్టమి ముగింపు వేడుకల్లో భాగంగా పట్టణంలోని శ్రీవేణుగోపాలస్వామి దేవస్థానంలో మంగళవారం ప్రత్యేక పూజలతోపాటు శ్రీణుగోపాలస్వామి, రుక్మిణిదేవి, సత్యావతి దేవీల కల్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. మధ్యాహ్నం భక్తులకు అన్నదాన నిర్వహించారు. సాయంత్రం ఉట్టికొట్టే కార్యక్రమం ఉత్సాహంగా జరిగింది. అనంతరం దేవతామూర్తులకు నగరోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో దేవస్థాన కమిటీ అధ్యక్షుడు కె.అరుణ్‌కుమార్, కమిటీ ప్రతినిధులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

రెపరెపలాడిన జాతీయ పతాకం

- ఘనంగా స్వాతంత్య్ర దినోత్సవం
- ప్రభుత్వ కార్యాయాలు, పాఠశాలల్లో వేడుకలు
- పాల్గొన్న ప్రజాప్రతినిధులు, ప్రముఖులు
- ప్రదర్శనలతో అలరించిన విద్యార్థులు



జెండా వందనం చేస్తున్న ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి తదితరులు

గిద్దలూరు : జాతీయ పతాకం రెపరెపలాడింది. నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో స్వాతంత్ర్య దినోత్సవం మంగళవారం ఘనంగా జరిగింది. స్థానిక మండల పరిషత్, మున్సిపల్ కార్యాలయాల్లో ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. సమాజంలో ఉన్న అట్టడుగు వర్గాలను అభివృద్ధి చేసేందుకు సీఎం చంద్రబాబు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఆయా కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్ బండారు వెంకటసుబ్బమ్మ, వైస్ చైర్మన్ పాలుగుళ్ళ శ్రీదేవి, కమిషనర్ పి.కృష్ణమూర్తి, ఎంపీడీవో జె.రాజశేఖర్‌రావు, ఎంపీపీ కడప వంశీధర్‌రెడ్డి, తహసీల్దార్ జి.విజయలక్ష్మి, ఈవోఆర్డీవో ఎస్.సుగుణశ్రీ, ఎంఈవో జింకా వెంకటేశ్వర్లు, టీడీపీ పట్టణ అధ్యక్షుడు షేక్ మస్తాన్‌వలి పాల్గొన్నారు. జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో మున్సిపల్ చైర్మన్ బండారు వెంకటసుబ్బమ్మ, రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ జి.విజయలక్ష్మి, ఆర్టీసి బస్టాండ్‌లో డిపో మేనేజర్ విజయ్‌కుమార్, కోర్టు ఆవరణలో జడ్జిలు వెంకటేశ్వర నాయక్, శంకర్‌రావు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. బీజేపీ కార్యాలయంలో పట్టణశాఖ అధ్యక్షుడు చంద్రమోహన్ ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. మాజీ సైనికుల కాలనీలో కెప్టెన్ మౌళాలి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఉయ్యాలవాడలో మండల పరిషత్ స్కూలులో సర్పంచ్ గోపాలకృష్ణ ఎంపీటీసీ సభ్యుడు ముస్తాఫా, హెచ్‌ఎం రత్నమయ్యలు పాల్గొనగా, దాతలు బీరువా, రెండు ఫ్యాన్లు, మైక్‌సెట్, కరెంటు వైరింగ్ అందజేశారు. పట్టణంలోని శ్రీవివేకానంద డిగ్రీ కళాశాలలో మాజీ ఎమ్మెల్యే పిడతల సాయికల్పన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ముండ్లపాడు హైస్కూలులో హెచ్‌ఎం వి.గిరిధరశర్మ ఆధ్వర్యం లో వేడుకలు నిర్వహించారు. స్ఫూర్తి వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో నడుస్తున్న మానసిక, శారీరక దివ్యాంగ పాఠశాలలో పాతాళ నాగేశ్వరస్వామి దేవస్థాన అధ్యక్షుడు శివపురం ఆంజనేయులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరిచారు.

అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభు త్వ, ప్రైవేటు పాఠశాలల్లో వేడుకలు ఉత్సాహంగా జరిగాయి. పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు.

కంభంలో..

కంభం : పట్టణంలోని విజేత హాస్పిటల్ ఆవరణలో జరిగిన వేడుకల్లో జడ్పీటీసీ సభ్యుడు సయ్యద్ జాకీర్, లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్, అధ్యక్షుడు డాక్టర్ షేక్. మహబూబ్‌బాష, కటికెల భాస్కర్ పాల్గొన్నారు. ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో రిక్షా, ముఠా కార్మికుల సమక్షంలో కంభం సర్పంచ్ స్టార్‌బాష జెండాను ఆవిష్కరించారు. యూనియన్ నాయకుడు ఎస్‌ఎండీ ఇబ్రహీం పాల్టొన్నారు. తహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ జితేంద్ర, పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్సై అహరోన్ జెండాలను ఎగరువేశారు.

కంభం పబ్లిక్ స్కూల్ విద్యార్థులు ఇండియా చిత్రపటం ఆకారంలో మువ్వన్నెల రంగులను తలపింపచేస్తూ కూర్చున్న దృశ్యం ఆకర్షించింది. వాసవీ విద్యాసంస్థలు, ఆల్ఫా పాఠశాల, సీఎల్ఆర్, కంభం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.



కంభంలో జెండాను ఆవిష్కరిస్తున్న సర్పంచ్ స్టార్ బాష

కొమరోలులో

కొమరోలు : ఎంపీడీవో కార్యాలయం, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎంపీపీ కామూరి అమూల్య త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో నరేష్‌రెడ్డి, ఇంగ్లీషు మీడియం పాఠశాలలో ఎస్సై ప్రభాకర్‌రెడ్డి జెండా వందనం చేశారు.. ఎస్‌బీఎస్‌ఆర్‌ఎం ఎయిడెడ్ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం బి.సుబ్బారెడ్డి జెండాను ఆవిష్కరించారు. భారతదేశం మ్యాప్ ఆకారంలో చిన్నారులు నిలబడి ప్రదర్శన చేశారు. కొమరోలు పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ షేక్ అబ్దుల్‌ఖాదర్, ఎమ్మార్సీ భవనంలో ఎంఈవో వెంకటేశ్వర్లు జెండాలను ఆవిష్కరించారు.

అర్ధవీడులో..

అర్ధవీడు (బేస్తవారపే) : అర్ధవీడు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ నన్నెబోయిన రవికుమార్ యాదవ్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ప్రసాద్, పోలీస్‌స్టేషన్‌లో ఏస్సై కోటయ్య జాతీయ జెండాలను ఆవిష్కరించారు

బేస్తవారపేటలో..

బేస్తవారపేట : బేస్తవారపేట గాంధీ బజార్‌లో గాంధీ విగ్రమానికి సర్పంచ్ డి.రసూల్‌బీ, ఎంపీటీసీ సభ్యురాలు అనుముల విజయలక్ష్మి పూలదండ వేసి నివాళులు అర్పించారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ రసూల్‌బీ, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ఓసూరారెడ్డి, మాజీ సైనికుల కార్యాలయంలో అధ్యక్షుడు బొల్లా బాలిరెడ్డి, తహసీల్దార్ కార్యాలయంలో ఎం.రాజ్ కుమార్, చెట్టిచెర్ల గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ తిగిరెడ్డి భూపాల్‌రెడ్డి జెండాలను ఎగురువేశారు.

రాచర్లల్లో

రాచర్ల : ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ రెడ్డి లక్ష్మీదేవి, మండల జన్మభూమి కమిటీ సభ్యుడు సూరా పాండురంగారెడ్డి, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కె.ఎలిజబెత్‌రాణి, వ్యవసాయాధికారి కార్యాలయంలో ఏవో షేక్ మహబూబ్ బాషా, హౌసింగ్ కార్యాలయంలో ఏఈ ఖదీర్‌బాషా, ఆకవీడు జిల్లా పరిషత్, ఆరవీటికోట ప్రాథమిక పాఠశాలల్లో ఎంపీటీసీ సభ్యుడు నాయబ్‌రసూల్, మాజీ సైనికుల కార్యాలయంలో కెప్టెన్ అంకన్న, ఆకవీడు, అనుమలవీడు ప్రభుత్వ వైద్యశాలలో వైద్యాధికారులు రమణారెడ్డి, రవీంద్రకుమార్ జెండాలను ఆవిష్కరించారు.



కొమరోలులో విద్యార్థుల విన్యాసాలు

నోట్ పుస్తకాల పంపిణీ

బేస్తవారపేట : మండలంలోని వంగపాడు గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు 50 మందికి అదే గ్రామానికి చెందిన బిజ్జం కాశీరవీంద్రారెడ్డి మంగళవారం నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న పిటికాయగుళ్ళ సర్పంచ్ నర్రా సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ పూర్వ విద్యార్థి అయిన కాశీ రవీంద్రారెడ్డి ప్రతి ఏటా విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేయడం అభినందనీయమని కొనియాడారు. కార్యాక్రమంలో రిటైర్డ్ సీఐ టి.తిరుపతిరెడ్డి, ఉపాధ్యాయుడు రాజశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

అన్నాకు మద్దతుగా రాజీనామాలు

అర్ధవీడు (బేస్తవారపేట) : అర్ధవీడు మండలంలోని పలు గ్రామ పంచాయతీలకు చెందిన టీడీపీ కార్యాకర్తలు తమ సభ్వత్వాలకు రాజీనామాలు చేశారు. గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు వెన్నంటి ఉంటామని తెలిపారు. అర్ధవీడులో మంగళవారం ర్యాలీ నిర్వహించి సూమారు 300 మంది కార్యకర్తలు, నాయకులు తమ సభ్వత్వాలకు రాజీనామాలు చేసినట్లు ప్రకటించారు. కార్యక్రమంలో డాక్టర్ షేక్ మౌలాలి, మాజీ సర్పంచ్ టి.సుబ్బరాయుడు, పట్టణ మాజీ అధ్యక్షుడు డి.మౌలాలి, చిమలేటిపల్లె వెంకటేశ్వర్లు, షేక్.జిలానీ, ఎం.అంకయ్య, రామస్వామి, డి.రఘునాథ్, కాకర్ల బి.శ్రీనివాసులు, గాలి కోటయ్య, ఎం.రామకృష్ణ, చెన్నయ్య, రంగాపురం జి.కాశిరెడ్డి, మాదాసు చిన్న శేషయ్య, శ్రీపతి మల్లిఖార్జున, డి.సిద్ధయ్య, షేక్.పెద్ద బాషా, సిరివేళ్ళ రమణారెడ్డి, ఫి.ఖాశింఖాన్, వలి, జిలానీ మాజీ సర్పంచ్‌లు పాల్గొన్నారు.

అధికారులకు ప్రశంసా పత్రాలు

కొమరోలు : మండలంలోని పలువురు అధికారులు ఉత్తమ సేవలు కనపరచడంతో జిల్లా ఉత్తమ అధికారులుగా ఎంపియ్యారు. వీరికి జిల్లా ఇన్‌చార్జి, మున్సిపల్ మంత్రి నారాయణ, కలెక్టర్ వినయ్‌చంద్, ఎస్పీ ఏసుబాబు చేతుల మీదుగా మంగళవారం ఒంగోలులో అవార్డులను ప్రదానం చేశారు. ఎంపీడీవో డి.నరసయ్య, మండల సర్వేయర్ ఆంజనేయులు, ఎన్‌ఆర్‌ఈజీఎస్ కంప్యూటర్ ఆపరేటర్ మురళి అవార్డులు అందుకున్నారు.

రాచర్ల : రాచర్లలోని ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్ మేనేజర్ విజయనరసింహశర్మ ప్రశంశాపత్రాన్ని అందుకున్నారు. మండలంలో అనేక మందికి ఉపాధి కోసం రుణాలు మంజూరు చేయడం, రైతులతో సమావేశాలు నిర్వహించి వారి ఆర్థికికాభివద్ధికి సహకరించనందుకు అవార్డు లభించింది.

డిజిటల్ తరగతులను వినియోగించుకోవాలి

- ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి

రాచర్ల : ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న డిజటల్ తరగతులను సద్వినియోగం చేసుకుంటే రాబోయే రోజుల్లో టెక్నాలజీ పరంగా అభివృద్ధి చెందవచ్చని ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి విద్యార్థులకు సూచించారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి, ఎన్‌ఆర్‌ఐ రామాంజనేయులు డిజిటల్ క్లాసులకు అవసరమైన కంప్యూటర్లను, వాటికి సంబంధించిన సామాగ్రిని ఉచితంగా అందచేయగా మంగళవారం ఎమ్మెల్యే వాటిని ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రా మానికి చెందిన పలువురు దాతలు నిధులు సమకూర్చగా వాటిని అశోక్‌రెడ్డి ప్రధానోపాధ్యాయుడు బీవీ రమణారెడ్డికి అందజేశారు. అశోక్‌రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని పాఠశాలల అభివృద్ధికి ఎన్‌ఆర్‌ఐలు, పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామస్థులు సహకరించడం హ ర్షించదగ్గ విషయమన్నారు. ఉపాధ్యాయిని స్వర్ణలత 250 మంది విద్యార్థులకు ప్లేట్లు సమకూర్చగా వాటిని అశోక్‌రెడ్డి పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ రెడ్డి లక్ష్మీదేవి, తహసీల్దార్ కె.ఎలిజబెత్‌రాణి, డిప్యూటీ డీఈవో కాశీశ్వరరావు, స్పందన ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ పరమేశ్వర్‌రెడ్డి, యూటీఎఫ్ జిల్లా నాయకులు రమణారెడ్డి పాల్గొన్నారు.

మాంసం షాపుల మూసివేత

గిద్దలూరు : స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంగళవారం చికెన్, మటన్ షాపులు మూసివేయాల్సి ఉండగా మున్సిపల్ కార్యాలయం సమీపంలో కొన్ని దుకాణాలు తెరచి ఉంచారు. విషయాన్ని విలేఖరులు కమిషనర్ కృష్ణమూర్తి దృష్టికి తీసుకెళ్లగా ఆయన ఆదేశాల మేరకు శానిటరీ ఇన్స్‌పెక్టర్ సీహెచ్ వీరబ్రహ్మం షాపులు మూయించారు. తెరిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

రక్తదానం

గిద్దలూరు : రక్తహీనతతో బాధపడుతున్న ఇరువురికి దాతల సహాయంతో రక్తదానం చేయించి ఆదుకున్నట్లు యువాకేర్ సేవా సంస్థ అధ్యక్షుడు షేక్ ఆరిఫ్‌వుద్దీన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాజుపాలెంకు చెందిన పి.ఖాశింపీరాకు గిద్దలూరుకు చెందిన పి.రవికుమార్ అనే దాత ద్వారా, లక్ష్మీదేవి అనే గర్భిణికి జాఫర్ అనే దాత ద్వారా రక్తదానం చేయించనట్టు చెప్పారు.

ప్రోత్సాహక బహుమతుల అందజేత



ప్రశంశా పత్రాలు అందచేస్తున్న ఎస్‌టీఐ కామేశ్వరి

గిద్దలూరు : ఉత్తమ సే వలు అందించిన ఆర్టీసీ కండక్టర్లు, డ్రైవర్లకు సీనియర్ ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ కామేశ్వరి ప్రోత్సాహక బహుమతులను, ప్రశంశా పత్రాలను అందజేశారు. బ స్టాండ్ ఆవరణలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో వా రిని అభినందించారు. కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

నిలిచిన నగదు లావాదేవీలు

కొమరోలు : బ్యాంక్‌లకు వరుసగా నాలుగు రోజులు సెలవు రావడంతో ఖాతాదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నాలుగు రోజులుగా బ్యాంక్‌లు పనిచేయకపోవడం, ఏటీఎం కేంద్రాలు తెరువకపోవడంతో నగదు లావాదేవీలు స్తంభించాయి. ఆగస్టు 12 నుంచి రెండవ శనివారం, ఆదివారం, కృష్ణాష్టమి, స్వాతంత్ర్య దినోత్సవం వరుసగా నాలుగు సెలువులు రావడంతో పాటు ముందుగానే బ్యాంక్‌ల్లో నగదు కష్టాలు ఏర్పడటంతో ప్రస్తుతం అవి తీవ్రమయ్యాయి. బ్యాంక్ అధికారులు ముందు చూపుతో ఏడీఎంల లో నగదును ఉంచకపోవడంతో ఖాతాదారులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. కొమరోలు పట్టణంలో 3 ఏటీఎం కేంద్రాలు ఉండగా ఒక్క దాంట్లో కూడా నగదు లభించడం లేదు. ప్రతిరోజు రూ. 20 లక్షల నుంచి రూ. 27 లక్షల వరకు ప్రతి ఏటీఎం కేంద్రంలో నగదును అందుబాటులో ఉంచాలి. బుధవారం బ్యాంక్‌లను తెరిచినా ఖాతాదారులు కిక్కిరిసిపోతారు. అదనంగా కౌంటర్లను ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.



మూతపడిన ఏటీఎం

సినిమాలు

గిద్దలూరు

కృష్ణ	- నేనే రాజు నేనే మంత్రి
శ్రీనివాస	- ఫిదా
వెంకటేశ్వర	- లై
నటరాజ్	- జయ జానకి నాయక

వారి త్యాగాలతోనే స్వాతంత్ర్య ఫలాలు

- జాయింట్ కలెక్టర్ నాగలక్ష్మి

ఒంగోలు కలెక్టరేట్ : ఎందరో మహాను భావులు, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగ ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని జాయింట్ కలెక్టర్ నాగలక్ష్మి చెప్పారు. స్థానిక కలెక్టరేట్‌లో మంగళవారం జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వాతంత్ర్య వచ్చి ఏడు దశాబ్దాలు గడిచినా దేశంలో, రాష్ట్రంలో పలు రంగాల్లో లక్ష్యాలను సాధించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలకు ప్రభుత్వ పథకాలను చేర్చి వారిని బలోపేతులు చేసే విధంగా పాటుపడాలని పిలుపునిచ్చారు. అంతకు ముందు ప్రకాశం పంతులు కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో డాక్టర్ ఎన్. ప్రభాకర్‌రెడ్డి, ఏవో రాజ్యలక్ష్మి, డీఎస్‌వో వెంకటేశ్వర్లు, ఒంగోలు ఎక్సైజ్ సూపరింటెండెంట్ టి. శ్రీనివాసరావు, డీటీవో లక్ష్మీకుమారి, డీఈవో విజయభాస్కర్ పాల్గొన్నారు.

వైసీపీ ఆధ్వర్యంలో..

వైసీపీ స్థానిక కార్యాలయంలో జాతీయ జెండాను ఆ పార్టీ నగర కమిటీ అధ్యక్షుడు సింగరాజు వెంకట్రావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఓబుల్‌రెడ్డి, గంటా రామానాయుడు, షేక్ చాంద్‌బాషా, షేక్ జలీల్, జె. ఆనందరావు, కావూరి సుశీల, గోవర్దన్ రెడ్డి, చిన్నపురెడ్డి అశోక్ రెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో.

జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జాతీయ జెండాను ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఈదా సుధాకర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాగయ్య, వై. రాజశేఖర్, గాదె లక్ష్మారెడ్డి, కే సురేంద్ర, బోడ్డు సతీష్, యుగంధర్, చాంద్‌నాయక్ పాల్గొన్నారు.

బీజేపీ కార్యాలయంలో..

బీజేపీ స్థానిక కార్యాలయంలో కే రాఘవులు ఆధ్వర్యంలో జాతీయ జెండాను తెలుగు వెలుగు ప్రాజెక్టు ఆల్ ఇండియా చైర్మన్ మోతుకూరి వెంకటేశ్వర్లు, మల్లిశెట్టి శ్రీనివాసరావులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో విన్నకోట సురేష్, శెగ్గం శ్రీనివాసరావు, ఖలీ ఫాతుల్లా బాషా, నాగేంద్ర యాదవ్, బాబు రావు, రాధాకృష్ణ, గోలి నాగేశ్వరరావు, చంద్ర మౌళి, ధనిశెట్టి రాము పాల్గొన్నారు.




జాతీయజెండాకు వందనం చేస్తున్న జడ్జి ప్రియదర్శిని, ఇతర జడ్జిలు, కలెక్టరేట్‌లో మాట్లాడుతున్న జేసీ నాగలక్ష్మి.ఎస్



ఎన్‌జీవో ఆధ్వర్యంలో...

జడ్పీకార్యాలయంలో...

ఒంగోలు విద్య : స్థానిక జిల్లా పరిషత్ కార్యాలయంలో మంగళవారం 71వ స్వాతంత్ర్య దిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. జడ్పీ చైర్మన్ ఈదర హరిబాబు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఈదర హరిబాబు మాట్లాడుతూ స్వాతంత్ర్య సాధన కోసం అశువులుబాసిన అమరవీరులను అందరూ స్మరించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో బి.సాయికుమారి, పరిషత్ విద్యాధికారి జి.విశేషయ్య, ఏవో కోటేశ్వరరావు, కార్యాలయ పర్యవేక్షకులు, సిబ్బంది పాల్గొన్నారు. అందరికీ మిఠాయిలు పంచారు.

ఏపీఎన్‌జీవో భవన్‌లో..

ఆంధ్రప్రదేశ్ నాన్ గజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ (ఎపిఎన్‌జీవో) భవన్‌లో జిల్లా అధ్యక్షుడు బండి శ్రీనివాసరావు పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కే శరత్‌బాబు, నాసర్‌మస్తాన్‌వలి, కొత్తపల్లి మంజేష్, అడకా స్వాములు, ఆర్.సిహెచ్. కృష్ణారెడ్డి, కె. శివకుమార్, పి. రోజ్‌కుమార్, ఎన్. శ్రీనివాసరావు, కె. కోటేశ్వరమ్మ, తోట శ్రీనివాస్, పి. మాధవి, ఎన్.వి. విజయలక్ష్మి పాల్గొన్నారు.

అవినీతి రహిత దేశాన్ని ఏర్పాటు చేయాలి

ఒంగోలు లీగల్ : అవినీతి రహిత దేశం ఏర్పాటుకు అందరూ కలిసికట్టుగా పనిచేయాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.జి. ప్రియదర్శిని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా స్థానిక జిల్లా కోర్టు ఆవరణలో జరిగిన వేడుకల్లో ఆమె జాతీయ జెండాను ఆవిష్కరించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బొడ్డు భాస్కరరావు అధ్యక్షత వహించారు. అనంతరం వివిధ పోటీల్లోని విజేతలకు బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో ఏడో అదనపు జిల్లా జడ్జి ఆర్.జే. విశ్వనాథం, లోక్‌అదాలత్ చైర్మన్ ఆదినారాయణ, జడ్జిలు ఎస్.రమేష్, ఆర్.శరత్‌బాబు, టి. రాజా వెంకటాద్రి, జూనియర్ సివిల్ జడ్జిలు ఎ. పూర్ణిమ, ఎం. పల్లవి, ఎన్. శారద, ఎం. అనురాధ, ఎం. సుధా, ద్వితీయశ్రేణి న్యాయమూర్తి కోటు వెంకటరావు, బార్ అసోసియేషన్ కార్యదర్శి బి.వి. శివరామకృష్ణ పాల్గొన్నారు. జిల్లా వినియోగదారుల ఫోరంలో అధ్యక్షుడు చలపతి జెండాను ఆవిష్కరించారు. ప్రభాకరగుప్తా, మోహన్‌కుమార్ పాల్గొన్నారు.



బీజేపీ ఆధ్వర్యంలో జెండాను ఎగురవేస్తున్న నేతలు



వైసీపీ ఆధ్వర్యంలో...



కాంగ్రెస్ ఆధ్వర్యంలో...

కంభం ప్రాంతంలో వినాయక చవితి వేడుకలు సంబరంగా జరిగేనా?

చెరువులో నీరులేకపోవడమే కారణం

నిమజ్జనంపై మల్లగుల్లాలు

కంభం : కంభం ప్రాంతంలో ఈ ఏడాది వినాయక ఉత్సవాల నిర్వహణకు ఆటంకం కలగనుందా? ఏటేటా ఊరూ వాడా మండపాలు కట్టి వినాయకున్ని ప్రతిష్ఠించి నవరాత్రుల అనంతరం వైభవంగా, ఉత్సాహంగా నిర్వహించే నిమజ్జనానికి ఇబ్బంది తలెత్తనుందా? ప్రస్తుత పరిస్థితులను గమనిస్తే అలానే అనిపిస్తుంది. ఆసియా ఖండంలోనే అతి పెద్దదైన చారిత్రాత్మక కంభం చెరువు లోనీరు లేకపోవడంతో విగ్రహాల నిమజ్జనం ఈ ప్రాంతవాసులకు పెద్ద చిక్కుగా మారింది. ఈ పదిపదిహేను రోజుల్లో ఎగువన భారీ వర్షాలు కురిసి చెరువులోకి నీరు వస్తేనే సమ స్యకు పరిష్కారం దొరుకుతుంది.




అమ్మకానికి సిద్ధంగా వినాయక విగ్రహాలు, కంభం చెరువులో ఓ మూలన ఉన్న కొద్దిపాటి నీరు

కంభం పేరు వినగానే చారిత్రాత్మక కంభం చెరువుతోపాటు హైదరాబాద్ తర్వాత వినాయక నిమజ్జనం కార్యక్రమం గుర్తుకొస్తుంది. ఈ ప్రాంతంలో వినాయక ఉత్సవాలు ఏటా ఘనంగా నిర్వహిస్తుంటారు. హిందువులు, ముస్లింలు అధికంగా ఉంటారు. అందువల్ల నిమజ్జనం రోజున కంభం మండలం నుంచే కాక బేస్తవారిపేట, అర్ధవీడు, తర్లుపాడు మండలాల నుంచి భారీ పోలీసు బందోబస్తు నిర్వహిస్తుంటారు. నిమజ్జనం రోజున కంభం చెరువుకు వేల సంఖ్యలో తరలివెళ్లే గణనాధుల విగ్రహాలను చూసేందుకు రెండు కళ్లూ చాలవు. ఏటా సాధారణంగా ఉదయం 8 నుంచి రాత్రి 2గంటల వరకు కంభం చెరువులో నిమజ్జనం చేస్తారు. ఈ కార్యక్రమాన్ని తిలకించేందుకు జిల్లా నుంచే కాక ఇతర జిల్లాల నుంచి వచ్చే వేలాదిమంది భక్తులతో కంభం చెరువుకట్ట కిటకిటలాడుతుంది. అంతటి ప్రాధాన్య మున్న వినాయక ఉత్సవాల నిర్వహణ అనంతరం విగ్రహాల నిమజ్జనం ఈ ప్రాంత భక్తులకు సమస్యగా మారింది. ఈ ఏడాది చెరువులో ఒక అలుగు వద్ద తప్ప ఎక్కడా చుక్క నీరు లేదు. పండగకు మండపాల్లో విగ్రహాలను ఏర్పాటుచేస్తే నిమజ్జనానికి విగ్రహాలను ఎక్కడికి తరలించాలో భక్తులకు అర్థం కావడం లేదు. ఈ ఏడాది కంభం ప్రాంతంలో వినాయకచవితి పర్వదినం కళ తప్పనుందా అని పలువురు భావిస్తున్నారు.

అలుగువైపు రహదారిని బాగు చేస్తే నయం

ప్రస్తుతం కంభం చెరువులో పెద్దకంభం తూమువైపు అలుగు సమీపంలో కొంతమేర మాత్రమే నీరు ఉంది. కనీసం ఈ నీటిలోనైనా స్వల్ప సంఖ్యలో విగ్రహాలను నిమజ్జనం చేయాలంటే అలుగువైపు ఉండే దారికి మరమ్మతులు చేయిస్తే వాహనాలలో విగ్రహాలను అక్కడికి తీసుకువెళ్లే వీలుంటుందని పలువురు చెబుతున్నారు. పండుగకు మరో 10 రోజులు, ఆ తర్వాత నిమజ్జనం అంటే మూడురోజుల సమయం ఉండడంతో అధికారులు స్పందించాలని కోరుతున్నారు. ఈలోపు భారీ వర్షాలకు కురిసి చెరువుకు కొంతమొత్తంలోనైనా నీరు చేరితే పరిస్థితి కొంత సాఫీగా ఉంటుందని చెబుతున్నారు.

విగ్రహాలకు డిమాండ్ తక్కువగా ఉంది

శివ, విగ్రహాల తయారీదారుడు



కంభంలో పదేళ్లుగా ఉంటూ వందలాది విగ్రహాలను తయారు చేస్తున్నాం. కంభం చెరువులో పుష్కలంగా నీరుంటే మేము 6నెలల నుంచి రాత్రింబవళ్లు శ్రమించి తయారు చేసే విగ్రహాలు అమ్ముడుపోయేవి. పెట్టిన పెట్టుబడి పోను అంతో ఇంతో లాభం వచ్చేది. ప్రస్తుతం చెరువులో నీరులేదు. ఈ ఏడాది విగ్రహాల తయారీకి రూ. 15లక్షలు వడ్డీకి తెచ్చి పెట్టుబడి పెట్టా. కనీసం అదైనా వస్తుందో, లేదో అని భయంగా ఉంది.

లాల్‌జాన్‌బాషాకు టీడీపీ నివాళి

ఒంగోలు కార్పొరేషన్ : టీడీపీ నేత, మాజీ ఎంపీ లాల్‌జాన్‌బాషా వర్ధంతి కార్యక్రమాన్ని ఆ పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్య క్షుడు, ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్, ఎమ్మెల్సీలు మాగుంట శ్రీనివాసులరెడ్డి, పోతుల సునీతలు బాషా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దామచర్ల మాట్లాడుతూ సీనియర్ నాయకులుగా, పార్టీ కోసం ఎనలేని సేవలు చేసిన ఆయన ప్రమాదవశాత్తు మరణించడం తీరని లోటన్నారు. ఆయన భౌతికంగా లేకపోయినా, ఆయన ఆశయాలు పార్టీ కొనసాగిస్తోందని చెప్పారు. కార్యక్రమంలో పార్టీ నగర అధ్యక్షుడు కొఠారి నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి దాయినేని ధర్మ, తెలుగు మహిళ జిల్లా అధ్యక్షురాలు ఆర్ల వెంకటరత్నం, టి.అరుణ, తమ్మినేని మాధవి, గంగవపు పద్మ, రావుల పద్మజ, నా ళం నరసమ్మ, నాయకులు షేక్ సైదా, నందూరి చంద్ర, పఠాన్ హనీఫ్‌ఖాన్, మహ్మద్ బాషా, హబీబ్, కరిముల్లా, పలువురు ముస్లిం, మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

నాటి తరం నేతలకు ఘన సత్కారం



పెదహనుమయ్య, మాచిరాజు వెంకటసుబ్బారావులను సత్కరిస్తున్న చైర్‌పర్సన్ దయామణి, కమిషనర్ నారాయణరావు

అద్దంకి: స్వాతంత్ర్య ఉద్యమ కాలం సంగతులను గుర్తెరిగి...అనంతరం ప్రజానేతలుగా ప్రత్యేక గుర్తింపు పొందిన ఇద్దరు నేతలను అద్దంకి నగర పంచాయతీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సత్కరించారు. అద్దంకి పంచాయతీ సర్పంచ్‌గా మూడు విడతలు వరుసగా ఎన్నికై 18 సంవత్సరాలు పాటు సేవలందించిన బోడ్డపాటి పెద హనుమయ్యను, అద్దంకి ప్రాంతంలో రాజకీయ చతురతకు పెట్టింది పేరుగా వెలిగిన మాచిరాజు వెంకటసుబ్బారావు(బొమ్మనంపాడు కరణం)లను ఘనంగా సన్మానించారు. నా టి తరం నేతలను సత్కరించే కార్యక్రమానికి రూపకల్పన చేయడం పట్ల పలువురు అభినందిస్తున్నారు. అద్దంకి అభివృద్ధిపై వక్తృత్వ పోటీలు నిర్వహించి 14 మంది విద్యార్థులకు బహుమతులు అందజేశారు. 8 మంది నగర పంచాయతీ సిబ్బందికి ప్రశంసాపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో చైర్‌పర్సన్ పరిమి దయామణి, కమిషనర్ నారాయణరావు, కౌన్సిలర్ కాశిం, పరిమి ఏబు, బషీర్ తదితరులు పాల్గొన్నారు.

మేదరమెట్లలో విద్యుత్ వైరు తెగి ట్రాఫిక్‌కు ఆటంకం

మేదరమెట్ల: మేదరమెట్ల సెంటర్‌లో విద్యుత్ వైర్లు తెగి పడటంతో కొద్ది సేపు రాకపోకలకు ఆటంకం ఏర్పడింది. మంగళవారం రాత్రి 7 గంటల సమయంలో సెంటర్‌లోని నాలుగు రోడ్ల కూడలిలో తమ్మవరం రోడ్డు వైపు నుంచి మేదరమెట్ల గ్రామంలోకి వెళ్లే విద్యుత్ వైరు తెగి రోడ్డుకు అడ్డంగా పడటంతో ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. సాయంత్రం బాగా రద్దీగా ఉండే సమయం కావడంతో ప్రజలు ఆందోళనకు గురయ్యారు. కొద్దిసేపు వాహనాల రాకపోకలు ఆగిపోయాయి. కొంతమంది వ్యక్తులు కర్రలతో విద్యుత్ వైరును ఒక పక్కకు లాగడంతో వాహనాల రాకపోకలు సాగించాయి. సమాచారం తెలుసుకున్న విద్యుత్ అధికారులు విద్యుత్ నిలిపివేశారు. దాదాపు గంటన్నార తరువాత కరెంట్ సరఫరాను పునరుద్ధరించారు.

ఉత్తమ ఎంపీడీవోగా శ్యామ్ ప్రసాద్

పంగులూరు: జె.పంగులూరు ఎంపీడీవో ఎం.శ్యామ్‌ప్రసాద్ జిల్లా ఉత్తమ ఎంపీడీవోగా మంగళవారం అవార్డు అందుకున్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలులో ఉత్తమ ఫలితాలు సాధించినందుకు గుర్తింపుగా ఈ అవార్డు దక్కింది. మంగళవారం జిల్లా మంత్రి, కలెక్టర్ చేతులమీదగా అవార్డు అందుకున్న ఎంపీడీవో శ్యామ్‌ప్రసాద్‌ను మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ పెంట్యాల రాధాకృష్ణ, ఎంపీపీ పార్వతమ్మ, జడ్పీటీసీ కుక్కపల్లి పద్మ, ఉపాధ్యక్షురాలు సుభాషిణి, ఏడుకొండలు, బాచిన శ్రీనివాసరావు, రావూరి రమేష్‌లతో పాటు ఆయా శాఖల అధికారులు అభినందించారు.

దాతల సహాయం అభినందనీయం

చీరాలరూరల్ : అనాథ విద్యార్థులకు దాతల సహాయం అభినందనీయమని డాక్టర్ రమేష్‌బాబు అన్నారు. మంగళవారం చీరాల ఆనందనిలయం బాలికల హాస్టల్‌లోని విద్యార్థినులకు దరియాసాహెబ్ ఆధ్వర్యంలో మొత్తం 70మందికి పాదరక్షకులు అందించారు. కార్యక్రమంలో డాక్టర్ ఆషా, తోట రోశయ్య, ఏఎస్‌డబ్ల్యువో యువస్వరూప, వార్డెన్లు ప్రసాదరావు, కోటేశ్వరరావు, పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహం మెట్లపై ఖాళీ మద్యంసీసా

అద్దంకి: అద్దంకి పట్టణంలోని బంగ్లారోడ్డులో ఉన్న అంబేద్కర్ విగ్రహం మెట్లపై ఖాళీ మద్యంసీసా పడిఉంది. నిత్యం రద్దీగా ఉండే అంబేద్కర్ విగ్రహం ప్రాంతంలో సోమవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తి మద్యం తాగి ఖాళీ సీసాను పడవేయడానికి ఎక్కడా జాగాలేనట్లు ఏకంగా విగ్రహం మెట్లే వద్ద మద్యం సీసా ఉండటం చర్చనీయాంశంగా మారింది.

ఉత్తమ సేవా పతకం అందుకున్న మేదరమెట్ల ఎస్ఐ

మేదరమెట్ల: స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా మేదరమెట్ల ఎస్ఐ వై.పాండురంగారావు ఉత్తమ సేవా పతకాన్ని జిల్లా ఇన్‌చార్జి మంత్రి నారాయణ, ఎస్పీ సత్య ఏసుబాబులు చేతులమీదగా మంగళవారం ఉదయం ఒంగోలు పోలీసు ప్రధాన కార్యాలయంలో అందుకున్నారు. ఈ సందర్భంగా పాండురంగారావుకు గ్రామస్తులు అభినందనలు తెలిపారు.



ప్రశంసాపత్రం అందుకుంటున్న ఎస్ఐ పాండురంగారావు

ఐఎల్‌టీడీ కార్మికులకు అన్యాయం జరుగుతుంది : సీఐటీయూ

చీరాలరూరల్ : కార్మికుల హక్కులకు భంగం కలిగే విధంగా ఐఎల్‌టీడీ కార్మికుల వేతన ఒప్పందం జరిగిందని సీఐటీయూ ప్రధానకార్యదర్శి ఏ.వీ.నాగేశ్వర్ అన్నారు. మంగళవారం సాయంత్రం చీరాల బాపనమ్మ కళ్యాణమండపంలో జరిగిన విస్తృతస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఐఎన్‌టీయూసీ కుదుర్చుకున్న వేతన అగ్రిమెంట్ కార్మికుల హక్కులను కాలరాసేలా ఉందన్నారు. పదివేలు జీతం పెంచుతామని నాలుగువేలు కూడా మించకుండా ఒప్పందం కుదుర్చుకుందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు వి.వెంకట్రావు, చీరాల బ్రాంచి గౌరవ అధ్యక్షులు చీకటి శ్రీనివాసరావు, సీ.హెచ్.శివరాజు, డివిజన్ కార్యదర్శి ఎన్.బాబూరావు, జి.సుధాకర్, యోహాన్, బి.పోతినరాజు, డి.కేశవులు, వసంతరావు పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇళ్ల స్థలాలు మంజూరు : ఎమ్మెల్యే



లబ్ధిదారులకు ఇళ్ల స్థలాల పట్టాలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రవికుమార్

అద్దంకి: అర్హులందరికీ ఇళ్ల స్థలాలు మంజూరు చేస్తామని ఎ మ్మెల్యే గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. శింగరకొండపాలెంకు చెందిన 68 మందికి మంగళవారం అద్దంకి ఎంపీడీవో కార్యాలయంలో ఇళ్ల స్థలాల పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ గ్రామంలో ఇంకా అర్హులైన లబ్ధిదారులు ఉంటే వారికి కూడా త్వరలో ఇళ్ల స్థలాలు అందజేస్తామని చెప్పారు. స్థలాలు కేటాయించిన ప్రాంతంలో పొజిషన్ చూపించడంతో పాటు అన్ని రకాల మౌలిక వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. లబ్ధిదారులు ముందుకు వస్తే ఎన్టీఆర్ ఇళ్లు మంజూరు చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కరి అరుణ, తహసీల్దార్ బ్రహ్మయ్య, ఎంపీడీవో హేమాద్రి నాయుడు, మానం వీరాంజనేయులు, ఎర్రిబోయిన వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

సకాలంలో డీపీఆర్ పంపడంపై మంత్రి నారాయణ అభినందన

అద్దంకి పట్టణంలో వ్యక్తిగత గృహ నిర్మాణం కోసం 309 అర్జీలు, సామూహిక గృహ నిర్మాణాలు(అపార్టుమెంట్‌లు) కోసం 1543 సకాలంలో నగర పంచాయతీ నుంచి మాత్రమే డిటైల్డ్ ప్రాజెక్టు రిపోర్టు (డీపీఆర్) అందిందని మంత్రి నారాయణ చెప్పారని ఎమ్మెల్యే రవికుమార్ వెల్లడించారు. అద్దంకి పట్టణంలో అపార్టుమెంట్ ద్వారా ఇళ్ల నిర్మాణం కోసం ఇప్పటికే 13 ఎకరాలతో డీపీఆర్ పంపినట్లు కమిషనర్ నారాయణరావు ఎమ్మెల్యేకు వివరించారు. భవిష్యత్ అవసరాల దృష్ట్యా మరికొంత స్థలాన్ని కూడా సేకరిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే అద్దంకి కొండ ప్రాంతంలో అపార్టుమెంట్ నిర్మాణం కోసం అవసరమైన ప్రాంతంలో చదును చేయించడం జరిగిందని, డంపింగ్ యార్డును దూరంగా మార్చినట్లు చెప్పారు.

అద్దంకికొండ చుట్టూ విశాలంగా రోడ్డు నిర్మాణం కోసం నిధులు కేటాయింపునకు కృషి చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. నామ్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ డ్రైనేజ్‌లను ఉపయోగ పడేలా నిర్మించేందుకు చర్యలు చేపట్టాలని కమిషనర్ నారాయణరావుకు సూచించారు.

అడవిపాలెంలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

సంతమాగులూరు: సంతమాగులూరు మండలం అడవిపాలెం గ్రామంలో గల బలరామకృష్ణ బృందావనం మందిరంలో శ్రావణ కృష్ణ అష్టమి సందర్భంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు మంగళవారం రాత్రి అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రీఅభయ చరణారవింద భక్తి వేదాంతస్వామి ప్రభుపాదుల వారి పుష్పాంజలి మహోత్సవం మధ్యాహ్నం జరిగింది. సాయంత్రం బలరామ కృష్ణస్వామి వార్లను ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. అనంతరం భజనలు చేశారు. భక్తులకు ఆలయం కిటకిటలాడింది. భారీగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధాన అర్చకులు నరోత్తమదాసు, శ్రీనివాసదాసు, మురళీకృష్ణ రామానుజదాసు, కృష్ణకిషోర్‌దాసు తదితరులు పాల్గొన్నారు.



ప్రత్యేకాలంకరణలో స్వామివారు



భజనలో పాల్గొన్న భక్తులు

రేపటి నుంచి ఆలయ వార్షికోత్సవాలు

శింగరకొండ(అద్దంకిరూరల్): శింగరకొండ షిరిడీ సాయిబాబా ఆలయ అష్టమ వార్షికోత్సవాలు ఈ నెల15 నుంచి 18వ తేదీ వరకు జరుగుతాయని మందిర వ్యవస్థాపక అధ్యక్షుడు ఎన్.సుబ్బారావు మంగళవారం ప్రకటనలో తెలిపారు. 16న రామ నామ సంకీర్తన, శ్రీహనుమాన్ చాలీసా, శ్రీషిరిడీ సాయిబాబా గురు చరిత్ర పారాయణం, 17న రుద్రయాగ సహిత చండీ యాగం, 18న సాయినామ సంకీర్తనలు జరుగుతాయని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.

49 మద్యం సీసాలు స్వాధీనం

అద్దంకి : అద్దంకి ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో మంగళవారం రాత్రి రెండు ప్రాంతాల్లో దాడులు నిర్వహించి 49మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. అద్దంకి పట్టణంలోని గుండ్లకమ్మ బ్రిడ్జి సమీపంలో ఒంగోలు ఎక్సైజ్ స్క్వాడ్ అధికారులు 19 మద్యం సీసాలను, ఒక స్కూటీని స్వాధీనం చేసుకన్నారు. అద్దంకి ఎక్సైజ్ ఎస్ఐ కోటేశ్వరరావు మార్టూరు మండలం కోణంకి వద్ద 30 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. కాగా స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మద్యం షాపులు మూసివేసిన నేపథ్యంలో పలుచోట్ల అక్రమంగా మద్యం అమ్మకాలు నిర్వహించినట్లు తెలుస్తోంది.

ఓబీసీల సదస్సుకు తరలి రావాలి : బీజేపీ



మాట్లాడుతున్న రామ్మోహన్‌రావు

అద్దంకి: బీజేపీ జాతీయ అధ్యక్షుడు అమిత్‌షా విజయవాడ పర్యటనలో భాగంగా ఈనెల 28న సాయం జరిగే ఓబీసీ యువ మోర్చా సదస్సుకు అధికసంఖ్యలో బీసీ సంఘాల నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని ఆ పార్టీ ఓబీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఎఫ్‌సీఐ బోర్డు డైరెక్టర్ జె.రామ్మోహన్‌రావు కోరారు. మంగళవారం అద్దంకి ఆర్‌అండ్‌బీ బంగ్లాలో స్థానిక బీజేపీ నాయకులతో ఆయన చర్చించారు. జిల్లావ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల నుంచి బీసీ సంఘాల నాయకులు పెద్దఎత్తున తరలి వచ్చేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. సమావేశంలో బంగారుబాబు, జవ్వాజి నాగమల్లేశ్వరరావు, తమ్మని శ్రీనివాసరావు, నాగరాజు, నాంచారయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల నీటి అవసరాల కోసం దాతల వితరణ

పంగులూరు: చందలూరు ఉన్నత పాఠశాల విద్యార్థుల ప్రాథమిక అవసరాలు తీర్చేందుకు అవసరమైన మోటర్ల ఏర్పాటుకు ఇరువురు వ్యక్తులు ఆర్థికసాయం అందజేశారు. గ్రామానికి చెందిన సునీల్ చౌదరీ రూ.20 వేలు, ఇన్సూరెన్స్ కంపెనీలో పనిచేస్తున్న కొల్లి సురేంద్ర రూ.10 వేలు అందించడానికి ముందుకు వచ్చారు. పాఠశాల భవిష్య నిధి ఏర్పాటు చేస్తే తనవంతు రూ.లక్ష అందజేస్తానని డాక్టర్ ప్రతాప్ హామీ ఇచ్చారు. హెచ్ఎం గుమ్మా శ్రీనివాసరావు, పెంట్యాల గంగాధర్ పాల్గొన్నారు. కొండమంజులూరు పాఠశాలల్లో ప్రతిభ చాటిన ఇరువురు విద్యార్థులకు మండల టీడీపీ అధ్యక్షుడు చింతల సహదేవుడు, సర్పంచ్ విజయలక్ష్మి రూ.5 వేల చొప్పున నగదు సాయం అందించారు.

మండల సర్వేయరుకు ప్రతిభా అవార్డు

సంతమాగులూరు: సంతమాగులూరు మండల సర్వేయరుగా పనిచేస్తున్న సాంబశివరావుకు, కొప్పరం వీఆర్వో కె.కల్యాణిలకు ప్రతిభా అవార్డులకుఎంపిక అయ్యారు. ఒంగోలులో మంగళవారం జరిగిన స్వాతంత్రదినోత్సవ వేడుకల్లో జిల్లా ఇన్‌చార్జి మంత్రి నారాయణ, కలెక్టర్ వినయ్‌చంద్ చేతుల మీదుగా వారుప్రతిభా అవార్డులను అందుకున్నారు. ఈ సందర్భంగా వారిని ఎంపీపీ సన్నెబోయిన ఏడుకొండలు, తహసీల్దార్ కాంతారావు, రెవన్యూ కార్యాలయ సిబ్బంది, పలువురు అభినందించారు.

వారి త్యాగాలతోనే స్వాతంత్ర్య ఫలాలు

- జాయింట్ కలెక్టర్ నాగలక్ష్మి

ఒంగోలు కలెక్టరేట్ : ఎందరో మహానుభావులు, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగ ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని జాయింట్ కలెక్టర్ నాగలక్ష్మి చెప్పారు. స్థానిక కలెక్టరేట్‌లో మంగళవారం జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వాతంత్ర్య వచ్చి ఏడు దశాబ్దాలు గడిచినా దేశంలో, రాష్ట్రంలో పలు రంగాల్లో లక్ష్యాలను సాధించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలకు ప్రభుత్వ పథకాలను చేర్చి వారిని బలోపేతులు చేసే విధంగా పాటుపడాలని పిలుపునిచ్చారు. అంతకు ముందు ప్రకాశం పంతులు కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో డాక్టర్ ఎన్. ప్రభాకర్‌రెడ్డి, ఏవో రాజ్యలక్ష్మి, డీఎస్‌వో వెంకటేశ్వర్లు, ఒంగోలు ఎక్సైజ్ సూపరింటెండెంట్ టి. శ్రీనివాసరావు, డీటీవో లక్ష్మీకుమారి, డీఈవో విజయభాస్కర్ పాల్గొన్నారు.




జాతీయజెండాకు వందనం చేస్తున్న జడ్జి ప్రియదర్శిని, ఇతర జడ్జిలు, కలెక్టరేట్‌లో మాట్లాడుతున్న జేసీ నాగలక్ష్మి.ఎస్



ఎన్‌జీవో ఆధ్వర్యంలో...

వైసీపీ ఆధ్వర్యంలో..

వైసీపీ స్థానిక కార్యాలయంలో జాతీయ జెండాను ఆ పార్టీ నగర కమిటీ అధ్యక్షుడు సింగరాజు వెంకట్రావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఓబుల్‌రెడ్డి, గంటా రామానాయుడు, షేక్ చాంద్‌బాషా, షేక్ జలీల్, జె. ఆనందరావు, కావూరి సుశీల, గోవర్దన్ రెడ్డి, చిన్నపురెడ్డి అశోక్ రెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో.

జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జాతీయ జెండాను ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఈదా సుధాకర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాగయ్య, వై. రాజశేఖర్, గాదె లక్ష్మారెడ్డి, కే సురేంద్ర, బోడ్డు సతీష్, యుగంధర్, చాంద్‌నాయక్ పాల్గొన్నారు.

బీజేపీ కార్యాలయంలో..

బీజేపీ స్థానిక కార్యాలయంలో కే రాఘవులు ఆధ్వర్యంలో జాతీయ జెండాను తెలుగు వెలుగు ప్రాజెక్టు ఆల్ ఇండియా చైర్మన్ మోతుకూరి వెంకటేశ్వర్లు, మల్లిశెట్టి శ్రీనివాసరావులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో విన్నకోట సురేష్, శెగ్గం శ్రీనివాసరావు, ఖలీఫాతుల్లా బాషా, నాగేంద్ర యాదవ్, బాబురావు, రాధాకృష్ణ, గోలి నాగేశ్వరరావు, చంద్రమౌళి, ధనిశెట్టి రాము పాల్గొన్నారు.

జడ్పీకార్యాలయంలో...

ఒంగోలు విద్య : స్థానిక జిల్లా పరిషత్ కార్యాలయంలో మంగళవారం 71వ స్వాతంత్ర్య దిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. జడ్పీ చైర్మన్ ఈదర హరిబాబు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఈదర హరిబాబు మాట్లాడుతూ స్వాతంత్ర్య సాధన కోసం అశువులుబాసిన అమరవీరులను అందరూ స్మరించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో బి.సాయికుమారి, పరిషత్ విద్యాధికారి జి.విశేషయ్య, ఏవో కోటేశ్వరరావు, కార్యాలయ పర్యవేక్షకులు, సిబ్బంది పాల్గొన్నారు. అందరికీ మిఠాయిలు పంచారు.

ఏపీఎన్‌జీవో భవన్‌లో..

ఆంధ్రప్రదేశ్ నాన్ గజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ (ఎపిఎన్‌జీవో) భవన్‌లో జిల్లా అధ్యక్షుడు బండి శ్రీనివాసరావు పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కే శరత్‌బాబు, నాసర్‌మస్తాన్‌వలి, కొత్తపల్లి మంజేష్, అడకా స్వాములు, ఆర్.సిహెచ్. కృష్ణారెడ్డి, కె. శివకుమార్, పి. రోజ్‌కుమార్, ఎన్. శ్రీనివాసరావు, కె. కోటేశ్వరమ్మ, తోట శ్రీనివాస్, పి. మాధవి, ఎన్.వి. విజయలక్ష్మి పాల్గొన్నారు.

అవినీతి రహిత దేశాన్ని ఏర్పాటు చేయాలి

ఒంగోలు లీగల్ : అవినీతి రహిత దేశం ఏర్పాటుకు అందరూ కలిసికట్టుగా పనిచేయాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.జి. ప్రియదర్శిని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా స్థానిక జిల్లా కోర్టు ఆవరణలో జరిగిన వేడుకల్లో ఆమె జాతీయ జెండాను ఆవిష్కరించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బొడ్డు భాస్కరరావు అధ్యక్షత వహించారు. అనంతరం వివిధ పోటీల్లోని విజేతలకు బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో ఏడో అదనపు జిల్లా జడ్జి ఆర్.జే. విశ్వనాథం, లోక్‌అదాలత్ చైర్మన్ ఆదినారాయణ, జడ్జిలు ఎస్.రమేష్, ఆర్.శరత్‌బాబు, టి. రాజా వెంకటాద్రి, జూనియర్ సివిల్ జడ్జిలు ఎ. పూర్ణిమ, ఎం. పల్లవి, ఎన్. శారద, ఎం. అనురాధ, ఎం. సుధా, ద్వితీయశ్రేణి న్యాయమూర్తి కోటు వెంకటరావు, బార్ అసోసియేషన్ కార్యదర్శి బి.వి. శివరామకృష్ణ పాల్గొన్నారు. జిల్లా వినియోగదారుల ఫోరంలో అధ్యక్షుడు చలపతి జెండాను ఆవిష్కరించారు. ప్రభాకరగుప్తా, మోహన్‌కుమార్ పాల్గొన్నారు.



బీజేపీ ఆధ్వర్యంలో జెండాను ఎగురవేస్తున్న నేతలు



వైసీపీ ఆధ్వర్యంలో...



కాంగ్రెస్ ఆధ్వర్యంలో...

కంభం ప్రాంతంలో వినాయక చవితి వేడుకలు సంబరంగా జరిగేనా?

చెరువులో నీరులేకపోవడమే కారణం

నిమజ్జనంపై మల్లగుల్లాలు

కంభం : కంభం ప్రాంతంలో ఈ ఏడాది వినాయక ఉత్సవాల నిర్వహణకు ఆటంకం కలగనుందా? ఏటేటా ఊరూ వాడా మండపాలు కట్టి వినాయకున్ని ప్రతిష్ఠించి నవరాత్రుల అనంతరం వైభవంగా, ఉత్సాహంగా నిర్వహించే నిమజ్జనానికి ఇబ్బంది తలెత్తనుందా? ప్రస్తుత పరిస్థితులను గమనిస్తే అలానే అనిపిస్తుంది. ఆసియా ఖండంలోనే అతి పెద్దదైన చారిత్రాత్మక కంభం చెరువు లోనీరు లేకపోవడంతో విగ్రహాల నిమజ్జనం ఈ ప్రాంతవాసులకు పెద్ద చిక్కుగా మారింది. ఈ పదిపదిహేను రోజుల్లో ఎగువన భారీ వర్షాలు కురిసి చెరువులోకి నీరు వస్తేనే సమ స్యకు పరిష్కారం దొరుకుతుంది.




అమ్మకానికి సిద్ధంగా వినాయక విగ్రహాలు, కంభం చెరువులో ఓ మూలన ఉన్న కొద్దిపాటి నీరు

కంభం పేరు వినగానే చారిత్రాత్మక కంభం చెరువుతోపాటు హైదరాబాద్ తర్వాత వినాయక నిమజ్జనం కార్యక్రమం గుర్తుకొస్తుంది. ఈ ప్రాంతంలో వినాయక ఉత్సవాలు ఏటా ఘనంగా నిర్వహిస్తుంటారు. హిందువులు, ముస్లింలు అధికంగా ఉంటారు. అందువల్ల నిమజ్జనం రోజున కంభం మండలం నుంచే కాక బేస్తవారిపేట, అర్ధవీడు, తర్లుపాడు మండలాల నుంచి భారీ పోలీసు బందోబస్తు నిర్వహిస్తుంటారు. నిమజ్జనం రోజున కంభం చెరువుకు వేల సంఖ్యలో తరలివెళ్లే గణనాధుల విగ్రహాలను చూసేందుకు రెండు కళ్లూ చాలవు. ఏటా సాధారణంగా ఉదయం 8 నుంచి రాత్రి 2గంటల వరకు కంభం చెరువులో నిమజ్జనం చేస్తారు. ఈ కార్యక్రమాన్ని తిలకించేందుకు జిల్లా నుంచే కాక ఇతర జిల్లాల నుంచి వచ్చే వేలాదిమంది భక్తులతో కంభం చెరువుకట్ట కిటకిటలాడుతుంది. అంతటి ప్రాధాన్య మున్న వినాయక ఉత్సవాల నిర్వహణ అనంతరం విగ్రహాల నిమజ్జనం ఈ ప్రాంత భక్తులకు సమస్యగా మారింది. ఈ ఏడాది చెరువులో ఒక అలుగు వద్ద తప్ప ఎక్కడా చుక్క నీరు లేదు. పండగకు మండపాల్లో విగ్రహాలను ఏర్పాటుచేస్తే నిమజ్జనానికి విగ్రహాలను ఎక్కడికి తరలించాలో భక్తులకు అర్థం కావడం లేదు. ఈ ఏడాది కంభం ప్రాంతంలో వినాయకచవితి పర్వదినం కళ తప్పనుందా అని పలువురు భావిస్తున్నారు.

అలుగువైపు రహదారిని బాగు చేస్తే నయం

ప్రస్తుతం కంభం చెరువులో పెద్దకంభం తూమువైపు అలుగు సమీపంలో కొంతమేర మాత్రమే నీరు ఉంది. కనీసం ఈ నీటిలోనైనా స్వల్ప సంఖ్యలో విగ్రహాలను నిమజ్జనం చేయాలంటే అలుగువైపు ఉండే దారికి మరమ్మతులు చేయిస్తే వాహనాలలో విగ్రహాలను అక్కడికి తీసుకువెళ్లే వీలుంటుందని పలువురు చెబుతున్నారు. పండుగకు మరో 10 రోజులు, ఆ తర్వాత నిమజ్జనం అంటే మూడురోజుల సమయం ఉండడంతో అధికారులు స్పందించాలని కోరుతున్నారు. ఈలోపు భారీ వర్షాలకు కురిసి చెరువుకు కొంతమొత్తంలోనైనా నీరు చేరితే పరిస్థితి కొంత సాఫీగా ఉంటుందని చెబుతున్నారు.

విగ్రహాలకు డిమాండ్ తక్కువగా ఉంది

శివ, విగ్రహాల తయారీదారుడు



కంభంలో పదేళ్లుగా ఉంటూ వందలాది విగ్రహాలను తయారు చేస్తున్నాం. కంభం చెరువులో పుష్కలంగా నీరుంటే మేము 6నెలల నుంచి రాత్రింబవళ్లు శ్రమించి తయారు చేసే విగ్రహాలు అమ్ముడుపోయేవి. పెట్టిన పెట్టుబడి పోను అంతో ఇంతో లాభం వచ్చేది. ప్రస్తుతం చెరువులో నీరులేదు. ఈ ఏడాది విగ్రహాల తయారీకి రూ. 15లక్షలు వడ్డీకి తెచ్చా పెట్టుబడి పెట్టా. కనీసం అదైనా వస్తుందో, లేదో అని భయంగా ఉంది.

లాల్‌జాన్‌బాషాకు టీడీపీ నివాళి

ఒంగోలు కార్పొరేషన్ : టీడీపీ నేత, మాజీ ఎంపీ లాల్‌జాన్‌బాషా వర్ధంతి కార్యక్రమాన్ని ఆ పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్య క్షుడు, ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్, ఎమ్మెల్సీలు మాగుంట శ్రీనివాసులరెడ్డి, పోతుల సునీతలు బాషా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దామచర్ల మాట్లాడుతూ సీనియర్ నాయకులుగా, పార్టీ కోసం ఎనలేని సేవలు చేసిన ఆయన ప్రమాదవశాత్తు మరణించడం తీరని లోటన్నారు. ఆయన భౌతికంగా లేకపోయినా, ఆయన ఆశయాలు పార్టీ కొనసాగిస్తోందని చెప్పారు. కార్యక్రమంలో పార్టీ నగర అధ్యక్షుడు కొఠారి నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి దాయినేని ధర్మ, తెలుగు మహిళ జిల్లా అధ్యక్షురాలు ఆర్ల వెంకటరత్నం, టి.అరుణ, తమ్మినేని మాధవి, గంగవపు పద్మ, రావుల పద్మజ, నా ళం నరసమ్మ, నాయకులు షేక్ సైదా, నందూరి చంద్ర, పఠాన్ హనీఫ్‌ఖాన్, మహ్మద్ బాషా, హబీబ్, కరిముల్లా, పలువురు ముస్లిం, మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఉత్తమ సేవలకు ప్రశంసా పత్రాలు

● మంత్రి నారాయణ చేతుల మీదుగా 386 మందికి అందజేత

ఒంగోలు కలెక్టరేట్ : జిల్లాలో వివిధ రంగాల్లో ఉత్తమ సేవలు అందించిన పలు శాఖల అధికారులు, పోలీస్ అధికారులు, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది, వివిధ రంగాల ప్రముఖులకు జిల్లా ఇన్‌చార్జి, పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పి.నారాయణ ప్రశంసా పత్రాలను అందజేశారు. స్థానిక పోలీస్ కల్యాణ మండపంలో మంగళవారం జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఉత్తమ సేవలు అందించిన అధికారులు, సిబ్బంది 386 మందికి ప్రశంసాపత్రాలు పంపిణీ చేశారు.

జిల్లా అధికారులు 23 మంది ఉండగా, పోలీస్ శాఖలో ఉత్తమ సేవలు అందించిన అధికారులు, సిబ్బందికి ప్రశంసాపత్రాలతో పాటు సేవా పతకాలను కూడా మంత్రి నారాయణ అందజేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వాడరేవు వినయ్‌చంద్, ఎస్పీ సత్యఏసుబాబు, జాయింట్ కలెక్టర్ నాగలక్ష్మి ఎస్ తదితర శాఖల అధికారులు ఉన్నారు. ప్రశంసాపత్రాలు అందుకున్న అధికారుల వివరాలు ఇలా ఉన్నాయి.

జిల్లా అధికారులు..

బీవీ సాయికుమారి(జడ్పీసీఈవో), కె.శ్రీనివాసరావు(ఆర్డీవో ఒంగోలు), జి.మల్లికార్జున(ఆర్డీవో, కందుకూరు), ఎంఎస్ మురళీ(డీఆర్‌డీఏ పీడీ), ఎన్.పోలప్ప(డ్వామా పీడీ), కేటీ వెంకయ్య(సీపీవో), పి.శ్రీనివాసరావు(హౌసింగ్ పీడీ), జె.మురళీకృష్ణ(వ్యవసాయ శాఖ జేడీఏ), ఎన్ఎస్ఎస్‌వీ ప్రసాద్(డీపీవో), బి.విజయభాస్కర్(డీఈవో), టి.వెంకటేశ్వర్లు(డీఎస్‌వో), డాక్టర్ బి.రవి(స్టెప్ సీఈవో), డాక్టర్ జె.యాస్మిన్(డీఎంహెచ్‌వో), టి.ఆనందకుమార్(డీఐసీజీఎం), ఎన్. రాజశేఖర్ (ఏపీఐఐసీ జోనల్ మేనేజర్), పి.సంజీవరెడ్డి(ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ), వి.చంద్రశేఖరయ్య (పిఆర్ ఎస్ఈ), ఎ.లక్ష్మీకుమారి (ట్రెజరీ డీడీ), బి.జయ చంద్రారెడ్డి(డీఎఫ్‌వో), ఎం.హరిప్రసాద్, పి.జెన్నమ్మ(ఉద్యాన వన శాఖ ఏడీలు), బి.రామచంద్రరావు(మైన్స్ ఏడీ), కె.రామమోహన్ రావు(పబ్లిక్ హెల్త్ ఈఈ)లు ప్రశంసాపత్రాలు అందుకున్నారు.

పోలీస్ శాఖలో టి.శివారెడ్డి(అడిషనల్ ఎస్పీ ఎఆర్), కె.లావణ్య లక్ష్మీ(ఓఎస్‌డీ మార్కాపురం), ఎం. సుబ్బారావు(సీఐ, కనిగిరి), వై.వెంకటేశ్వరరావు (డీటీసీ ఆర్ఐ) వై.శ్రీపివాసరెడ్డి(డీఎస్పీ డీటీసీ), బి. మరియదాసు(డీఎస్‌బీ డీసీఆర్‌బీ), ఎం.భీమానాయక్(సీఐ), ఎం.హైమారావు(అద్దంకి సీఐ)తోపాటు మరో 46 మంది ఎస్సైలు, వివిధ హోదాల్లో పనిచేస్తున్న ఉద్యోగులు, సిబ్బందిరి ప్రశంసా పత్రాల లభించాయి.

పోలీస్ శిక్షణా కేంద్రం, ఏపీఎంఐపీ, సాంఘిక సంక్షేమశాఖ 108, స్టెప్, మార్కెటింగ్ శాఖ, ఆయూష్, ఇంటర్మీడియేట్ బోర్డు, కోఆపరేటివ్, కమర్షియల్ ట్యాక్స్, దేవాదాయ శాఖ, భూగర్భ జలశాఖ, ఐఅండ్‌పీఆర్, కార్మిక శాఖ, పంచాయతీరాజ్, ఆర్అండ్‌బీ, పట్టు పరిశ్రమ, ఎస్టీ కార్పొరేషన్, జిల్లా గ్రంథాలయ సంస్థ, విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ శాఖల్లో ఒక్కొక్క ఉద్యోగికి మంత్రి ప్రశంసాపత్రాలను అందజేశారు.

అగ్నిమాపక, ఫారెస్టు, గృహ నిర్మాణ శాఖ, చీఫ్‌ప్లానింగ్ ఆఫీస్, ప్రొబిషన్ అండ్ ఎక్సైజ్, రిజస్ట్రేషన్ అండ్ స్టాంప్స్, రిమ్స్, రవాణా శాఖ, ట్రెజరీ, గిరిజన సంక్షేమ, వైద్య విధాన పరిషత్, మత్స్యశాఖల్లో ఇద్దరు చొప్పున ఉద్యోగులలకు ప్రశంసా పత్రాలు లభించాయి. సర్వశిక్షా అభియాన్‌లో అర్ధవీడు స్పెషల్ ఆఫీసర్ వై.మాలతితో పాటు మరో ఇద్దరికి, సివిల్ సప్లయిస్‌లో సీఎస్‌డీటీ ఆర్.బ్రహ్మయ్య, ఏవీఎస్ శ్రీనివాసరావు, జె.జేమ్స్, బ్యాంకుల విభాగంలో వి.విజయ నరసింహ శర్మ(ఏబీజీపీరాచర్ల), పి.శివశంకర్(సీనియర్ బ్రాంచి మేనేజర్ గిద్దలూరు), వి.సమర్ కుమార్(సిండికేట్ బ్యాంకు, దోర్నాల), సీఎన్‌వీ సుధాకరరావు(చీఫ్ మేనేజర్ ఎస్‌బీఐ, మార్కాపురం) ప్రశంసా పత్రాలు అందుకున్నారు.

ఆర్‌డబ్ల్యూఎస్ శాఖలో నలుగురు, పశు సంవర్ధకశాఖ, బీసీ వెల్ఫేర్, ఉద్యానవన శాఖలో నలుగురు చొప్పున, ఇరిగేషన్‌శాఖలో పి.రాజన్ననాయుడు(ఈఈ, ఒంగోలు సర్కిల్)తో పాటు మరో ఐదుగురుకి ప్రశంసా పత్రాలు లభించాయి. ఏపీఎస్‌పీడీసీఎల్‌లో కె.వెంకటేశ్వర్లు (డీవో ఒంగోలు)తో పాటు మరో ఐదుగురు, జిల్లా పరిషత్‌లో బి. ఇందురేఖ, టి.హనుమతంరా వు(ఎంపీడీవో)లతో పాటు మరో ఆరుగురు, డిస్ట్రిక్ పంచాయతీ ఆఫీస్ విభాగంలో పి.అంజి త కుమారితో పాటు మరో ఎనిమిది మంది, విద్యాశాఖలో పీసీహెచ్ వెంకటరెడ్డి, ఎంఆర్ ఆంజనేయులు(ఎంఈవో)లతో పాటు మరో ఏడుగురు, వ్యవసాయ శాఖలో ఎం.నాగార్జున సాగర్, ఇ.నిర్మలకుమారి(ఏడీ)లతో పాటు మరో ఎనిమిది మంది, వైద్య ఆరోగ్యశాఖలో డాక్టర్ జి.లక్ష్మీ పాపారావు (మెడికల్ ఆఫీసర్)తో పాటు మరో 9 మంది మంత్రి నారాయ ణ చేతుల మీదుగా ప్రశంసాపత్రాలను అందుకున్నారు. డ్వామాలో ఎం.శ్యామ్ ప్రసాద్, డి.నరసయ్య (ఎంపీ డీవో)లతో పాటు మరో 16 మంది, డీఆర్‌డీఏలో పి.సునీత (డిస్ట్రిక్ ప్రాజెక్టు మేనేజర్)తో పాటు మరో 19 మంది, జిల్లా స్పోర్ట్ అథారిటీలో జి.వెంకటేశ్వరరావుతో జాతీయ ఖోఖో, బాల్ బ్యాడ్మింటన్ క్రీడాకారులు, జాతీయ కబడ్డీ క్రీడాకారులకు ప్రశంసాపత్రాలను అందజేశారు. సర్వేఅండ్ ల్యాండ్ రికార్డులో కె. సంజీవరావుతో పాటు మరో 49 మంది సర్వేయర్లు, డిప్యూటీ సర్వేయర్లకు, కలెక్టరేట్ విబాగంలో ఎ.రాజ్యలక్ష్మి(కలెక్టరేట్ ఏవో)తో పాటు మరో 9 మంది, రెవెన్యూశాఖలో ఒంగోలు డివిజన్‌లో తహసీల్దార్లు ఆర్. శ్రీనివాసులు(చీరాల), ఎస్కే నయూమ్ అహ్మద్(కొరిశపాడు), టి.చిరంజీవి (కేఆర్ఆర్ఎల్‌సీ)తో పాటు మరో 19 మందికి, కందుకూరు డివిజన్‌లో తహసీల్దార్లు పి.విద్యాసాగరుడు(పొదిలి), శిల్ప(కొండపి), ఎస్‌వీ సుబ్బారావు(వీవీపాలెం)తో పాటు మరో 13 మంది, మార్కాపురం డివిజన్‌లో డి.సరోజిని(ఏవో ఆర్డీవో ఆఫీస్), ఎస్.ఉషారాణి(కంభం), జీఎస్ఎం ప్రసాద్(అర్ధవీడు)తో పాటు మరో 16 మందికి మంత్రి నారాయణ ప్రశంసాపత్రాలను అందజేశారు.

పీడీసీసీ బ్యాంకులో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

ఒంగోలు విద్య : జిల్లా సహకార కేంద్ర బ్యాంకు (పీడీసీసీ)లో మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. జాతీయ జెండాను బ్యాంకు చైర్మన్ ఈదర మోహన్‌బాబు ఆవిష్కరించి మాట్లాడారు. ప్రస్తుతం అనుభవిస్తున్న స్వాతంత్ర్య ఫలాలు ఎందరో త్యాగధనుల త్యాగల ఫలితమేనని తెలిపారు. భావితరాలకు కూడా ఈ స్వాతంత్ర్య ఫలాలను అందించాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. సహకార బ్యాంకు ద్వారా రైతులకు అందిస్తున్న కార్యక్రమాలను వివరించారు. అనంతరం సహకార సంఘాల్లో చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్‌గా పనిచేస్తున్న సిబ్బందికి ఒక్కొక్కరికి రూ. లక్ష ఓవర్ డ్రాఫ్టు సదుపాయాన్ని కలుగజేస్తూ ఉత్తర్వులను ఈదర మోహన్‌బాబు అందజేశారు. కార్యక్రమంలో బ్యాంకు సీవో కుంబా రాఘవయ్య, డిప్యూటీ జనరల్ మేనేజర్ ఎ.వేణుగోపాలరావు, బ్యాంకు ఉద్యోగుల సంఘ అద్యక్షుడు జి.ఏసుపాదం, కార్యదర్శి డి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



జెండా వందనం చేస్తున్న బ్యాంకు చైర్మన్ ఈదర మోహన్‌బాబు, సిబ్బంది

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 5,7

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): విద్యార్థులకు అడ్మిషన్లు లభిస్తాయి. ఫలితాలు ఉల్లాసం కలిగిస్తాయి. సోదరీ, సోదరుల విషయాల్లో శుభ పరిణామాలు సంభవం. ఒక సమాచారం ఉల్లాసం కలిగిస్తుంది. ప్రేమలు ఫలిస్తాయి.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): ఇల్లు, స్థల సేకరణ ప్రయత్నాలు ఫలిస్తాయి. ఆనుకున్న డబ్బు సకాలంలో చేతికి అందుతుంది. ఇంటి కోసం విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం.

మిథునరాశి: (మే21-జూన్21): విద్యా సంస్థల్లో ప్రవేశంపై ఒక నిర్ణయానికి వస్తారు. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లకు అనుకూలం. వాహనాల కొనుగోలుకు అనుకూల సమయం. కీలకమైన మెయిల్స్, పత్రాలు అందుకుంటారు. కొత్త పరిచయాలు ఏర్పడతాయి.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): ఆర్థిక వ్యవహారాలకు సంబంధించిన ఒత్తిడి తగ్గుతుంది. వేడుకలు, శుభకార్యాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. ఫొటోగ్రఫీ, గ్రానైట్, గ్రాఫిక్స్, రచనా రంగాల వారికి ప్రోత్సాహకరం.

సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): పొదుపు పథకాలు, పెట్టుబడులపై దృష్టి సారిస్తారు. శుభకార్యాలు, వేడుకలు ఉల్లాసం కలిగిస్తాయి. సహకార సంఘాలు, బ్యాంకులతో పనులు పూర్తవుతాయి. బృంద కార్యక్రమాల్లో కీలక పాత్ర పోషిస్తారు.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): ప్రముఖులను కలుసుకుంటారు. వృత్తి, వ్యాపారాల్లో గత అనుభవంతో లక్ష్యాలు సాధిస్తారు. సినీ, రాజకీయ, ప్రభుత్వ రంగాల వారు గౌరవ పదవులు అందుకుంటారు. సంకల్పం నెరవేరుతుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): వివాహాది శుభకార్యాలు, సమావేశాల్లో కీలకపాత్ర పోషిస్తారు. ఆర్థికపరమైన వ్యూహాలు, ప్రణాళికలు అమలు చేస్తారు. బంధుమిత్రుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. సంకల్పం నెరవేరుతుంది.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): రుణాలు, పెట్టుబడుల విషయంలో పెద్దల సహకారం లభిస్తుంది. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. రుణాలు మంజూరవుతాయి. ఇంక్రిమెంట్లు లభిస్తాయి. సంస్మరణల్లో పాల్గొంటారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): వివాహాది శుభకార్యాల్లో పాల్గొంటారు. శ్రీవారు, శ్రీమతి వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది. స్పెక్యులేషన్లు లాభిస్తాయి. ప్రియతముల నుంచి శుభ సందేశాలు అందుకుంటారు. రక్షణ, న్యాయ రంగాల వారికి శుభప్రదం.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): వ్యవసాయం, వ్యాపార రంగంలోని వారికి నిధులు సర్దుబాటవుతాయి. సహోద్యోగుల ఆంతరంగిక విషయాలు చర్చకు వస్తాయి. విందు, వినోదాలతో ఉల్లాసంగా గడుపుతారు. ఉద్యోగుల నియామకాలకు అనుకూలం.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): ప్రేమానుబంధాలు బలపడతాయి. చిన్నారులు, ప్రియతముల విషయాల్లో శుభ పరిణామాలు సంభవం. పెట్టుబడులు లాభిస్తాయి. వివాహాది, శుభకార్యాల్లో పాల్గొంటారు. సంకల్పం నెరవేరుతుంది.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): గృహారంభ, ప్రవేశాలకు అనుకూలం. వేడుకలకు ఏర్పాట్లు చేస్తారు. సీట్లు, స్థలం మార్పు కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. చేపట్టిన పనులు పట్టుదలతో పూర్తిచేస్తారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

నేతలే ఇసుకాసురులు!

- **వారికి కొమ్ముకాస్తున్న అధికారులు**
- **పాలేటిలో విచ్చలవిడిగా తవ్వకాలు**

జరుగుమల్లి: జరుగుమల్లి ప్రాంతంలోని పాలేరు అడ్డాగా ఇసుక అక్రమ వ్యాపారం జోరుగా సాగుతోంది. పాలేరు ప్రాంతాన్ని కొందరు అధికార పార్టీ నాయకులు, ప్రతిపక్షపార్టీ నాయకులు కుమ్మక్కై తమ ఆధీనంలోకి తెచ్చుకుని ఇసుకను కొల్లగొడుతున్నారు. స్థానిక అవసరాలకే నిర్దేశిత రీచ్‌లలో ఇసుకను ఉచితంగా తీసుకునే అవకాశం ఉన్నప్పటికీ ట్రక్కుకు కొంత ధరలు నిర్ణయించి వసూళ్ల పర్వం కొనసాగిస్తున్నారు. పాలేటి పరివాహకప్రాంతాల్లోని భూములు కొనుగోలుచేసి వాటిలో ఇసుక తీయిస్తూ అక్రమాలకు పాల్పడుతున్నారు. ఇసుకపై ప్రభుత్వం గతంలో చేపట్టిన విధానంతో జరిగిన నష్టాన్ని పూడ్చాలనే ఉద్దేశంతో ఇసుక నిర్ణయాన్ని సరళీకరిస్తుంటే కిందస్థాయి నేతలు అక్రమార్జనే మార్గంగా వ్యవహరిస్తుండంతో ప్రభుత్వ ఆదేశాలు తుంగలో కలుస్తున్నాయి.

పాలేరు పరివాహక ప్రాంతం అడ్డాగా ఇసుక అక్రమ క్వారీయింగ్ జోరుగా సాగుతోంది. నిబంధనలకు విరుద్ధంగా కె.బిట్రగుంట, వావిలేటిపాడు, జరుగుమల్లి, చింతలపాలెం గ్రామాల నుంచి నిత్యం వందలాది ట్రాక్టర్లు ఇసుక తరలివెళ్తోంది. ప్రభుత్వం స్థానిక అవసరాలకు ఇసుక ఉచితంగా వినియోగించుకొవచ్చని ఇచ్చిన ఆదేశాలను కొందరు నాయకులు ఆదాయ మార్గంగా మార్చుకున్నారు. యథేచ్ఛగా తవ్వకాలు చేస్తున్నారు. గతంలో ఇక్కడ అధికారిక ఇసుక రీచ్ ఉంది. దీన్ని ఆసరాగా చేసుకుని చేసుకొని ఈ వ్యహహారం సాగిస్తున్నారు. కె.బిట్రగుంట గ్రామానికి చెందిన ట్రాక్టరు అయితే రూ.400లు, బయట ప్రాంతాలకు చెందిన ట్రాక్టర్లయితే రూ.700లు చొప్పున ఇసుక లోడింగ్ చేసే కూలీల చేతనే వసూళ్లు చేయిస్తున్నారు.

నేతల ప్రమేయం

ఇసుక అక్రమరవాణాలో గత ప్రభుత్వ హయాం నుంచి ఇక్కడ అక్రమ రవాణా నేతల కనుసన్నల లోనే జరుగుతుండేది. గత ప్రభుత్వ హయాంలో మాజీ ఎంపీపీ, స్థానిక నేతలు ఒక వర్గం కాగా, ప్రస్తుతం అధికారపార్టీకి చెందిన స్థానిక నేతలు, ప్రతిపక్షానికి చెందిన స్థానిక నేతలు కలసి భూమిని కొనుగోలు చేసి రవాణా చేస్తున్నారు. ఇందుకు దళితులకు చెందిన అసైన్‌మెంట్ భూములను అక్రమరవాణాలో వాడుకుంటున్నారు. ప్రతిపక్షపార్టీకి చెందిన ముగ్గురు నాయకులు కలసి 21 ఎకరాలు భూమి కొనుగోలు చేశారు. ఇందులో జరుగుమల్లి దళితులకు చెందిన 10 ఎకరాల భూమిని అధికారపార్టీకి చెందిన నాయకులు ప్రతిపక్ష పార్టీకి చెందిన నాయకుడి వద్ద నుంచి రెండు రెట్లు అధికంగా చెల్లించి కొనుగోలు చేసినట్లు సమాచారం.



ఇసుక తరలి పోవడంతో కళలేని పాలేరు

తాగునీటి పథకాలు, బ్రిడ్జి సమీపంలో తవ్వకాలు

ఇదిలా ఉంటే పగలు పట్టా భూముల్లో రాత్రిళ్లు బ్రిడ్జి సమీపంలో, తాగునీటి పథకాల చెంత యథేచ్ఛగా అక్రమ తవ్వకాలు చేస్తున్నారు. ఆయా ప్రాంతాల్లో ఇష్టారీతిన ఇసుక తవ్వడంతో ప్రమాదం పొంచి ఉందని ప్రజలు ఆందోళనలు చెందుతున్నారు.

కె.బిట్రగుంట గ్రామంలో ఇసుక అక్రమ వ్యవహారంపై పలుమార్లు అధికారులు కోర్టుల చుట్టూ తిరగాల్సివచ్చింది. కె.బిట్రగుంట గ్రామానికి చెందిన వ్యక్తి లోకాయుక్తకు వెళ్లడంతో అప్పటి కలెక్టర్‌కు కోర్టు సమన్లు కూడా జారీ చేసింది. తదుపరి ప్రభుత్వం ఈ ప్రాంతంలో ఇసుక రీచ్ ఏర్పాటు చేసిన సమయంలో ఇక్కడి అనధికారికంగా ఇసుక రవాణా జరిగిందంటూ వచ్చిన ఫిర్యాదుల మేరకు రూ.18లక్షల ఫెనాల్టీ విధించగా తిరిగి నేతల ఒత్తిడితో రూ.2లక్షలకు తగ్గించినట్లు సమాచారం. గత ప్రభుత్వ హయాంలో ఇదే ప్రాంతంలో ఇసుక అక్రమాలు జరుగుతున్నాయనే తీరుపై ప్రస్తుత ఎమ్మెల్యే అప్పటి అధికార యంత్రాంగంపై ఒత్తిడి తెచ్చి అక్రమాలకు అడ్డుకట్ట వేయించారు. అయితే, ఇదే ప్రాంతంలో ప్రస్తుతం అధికార, ప్రతిపక్ష పార్టీల నాయకులు కుమ్మక్కయి ఇసుక అక్రమాలకు పాల్పడుతుండటంపై పలు విమర్శలు వినవస్తున్నాయి.

అడుగంటుతున్న భూగర్భజలాలు

పాలేరులో విచ్చలవిడిగా ఇసుక తవ్వకాలు చేస్తుండటంతో ఆయా ప్రాంతాల్లో భూగర్భజలాలు మరింత లోతుకు పోతున్నాయి. గతంలో ఈ ప్రాంతంలో ఎక్కడ చూసినా 20అడుగుల లోతులో నీరు లభ్యమయ్యేది. గడచిన రెండు సంవత్సరాలుగా బోర్లలో నీరు అందక రక్షత పథకాలు అడుగంటడంతో పాటు నూతనంగా బోర్లు పడక తీవ్ర ఇక్కట్లు పడ్డారు. నీటి లభ్యత తగ్గి పలుగ్రామాల్లో పథకాలు కూడా మూలనపడ్డాయి. దీనికితోడు పాలేటికి వరద ప్రవాహం లేకపోవడంతో ఇసుక మేటలు తొలగిపోయాయి. దీంతో పాలేరు బీడు మయంగా మారింది. ఇప్పటికైనా అధికారులు ప్రత్యేక దష్టి పెట్టి ఇసుక అక్రమ దందాకు అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ఇసుక అక్రమ రవాణా అరికట్టేందుకు చర్యలు

ఇసుక అక్రమ రవాణా జరిగే ప్రాంతాలను గుర్తించాం. వీఆర్వోలతో మాట్లాడి ఎక్కడైతే రీచ్ ఉందో అది తప్ప, మిగిలిన ప్రాంతాలలో తవ్వకాలు నిలిపివేయిస్తాం.

● **కిషోర్, ఇన్‌చార్జ్ తహసీల్దార్**





తేనీటి విందుకు హాజరైన ఎమ్మెల్సీ కరణం, ఎస్పీ ఏసుబాబు, ఎమ్మెల్యేలు గొట్టిపాటి, ముత్తుముల తదితరులు

ప్రజాప్రతినిధులకు, అధికారులకు కలెక్టర్ తేనీటి విందు

- **ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు**

ఒంగోలు కలెక్టరేట్ : భారత 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా కలెక్టర్ వాడరేవు వినయ్‌చంద్ మంగళవారం రాత్రి కలెక్టర్ బంగ్లాలో ప్రజాప్రతినిధులు, అదికారులు, వివిధ రంగాల్లోని ప్రముఖులకు తేనేటి విందు ఇచ్చారు. పలు రంగాల ప్రముఖులు, ప్రజాప్రతినిధులు పాల్గొనగా కలెక్టర్ వినయ్‌చంద్ స్వాగతం పలికారు. శాసనమండలి సభ్యుడు కరణం బలరామకృష్ణమూర్తి, కందుకూరు శాసనసభ్యుడు పోతుల రామారావు, గొట్టిపాటి రవికుమార్, ఎం.ఆశోక్ రెడ్డి, డాక్టర్ స్వామి, జిల్లా ఎస్పీ సత్యఏసుబాబు, జాయింట్ కలెక్టర్ నాగలక్ష్మీ ఎస్, డీఆర్వో ప్రభాకర్ రెడ్డిలు పాల్గొన్నారు. ఆర్డీవోలు కే. శ్రీనివాసరావు, మల్లికార్జున, వివిధ శాఖల అధికా రులు కేటీ వెంకయ్య, ఎన్, పోలప్ప, ఎంఎస్ ముర ళీ, చంద్రశేఖరయ్య, సంజివరెడ్డి, శ్రీనివాసరావు, లక్ష్మీసుధ, లక్ష్మీదుర్గ, డాక్టర్ బి.రవి, డాక్టర్ యా స్మిన్ తదితరులు పాల్గొన్నారు. కలెక్టర్ బంగ్లాలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.



సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న చిన్నారులకు జ్ఞాపికలను అందజేసిన కలెక్టర్



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న స్పీకర్ కోడెల, పక్కన డాక్టర్ రాయపాటి

గుంటూరులో విజయ్ డిజిటల్స్ ఎలక్ట్రానిక్ గృహోపకరణాలు

- **ప్రారంభించిన స్పీకర్ కోడెల శివ ప్రసాదరావు**

గుంటూరు (కార్పొరేషన్): గత 35 సంవత్సరాలుగా ఉత్తమ శ్రేణి ఎలక్ట్రానిక్ గృహోపకరణాలను గుంటూరు, ప్రకాశం, కృష్ణా జిల్లాల ప్రజలకు అందిస్తున్న ఎలక్ట్రానిక్ గృహోపకరాణాల అగ్రశ్రేణి సంస్థ విజయ్ డిజిటల్ గుంటూరు మహాత్మా గాంధీ ఇన్నర్ రింగ్ రోడ్డులో విశాలమైన అతి పెద్ద మెగా షోరూంను ఆంధ్రప్రదేశ్ శాసన సభ స్పీకర్ డాక్టర్ కోడెల శివ ప్రసాదరావు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంగళవారం జాతీయ జెండాను ఆవిష్కరణ చేసి అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి షోరూంను ప్రారంభించారు. ఈ జ్యోతి ప్రజ్వలన కార్యక్రమంలో డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, స్వాతంత్ర్య సమరయోధులు కర్నాటి లక్ష్మీనారాయణ, విజయ్ డిజిటల్ గ్రూప్ సంస్థల వ్యవస్థాపకులు జవ్వాది గంగాధరరావు, జవ్వాది ఉషాకిరణ్, జవ్వాది రాహుల్, జవ్వాది జయశ్రీ, జవ్వాది గోకుల్, జవ్వాది శిరీష పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ కోడెల మాట్లాడుతూ విజయ్ డిజిటల్ వారు అతి పెద్ద విశాలమైన తమ 14వ మెగా షోరూంను గుంటూరు మహాత్మా గాంధీ ఇన్నర్ రింగ్ రోడ్డులో ప్రారంభించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో జవ్వాది జయశ్రీ, జవ్వాది గోకుల్, జవ్వాది శిరీష తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

జిల్లా వ్యాప్తంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ఒంగోలు పోలీసు గ్రౌండ్స్‌లో జరిగిన వేడుకల్లో జిల్లా ఇన్‌చార్జి మంత్రి నారాయణ పాల్గొని జెండా ఎగురవేశారు. కలెక్టర్ వినయ్‌చంద్, ఎస్పీ ఏసుబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రుణాలు పంపిణీ చేశారు. స్వాతంత్ర్య సమరయోధులను సత్కరించారు. అనంతరం ఆయా పాఠశాలల విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టాల్స్‌ను మంత్రి నారాయణ సందర్శించారు.


బ్యాటరీ సైకిల్ తొక్కుతున్న మంత్రి నారాయణ, కలెక్టర్ వినయ్‌చంద్, ఎస్పీ ఏసుబాబు


స్వాతంత్ర్య సమరయోధులను సత్కరించిన మంత్రి నారాయణ


పొదుపు సంఘాలకు చెక్కుల పంపిణీ


డ్వాక్రా ఉత్పత్తుల స్టాల్ పరిశీలన


పాల్గొన్న వివిధ శాఖల అధికారులు


గిరిజన మహిళల నృత్యాలు


ఇండియా చిత్రపట ఆకారంలో కంభం పబ్లిక్ స్కూల్ విద్యార్థులు


ఇండియా చిత్రపట ఆకారంలో కొమరోలు ఎస్‌బీఎన్ఆర్ఎం విద్యార్థులు


పాల్గొన్న ప్రజాప్రతినిధులు


అద్దంకి సోషల్ వెల్ఫేర్ స్కూల్ విద్యార్థుల దేశభక్తి గీతం


ఒంగోలు సోషల్ వెల్ఫేర్ విద్యార్థులు


సాయిబాబా సెంట్రల్ స్కూల్ విద్యార్థుల గీతాలాపన


ఐ లవ్ ఇండియా దేశభక్తి గీతానికి డ్రీమ్స్ విద్యార్థుల ప్రదర్శన


జవహర్ నవోదయ విద్యార్థినుల ప్రదర్శన


వేషధారణల్లో అమరావతి ఖ్యాతిని వివరిస్తూ మాంటిస్సోరి విద్యార్థుల ప్రదర్శన

ఉత్తమ అధికారులకు ప్రశంసాపత్రాలు


ప్రశంసాపత్రం అందుకుంటున్న బి.వి.సాయికుమారి(జెడ్పీ సీఈవో) కె.శ్రీనివాసరావు(ఆర్డీవో, ఒంగోలు), మల్లికార్జున(ఆర్డీవో, కందుకూరు), మురళి(పీడీ, డీఆర్‌డీఏ), పోలప్ప(పీడీ, డ్వామా), కె.టి.వెంకయ్య(సీపీవో), పి.శ్రీనివాసరావు(పీడీ, హౌసింగ్), జె.మురళీకృష్ణ(పీడీ, వ్యవసాయ), ఎన్.ఎస్.ఎస్.వి.ప్రసాద్(డీపీవో), విజయభాస్కర్(డీఈవో), డా..రవి(స్టెప్ సీఈవో), డా..యాస్మిన్(డీఎంహెచ్‌వో), జె.ఆనందకుమార్(డీఐసీ జీఎం), చంద్రశేఖరయ్య(పీఆర్ ఎస్ఈ)


సంజీవరెడ్డి(ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ), లక్ష్మీకుమారి(ట్రెజరీ డీడీ), జయచంద్రారెడ్డి(డీఎఫ్‌వో), జెన్నమ్మ(ఏడీ, ఉద్యానశాఖ), బి.రామచంద్రరావు(ఏడీ, మైన్స్), ఉదయరాణి(ఏఎస్పీ), శివారెడ్డి(ఏఆర్), లావణ్య(డీఎస్పీ, మార్కాపురం), నాయక్(సీఐ), హైమారావు(సీఐ, అద్దంకి)



రూ.128.87 కోట్ల యూనిట్ల పంపిణీ

ఒంగోలు కలెక్టరేట్ : భారత 71వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా స్థానిక పోలీస్ కల్యాణ మండపంలో మంగళవారం జరిగిన వేడుకల్లో జిల్లా ఇన్‌చార్జి మంత్రి నారాయణ, కలెక్టర్ వాడరేవు వినయ్‌చంద్‌లు రూ.128.87 కోట్ల విలువైన యూనిట్లను పంపిణీ చేశారు. బ్యాంకు లింకేజిల కింద డీఆర్‌డీఏ, మెప్మాల ఆధ్వర్యంలో 2990 మందికి, ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు, వ్యవసాయ శాఖ ద్వారా 3452 మందికి యూనిట్లను అందజేశా రు. డీఆర్‌డీఏ వెలుగు ద్వారా బ్యాంకు లింకేజి కింద 1526 గ్రూపులు, స్త్రీ నిధి కింద 416 గ్రూపులు, మెప్మా ఆధ్వర్యంలో బ్యాంకు లింకేజి కింద 958 గ్రూపులు, సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ ప్రోగ్రాం కింద 90 యూనిట్లను పంపిణీ చేశారు. వ్యవసాయ శాఖ 81 మందికి, ఎస్సీ కార్పొరేషన్ ద్వారా బ్యాంకు లింకేజి కింద 3040 మందికి, భూమి కొనుగోలు పథకం కింద 120 మందికి, ఎస్ఎస్ఎఫ్‌డీసీ కింద 110 మందికి, బీసీ కార్పొరేషన్ ద్వారా 39 మందికి, కాపు కార్పొరేషన్ ద్వారా 34 మంది లబ్ధిదారులకు, వికలాంగుల సంక్షేమశాఖ ద్వారా 24 మందికి మూడు చక్రాల సైకిళ్లు, వివిధ రకాల యూనిట్లను మంత్రి నారాయణ పంపిణీ చేశారు.

స్వాతంత్ర్య సమరయోధులకు సత్కారం

కాగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుల ను జిల్లా ఇన్‌చార్జి మంత్రి నారాయణ సత్కరించారు. స్వాతంత్ర్య సమరయోధు లు అశ్వర్ధనారాయణ, వందనతో పాటు ప్రకాశం పంతులు మనుమడు టంగుటూరి గోపాలకృష్ణను సత్కరించారు.

ఆకట్టుకున్న వివిధ శాఖల స్టాల్స్

ఆయా శాఖల ఆధ్వర్యంలో అమలు చేస్తున్న పథకాలను వివరిస్తూ ఏర్పాటు చేసిన స్టాల్స్ విశేషంగా ఆకట్టుకున్నాయి. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సేంద్రి య విధానం, తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆదాయం, చేపడుతున్న కార్యక్రమాలను వివరిస్తూ స్టాల్స్‌ను ఏర్పాటు చేశారు. ఆయూష్, ఉద్యానవన శాఖ, ఏపీఎంఐపీ, గృహ నిర్మాణ శాఖ, జిల్లా పంచాయతీ ఆఫీస్, జిల్లా నీటి యాజమాన్య సంస్థ, డీఆర్‌డీఏ, మత్స్యశాఖ, ఎస్టీ కార్పొరేషన్, వైద్యఆరోగ్యశాఖ, మెప్మా, బీసీ, కాపు కార్పొరేషన్, స్త్రీ శిశు సంక్షేమశాఖల ఆధ్వర్యంలో స్టాల్స్ ఏర్పాటు చేశారు. పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో మంత్రి నారాయణ చేతుల మీదుగా లబ్ధిదారులకు గ్యాస్ కనెక్షన్లను మంజూరు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వి.వినయ్‌చంద్, జిల్లా ఎస్పీ సత్యఏసుబాబు, జాయింట్ కలెక్టర్ నాగలక్షితో పాటు పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని విద్యాశాఖ ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. భారతఖ్యాతిని ప్రతిబింబించే విధంగా సాంస్కృతిక కార్యక్రమాలు కొనసాగాయి. సాంస్కృతిక కార్యక్రమాలను జిల్లా ఇన్‌చార్జి మంత్రి డాక్టర్ పి.నారాయణ, శాసనమండలి సభ్యులు కరణం బలరామకృష్ణమూర్తి, మాగుంట శ్రీనివాసులురెడ్డి, పోతుల సునీత, శాసనసభ్యులు దామచర్ల జనార్దన్, స్వామి, కలెక్టర్ వాడరేవు వినయ్‌చంద్, ఎస్పీ సత్య ఏసుబాబు, జాయింట్ కలెక్టర్ నాగలక్ష్మితో పాటు పలువురు అధికారులు, వివిధ రంగాల ప్రముఖులు తిలకించారు. నిర్మల హైస్కూలు విద్యార్థులు మా తెలుగు తల్లికి మల్లెపూదండ గీతం, సాయిబాబా సెంట్రల్ స్కూలు విద్యార్థులు స్వాగతం..స్వాగతం.. దేశభక్తి గీతాలాపనలు ఆకట్టుకున్నాయి. మాంటిస్సోరి స్కూలు విద్యార్థులు నవ్యాంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి ఖ్యాతిని వివరిస్తూ చేసిన నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. జవహర్ నవోదయ విద్యాలయం, అద్దంకి సోషల్ వెల్ఫేర్ స్కూలు, ఒంగోలు సోషల్ వెల్ఫేర్ స్కూలు విద్యార్థులు ప్రదర్శించిన పాడవోయ్.. భారతీయుడా... డ్రీమ్స్ స్కూలు విద్యార్థులు ఐ లవ్ ఇండియా... అంటూ దేశభక్తి గీతాలకు ప్రదర్శనలిచ్చారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో ప్రదర్శనలిచ్చిన పాఠశాలలకు మంత్రి చేతులమీదుగా బహుమతులను అందజేశారు.

KIND : JLHJMOCE :: BEST : ------

పోలిక పరీక్ష

మోడల్ - 2

1. **GAME: EmAg :: PLAY : -------**
ఎ) YaLp బి) YAlp సి) yalP డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: Game పదాన్ని అపసవ్య దిశలో మొదట పెద్ద అక్షరం, తదుపరి చిన్న అక్షరం విధానంలో రాశారు. అలాగే PLAYను అపసవ్య దిశలో మొదట పెద్ద అక్షరం, తరవాత చిన్న అక్షరం రాస్తే YaLp సమాధానమవుతుంది.

2. **RENT: UOFS :: SOFT : --------**
ఎ) UHQT బి) VGQT సి) UGPT డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: RENTకు+1 చేస్తే R +1 = S, E+1 =F, N + 1 = O, T+ 1 = U అంటే SFOU. దీనిని రివర్స్ ఆర్డర్‌లో రాస్తే UOFS అయింది. అలాగే SOFT కు +1 చేస్తే తదుపరి అక్షరాలు S+ 1 = T, O + 1 = P, F + 1 = G, T + 1 = U, అంటే TPGU. దీనిని రివర్స్ ఆర్డర్‌లో రాస్తే UGPT సమాధానమవుతుంది.

3. **KIND : JLHJMOCE :: BEST : ------**
ఎ) ACDERSTU బి) ACDFRTSU
సి) AFCDRSTU డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: K కు వెనక, తదుపరి అక్షరాలు J L
I కు వెనక, తదుపరి అక్షరాలు H J
N కు వెనక, తదుపరి అక్షరాలు M O
D కు వెనక, తదుపరి అక్షరాలు C E
వీటిని వరసగా రాస్తే JLHJMOCE
అలాగే BEST లోని ప్రతి అక్షరానికి వెనక, తదుపరి అక్షరాలు రాస్తే ACDFRTSU సమాధానమవుతుంది.

4. **FOUND: ENTMC :: GIVEN : -----**
ఎ) FHUDM బి) EGVCM
సి) FHVCM డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: FOUND పదంలోని ప్రతి అక్షరానికి -1 చేయాలి. అంటే అక్షరం వెనక అక్షరం రాయగా F-1= E, O-1= N, U-1 = T, N-1 = M, D- = C అంటే ENTMC
అలాగే GIVENలో ప్రతి అక్షరానికి - 1/వెనక అక్షరం రాస్తే
G - 1 = F, I - 1 = H, V - 1 = U, E - 1 = D, N - 1 = M
FHUDM సమాధానమవుతుంది.

5. **SMILE : DKHLR :: EXIST : -------**
ఎ) RSHWD బి) SRHWD
సి) RSHDW డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: SMILE పదంలోని ప్రతి అక్షరానికి వెనక



Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special

అక్షరం రాస్తే
S - 1= R, M- 1 = L, I - 1 = H, L- 1 = K, E - 1 = D
అంటే RLHKD దీనిని రివర్స్‌లో రాస్తే DKHLR అయింది. అలాగే EXIST పదంలోని ప్రతి అక్షరానికి వెనక అక్షరం రాసి తరవాత వాటిని రివర్స్‌లో రాస్తే SRHWD సమాధానమవుతుంది.

6. **MAP : 30 :: AIM : --------**
ఎ) 23 బి) 24 సి) 26 డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: MAPలో M అంటే 13వ అక్షరం. A అంటే మొదటి అక్షరం. P అంటే 16వ అక్షరం. 13+1+16= 30. అలాగే AIMలో A అంటే మొదటి అక్షరం, I అంటే 9వ అక్షరం, M అంటే 13వ అక్షరం కాబట్టి 1 + 9 + 13 = 23 సమాధానమవుతుంది.

7. **EXAM: VCZN :: NOTE :-------**
ఎ) MLGV బి) GLVM
సి) GLMV డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: సవ్యదిశలో ఐదో అక్షరం E
అపసవ్య దిశలో ఐదో అక్షరం V
సవ్యదిశలో 24వ అక్షరం X
అపసవ్యదిశలో 24వ అక్షరం C
సవ్యదిశలో మొదటి అక్షరం A
అపసవ్యదిశలో మొదటి అక్షరం Z
సవ్యదిశలో 13వ అక్షరం M
అపసవ్యదిశలో 13వ అక్షరం N
అలాగే NOTEకు అపసవ్యదిశలో ఆయా సంఖ్యల అక్షరాలు రాస్తే MLGV సమాధానమవుతుంది

8. **CALM : 158 :: LONG: --------**
ఎ) 130 బి) 148 సి) 120 డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: అపసవ్యదిశలో 24 వ అక్షరం C
అపసవ్యదిశలో 26 వ అక్షరం A
అపసవ్యదిశలో 15 వ అక్షరం L
అపసవ్యదిశలో 14వ అక్షరం M
24 + 26 + 15 + 14 = 79. దీనికి రెట్టింపు 158
అలాగే LONG లోని అక్షరాలకు అపసవ్యదిశలో సంఖ్యలు వరసగా
15 + 12 + 13 + 20 = 60. దీనికి రెట్టింపు 120

9. **PARTNER: OBPUKFN :: CREATOR : --------**
ఎ) BSCBNPQ బి) BSCBQPN
సి) BBCSPQN డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ:
16 1 18 20 14 15 18 3 18 5 1 20 15 18
P A R T N E R C R E A T O R
-1 +1 -2 +1 -3 +1 -4 -1 +1 -2 +1 -3 +1 -4
O B P U K F N B S C B Q P N
15 2 16 21 11 6 14 2 19 3 2 17 16 4

10. **MISTAKE : IAEMSTK :: TEACHER: --------**
ఎ) EAETCHR బి) TACHEER
సి) ACETEHE డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: MISTAKE పదంలో అచ్చులకు (A, E, I, O, U) సంబంధించిన అక్షరాలను ముందుగా, తదుపరి మిగిలిన అక్షరాలు రాశారు. అలాగే TEACHER పదంలో అచ్చుల అక్షరాలు ముందుగా రాసి తరవాత మిగిలిన అక్షరాలు రాస్తే EAETCHR సమాధానమవుతుంది

11. **COUSIN: NSOCUI :: REASON:--------**
ఎ) NRSEAO బి) AESONR
సి) NSERAO డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ:
1 2 3 4 5 6 — 6 4 2 1 3 5
C O U S I N — N S O C U I
1 2 3 4 5 6 — 6 4 2 1 3 5
R E A S O N — N S E R A O

12. **KING : TMRP :: NIKE : ------**
ఎ) PRVM బి) VPRM సి) PRMY d) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: KING పదాన్ని రివర్స్‌లో రాస్తే GNIK ఇప్పుడు
సవ్య దిశలో ఏడో అక్షరం G
అపసవ్యదిశలో ఏడో అక్షరం T
సవ్యదిశలో 14వ అక్షరం N
అపసవ్యదిశలో 14వ అక్షరం M
సవ్యదిశలో 9వ అక్షరం I
అపసవ్యదిశలో 9వ అక్షరం R
సవ్యదిశలో 11వ అక్షరం K
అపసవ్యదిశలో 11వ అక్షరం P
ఇప్పుడు KING పదం TMRPగా మారింది
అలాగే NIKE పదాన్ని రివర్స్‌లో రాయగా EKIN వస్తుంది. ఇప్పుడు
సవ్యదిశలో 5వ అక్షరం E
అపసవ్యదిశలో 5వ అక్షరం V
సవ్యదిశలో 11వ అక్షరం K
అపసవ్యదిశలో 11వ అక్షరం P
సవ్యదిశలో 9వ అక్షరం I
అపసవ్యదిశలో 9వ అక్షరం R
సవ్యదిశలో 14వ అక్షరం N
అపసవ్యదిశలో 14వ అక్షరం M
కాబట్టి VPRM సమాధానమవుతుంది

13. **EAR : 90 :: BIG : --------**
ఎ) 126 బి) 128 సి) 104 డి) 118
సమాధానం: ఎ
వివరణ: EAR పదంలో వర్ణమాల ప్రకారం E అంటే 5వ అక్షరం. A అంటే మొదటి అక్షరం. R అంటే 18వ అక్షరం. 5, 1, 18 లను గుణించగా 90 వస్తుంది. అలాగే BIG పదంలో B అంటే 2వ అక్షరం, I అంటే 9వ అక్షరం, G అంటే 7వ అక్షరం. 2, 9, 7 లను గుణించగా 126 వస్తుంది. సమాధానం 126

14. **SMILE : TOLPJ :: LAUGH : --------**
ఎ) CKMMX బి) MCXKM
సి) CXKMM డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ:
19 13 9 12 5 — 12 1 21 7 8
S M I L E — L A U G H
+1 +2 +3 +4 +5 — +1 +2 +3 +4 +5
T O L P J — M C X K M
20 15 12 16 10 — 13 3 24 11 13

15. **ICE: HAB::BIG : -------**
ఎ) AGD బి) DAG సి) GAD డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ:
9 3 5 — 2 9 7
I C E — B I G
-1 -2 -3 — -1 -2 -3
H A B — A G D
8 1 2 — 1 7 4

16. **TABLE : UDGSN :: CHAIR: ----------**
ఎ) DKERAG బి) DKFPA
సి) DKFPZ డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ:
20 1 2 12 5 — 3 8 1 9 18
T A B L E — C H A I R
+1 +3 +5 +7+9 — +1 +3 +5 +7+9
U D G S N — D K F P A
21 4 7 19 14 — 4 11 6 16 27

గమనిక: Z తరవాత A ను 27వ అక్షరంగా భావిస్తారు

మోడల్ - 3

సంఖ్యలతో పోలిక పరీక్ష

ఈ విభాగానికి సంబంధించిన ప్రశ్నల్లో ఒక అంకెను దానికి ఒక రకమైన సంబంధాన్ని ఇస్తారు. మరో అంకె ఇచ్చి ఆ అంకెకు కూడా అలాంటి సంబంధాన్నే తెలపమని అడుగుతారు.

1. **5: 125 :: 7: --------**
ఎ) 348 బి) 369 సి) 343 డి) 386
సమాధానం: సి
వివరణ: 5కి ఘనం 125 అలాగే 7 కి ఘనం 343

2. **11: 132 :: 14 : --------**
ఎ) 210 బి) 228 సి) 232 డి) 248
సమాధానం: ఎ
వివరణ: 11^2 + 11 = 121 + 11 = 132 అలాగే 14^2 + 14 = 196 + 14 = 210

3. **20:44:: 35: ----------**
ఎ) 85 బి) 74 సి) 88 డి) 92
సమాధానం: బి
వివరణ: 20 x 2 +4 = 44 అలాగే 35 x 2 +4 = 74 సమాధానమవుతుంది

4. **5:120:: 8: ---------**
ఎ) 502 బి) 512 సి) 508 డి) 504
సమాధానం: డి
వివరణ: 5 ఘనం 5^3 - 5 = 125 - 5= 120 అలాగే 8^3 - 8= 512 - 8 = 504

5. **3:27 :: 5: ---------**
ఎ) 120 బి) 125 సి) 315 డి) 425
సమాధానం: బి
వివరణ: 27 అనేది 3కి ఘనం అలాగే 125 అనేది 5కి ఘనం

6. **I + K : 60 :: L + T : ----------**
ఎ) 96 బి) 99 సి) 105 డి) 120
సమాధానం: ఎ
వివరణ: I + K అంటే 9 + 11 = 20. 20x3 = 60
I అంటే 9వ అక్షరం, K అంటే 11 వ అక్షరం అలాగే L + T అంటే 12 + 20 = 32. 32x 3= 96
L అంటే 12 వ అక్షరం, T అంటే 20 వ అక్షరం

7. **3: 81 :: 4 : ----------**
ఎ) 196 బి) 240 సి) 128 డి) 256
సమాధానం: డి
వివరణ: 3 x 3 x3 x 3 = 81 అలాగే 4 x 4 x 4 x 4 = 256

ఉద్యోగాలు

ముంబై పోర్ట్ ట్రస్ట్

ముంబై పోర్ట్ ట్రస్ట్ స్పోర్ట్స్ క్లబ్ - స్పోర్ట్స్ ట్రైనీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు: 56**
గేమ్స్ వారీ ఖాళీలు: అథ్లెటిక్స్ 5, షటిల్ బ్యాడ్మింటన్ 3, బాడీ బిల్డింగ్ 2, క్రికెట్ 8, ఫుట్‌బాల్ 9, హాకీ 9, కబడ్డీ 7, టేబుల్ టెన్నిస్ 2, వాలీబాల్ 6, వెయిట్ లిఫ్టింగ్ 5
అర్హత: ఆయా స్పోర్ట్స్ విభాగాలకు సంబంధించి జాతీయ/ అంతర్జాతీయ స్థాయిల్లో (2014, 2015, 2016 సంవత్సరాల్లో) పార్టిసిపేట్ చేసి ఉండాలి.
వయసు: ఆగస్టు 10 నాటికి 18 నుంచి 26 ఏళ్ల మధ్య ఉండాలి. ఎంపికైన ట్రైనీ స్పోర్ట్స్ అభ్యర్థులకు స్టయిపెండ్ కింద నెలకు రూ.15,000 + కిట్ రూ.10,000(ఏడాదికి) + మెడిక్లెయిమ్ + యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ రూ.3,500(ఏడాదికి) చెల్లిస్తారు. షేరింగ్ బేసిస్ మీద నివాస సౌకర్యం కల్పిస్తారు.
దరఖాస్తు ఫీజు: రూ.100
ఆఫ్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 31
చిరునామా: Jt General Secretary Mumbai Port Trust Sports Club, 2nd Floor, Railway Managers Building, Ramjibhai Jamani Marg, Near Vasant hotel, Ballard Estate, Mumbai - 400001
వెబ్‌సైట్: http://mumbaiport.gov.in

నిట్ రూర్కెలా

రూర్కెలాలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (నిట్)- **టీచింగ్ పోస్టుల** భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు: 203**
పోస్టులు: ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్
అర్హత: బిఇ/ బిటెక్/ బిఆర్క్/ ఎం ఆర్క్/ ఎంబిఏ/ పీజీడీబీఎంతోపాటు పీహెచ్‌డీ పూర్తిచేసి ఉండాలి.
ఎంపిక: రాత పరీక్ష, టెక్నికల్, పర్సనల్ ఇంటర్వ్యూ
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబరు 11
వెబ్‌సైట్: www.nitrkl.ac.in

ప్రాథమిక హక్కులను రాజ్యాంగంలో ఎక్కడ పొందుపరిచారు?


ప్రాథమిక హక్కులు

1. మానవుడు సంపూర్ణంగా, పరిపూర్ణంగా సర్వతోముఖాభివృద్ధి చెందడానికి ఏవి ఉపయోగపడతాయి?
ఎ) ప్రాథమిక హక్కులు బి) ప్రాథమిక విధులు
సి) ఆదేశిక సూత్రాలు డి) ఏదీకాదు
2. ఒక రాజ్యం లక్షణం, స్వభావం అది ప్రజలకు అందించే హక్కుల ఆధారంగా తెలుస్తుందని ఎవరు పేర్కొన్నారు?
ఎ) మహాత్మాగాంధీ బి) నెహ్రూ
సి) హెచ్.జె.లాస్కీ డి) జె.డబ్ల్యూ.గార్నర్
3. ప్రాథమిక హక్కులు సాధారణ చట్టాల కంటే అత్యున్నతమైనవి అని పేర్కొన్న సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి?
ఎ) హెచ్.జె.కానియా బి) కె.జి.బాలకృష్ణన్
సి) పతంజలిశాస్త్రి డి) ఎవరూ కాదు
4. జాతీయ ఉద్యమ కాలంలో 'స్వరాజ్' అనే బిల్లును (1895) ప్రతిపాదించి అందులో భారతీయులకు 'వాక్, భావ ప్రకటన' స్వేచ్ఛలను అందించాలని తొలిసారి డిమాండ్ చేసింది?
ఎ) అనిబిసెంట్ బి) మహాత్మాగాంధీ
సి) సర్దార్ వల్లభాయ్ పటేల్ డి) తిలక్
5. 1925లో 'Common wealth of India' అనే బిల్లును ప్రతిపాదించి అందులో ఐరిష్ రిపబ్లికన్లకు అందించిన హక్కులను భారతీయులకు కూడా ఇవ్వాలని డిమాండ్ చేసింది ఎవరు?
ఎ) అనిబిసెంట్ బి) బాలగంగాధర్ తిలక్
సి) గాంధీ డి) సర్దార్ వల్లభాయ్ పటేల్
6. భారతీయులకు ప్రాథమిక హక్కులు కల్పించాలని ఏ సమావేశంలో భారత జాతీయ కాంగ్రెస్ (1931) తొలిసారిగా డిమాండ్ చేసింది?
ఎ) మద్రాస్ సమావేశం బి) కరాచీ సమవేశం
సి) కలకత్తా సమావేశం డి) ఏదీకాదు
7. 1935 భారత ప్రభుత్వ చట్టంలో కొన్ని ప్రాథమిక హక్కులను బ్రిటిషర్లు భారతీయులకు అందిస్తుండగా అడ్డుకొన్నవారు?
ఎ) మింటో - మార్లే బి) మాంటెగ్ - చెమ్స్‌ఫర్డ్
సి) లార్డ్ రీడింగ్ - సర్‌జాన్ సైమన్
డి) గాంధీ - అంబేద్కర్
8. 1944-45లో ప్రాథమిక హక్కుల పరిశీలనపై జాతీయ కాంగ్రెస్ ఎవరి అధ్యక్షతన ఒక సమన్వయ సంఘాన్ని ఏర్పాటు చేసింది?
ఎ) సర్ తేజ్‌బహదూర్ సప్రూ బి) పటేల్
సి) అనిబిసెంట్ డి) బాలగంగాధర్ తిలక్
9. రాజ్యాంగ పరిషత్తు ఎవరి అధ్యక్షతన ప్రాథమిక హక్కుల సలహా సంఘాన్ని ఏర్పాటు చేసింది?
ఎ) జె.బి.కృపలాని బి) బి.ఎన్.రావ్
సి) నెహ్రూ డి) సర్దార్ వల్లభాయ్ పటేల్
10. ప్రాథమిక హక్కుల సలహా సంఘాన్ని రాజ్యాంగ పరిషత్తు ఎప్పుడు ఏర్పాటు చేసింది?
ఎ) 1946 బి) 1947 సి) 1948 డి) 1949
11. ప్రాథమిక హక్కుల సలహా సంఘంలో సభ్యుల సంఖ్య?
ఎ) 54 బి) 64 సి) 55 డి) 65
12. ప్రాథమిక హక్కుల ఉపసలహా సంఘం అధ్యక్షుడు?
ఎ) బి.ఎన్.రావ్ బి) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్
సి) కె.ఎం.మున్షీ డి) జె.బి.కృపలాని
13. ప్రాథమిక హక్కులను రాజ్యాంగ నిర్మాతలు ఏ దేశ రాజ్యాంగం నుంచి స్వీకరించారు?
ఎ) అమెరికా బి) రష్యా సి) ఫ్రాన్స్ డి) ఐర్లాండ్
14. ప్రాథమిక హక్కులను రాజ్యాంగంలో ఎక్కడ పొందుపరిచారు?
ఎ) 1వ భాగం 1-4 ఆర్టికల్స్
బి) 2వ భాగం 5-11 ఆర్టికల్స్
సి) 3వ భాగం 12-35 ఆర్టికల్స్
డి) 4వ భాగం 36-51 ఆర్టికల్స్
15. జాతీయ అత్యవసర పరిస్థితుల్లో ప్రాథమిక హక్కులను తాత్కాలికంగా రద్దు చేసే అధికారం ఎవరికి ఉంది?
ఎ) పార్లమెంట్ బి) రాష్ట్రపతి
సి) సుప్రీంకోర్టు డి) కేంద్ర ప్రభుత్వం
16. ఏ ప్రాథమిక హక్కు ఐదు అధికరణలను కలిగి ఉంది?
ఎ) సమానత్వపు హక్కు
బి) స్వాతంత్ర్యపు హక్కు
సి) మతస్వాతంత్ర్యపు హక్కు
డి) పీడనాన్ని నిరోధించే హక్కు
17. రాజ్యాంగం పౌరుడికి కల్పించిన ప్రాథమిక హక్కులు ఎన్ని?
ఎ) 5 బి) 6 సి) 7 డి) 8
18. ఆస్తి హక్కును ఏ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా ప్రాథమిక హక్కుల జాబితా నుంచి తొలగించారు?
ఎ) 1976, 42వ రాజ్యాంగ సవరణ చట్టం
బి) 1978, 44వ రాజ్యాంగ సవరణ చట్టం
సి) 1956, 7వ రాజ్యాంగ సవరణ చట్టం
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ చట్టం
19. ప్రస్తుతం ఆస్తిహక్కును చట్టబద్ధమైన హక్కుగా మారుస్తూ ఏ అధికరణంలో పొందుపరిచారు?
ఎ) 31వ అధికరణం బి) 31(ఎ)వ అధికరణం
సి) 300వ అధికరణం డి) 300(ఎ)వ అధికరణం



కొమ్ము సుందర్‌రాజు

జనరల్ స్టడీస్ - ఇండియన్ పాలిటీ



20. ఏ అధికరణం భారత పౌరులకు ఆరు రకాల ప్రాథమిక స్వేచ్ఛలను ప్రసాదిస్తుంది?
ఎ) 14వ అధికరణం బి) 17వ అధికరణం
సి) 19వ అధికరణం డి) 21వ అధికరణం
21. వాక్, భావప్రకటన స్వేచ్ఛలను ఏ అధికరణం తెలుపుతుంది?
ఎ) 19(1-ఎ) బి) 19(1-బి) సి) 19(1-సి) డి) 19(1-డి)
22. చలనచిత్రాలు, వార్తాపత్రికలు, నవలలు ఏ అధికరణం ద్వారా భావప్రకటన వ్యక్త పరచవచ్చు?
ఎ) 18వ బి) 19(1-ఎ) సి) 21వ డి) 21(ఎ)
23. జీవించే హక్కు గురించి తెలిపే అధికరణం?
ఎ) 19వ బి) 20వ సి) 21వ డి) 22వ
24. ఏ ఒక్క పౌరుడిని 'చట్టం పేర్కొన్న పద్ధతి మినహా' మరోవిధంగా అతడి జీవనానికి, స్వేచ్ఛకు భంగం కల్గించరాదు అని తెలిపే అధికరణం?
ఎ) 21వ బి) 22వ సి) 23వ డి) 24వ
25. 6-14 ఏళ్లలోపు బాలబాలికలకు ఉచిత, నిర్బంధ విద్యను అందించాలని తెలిపే అధికరణం?
ఎ) 20వ బి) 20(ఎ) సి) 21వ డి) 21(ఎ)
26. ఏ రాజ్యాంగ సవరణ ద్వారా 21(ఎ) ఆర్టికల్‌ని రాజ్యాంగంలో చేర్చారు?
ఎ) 1976, 42వ రాజ్యాంగ సవరణ
బి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
సి) 2001, 85వ రాజ్యాంగ సవరణ
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ
27. నిర్బంధంలోకి తీసుకొన్న వ్యక్తిని 24 గంటలలోపు సమీప న్యాయస్థానం, న్యాయమూర్తి ముందు హాజరుపరచాలని తెలిపే అధికరణం?
ఎ) 20వ బి) 21వ సి) 22వ డి) 23వ
28. మానవ అక్రమ రవాణా, వెట్టిచాకిరి వంటి అమానుష చర్యలు నిషేధమని తెలిపే ప్రాథమిక హక్కు?
ఎ) సమానత్వపు హక్కు బి) స్వాతంత్ర్యపు హక్కు
సి) మతస్వాతంత్ర్యపు హక్కు
డి) పీడనాన్ని నిరోధించే హక్కు
29. అస్పృశ్యత నివారణను తెలిపే అధికరణం?
ఎ) 17వ బి) 18వ సి) 19వ డి) 20వ
30. అమల్లో ఉన్న చట్టాన్ని అతిక్రమించనిదే ఏ ఒక్క వ్యక్తిని దోషిగా పరిగణించరాదని తెలిపే అధికరణం?
ఎ) 19వ బి) 20వ సి) 21వ డి) 22వ
31. అత్యవసర పరిస్థితి కాలంలో సైతం రద్దుకాని అధికరణలు?
ఎ) 17, 18 బి) 19వ సి) 20, 21 డి) 23, 24
32. స్త్రీలు, బాలబాలికల అక్రమ రవాణా నిరోధక చట్టాన్ని ఎప్పుడు రూపొందించారు?
ఎ) 1956 బి) 1975 సి) 1986 డి) 2002
33. ప్రభుత్వం నిషేధించిన సంస్థలు, సంఘాలను ఏర్పాటు చేసుకోరాదని తెలిపే అధికరణం?
ఎ) 19(1-ఎ) బి) 19(1-బి) సి) 19(1-సి) డి) 19(1-డి)
34. భారతదేశంలో ప్రధాని మొదలుకొని సామాన్య పౌరుడి వరకు చట్టం దృష్టిలో అందరూ సమానులే అని తెలిపే అధికరణం?
ఎ) 14వ బి) 15వ సి) 16వ డి) 17వ
35. 'అస్పృశ్యత' పదాన్ని ఉపయోగించరాదని ఏ హైకోర్టు తీర్పు ఇచ్చింది?
ఎ) మద్రాస్ బి) మైసూరు
సి) బొంబాయి డి) ఢిల్లీ
36. ఆయుధాలు ధరించకుండా, శాంతియుతంగా సమావేశాలను ఏర్పాటు చేసుకొనే స్వేచ్ఛను ఏ అధికరణం ద్వారా కల్పించారు?
ఎ) 19(1-ఎ) బి) 19వ సి) 19(1-బి) డి) 19(1-డి)
37. ప్రతి పౌరుడు భారతదేశంలోని ఏ ప్రాంతంలోనైనా స్థిర నివాసం ఏర్పాటు చేసుకోవచ్చు. కానీ జమ్మూకశ్మీర్, గిరిజన ప్రాంతాల్లో స్థిర నివాసం ఏర్పాటు చేసుకోరాదు అని తెలిపే అధికరణం?
ఎ) 19(1-ఎ) బి) 19(1-సి) సి) 19(1-డి) డి) 19(1-ఇ)
38. మతవ్యాప్తి, మత అభివృద్ధికి ఖర్చు చేసిన వ్యయంపై పన్నులు చెల్లించనక్కరలేదు అని తెలిపే అధికరణం?
ఎ) 27వ బి) 28వ సి) 29వ డి) 30వ
39. మైనార్టీలు విద్యా సంస్థలను ఏర్పాటు చేసుకోవచ్చు అని తెలిపే అధికరణం?
ఎ) 30వ బి) 31వ సి) 31(ఎ) డి) 31(బి)
40. ప్రాథమిక హక్కులకు భంగం వాటిల్లినప్పుడు పౌరుడు ఏ అధికరణం ప్రకారం సుప్రీం కోర్టును ఆశ్రయించవచ్చు?
ఎ) 30వ బి) 31వ సి) 32వ డి) 33వ
41. ప్రాణరక్షణ గురించి తెలిపే ఆర్టికల్?
ఎ) 17వ బి) 19వ సి) 20వ డి) 21వ
42. ఆస్తి హక్కు(31వ అధికరణం)పై సవరణ, పరిమితులను విధించే అధికారం 368 అధికరణం ప్రకారం పార్లమెంట్‌కు లేదు అని సుప్రీంకోర్టు ఏ కేసులో తీర్పు ఇచ్చింది?
ఎ) గోలక్‌నాథ్ Vs పంజాబ్ (1967)
బి) కేశవానందభారతి Vs కేరళ(1973)
సి) మినర్వామిల్స్ Vs ఢిల్లీ(1980)
డి) ఎ.కె.గోపాలన్ Vs మైసూర్(1950)
43. నిర్బంధించిన వ్యక్తిని 24 గంటల్లోపు కోర్టుకు హాజరుపరిచే రిట్?
ఎ) హెబియస్ కార్పస్ బి) మాండమస్
సి) ప్రొహిబిషన్ డి) సెర్షియోరరీ
44. మత స్వేచ్ఛ గురించి తెలిపే అధికరణం?
ఎ) 23వ బి) 24వ సి) 25వ డి) 29వ
45. ఏ అధికరణం ప్రకారం బలహీన వర్గాలు తమ భాష, సంస్కృతులను పరిరక్షించుకోవచ్చు?
ఎ) 29వ బి) 30వ సి) 31వ డి) 32వ
46. పార్లమెంట్, శాసనసభ్యులు రూపొందించే చట్టాలు ప్రాథమిక హక్కులకు విరుద్ధంగా ఉంటే అవి చెల్లవని తెలిపే అధికరణం?
ఎ) 12వ బి) 13వ సి) 14వ డి) 15వ
47. నేరం రుజువు కానిదే శిక్ష విధించరాదని తెలిపే అధికరణం?
ఎ) 19వ బి) 20వ సి) 21వ డి) 22వ
48. సాయుధ దళాల ప్రాథమిక హక్కులపై ఎవరు షరతులు విధిస్తారు?
ఎ) రాష్ట్రపతి బి) రక్షణశాఖ
సి) సుప్రీంకోర్టు డి) పార్లమెంట్
49. అర్హత లేకుండా పదవిలో కొనసాగడాన్ని నివారించే రిట్?
ఎ) హెబియస్ కార్పస్ బి) మాండమస్
సి) ప్రొహిబిషన్ డి) కో-వారెంట్
50. భారత రాజ్యాంగ చరిత్రలో స్వేచ్ఛ హక్కుకు సంబంధించి తొలి కేసు?
ఎ) ఎ.కె.గోపాలన్ Vs మైసూరు(1950)
బి) మేనకాగాంధీ కేసు(1978)
సి) గోలక్‌నాథ్ Vs పంజాబ్(1967)
డి) కేశవానందభారతి Vs కేరళ(1973)

సమాధానాలు

1) ఎ	9) డి	17) బి	25) డి	34) ఎ	43) ఎ
2) సి	10) బి	18) బి	26) డి	35) బి	44) సి
3) సి	11) సి	19) డి	27) సి	36) సి	45) ఎ
4) డి	12) డి	20) సి	28) డి	37) డి	46) బి
5) ఎ	13) ఎ	21) ఎ	29) ఎ	38) ఎ	47) బి
6) బి	14) సి	22) బి	30) బి	39) ఎ	48) డి
7) సి	15) బి	23) సి	31) సి	40) సి	49) డి
8) ఎ	16) ఎ	24) ఎ	32) ఎ	41) డి	50) ఎ
			33) సి	42) ఎ	

ఉద్యోగాలు

ఐఐఎస్ఇఆర్‌బి

భోపాల్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (ఐఐఎస్ఇఆర్‌బి)- **నాన్ టీచింగ్ పోస్టుల** భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 10
పోస్టులు: డిప్యూటీ రిజిస్ట్రార్ 1, సీనియర్ సైంటిఫిక్ ఆఫీసర్ 1, సైంటిఫిక్ ఆఫీసర్ (ఫిజిక్స్) 1, మెడికల్ ఆఫీసర్ 1, టెక్నికల్ సూపరింటెండెంట్ (కంప్యూటర్ సైన్స్) 1, సైంటిఫిక్ సూపరింటెండెంట్ (బయాలజీ) 1, అసిస్టెంట్ ఇంజనీర్ (సివిల్) 1, టెక్నికల్ అసిస్టెంట్ 1, అసిస్టెంట్ సెక్యూరిటీ ఆఫీసర్ 1, ఆఫీస్ అసిస్టెంట్ (లీగల్) 1
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబరు 8
వెబ్‌సైట్: http://recruitment.iiserb.ac.in/IIS-ERB

యూపీఎస్సీ

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **ఖాళీలు:** 54
పోస్టులు - ఖాళీలు: అసిస్టెంట్ డైరెక్టర్ - కెమిస్ట్రీ 1, అసిస్టెంట్ ఇంజనీర్ 3, స్పెషలిస్ట్ గ్రేడ్ 3 అసిస్టెంట్ ప్రొఫెసర్ 37, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ 6, డ్రిల్లర్ ఇన్‌ఛార్జ్ 5, లెక్చరర్ 2
అర్హత: పోస్టును అనుసరించి బిఇ/ బిటెక్/ ఎమ్మెస్సీ/ ఎంబిబిఎస్/ ఎండి/ ఎమ్మెస్/ డిఎం/ ఎంసిహెచ్ ఉత్తీర్ణతతోపాటు సంబంధిత రంగంలో కనీసానుభవం ఉండాలి. **ఎంపిక:** రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: www.upsconline.nic.in

నీతి ఆయోగ్

నేషనల్ ఇన్‌స్టిట్యూషన్ ఫర్ ట్రాన్స్‌ఫార్మింగ్ ఇండియా ఆయోగ్ (నీతి ఆయోగ్)- కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు:** 173
పోస్టులు - ఖాళీలు: అడ్వైజర్/ సీనియర్ అడ్వైజర్ 7, జాయింట్ అడ్వైజర్ (ఫ్లెక్సీబుల్) 19, డిప్యూటీ అడ్వైజర్ (ఫ్లెక్సీబుల్) 19, సీనియర్ రీసెర్చ్ ఆఫీసర్ 28, రీసెర్చ్ ఆఫీసర్ (ఫ్లెక్సీబుల్) 28, ఎకనామిక్ ఆఫీసర్ (ఫ్లెక్సీబుల్) 28, ఎకనామిక్ ఆఫీసర్ 44
అర్హత: పోస్టును అనుసరించి పీజీ/ ఎంబిబిఎస్
వయసు: 26 నుంచి 50 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 25, 2017
వెబ్‌సైట్: www.niti.gov.in

గుండె పోటుతో ఎంపీటీసీ మృతి

త్రిపురాంతకం: అన్నసమద్రం ఎంపీటీసీ పచ్చిగొర్ల సామేలు (70) గుండెపోటుతో మంగళవారం మృతి చెందారు. అన్నసముద్రంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ముగించుకుని త్రిపురాంతకం వచ్చిన సామేలు అకస్మాత్తుగా కింద పడిపోవడంతో వినుకొండ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న నాయకులు, అధికారులు సామేలు మృతదేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు


దోర్నాలలో జెండా వందనం చేస్తున్న ఎంపీపీ ప్రభాకర్

అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం
ప్రతి పేదకు ఇల్లు : ఎమ్మెల్యే డేవిడ్‌రాజు

త్రిపురాంతకం: స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని అన్ని పాఠశాలలు, కార్యాలయాల్లో త్రివర్ణ పతాకం రెపరెపలాడింది. తహసీల్దార్ కార్యాలయంలో ఎమ్మెల్యే పాలపర్తి డేవిడ్ రాజు జాతీయ పతాకాన్ని ఎగుర వేశారు. ఎంఈవో కార్యాలయం వద్ద ఎంఈవో మల్లికార్జున్ నాయక్, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ నీలం చెన్నమ్మ, పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ మోటకట్ల సునీత జాతీయ పతాకాలను ఎగుర వేశారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే గృహ లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మం డలంలో 250 గృహాలు మంజూరు చేయగా త్రిపురాంతకం పంచాయతీకి 110 గృహాలను కేటాయించామన్నారు. ఒక్కో గృహానికి లక్షా 50 వేల రూపాయలు ఇస్తున్నామని, పేదలందరూ ఇల్లు కట్టుకొని సంతోష జీవితాన్ని గడపాలన్నది ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్ష అని పేర్కొన్నారు. త్రిపురాంతకం చెరువు అభివృద్ధికి అంచనాలు పంపామని త్వరలోనే నిధులు మంజూరవుతాయన్నారు. త్రిపురాంతకంలోని ఎన్ఎస్పీ కాలనీ రహదారి, ఉత్తరం బజారులో సీసీ రోడ్లు వేయించాలని స్థానిక నాయకులు కోరగా ప్రతిపాదనలు తయారు చేసి పంపాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో తహసీల్దార్ జి.జయపాల్, ఎంపీడీవో మాణిక్యరావు, ఎస్ఐ త్యాగరాజు, నాయకులు ఊట్ల వెంకటేశ్వర్లు, జయ ప్రకాష్, రామిరెడ్డి పాల్గొన్నారు.


పుల్లలచెరువులో జెండా ఎగురవేస్తున్న తహసీల్దార్

పలువురికి ఉత్తమ సేవా పురస్కారాలు

పలువురు అధికారులకు ఉత్త మ సేవా పురస్కారాలు అం దా యి. రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ఏవీ న రసింహంకు ఒంగోలులో మంత్రి నారాయణ, కలెక్టర్ వినయ్‌చంద్ చేతుల మీదుగా పురస్కారం అందుకున్నారు. వెలుగు కార్యాలయంలో డీఎంజీగా పనిచేస్తున్న ఎం.వెంకిరెడ్డి, వెలుగు సీసీ సత్యనారాయణ రెడ్డి, విశ్వనాధపురం వీవో ఏ విజయలక్ష్మి పీడీ మురళీ పురస్కారాలు అందించారు.

ఎర్రగొండపాలెం : ఎందరో త్యాగధనుల పోరాట ఫలితమే స్వాతంత్ర్య దినోత్సవం అని ఎమ్మెల్యే డేవిడ్‌రాజు, జడ్పీ మాజీ చైర్మన్ డా. మన్నె రవీంద్ర అన్నారు. మంగళవారం స్వాతంత్ర్య దిన్సోవాన్ని పట్టణంతోపాటు అన్ని గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో కార్యాలయం, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, గురుకుల పాఠశాల వద్ద ఎమ్మెల్యే జాతీయ జెండాను ఎగురవేశారు. పంచాయతీ కార్యాలయం, గౌతమి కాలేజీ, యూపీ పాఠశాల వద్ద డాక్టర్ మన్నె మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో ఎంపీపీ విజయభాస్కర్, సర్పంచి సొరకాయల మంగమ్మ, వార్డు మెంబర్లు పంచాయతీ కార్యదర్శి పి.కిష్ణమూర్తి, వార్డు మెంబర్లు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద డీటీ రమాదేవి, పోలీసు స్టేషన్‌లో సీఐ డీ.మల్లికార్జునరావు, ఎస్ఐ శ్రీనివాసరావు, ఐసీడీఎస్ కార్యాలయం వద్ద సీడీపీవో వెంకటలక్షమ్మ, ప్రభుత్వ వైద్యశాల వద్ద డాక్టరు పాల్, జూనియర్ కాలేజీవద్ద ప్రిన్సిపాల్ వై.బాలశంకరయ్య, నలంద, చైతన్య స్కూళ్ల వద్ద కరస్పాండెంట్‌లు భూమిరెడ్డి పద్మజ, లక్ష్మీఈశ్వరి, బోయలపల్లి, అమానిగుడిపాడు, కొలుకుల, వీరభద్రా పురం, పాఠశాలల్లో హెచ్ఎంలు త్రివర్ణ పతాకాలను ఎగురవేశారు. పట్టణ ఆర్యవైశ్యుల సంఘం ఆధ్వర్యంలో సెంటర్‌లోని గాంధీ, అంబేద్కర్, పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేశారు. ఆదిత్య బీఈడీ, డీఈడీ కాలేజీ ఆవరణలో కరస్పాండెంటు సూరే రమేష్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అమానిగుడిపాడు జడ్పీ ఉన్నత పాఠశాలలో సర్పంచ్ వడ్లమూడి వరలక్ష్మి జాతీయ జెండాను ఆవిష్కరించారు.

పెద్ద దోర్నాల: స్వాతంత్ర్య దినోత్సవాన్ని అన్ని పాఠశాలలు, కార్యాలయాల్లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ ఎంవీ ప్రభాకర్, తహసీల్దార్ కార్యాలయం వద్ద ఇన్‌చార్జి తహసీల్దార్ వేణుగోపాల్, పోలీసు స్టేషన్ వద్ద ఎస్ఐ రామకోటయ్య, పశువైద్యశాల వద్ద వైద్యాధికారిణి నందన, వ్యవసాయ కార్యాలయం వద్ద ఏవో వసంతరావు, ప్రభుత్వ ఉన్నత పాఠశాల వద్ద జడ్పీటీసీ అమిరెడ్డి రామిరెడ్డి, ఏకలవ్య గురుకుల బాలికల పాఠశాల వద్ద ప్రిన్సిపాల్ చిట్టిబాబు, కస్తూర్బా గురుకుల బాలికల పాఠశాల వద్ద ఎల్.అనూష, మోడల్ స్కూల్ వద్ద కె.నయోమి, ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద ప్రిన్సిపాల్ బాషా, అటవీ శాఖ కార్యాలయం వద్ద ఇన్‌చార్జి రేంజి అధికారి సుబ్బారావు, వసంత జూనియర్ కళాశాల వద్ద, భ్రమరాంబ డిగ్రీ కళాశాల వద్ద ఎంపీపీ ప్రభాకర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమాల్లో టీడీపీ నాయకులు బట్టు సుధాకర్ రెడ్డి, మందలపు వెంకటేశ్వర రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు ఖాశింవలీ, వెంకటేశ్వర్లు, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రసాద్, ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


త్రిపురాంతకంలో జాతీయ జెండాను ఎగురవేస్తున్న ఎమ్మెల్యే డేవిడ్‌రాజు

పుల్లలచెరువు : స్వాత్రంత్య దినోత్సవ వేడుకలను అధికారులు, ప్రజలు సంబరంగా నిర్వహించారు. తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దార్ ఎం.రవికుమార్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ మాకం సుందరరావు జాతీయ జెండాను ఎగురవేశారు. చాపలమడుగు పాఠశాల విద్యార్థులు స్వాతంత్ర్య నాయకుల ఫొటోలతో ర్యాలీ నిర్వహించారు. ఎంపీడీవో, ఎమ్మార్సీ కార్యాలయంలో ఎంఈవో రాంసింగ్ నాయక్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ మాధవరావు, బీసీ, ఎస్టీ, కస్తూర్బా పాఠశాలలు, పిడికిటివానిపల్లె, పుల్లలచెరువు జడ్పీ తదితర పాఠశాలల్లో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది.

పెద్దారవీడు: స్వాత్రంత్య దినోత్సవాన్ని తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాల్లో ఎంపీపీ ఏరువ భాగలక్ష్మి, చిన్నకోటిరెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో ఈవోఆర్డీ సురేష్ బాబు, ఆర్ఐ బ్రమరాంబ, వీఆర్వో శ్రీనివాసరెడ్డి, లక్ష్మీరెడ్డి, సత్యనారాయణరెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి లింగాల అబ్రహం, మల్లికార్జున, మల్లి కార్జున్ నాయక్, వీఆర్ఏలు, వీఆర్వోలు, ఉపాధ్యాయులు చంద్రశేఖర్ పాల్గొన్నారు. ప్రభుత్వ పాఠశాల ల అభివృద్ధికి తోడ్పడతామని యూపీఎల్ డిస్ట్రిబ్యూటర్ వై. కోటి రెడ్డి, సేల్స్ మేనేజర్ వై.సౌరిరెడ్డి అన్నారు. మండలంలోని ఏనుగులదిన్నెపాడు జడ్పీ ఉన్నత పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు షేక్ మీరావలి, ఉపాధ్యాయులు, యూపీఎల్ సిబ్బంది పాల్గొన్నారు.


వైపాలెంలో జెండా వందనం చేస్తున్న ఎమ్మెల్యే డేవిడ్‌రాజు, డా.మన్నె రవీంద్ర

వీఆర్వో లక్ష్మీప్రసాద్‌కు ఉత్తమ అవార్డు

ఎర్రగొండపాలెం : వీరభద్రాపురం వీఆర్వో గోపాలుని లక్ష్మీప్రసాద్ ఉత్తమ వీఆర్వోగా పురస్కారాన్ని అందుకున్నారు. స్వాతంత్ర్య వేడుకల్లో భాగంగా మంత్రి నారాయణ, కలెక్టర్ వినయ్‌చంద్ చేతులమీదుగా అందుకున్నారు. తహసీల్దార్ ఎం.రత్నకుమారి, ఉద్యోగులు, వీఆర్వోలు లక్ష్మీప్రసాద్‌ను అభినందించారు.


అవార్డునందుకుంటున్న వీఆర్వో లక్ష్మీప్రసాద్

మండల అధికారులకు ఉత్తమ సేవా పురస్కారాలు

పెద్దారవీడు: విద్యావనరుల శాఖ అధికారి సీహెచ్‌పీ వెంకటరెడ్డి ఉత్తమ సేవా అవార్డును మంత్రి నారాయణ, కలెక్టర్ వినయ్‌చంద్ చేతుల మీదుగా అందుకున్నారు. అలాగే సర్వేయర్ నారి గురవయ్యకు ఉత్తమ సేవా పురస్కారం అందుకున్నారు. ఈ సందర్భంగా అధికారులు, సిబ్బంది అభినందించారు.


అవార్డునందుకుంటున్న ఎంఈవో వెంకటరెడ్డి

దివ్య దర్శన యాత్రకు తరలిన భక్తులు

పుల్లలచెరువు : రాష్ట్ర ప్రభుత్వం పేద భక్తుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన దివ్య ద ర్శన యాత్రకు భక్తులు తరలివెళ్లారు. మంగళవారం పుల్లలచెరువు నుంచి 4 బస్సులలో 200 మంది భక్తులు సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప లు గ్రామాల నుంచి దివ్య దర్శ నానికి బయలుదేరారు. పుల్లలచెరువులో రామాలయం నుంచి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సమరసత సేవా ఫౌండేషన్ జి ల్లా ధర్మ ప్రచారక్ తన్నీరు శ్రీనివాస్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, హిందు పేద భక్తులకు ప్రభుత్వం పూర్తి ఉచితంగా 7 దేవాలయాల్లో దివ్య దర్శనం కోసం ఉచిత ఏర్పాట్లు చేసింద ని, పేదలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సంస్థ డివిజన్ కన్వీనరు బాలకోటయ్య, కన్వీనర్ గ్రేస్‌కుమారి, విశ్వహిందు పరిషత్ సభ్యుడు ధనుంజయ్, దేవదాయ శాఖ ప్రతినిధులు మల్లికార్జునరెడ్డి, ప్రవీన్, మహేశ్వరరెడ్డి, రాంబాబు, వీరప్పనాయుడు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

పెద్దారవీడు: ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగ పర్చుకోవాలని ఎం పీపీ ఏరువ భాగ్యలక్ష్మి చిన్నకోటిరెడ్డి అన్నా రు. బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో తహసీల్దార్ ఎన్.వెంకటేశ్వర్లు, ఎంపీడీవో శ్రీనివాసరావు, సర్పంచ్ బ త్తుల నాగమ్మ, ఎంపీటీసీ రిప్కా, చర్చి సంఘ కాపరి గుర్రం శేఖర్ పాల్గొన్నారు. గాడ్ సర్వేంట్ ప్రీమియర్ ఫె లోషిప్ చెన్నై ఆధ్వర్యంలో జరిగిన శిబిరంలో 13 గ్రామాలకు చెందిన ప్రజలకు పరీక్షలు నిర్వహించారు. ఎస్సీ సెల్ అధ్యక్షుడు అబ్రహం, ఆర్ఐ బ్రమరాంబ, వీఆర్వో శీనివాసరెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులకు వితరణ

పెద్ద దోర్నాల: పెద్ద బొమ్మలాపురంలోని ప్రాథమిక పాఠశాలలో టీడీపీ కన్వీనర్ అంబటి వీరారెడ్డి విద్యార్థులకు పలకలు, స్కూల్ బ్యాగులు మంగళవారం పంపిణీ చేశారు. రాజేష్, సింగా ప్రసాదు, వినుకొండ నాగేశ్వరరావు, పోలయ్య వాటిని బహూకరించారు. ఏల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జడ్పీటీసీ అమిరెడ్డి రామిరెడ్డి 10వ తరగతిలో ప్రథమ శ్రేణిలో రాణిం చిన ముగ్గురు విద్యార్థులకు రూ.5వేల అందించారు. కార్యక్రమంలో ఎంపీపీ ప్రభార్, ఎంపీడీవో శ్రీనివాసులు, హెచ్ఎంలు ఎబినేజర్, శ్రీనివాసులు పాల్గొన్నారు. లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో హరే కృష్ణ సంస్థ ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుక నిర్వహించి విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో నిమయ్‌దాస్, అర్చకులు కొండవీటి సుదర్శనాచార్యులు పాల్గొన్నారు.

మహిళలకు కుట్టుమిషన్ల పంపిణీ

మార్కాపురం వన్‌టౌన్ : పొదుపు గ్రూపు మహిళలకు స్థానిక మెప్మా కార్యాలయంలో మంగళవారం 100 కుట్టు మిషన్లు మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ వక్కలగడ్డ రాధిక, టీడీపీ జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షుడు వక్కలగడ్డ మల్లికార్జున్ అందజేశారు. ఈ సందర్భంగా కందుల మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు పొదుపు గ్రూపు మహిళలకు అండగా ఉంటూ రుణాలు మాఫీ చేశారన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఆదాం, కనిగిరి బాల వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ

మార్కాపురం వన్‌టౌన్ : పట్టణంలోని స్థానిక జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో తెలుగు భాష పండితులు ఎం.రవిచంద్రకుమార్ తన కుమారుడు సుభాష్ చంద్ర మన్వీత్ జన్మదిన పురస్కరించుకొని విద్యార్థులకు ఏకరూప దుస్తులు మంగళవారం ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి చేతుల మీదుగా అందజేశారు.

ఉత్తమ తహసీల్దార్‌గా విద్యాసాగరుడు



మంత్రి నుంచి ప్రశంసా పత్రం అందుకుంటున్న తహసీల్దార్ విద్యాసాగరుడు

పొదిలి : ఉత్తమ తహసీల్దార్‌గా పొదిలి తహసీల్దార్ పి.విద్యాసాగరుడు ఎంపిక అయ్యారు. మంగళవారం ఒంగోలు పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఇన్‌చార్జ్ మంత్రి పి.నారాయణ, కలెక్టర్ వినయ్‌చంద్ చేతుల మీదగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. మండలంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు అమల్లో ఆయన చూపించిన ప్రతిభను మెచ్చి ఉత్తమ తహసీల్దార్‌గా ఎంపిక చేశారు. ఇప్పటి వరకు విద్యాసాగరుడు 8 సార్లు ఉత్తమ అధికారిగా అవార్డు పొందడం విశేషం. ఈ సందర్భంగా ఆయనను పలువురు అభినందించారు.

ఉపాధ్యాయుడికి సన్మానం

మార్కాపురం వన్‌టౌన్ : సైన్స్ ఉపాధ్యాయుడు, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత టీఎన్ జగన్నాథ్‌ను స్థానిక జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి మంగళవారం సన్మానించారు. జగన్నాథ్ విద్యార్థులను ప్రోత్సహిస్తూ అనేక జాతీయ అవార్డులు పొందారని ఎమ్మెల్యే కొనియాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

• సినిమాలు

మార్కాపురం

శ్రీనివాస - డిజె
రాధాకృష్ణ - నక్షత్రం
సాయిబాలాజి - ఫిదా
విశ్వేశ్వర - లై
జగదీశ్వరీ - గౌతమ్‌నంద
విజయా - నిన్ను కోరి

పొదిలి

వెంకటేశ్వర - లై
హరికృష్ణ - నేనే రాజు నేనే మంత్రి
రాఘవేంద్ర - జయ జానకి నాయక

వెల్లివిరిసిన జాతీయ భావం

- ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు
- జెండాలను ఆవిష్కరించిన ప్రముఖులు
- అలరించిన విద్యార్థుల ప్రదర్శనలు



మున్సిపల్ కార్యాలయంలో జెండాను ఎగురవేస్తున్న దృశ్యం

మార్కాపురం వన్‌టౌన్ : స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, ఇంజనీరింగ్, అగ్రికల్చర్ కళాశాలల్లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక ఐసీడీఎస్ రూరల్ కార్యాలయంలో సీడీపీవో షేక్ రమిజాభాను, అర్బన్ కార్యాలయంలో సీడీపీవో జి.లక్ష్మీదేవి, స్థానిక ప్రెస్ క్లబ్‌లో ఆర్డీవో పి.కిశోర్ జాతీయ జెండాలను ఎగురవేశారు. పట్టణంలోని సాయిబాలాజీ, కమలా, జీఎంఆర్ విశ్వశాంతి, జీఎస్ఆర్, సాయి చైతన్య, విజ్ఞాన్, ఓం సాయి వికాస్ పాఠశాలలు, శ్రీ సాధన, ఎస్ ఎస్ ఆర్ కళాశాలలో వేడుకలు ఉత్సాహంగా జరిగాయి. ఎక్సైజ్ కార్యాలయంలో ఈఎస్ హనుమంతరావు, రాయల్ మోటార్స్ స్వరాజ్ షోరూంలో టీడీపీ పట్టణ కార్యదర్శి షేక్ ఆదాం సాహెబ్ జాతీయ పతాకాలను ఎగురవేశారు. రీడింగ్ రూంలో అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ ఐ.బాల సుబ్బారావు, గుంటక సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి.

త్యాగధనుల స్ఫూర్తితో జీవించాలి..

త్యాగధనుల స్ఫూర్తితో జీవించి వారి ఆశయాలను నెరవేరుస్తూ దేశాన్ని ప్రేమించాలని ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి అన్నారు. స్థానిక గాంధీ పార్కు, జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో ఆయన జెండాను ఎగురవేశారు.

ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో పి.కిశోర్, డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ ఎన్వీ రామాంజనేయులు, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఉమారాణి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో సాయికుమార్, మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ వక్కలగడ్డ రాధిక జెండాలను ఆవిష్కరించారు. రాష్ట్ర స్వచ్ఛాంధ్ర మిషన్ కార్పొరేషన్ ఉపాధ్యక్షుడు డాక్టర్ సీఎల్, వెంకట రావు, మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, టీడీపీ జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షుడు వక్కలగడ్డ మల్లికార్జున్ పాల్గొన్నారు. కోర్టు ప్రాంగణంలో జిల్లా జడ్జి జి.రామకృష్ణ జాతీయ జెండాను ఆవిష్కరించారు.

ఎస్ఎస్ఆర్ అగ్రికల్చర్ కాలేజీలో..

జాతీయ పతాకాన్ని చైర్మన్ నాదెళ్ళ చంద్రమౌళి ఆవిష్కరించారు. ఎస్ఎస్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ నాదెళ్ళ సుబ్రమణ్యం, ప్రిన్సిపాల్ డాక్టర్ జి. సుబ్బిరెడ్డి, ఏవో శ్రీనివాసరావు పాల్గొన్నారు

జార్జి విద్యా సంస్థల్లో..

కళాశాల సాంకేతిక సలహాదారులు, ఎస్ఎన్‌పాడు ఎమ్మెల్యే డాక్టర్ ఆదిమూలపు సురేష్ ముఖ్య అతిథిగా పాల్గొని జెండాను ఆవిష్కరించారు. పోటీల్లో ప్రతిభ కనబరచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ప్రిన్సిపాల్ డాక్టర్ వై.ఈశ్వరరావు, వైస్ ప్రిన్సిపాల్ రాజబాబు, డీన్ మస్తానయ్య, కార్యదర్శి ఎ.సతీష్ జెండాను పాల్గొన్నారు.

కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ..

కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ అన్నా కృష్ణ చైతన్య, జాయింట్ సెక్రటరీ ధనలక్ష్మి అనూషల ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. గాంధీ మహాత్ముడికి నివాళులర్పించారు.

వీహెచ్ఆర్ విద్యా సంస్థలో

వెన్నా హనుమారెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. సాంస్కృతిక, వ్యాసరచన, ఆటల పోటీల్లో ప్రతిభ కనబరచిన విద్యార్థులకు ఆయన బహుమతులు ప్రదానం చేశారు. ప్రిన్సిపాల్ నాగ శ్రీనివాస్, అధ్యాపకులు పాల్గొన్నారు.



దేశ నాయకుల వేషధారణలో చిన్నారులు

ఎ1 గ్లోబల్ కళాశాలలో

చైర్మన్ మిర్జా షంషీర్ అలిబేగ్ ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించారు. పోటీల్లో ప్రతిభ కనబరచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ప్రిన్సిపాల్ డాక్టర్ సీహెచ్ శ్రీధర్ పాల్గొన్నారు.

జవాన్‌ల సేవలు ప్రశంసనీయం

దేశ రక్షణలో జవాన్‌ల పాత్ర ఎంతో ప్రశంసనీయమని మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. స్థానిక దోర్నాల సెంటరులో జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల 1992-93 బ్యాచ్ విద్యార్థులు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ జవాన్‌లకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. తర్లుపాడు రోడ్డులోని మాజీ సైనికుల సంఘ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగుర వేశారు. అనంతరం 75 సంవత్సరాలు నిండిన మాజీ సైనికులకు సన్మానం నిర్వహించారు.

పొదిలిలో..

పొదిలి : తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ పి.విద్యాసాగరుడు, ఎంపీడీవో కార్యాయలంలో ఎంపీపీ కె.నరసింహారావు పొదిలి పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ గంగవరపు దీప, కోర్టు ఆవరణలో న్యాయమూర్తి ఎస్‌పీ రాఘవేంద్ర, పోలీస్‌స్టేషన్‌లో ఎం.శ్రీనివాసులు, ఎక్సైజ్ కార్యాలయంలో సీఐ దుర్గాప్రసాద్, ఇరిగేషన్ కార్యాలయంలో ఏఈ విశ్వనాథ్, వ్యవసాయ కార్యాలయంలో శ్రీనివాసరెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ మల్లిఖార్జున, ఐసీడీఎస్ కార్యాలయంలో సీడీపీవో లక్ష్మీదేవి, పెన్షన్ భవనంలో సంఘ అధ్యక్షుడు అబ్దుల్లా జెండాలను ఆవిష్కరించారు. ఎస్‌వీకేపీ డిగ్రీ కళాశాలలో కరస్పాండెంట్ జీసీ సుబ్బారావు, జిల్లా పరిషత్ హైస్కూల్‌లో జడ్పీటీసీ సభ్యుడు సాయిరాజేశ్వరరావు, హౌసింగ్ కార్యాలయంలో ఏఈ నారాయణరెడ్డి, సబ్ రిజిష్టర్ కార్యాలయంలో ఎం.ఆదినారాయణరెడ్డి, గీతాంజలి ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో కరస్పాండెంట్ రమేష్‌రెడ్డి జెండాలను ఎగురువేశారు. **తర్లుపాలో...**

తర్లుపాడు : తహసీల్దార్ కార్యాలయంలో బి. చంద్రలీల, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ పులివేముల ఏసుదాసు, హిందు ప్రాథమిక పాఠశాలలో సర్పంచ్ కందుల విజయకళావతి, ఎంఈవో కార్యాలయంలో ఎంఈవో సుజాత, ప్రాథమిక ఆ రోగ్య కేంద్రంలో వైద్యాధికారి రాహుల్, పశువైద్యశాలలో వైద్యాధికారి సురేష్, తుమ్మలచెరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం సీహెచ్ మల్లికార్జున్, చెన్నారెడ్డిపల్లి ప్రాథమిక పాఠశాలలో సర్పంచ్ ఆరికట్ల అంజలి, కలుజువ్వలపాడులో ప్రాథమిక పాఠశాలలో సర్పంచ్ యక్కంటి వెంకట సుబ్బారెడ్డి జెండాలను ఎగుర వేశారు.

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాల కాశిరెడ్డి జెండాను ఎగురవేశారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు పోటీ తత్వంతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. మండలంలోని మీర్జపేట పంచాయతీలోని కారుమానుపల్లిలో మహాత్మాగాంధీ నూతన విగ్రహాన్ని ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి ఆవిష్కరించారు.



ఎన్ఎస్ అగ్రికల్చర్ కాలేజీలో జెండాను ఆవిష్కరిస్తున్న నాదెళ్ల చంద్రమౌళి

వర్షాల కోసం వరుణ యాగం

• 18 నుంచి కార్యక్రమాలు ప్రారంభం • మాజీ ఎమ్మెల్యే కందుల

మార్కాపురం వన్‌టౌన్ : మార్కాపురంలో నెలకొన్న తీవ్ర వర్షాభావ పరిస్థితులు అధిగమించాలని కోరుతూ ఈ నెల 18 నుంచి వరుణ యాగం నిర్వహించనున్నట్టు మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి తెలిపారు. స్థానిక జవహర్ నగర్‌లోని ఆయన స్వగృహంలో మంగళవారం రాత్రి నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 18 నుంచి 20వ తేదీ వరకు యాగాన్ని స్థానిక చెరువు సమీపంలోని చెన్నరాయునిపల్లి వద్ద గల చెన్నకేశవుని విగ్రహం వద్ద నిర్వహిస్తామన్నారు. శృంగేరి పీఠానికి చెందిన పీఠాధిపతులు, రుత్వికులు కార్యక్రమంలో పాల్గొంటారని, కులాలు, మతాలు, పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరూ హాజరై జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్ వక్కలగడ్డ మల్లికార్జున్, చెన్నకేశవ స్వామి ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ యక్కలి కాశి విశ్వనాథం పట్టణ అధ్యక్ష కార్యదర్శులు గుప్తా ప్రసాద్, ఆదాం సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

దాతల సహకారం అవసరం

మార్కాపురం వన్‌టౌన్ : ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు దాతల సహకారం అవసరమని ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి అన్నారు. స్థానిక జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో మీ బడి పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులు మార్తాల శ్రీనివాసరెడ్డి, మార్తాల బాలకృష్ణారెడ్డిలు పాఠశాలలోని అనాథ విద్యార్థులకు మంగళవారం నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు.

డీఎఫ్‌వోకు ప్రశంసా పత్రం

మార్కాపురం వన్‌టౌన్ : మార్కాపురం డీఎఫ్‌వో జయచంద్రారెడ్డి ఉత్తమ డీఎఫ్‌వోగా ప్రశంసా పత్రం మంత్రి నారాయణ చేతుల మీదుగా మంగళవారం అందుకున్నారు. వనం-మనం కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ఈ సత్కారం లభించింది.

ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

పొదిలి : పొదిలిలో కృష్ణాష్టమి వేడుకలను మంగళవారం ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఎస్‌వీకేపీ డిగ్రీ కళాశాల సమీపంలోని శ్రీకృష్ణ గో సంరక్షణ కేంద్రంలో పూజలు నిర్వహించారు. ఉదయం నుంచే మహిళలు అధికసంఖ్యలో గో శాల వద్దకు చేరుకొని శ్రీ కృష్ణుని విగ్రహం వద్ద కొబ్బరి కాయలు కొట్టారు. గో మాతకు పూజలు చేసి, నవరత్నాలు తినిపించారు. గురుస్వాములు గాయత్రి హోమం చేయించారు. సరస్వతీ శిశుమందిర్ విద్యార్థునుల కోలాట ప్రదర్శన ఆకట్టుకుంది. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు సాయిరాజేశ్వరరావు, గోశాల నిర్వాహకులు అప్పల సత్యం, లక్ష్మణ్ నాయుడు, యాదాల మోహన్, నిర్మమహేశ్వరదేవస్థాన చైర్మన్ సామంతపూడి నాగేశ్వరరావు, మాజీ ఏఎంసీ చైర్మన్ ఎర్రమోతు శ్రీనివాసరావు, జిల్లా ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు గునుపూడి భాస్కర్, జిల్లా టీడీపీ కార్యదర్శి శ్రావణి వెంకటేశ్వర్లు, నాయకులు తానికొండ వెంకట్రావు, కల్లూరి సోమయ్య, రాధాకృష్ణ, శేషగిరిరావు, చెంచునారాయణ, సుబ్బారెడ్డి, జీసీ సుబ్బారావు రులు పాల్గొన్నారు.

తర్లుపాడులో..

తర్లుపాడు: తర్లుపాడులోని రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి ఆలయంలో మంగళవారం కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్వామి వారికి అభిషేకాలు, సహస్రనామార్చన, ప్రత్యేక పూజలు చేశారు. సాయం త్రం ఉట్టి కొట్టే కార్యక్రమం జరిగింది. స్వామి వారికి సాయంత్రం పురవీధుల్లో అంగరంగ వైభవంగా గ్రామోత్సవం నిర్వహించారు. భక్తులు స్వామి వారిని దర్శించి కాయకర్పూరాలు సమర్పించారు. ఉభయదాత జనార్ధన్ భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆలయ ఈవో ఈదుల చెన్నకేశవ రెడ్డి, ధర్మకర్త జవ్వాజి విజయభాస్కరరావు, గాయం రామిరెడ్డి, సీతారామయ్య పాల్గొన్నారు.



తర్లుపాడు వేణుగోపాల స్వామి ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు





భలే బబుల్స్

హాంకాంగ్‌లోని విక్టోరియా హార్బర్... సాయంత్రం సమయం. సందర్శకులతో ఆ ప్రాంత మంతా సందడిగా ఉంది. కార్యక్రమం ఎప్పుడు మొదలవుతుందా అని అందరి ముఖాల్లో ఒకటే టెన్షన్. ఆ సమయం రానే వచ్చింది. ఒక్కసారిగా కొన్ని లక్షల గాలి బుడగలతో హార్బర్ మొత్తం నిండిపోయింది. సందర్శకుల ఆనందాలకు అవధులు లేవు. పిల్లలైతే గాలి బుడగలను పట్టుకుంటూ కేరింతలు కొట్టారు. పెద్దలు ఆ సుందరదృశ్యాన్ని తమ మొబైల్‌లో బంధించారు.

గాలి బుడగలను చూస్తే బాల్యం గుర్తొస్తుంది. సరిగ్గా ఆ బాల్యస్మృతులు గుర్తు చేయాలనే ఆలోచనతోనే ఈ బబుల్స్ ప్రాజెక్ట్‌ను ప్రారంభించారు. కొన్ని వేల గాలి (నీటి) బుడగలను గాలిలోకి వదిలే ఈ ప్రాజెక్టుకు 'మెమోరియల్ రీబర్త్' అని పేరు పెట్టారు. హాంకాంగ్‌లోని విక్టోరియా హార్బర్ కేంద్రంగా దీన్ని చేపట్టారు. మూడు మీటర్ల పొడవుండే ఒక ప్రత్యేక యంత్రంపై 50 బబుల్స్‌ను వదిలే పరికరాలను అమర్చారు. వాటిని రకరకాల డైరెక్షన్లలో అమర్చారు. ఈ యంత్రాన్ని హార్బర్ సమీపంలోని సెంటర్‌లో అమర్చారు. ఈ యంత్రంతో ఒక్క నిమిషానికి 10 వేల బబుల్స్‌ను గాలిలోకి వదిలారు. కొన్ని నిమిషాల్లోనే కొన్ని లక్షల బబుల్స్‌తో హార్బర్ మొత్తం నిండిపోయింది. అంతే.... ఆ ప్రాంతమంతా సందర్శకుల కేరింతలతో హడావిడిగా మారింది. ఒక్కసారిగా సందర్శకులు తమ ఫోన్‌లకు పనిచెప్పారు. సెల్ఫీలు దిగుతూ, ఫొటోలు తీస్తూ ఆనందంగా గడిపారు. హార్బర్ బ్యాక్‌డ్రాప్‌లో బబుల్స్‌ను చూస్తూ సందర్శకులు తమ బాల్యస్మృతులను గుర్తుచేసుకున్నారు.

- ❖ ఒక్క నిమిషానికి 10 వేల బబుల్స్ గాలిలోకి వదిలారు. అంటే 20 నిమిషాల్లో లక్షల గాలి బుడగలు గాలిలో చేరాయి.
- ❖ హార్బర్ బ్యాక్‌డ్రాప్‌లో బబుల్స్ కనిపించేలా ఏర్పాటు చేయడంతో ఆ ప్రాంతం కనువిందుగా మారింది.
- ❖ కొన్ని లక్షల బబుల్స్ వదలడంతో హార్బర్ సిటీ మాల్ మొత్తం బబుల్స్‌తో నిండిపోయింది.
- ❖ ప్రతి 15-20 నిమిషాలకొకసారి 35 లీటర్ల నీటిని కలిపి బబుల్స్ వదిలారు.

ఎవరిదీ ఆలోచన?

జపాన్‌కు చెందిన 47 ఏళ్ల ఒహమాకీ ఆలోచన ఇది. "నా ఎగ్జిబిషన్‌లోని స్పేస్ మొత్తం బబుల్స్‌తో నింపాలనుకున్నాను. సందర్శకులకు కొత్తగా ఏదైనా అందించాలని అనుకున్నాను. ఆ ఆలోచన రూపమే ఈ బబుల్స్. ఒకవేళ బబుల్ మాదిరిగా ప్రపంచం అదృశ్యమైపోతే ఎలా ఉంటుంది? అన్న ఆలోచన రేకెత్తించాలన్నది కూడా కారణమే. పబ్లిక్ ఆర్ట్ ప్రాజెక్ట్‌లో భాగంగా ఈ బబుల్స్‌ను వదిలే ప్రాజెక్ట్‌ను ప్రారంభించాం" అన్నారాయన..



'మెమోరియల్ రీబర్త్' ప్రాజెక్ట్ ఒక్కరోజు మాత్రమే చేస్తున్నారనుకుంటే పొరపాటే. ఆగస్టు 2న ప్రారంభించిన ఈ కార్యక్రమం 20వ తేదీ వరకు కొనసాగుతుంది. అందరు సందర్శకులకూ అవకాశం కల్పించాలని బబుల్స్ ప్రోగ్రామ్‌ను కొనసాగిస్తున్నారు. ఇక్కడ వదిలే బబుల్స్ అన్నీ ఒకేలా ఉండవు. దాదాపు 20 రకాల బబుల్స్ వదులుతుంటారు. రంగు రంగుల బబుల్స్‌తో పిల్లా పెద్దా తేడా లేకుండా అందరూ ఎంజాయ్ చేస్తున్నారట. ఇలా లక్షల కొద్దీ బబుల్స్‌ను గాలిలోకి వదలడం ఇదే మొదటిసారి. ప్రపంచంలో ఎక్కడా కూడా ఇలాంటి ఆర్ట్ ఎగ్జిబిషన్‌ను నిర్వహించలేదట. రోజూ బబుల్స్ వదిలే సమయానికి హార్బర్ ప్రాంతమంతా సందర్శకులతో కిటకిట లాడుతోందట!

చకచకా చెప్పండి

బిరబిర పారే
నీటిలో గిరగిరా
తిరిగే సుళ్లు
సురసుర కాగే
నూనెలో కరకర
లాడే మురుకులు

జంతర్‌మంతర్

1. గసంతి ▸ ....
2. విషంశే ▸ ....
3. ఊలయ ▸ ....

జంబ్లింగ్ వర్డ్స్

1. USOP ▸ ....
2. OULD ▸ ....
3. OKBO ▸ ....

పదాలు కనుక్కోండి

E	D	E	P	T	I	G	D	L	O
T	N	R	E	Q	P	N	D	L	S
A	A	O	O	U	I	G	L	S	B
C	E	T	S	F	H	B	F	B	S
S	D	M	C	T	O	O	R	O	R
L	O	R	A	N	U	F	P	T	V
H	W	M	N	C	Q	T	E	S	O
N	W	H	X	O	V	R	P	L	S
D	O	I	A	Z	A	G	U	T	I
L	B	S	T	T	Z	M	A	K	C

FIND FOR FUN
CAME CAN CAR
AND ARE TOO
WHAT

జతపరచండి



- Fire Truck
- Crane
- Ambulance
- Car
- Glider
- Airplane

చుక్కలు కలపండి



టంగ్ ట్విస్టర్స్

1. Whoever slit the sheets is a good sheet slitter.
2. Crush grapes, grapes crush, crush grapes.
3. There was a minimum of cinnamon in the aluminum pan

చెప్పగలరా?

వరుడులో ఉన్నా కానీ గురుడులో లేను
మధులో ఉన్నా కానీ మత్తులో లేను
ఆవులో ఉన్నా కానీ ఆవలో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

మీకు తెలుసా?

మనం ప్రతి ఏటా 19.4 బిలియన్ పౌండ్ల ప్లాస్టిక్ చెత్తను సముద్రంలోకి వదులుతున్నాం.

రంగులు వేయండి



నవ్వుల్ నవ్వుల్

టీచర్ : స్వెటర్‌ను అలా విసిరి పారేస్తున్నావు. దాని విలువ తెలుసా రా నీకు?

చింటూ : నాకు తెలియదు టీచర్!

టీచర్ : ఒక స్వెటర్ అల్లాలంటే మూడు గొర్రెలు కావాలి తెలుసా?

చింటూ : అవునా టీచర్! గొర్రెలు స్వెటర్లు అల్లుతాయని నాకిప్పటి వరకూ తెలియదు.

టీచర్ : !!!!!!!!

మిస్టర్ మేధావి : రాంబాబూ! నీ పిల్లలు బాగా ఎదిగిపోయారు! ఏరా రాము, సోము మీరు ఏం చేస్తున్నారు ఇప్పుడు?

రాము : నేను ఎస్ఎమ్ఎస్ చేస్తున్నా.

సోము : నేను ఎమ్ఎమ్ఎస్ చేస్తున్నాను.

మిస్టర్ మేధావి : ఎంత ఇబ్బందైనా పిల్లల్ని బాగా చదివిస్తున్నావు రా!

రాంబాబు : !!!!!!!!

దారి కనుక్కోండి



జవాబులు

చెప్పగలరా? : వధువు
జంతర్‌మంతర్ : 1. సంగతి 2. విశేషం 3. ఊయల
జంబ్లింగ్ వర్డ్స్ : 1. SOUP 2. LOUD 3. BOOK

ప్రగతి పథాన ప్రకాశిద్దాం..

(మొదటి పేజీ తరువాయి)

కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో ఏడు మిషన్లు, ఐదు గ్రిడ్లు, మరో ఐదు ప్రచార కార్యక్రమాలను ఉద్యమ స్ఫూర్తిగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అమలు చేస్తూ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్నారన్నారు. పరిపాలన గ్రామ స్థాయి వరకు సమర్థవంతంగా అవినీతి రహితంగా ప్రజలకు చేరువ చేస్తూ పారదర్శకంగా అభివృద్ధి ఫలాలను ప్రజలకు అందించేందుకు నిరంతర కృషి చేస్తున్నారన్నారు. రెండంకెల వృద్ధితో ప్రతి వ్యక్తి తలసరి ఆదాయం రూ. 2 లక్షలకు తక్కువ కాకుండా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.

ప్రభుత్వ పథకాల అమలుపై...

ఈ సందర్భంగా జిల్లాలో ఆయా ప్రభుత్వ శాఖల ద్వారా అమలు జరుగుతున్న పథకాలు, వాటి ద్వారా ఆయా వర్గాల వారికి అందుతున్న ఫలితాలను మంత్రి నారాయణ వివరించారు. జిల్లాలో వ్యవసాయ రంగ అభివృద్ధి కోసం పెద్ద ఎత్తున పంట రుణాలు, సబ్సిడీపై విత్తనాలు, సూక్ష్మ పోషకాలు అందించడంతో పాటు ఒక్కో రైతుకు రూ. 2 లక్షల రాయితీతో 400 రైతు రథాలను అందజేస్తున్నట్లు చెప్పారు. ఉద్యాన పంటల అభివృద్ధి కోసం రూ. 12.93 కోట్లతో పండ్లతోటల పునరుద్ధరణ, విస్తరణ అలాగే మరో రూ. 12.08 కోట్లతో స్టేట్ ప్లాన్ నిధులతో పండ్లతోటల అభివృద్ధి చేపడుతున్నట్లు తెలిపారు. గుడ్లూరు మండలం చిన్నలాటరిపి వద్ద ఈ విద్యా సంవత్సరం నుంచి ఉద్యాన కళాశాల తరగతులు ప్రారంభిస్తున్నట్లు మంత్రి చెప్పారు. సాగునీటిని పొదుపుగా వాడటం, అధిక దిగుబడుల లక్ష్యంతో రూ. 177 కోట్లతో 22వేల హెక్టార్లలో బిందు, తుంపర సేద్యం చేపడుతున్నామన్నారు. జిల్లాలో ఈ ఏడాది పాలు, మాంసం, గుడ్ల ఉత్పత్తిలో 15శాతం వృద్ధితో రూ. 6745 కోట్ల ఉత్పాదకత లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. అలాగే మత్స్యకారుల అభివృద్ధి, మల్బరీ సాగు పెంపకానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. హరితాంధ్రప్రదేశ్‌లో భాగంగా జూలై 1నుంచి ఇప్పటి వరకు జిల్లాలో 29 లక్షల మొక్కలు నాటడం జరిగిందని వివరించారు.

భారీగా ఇళ్ల నిర్మాణాలు

జిల్లాలో గృహ నిర్మాణ పథకం కింద మూడేళ్లలో రూ. 708.20 కోట్లతో గ్రామీణ ప్రాంతాల్లో 41,568 ఇళ్లను నిర్మిస్తున్నట్లు మంత్రి నారాయణ తెలిపారు. పట్టణ ప్రాంతాల్లోనూ భారీగా ఇళ్ల నిర్మాణాలు చేపడుతున్నట్లు చెప్పారు. గ్రామీణ; పట్టణ ప్రాంతాల్లో స్వయం సహాయక సంఘాలలోని మహిళల ఆర్థికాభివృద్ధి కోసం భారీగా రుణాలు, స్త్రీ నిధి పెట్టుబడులు ఇస్తున్నట్లు చెప్పారు. ఈ ఏడాది ఇప్పటి వరకు రూ. 206 కోట్ల బ్యాంకు రుణాలు, రూ. 125 కోట్ల స్త్రీ నిధి అందిస్తున్నట్లు చెప్పారు. ఎన్‌టీఆర్ భరోసా కింద 3,11,9161 మందికి వివిధ రకాల పెన్షన్లు అందజేస్తున్నట్లు చెప్పారు. 25 అన్న సంజీవని మందుల దుకాణాలు ఏర్పాటు చేయగా చంద్రన్న బీమా కింద 4250 మందికి రూ. 27కోట్ల పరిహారం అందించామన్నారు. గత ఏడాది వివిధ కార్పొరేషన్ల ద్వారా ఆయా వర్గాలకు చెందిన 19,298 మందికి రూ. 297.36 కోట్లతో స్వయం ఉపాధి పథకాలు అందజేసినట్లు చెప్పారు. డీఎంఎఫ్ నిధుల ద్వారా జిల్లాలో రూ. 11.46 కోట్లతో 144 అంగన్‌వాడీ కేంద్రాల భవన నిర్మాణాలు చేపట్టినట్లు వివరించారు. అదే నిధులతో ఒంగోలు రిమ్స్‌లో రూ. 82.75 లక్షలతో ప్లేట్‌లెట్స్ మిషన్, రూ 1.26 కోట్లతో ఏడు సబ్ సెంటర్ల భవన నిర్మాణాలు, మరో రూ. 58.82 లక్షలతో వివిధ ఆస్పత్రులలో అత్యవసర సామగ్రి అందిస్తున్నట్లు మంత్రి తెలిపారు. జిల్లాలో ఈ విద్యా సంవత్సరంలో 75 పాఠశాలల్లో డిజిటల్ తరగతులు ప్రారంభించినట్లు వివరించారు. పట్టణాభివృద్ధిలో భాగంగా జిల్లాలోని మునిసిపల్ పట్టణాలలో తాగునీరు, రోడ్లు, ఇతర మౌలిక సదుపాయాల అబివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు కేటాయించి పనులు చేస్తున్నట్లు చెప్పారు.

పారిశ్రామికాభివృద్ధికి చర్యలు

జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధిలో భాగంగా దొనకొండ కారిడార్, కనిగిరి ప్రాంతంలో నిమ్జ్‌ల ఏర్పాట్లకు చర్యలు తీసుకొంటున్నట్లు మంత్రి నారాయణ తెలిపారు. అందుకు అవసరమైన భూసేకరణ ప్రక్రియ నడుస్తున్నదన్నారు. తద్వారా పెద్ద ఎత్తున ఉపాధి లభిస్తుందన్నారు. గ్రామీణ పర్యాటకం కింద కొత్తపట్నం, భైరవకోన, త్రిపురాంతకం, చెన్నుపాడుల వద్ద రూ. 3.50 కోట్లతో సదుపాయాలు కల్పిస్తుండగా గుండ్లకమ్మ వద్ద రూ. 3 కోట్లతో రిసార్ట్స్ నిర్మిస్తున్నట్లు తెలిపారు. వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణం పూర్తికి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్న మంత్రి నారాయణ హెడ్‌రెగ్యూలేటరీ పనులు ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. గుండ్లకమ్మ నుంచి వచ్చే నెలలో నీటిని విడుదల చేయనున్నట్లు చెప్పారు. జిల్లాలో ఉపాధి హామీ పథకం ద్వారా పెద్ద ఎత్తున పనులు జరుగుతున్నట్లు మంత్రి నారాయణ వివరించారు. జిల్లాలో 7.32 లక్షల జాబ్ కార్డులు ఉండగా ఈ ఏడాది 2.40 కోట్ల పని దినాల కల్పన లక్ష్యంగా నిర్ణయించుకోగా ఇప్పటికే రూ. 290.67 కోట్లతో 1.80 కోట్ల పనిదినాలు కల్పించడం జరిగిందన్నారు. మూడు రోజులలో వేతనాలు చెల్లింపులో రాష్ట్రంలో జిల్లా ప్రథమ స్థానంలో ఉందన్నారు. నీరు-ప్రగతిలో భాగంగా డ్వామా ద్వారా రూ. 200 కోట్ల పనులు చేపట్టడం జరిగిందన్నారు. పంట సంజీవని కుంటలు, వాటర్‌షెడ్ పనులు, జలసిరి పథకాల వేగవంతంగా అమలు జరుగుతున్నాయన్నారు.



గౌరవ వందనం స్వీకరిస్తున్న మంత్రి నారాయణ, కలెక్టర్ వినయ్‌చంద్, ఎస్పీ సత్య ఏసుబాబు , ప్రజాప్రతినిధులు

నీరు ప్రగతిలో నాలుగు వేల పనులు

జలవనరుల శాఖ ద్వారా నీరు-ప్రగతిలో భాగంగా రూ. 289.68 కోట్లతో 4వేలపైచిలుకు పనులు మంజూరు చేయగా ఇప్పటి వరకు 2426 పనులు ప్రారంభించారని, సుమారు రూ. 185 కోట్ల పనులు జరిగాయన్నారు. జిల్లాలో 1.50 లక్షల వ్యవసా పంపుసెట్లకు ఉచిత విద్యుత్‌ను అందిస్తుండగా రూ. 25 కోట్లతో 19 సబ్ స్టేషన్లు నిర్మాణంలో ఉన్నాయన్నారు. జిల్లాలో ఈ ఏడాది డిసెంబర్ ఆఖరుకు నూరుశాతం బహిరంగ మలవిసర్జన రహితంగా చేసేందుకు యంత్రాంగం పనిచేస్తున్నదని మంత్రి నారాయణ తెలిపారు. వాడవాడలో చంద్రన్నబాటలో భాగంగా రూ. 271.96 కోట్లతో 750 కి.మీ. సీసీ రోడ్ల నిర్మాణం లక్ష్యం కాగా రూ. 112.71 కోట్లు ఖర్చు చేసి 112.71 కి.మీ. పూర్తి చేసినట్లు తెలిపారు. ఆర్‌అండ్‌బీ ద్వారా రోడ్ల విస్తరణ, అభివృద్ధి పనులు పెద్ద ఎత్తున జరుగుతున్నాయన్నారు. అనంతపురం- అమరావతి ఎక్స్‌ప్రెస్ హైవే భవిష్యత్‌లో జిల్లాఅభివృద్ధికి కీలకం కానుందని మంత్రి నారాయణ చెప్పారు. జిల్లా పరిషత్ నుంచి రూ. 28.78 కోట్లతో పాఠశాలల ప్రహరీ గోడల నిర్మాణాలు జరుగుతున్నాయని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు అన్ని వర్గాల వారు సహకరించి జిల్లా అభివృద్ధికి కలిసి రావాలని ఈ సందర్భంగా మంత్రి నారాయణ కోరారు.

స్టాల్స్ పరిశీలించిన మంత్రి

ఈ సందర్భంగా పోలీస్ కల్యాణ మండపంలో వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను మంత్రి నారాయణ సందర్శించారు. ఆయా పథకాల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. కాలుష్య రహితంలో భాగంగా స్మార్ట్ సిటీలలో మునిసిపల్ సిబ్బందికి అందజేస్తున్న బ్యాటరీ సైకిల్‌ను కాసేపు తొక్కారు.

అలాగే వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన పథకాల ద్వారా సుమారు రూ. 128.85 కోట్ల విలువైన 6442 మందికి యూనిట్లను పంపిణీ చేశారు. అలాగే ఆయా శాఖలలో ఉత్తమ సేవలు అందించిన 387 మందికి ఉత్తమ సేవా పత్రాలను అందజేశారు. ఈ వేడుకలలో ఎమ్మెల్సీలు కరణం బలరాం, మాగుంట శ్రీనివాసులురెడ్డి, పోతుల సునీత, ఎమ్మెల్యేలు దామచర్ల జనార్దన్, డాక్టర్ స్వామి, పోతుల రామారావు, కలెక్టర్ వినయ్‌చంద్, జేసీ నాగలక్ష్మీ, ఎస్పీ సత్య ఏసుబాబు పలువురు ఇతర అధికారులు పాల్గొన్నారు. అలాగే జిల్లా వ్యాప్తంగా 71వ స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా జరిగాయి.



డెయిరీలో జెండా ఎగురవేస్తున్న చైర్మన్ చల్లా శ్రీనివాసరావు

డెయిరీలో జెండా ఆవిష్కరించిన చల్లా

ఒంగోలు, ఆంధ్రజ్యోతి : స్వాతంత్ర్య వేడుకలు ఒంగోలు డెయిరీ ఆవరణలో మంగళవారం ఉదయం ఘనంగా జరిగాయి. చైర్మన్ చల్లా శ్రీనివాసరావు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. పాడిరైతులు , ఉద్యోగుల సహకారంతో సంస్థను తిరిగి బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. డెయిరీ ఎండీ శివరామయ్య, పాలకమండలి సభ్యులు చుండూరి నాగేశ్వరరావు, బాచిన నాగేశ్వరరావు, అయిలయ్య, అబ్బూరి శ్రీనివాసరావు, వివిధ విభాగాలకు చెందిన ఉద్యోగులు పాల్గొన్నారు.

ఆర్ఎం కార్యాలయంలో

పొగాకు బోర్డు అర్ఎం కార్యాలయంవద్ద ఎస్‌బీఎస్ మేజర్ బి. ఉమామహేశ్వరరావు జాతీయ జెండా ఎగురవేశారు. ఎస్ఎల్ఎస్ రీజయన్‌మేనేజర్ జి.రత్నసాగర్ కార్యాలయ సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు.

పీడీసీసీపై కక్షసాధింపు చర్యలు

(మొదటి పేజీ తరువాయి)

మేరకు రుణాలు అందిస్తూ ఆర్థికంగా ఆదుకుంటు న్న బ్యాంకుపై ఆర్‌సీఎస్ మురళి రైతు వ్యతిరేక చర్యలతో కక్షకట్టి వేధింపు చర్యలకు పాల్పడుతున్నారని పీడీసీసీ బ్యాంకు చైర్మన్ ఈదర మోహన్‌బాబు ముఖ్యమంత్రికి ఫిర్యాదు చేశారు. ఫిర్యాదుపై స్పందించిన ముఖ్యమంత్రి ఇంటెలిజెన్సు అధికారులను రంగంలోకి దిం చారు. ఆయా అంశాలపై విచారించి నివేదిక ఇవ్వాలని ఆదేశించినట్లు తెలుస్తోంది.

రెండు జిల్లాస్థాయి సంస్థలు పీకల్లోతు నష్టాల్లో ..

జిల్లాలోని రెండు జిల్లా స్థాయి సహకార సంస్థలు పీకల్లోతు నష్టాల్లో కూరుకుపోయి రైతులకు సేవలందించడంలో చేతులెత్తేశాయి. జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ (డీసీఎంఎస్) జిల్లా రైతాంగానికి సరసమైన ధరలకు విత్తనాలు, ఎరువులు సరఫరా చేసేది. ఎరువులు బ్లాక్ మార్కెట్ నడుస్తున్నపుడు రైతులకు తక్కువ ధరకే ఎరువులు అందించింది. రైతన్నల మన్ననలు అందుకుంది. ప్రస్తుతం ఈ సంస్థ పీకల్లోతు నష్టాల్లో కూరుకుపోయింది. సహకార నిబంధనలకు విరుద్ధంగా సినిమా వ్యాపారం చేసి అడ్డంగా బుక్ అయి ప్రస్తుతం విచారణ ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం వ్యాపారభివృద్ధికోసం సంస్థకు అందజేసిన లక్షలాది రూపాయలు కూడా కరిగి పోయాయి. ప్రస్తుతం వ్యాపారం నిర్వహించేందుకు చేతిలో చిల్లిగవ్వలేక దిక్కులు చూస్తోంది. ఈ సంస్థకు కోట్లాదిరూపాయల విలువైన స్థిరాస్తులు ఉన్నప్పటకి సంస్థలో పనిచేస్తున్న సిబ్బందికి నెలవారీ జీతాలు చెల్లించలేని దుస్థితిలో కొట్టుమిట్టాడుతోంది.

నష్టాలో డెయిరీ

పాడి రైతులకు జీవనాధారమైన జిల్లా డెయిరీ కూడా నష్టాల్లో కొట్టుమిట్టాడుతోంది. డెయిరీకిపాలు పోసిన రైతులకు పాల బకాయిలు చెల్లించలేని దుస్థితిలో ఆసంస్థ ఉంది. సిబ్బంది జీతాల కోసం తరుచూ ఆందోళనకు దిగుతున్నారు. ట్రాన్స్‌పోర్టు ఆపరేటర్లకు బకాయిలు పేరుకుపోయాయి. ఈ నేపథ్యంలో బకాయిలు చెల్లించి రోజువారి ఖర్చులకు అప్పుతెచ్చుకొనేందుకు ఆసంస్థ పడరాని పాట్లు పడుతోంది.

లాభాల్లో నడుస్తున్న పీడీసీసీ బ్యాంకుపై వేధింపు చర్యలు

లాభాల్లో నడుస్తూ రైతులకు సేవలందిస్తున్న పీడీసీసీ బ్యాంకుపై ఆర్‌సీఎస్ మురళి కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారని బ్యాంకు చైర్మన్ ఈదర మోహన్‌బాబు ఆరోపిస్తున్నారు. 2013లో తాము బాధ్యతలు స్వీకరించే నాటికి రూ. 25 కోట్ల రూపాయలు నష్టాల్లో నడుస్తున్నదని, వివిధ పథకాలు ప్రవేశపెట్టి 2015-16 ఆర్థిక సంవత్సరానికి నష్టాలు పూడ్చి రూ. 68.14 లక్షల రూపాయల లాభంలోకి తీసుకొచ్చామన్నారు. 2013లో 800 కోట్ల రూపాయలు టర్నోవర్ ఉండగా , 2017 నాటికి 1500 కోట్ల రూపాయలకు టర్నోవర్ పెంచామన్నారు.

బ్యాంకు ప్రగతి పథంలో నడిపించేందుకు అహర్నిశలు పనిచేస్తుంటే సహకారించాల్సిన అధికారులు బ్యాంకుపై కక్షసాధింపు చర్యలకు పూనుకుంటున్నారని విమర్శించారు. బ్యాంకులో నకిలీ బంగారు అభరణాలతో సుమారు 3 కోట్ల రూపాయలు దుర్వినియోగం కాగా , తాము అప్రమత్తమై కొంత మొత్తాన్ని తిరిగి రాబట్టగలిగామన్నారు. నకిలీ బంగారు ఆభరణాల కేసులో విచారణాధికారి రెండు సంవత్సరాల క్రితం విచారణ నివేదిక సమర్పించినప్పటికి సంబంధిత వ్యక్తులకు, సిబ్బందికి నోటీసులు జారీ చేసి ఆ నిధులను వసూలు చేయడంలో సహకారశాఖ అధికారులు పూర్తిగా విఫలమయ్యారన్నారు. బ్యాంకుకు రావాల్సిన రూ.2 కోట్లకు పైగా నిధులు నిలిచిపోవడంతో బ్యాంకు ఎన్‌పీఏ పెరిగిపోతున్నా సంబంధిత అధికారులపై ఆర్‌సీఎస్ ఎటువంటి చర్యలు తీసుకోలేదని మోహన్‌బాబు విమర్శించారు. 2015లో జరిగిన ఉద్యోగుల నియామకాలపై ఒక పత్రికలో వచ్చిన కథనాన్ని ఆధారం చేసుకొని ఆర్‌సీఎస్ విచారణకు ఆదేశించి కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారన్నారు. బ్యాంకు వైస్ చైర్మన్ సీహెచ్ మస్తానయ్య ఫిర్యాదు మేరకు బ్యాంకుపై విచారణకు ఆదేశించారని, విచారణాధికారి బ్యాంకులోని దస్త్రాలన్నింటిని పరిశీలించి 628 పేజీల నివేదికను సమర్పించారని, ఆ నివేదికలో అన్ని అంశాలు ఉన్నప్పటికీ బ్యాంకుపై విచారణకు ఆదేశిస్తున్నారని ఆయన విమర్శించారు. బ్యాంకుతో ఎటువంటి సంబంధంలేని కులసంఘాల నాయకులు తప్పుడు అభియోగాలతో చేసిన ఫిర్యాదులపై విచారణకు ఆదేశిస్తూ బ్యాంకు పరపతిని, ప్రతిష్టను దెబ్బతీస్తున్నారని అన్నారు. పీడీసీసీ బ్యాంకుపై కక్షసాధింపు చర్యలు పాల్పడుతున్న ఆర్‌సీఎస్‌పై ఉన్నత స్థాయి అధికారితో విచారణ చేయించి జిల్లా రైతాంగాన్ని , సహకార వ్యవస్థను కాపాడాలని మోహన్‌బాబు సీఎంకు ఇచ్చిన ఫిర్యాదులో కోరారు.

ఒంగోలు విద్యార్థికి వరల్డ్ రికార్డు ఆఫ్ ఇండియా గోల్డ్‌మెడల్

ఒంగోలు కార్పొరేషన్ : ఒంగోలు కమ్మపాలెంకు చెందిన దాచర్ల పాండురంగ రోహిత్‌కు ప్రపంచస్థాయిలో గుర్తింపు లభించింది. దాచర్ల తిరుమలరావు, శ్రీదేవి కుమారుడైన పాండురంగరోహిత్ చెన్నైలోని ఎస్ఆర్ఎం ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ (సీఎస్ఈ) ఫైనల్‌ఇయర్ చదువుతున్నాడు. ప్రపంచంలోనే అతి చిన్న మిస్సైల్‌ను తయారు చేసిన రోహిత్ ఈ ఏడాది జూలై 2న ప్రపంచ రికార్డు సంస్థకు పంపించారు. ఇప్పటివరకు ఇంతటి చిన్న మిస్సైల్ ఎవరూ తయారు చేకపోవడంతో అత్యంత అరుదైన గుర్తింపును ఆ సంస్థ పాండురంగరోహిత్‌కు అందించింది. దీంతో ఆయన కుటుంబ సభ్యులతోపాటు, కళాశాల యాజమాన్యం సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థి తల్లిదండ్రులు తిరుమలరావు, శ్రీదేవిలు ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ రోహిత 7వ తరగతి వరకు ఒంగోలు క్విస్ పాఠశాలలోనూ, నారాయణ స్కూలులోనూ, ఆ తర్వాత ఉయ్యూరు విశ్వశాంతి విద్యాసంస్థలో చదివినట్లు తెలిపారు. తమ కుమారుడు తయారు చేసిన అతి చిన్న మిస్సైల్‌ను గిన్నిస్ రికార్డు పరిశీలనకు పంపించడం జరిగిందన్నారు.


అవార్డు సాధించిన పాండురంగరోహిత్

గ్రామీణ వైద్యులకు త్వరలో శిక్షణ శిబిరాలు

● టీఎన్‌సీపీఏ రాష్ట్ర అధ్యక్షుడు సీఎల్.వెంకటరావు

మార్కాపురంవన్‌టౌన్: గ్రామీణ వైద్యులకు త్వరలోనే శిక్షణా తరగతులు నిర్వహించటానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సుముఖంగా ఉన్నారని టీఎన్‌సీపీఏ రాష్ట్ర అధ్యక్షుడు సీఎల్.వెంకటరావు తెలిపారు. మార్కారపరంలోని గ్రాండ్‌ఇన్‌లో టీఎన్‌సీపీఏ డివిజన్ అధ్యక్షుడు షేక్ ఇమాంసా ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ వెంకటరావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలోని పీఎంపీ, ఆర్ఎంపీలు ఎంతో విలువైన వైద్యసేవలు అందిస్తున్నారని, వారికి త్వరలో మంచి రోజులు రానున్నాయని చెప్పారు. ఆంధ్రా, తెలంగాణ రాష్ట్రాల్లో తెలుగునాడు కమ్యూనిటీ పారా మెడిక్స్ అసోసియేషన్ (టీఎన్‌సీపీఏ) పని చేస్తున్నదని, సీజనల్ వ్యాధులపై ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తున్నారని, ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని ఆయన వెల్లడించారు. గ్రామీణ వైద్యులు ప్రథమ చికిత్సలు నిర్వహించేందుకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తున్నామన్నారు. కొత్తగా వచ్చిన మందులు వాడకూడదని, అలాగే శస్త్రచికిత్సలు చేయరాదని ఆయన సూచించారు. అనంతరం గుండెపోటు తదితర అత్యవసర వ్యాధులకు ప్రథమచికిత్స అందించటంపై డాక్టర్ విజయశేఖర్ గ్రామీణ వైద్యులకు అవగాహన కల్పించారు. కార్యక్రమలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు కృష్ణమూర్తి పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న వెంకటరావు

నూతన కార్యవర్గం

తెలుగునాడు కమ్యూనిటీ పారా మెడిక్స్ అసోసియేషన్ ప్రకాశం జిల్లా అధ్యక్షుడిగా డాక్టర్ షేక్ ఇమాంసాహెబ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా షేక్ మహబూబ్‌బాష, ఎం.లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శిగా ఎస్ఎల్.రంగనాయకులు, సహాయ కార్యదర్శులుగా షేక్ వలిసాహెబ్, ఎం.చంద్రశేఖర్, కోశాధికారిగా కురిచేటి శ్రీనివాసులు, ప్రచార కార్యదర్శిగా ఎస్‌డీ.మౌలాలి, సభ్యులుగా మరో 10 మంది ఎన్నికయ్యారు.

కష్టాల్లో కడప!

● 52 పరుగులకే 4 వికెట్లు కోల్పోయిన జట్టు
● తొలి ఇన్నింగ్స్‌లో గుంటూరు 172.. ఆలౌట్

ఒంగోలు కార్పొరేషన్ : ఆంధ్ర కికెట్ అసోయేషన్ అంతర్ జిల్లాల క్రికెట్ మ్యాచ్‌లు ఒంగోలు శర్మాకళాశాల క్రీడామైదానంలో హోరాహోరీగా సాగుతున్నాయి. మంగళవారం గుంటూరు, కడప జిల్లాల జట్లు తలపడ్డాయి. తొలి ఇన్నింగ్స్‌లో గుంటూరు జట్టు 68.1 ఓవర్లు ఆడి 172 పరుగులకే ఆలౌట్ అయ్యింది. అనంతరం బ్యాటింగ్ చేపట్టిన కడప జట్టు తొలిరోజు ఆట ముగిసే సమయానికి 24 ఓవర్లు ఆడి 52 పరుగులు చేసింది. నాలుగు వికెట్లను నష్టపోయి కష్టాల్లో పడింది. తొలుత టాస్ గెలిచిన గుంటూరు జట్టు బ్యాటింగ్ స్వీకరించింది. కేవలం 172 పరుగులు చేసి ఆలౌట్ అయ్యింది. జట్టులోని షేక్ రషీద్ 33, ఎం.మహీమ్‌కుమార్ 36, ఇద్రీస్ 21, పి.అభిషేక్ 13, పి.అక్షయ్ 14 పరుగులు చేశారు. కడప జట్టు బౌలింగ్, ఫీల్డింగ్‌లో రాణించింది. జట్టులోని ఆసిఫ్‌హుస్సేన్ 28 పరుగులిచ్చి 3 వికెట్లు సాధించగా, పి.సాయి శ్రీనివాస్‌రెడ్డి 2, ఎ.రెడ్డి ఇంద్ర గంగూలి 1, వి.అకర్ష్‌రెడ్డి 2 వికెట్లు పడగొట్టారు. అనంతరం కడప తొలి ఇన్నింగ్స్ బ్యాటింగ్ చేపట్టి నాలుగు వికెట్లను నష్టపోయింది. ఎండీ.అబ్బాస్ 23, ఎస్.ఆసీఫ్‌హుస్సేన్ 4 పరుగులతో క్రీజ్‌లో ఉన్నారు. గుంటూరు బౌలర్లలో ఏజే.షాన్‌రోనాల్డ్ 1, ఎస్. జయసూర్య, పి.అక్షయ్, వి.సాయి అఖిల్ తలా ఒక్కో వికెట్‌ను సొంతం పడగొట్టారు.


బ్యాటింగ్ చేస్తున్న కడప జట్టు

శింగరకొండకు పోటెత్తిన భక్తులు

శింగరకొండ(అద్దంకిరూరల్): శింగరకొండలో శ్రీప్రసన్నాంజనేయ స్వామి, లక్ష్మీనృసింహస్వామి వార్ల దేవాలయాలలో శ్రావణమాసం సందర్భంగా మంగళవారం అధిక సంఖ్యలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేకువజామునే భక్తులు ఆలయానికి చేరుకొని స్వామివారికి ఇష్టమైన పొంగలి ప్రసాదాలను నైవేద్యంగా సమర్పించారు. భక్తులు ధ్వజస్తంభం వద్ద మొక్కులు తీర్చుకున్నారు. స్వామివారి దర్శనం కోసం క్యూలైన్‌లో బారులు తీరారు. దీంతో ఆలయ ప్రాంగణమంతా భక్తులతో కిక్కిరిసి పోయింది. పలువురు దంపతులు భక్తిశ్రద్ధలతో ఆకుపూజలు నిర్వహించారు. వాహనపూజల కోసం వాహనదారులు అధికగా తరలివచ్చారు. ఒంగోలు నగరం తూర్పు కమ్మపాలెంకు చెందిన దిగుమర్తి శివకృష్ణ స్వామివారి అన్నదాన కార్యక్రమానికి రూ.లక్ష విరాళంగా అందజేశారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా జూనియర్ అసిస్టెంట్ చావా వెంకటేశ్వర్లు, ఆలయ సిబ్బంది పర్యవేక్షించారు.


ఆకుపూజలో పాల్గొన్న భక్తులు

జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలు 2,999

హేతుబద్దీకరణ అనంతరం స్కూళ్ల సంఖ్య ఇదీ ● రేషనలైజేషన్‌లో మూతపడింది 2 పాఠశాలలే..

ఒంగోలు విద్య : జిల్లాలో పాఠశాలల పాజిటివ్ కన్సాలిడేషన్, హేతుబద్దీకరణ అనంతరం నికరంగా 2,999 పాఠశాలలు ఉన్నట్లు డీఈవో బి.విజయభాస్కర్ తెలిపారు. హేతుబద్దీకరణకు పూర్వం జిల్లాలో 2,321 ప్రాథమిక పాఠశాలలు ఉన్నాయి. పాఠశాలల పాజిటివ్ కన్సాలిడేషన్, హేతుబద్దీకరణలో 19 పాఠశాలలను విలీనం చేశారు. వీటిలో 11 పాఠశాలల్లో ఒక్క విద్యార్థి కూడా లేక పోవడంతో ఆ పాఠశాలలను మూసివేశారు. మరో 8 పాఠశాలల్లో 10 మంది లోపు మాత్రమే విద్యార్థులు ఉండడంతో వాటిని సమీపంలో పాఠశాలల్లో విలీనం చేశారు. దీంతో ప్రాథమిక పాఠశాలల సంఖ్య 2302లకు పడిపోయింది. నాలుగు మండలాల్లో విద్యార్థులకు అందుబాటులో ఆరు కొత్త పాఠశాలలను ఈ ఏడాది కొత్తగా ప్రారంభించారు. అంటే పిల్లలు లేని 11 పాఠశాలలు పోను 10మందిలోపు విద్యార్థులు ఉన్న 8 పాఠశాలను మూసివేసి కొత్తగా 6 పాఠశాలలను ప్రారంభించారు. అంటే రైషనైలేజేషన్‌లో కేవలం 2 పాఠశాలలు మాత్రమే మూతపడినట్లయింది. దీంతో మొత్తం ప్రాథమిక పాఠశాలల సంఖ్య 2,308లకు పెరిగింది. జిల్లాలో ప్రాథమికోన్నత పాఠశాలలు 341 ఉన్నాయి. వీటిలో 28 పాఠశాలల్లో యూపీ సెక్షన్‌లు 6,7 తరగతుల్లో పిల్లలు లేరు. 21 ప్రాథమికోన్నత పాఠశాలల్లో 20మంది లోపు మాత్రమే విద్యార్థులు ఉన్నారు. దీంతో యూపీ సెక్షన్లలో పిల్లలు లేని పాఠశాలలను ప్రాథమిక పాఠశాలలుగా స్థాయి కుదించారు. అదేవిధంగా యూపీ సెక్షన్‌లలో 20మందిలోపు విద్యార్థులున్న పాఠశాలల్లో 6,7 తరగతుల వారిని సమీపంలోని ప్రాథమికోన్నత పాఠశాలల్లో విలీనం చేశారు. ఈ 21 పాఠశాలను కూడా స్థాయి కుదించి ప్రాథమిక పాఠశాలలుగా మార్చారు. యూపీ స్కూళ్లుగా ఉండి ఎలిమెంటరీ స్కూళ్లుగా స్థాయి కుదించబడిన 49 పాఠశాలలు కలుపుకుంటే జిల్లాలో మొత్తం 2,357 ప్రాథమిక పాఠశాలలు ఉన్నట్లయింది.

350 హైస్కూళ్లు

జిల్లాలో ప్రస్తుతం 350 ప్రభుత్వ, జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. పాఠశాలల హేతుబద్దీకరణ, పాజిటివ్ కన్సాలిడేషన్‌కు పూర్వం జిల్లాలో 302 జడ్పీ హైస్కూళ్లు ఉన్నాయి. వీటిలో కొణికి జడ్పీహైస్కూలులో పిల్లలు లేక పోవడంతో దానిని మూసివేశారు. దీంతో 301 జడ్పీహైస్కూళ్లు మాత్రమే ఉన్నాయి. తాజాగా పాఠశాల హేతుబద్దీకరణకు 80 కంటే ఎక్కువ మంది పిల్లలు ఉన్న 6,7,8 తరగతులున్న, 60మంది కంటే ఎక్కువ మంది పిల్లలు ఉన్న 6,7 తరగతులున్న యూపీ స్కూళ్ళను నేరుగా హైస్కూళ్ళగా అప్‌గ్రేడ్ చేయాలని ఆదేశించారు. దీంతో జిల్లాలో 26 యూపీ స్కూళ్లను హైస్కూళ్ళగా అప్‌గ్రేడ్ చేశారు. ఈ పాఠశాలల అప్‌గ్రేడేషన్‌తో జిల్లాలలోని జడ్పీహైస్కూళ్ళ సంఖ్య 327కు పెరిగింది. ప్రభుత్వ యాజమాన్యంలో మరో 23 హైస్కూళ్లు పనిచేస్తున్నాయి. దీంతో జిల్లాలో మొత్తం 350 హైస్కూళ్లు ఉన్నట్లయిందని డీఈవో విజయభాస్కర్ తెలిపారు.

నేటి నుంచి జరిగే తపాల ఉద్యోగుల సమ్మెకు మద్దతు

ఒంగోలు కలెక్టరేట్ : గ్రామీణ తపాల ఉద్యోగుల కోసం నియమించిన కమలేష్ చంద్ర కమిటీ సిఫార్సుల అమలులో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న తీవ్ర జాప్యానికి వ్యతిరేకంగా బుధవారం నుంచి ఆల్ ఇండియా గ్రామీణ డాక్ సేవక్ యూనియన్ తెలపెట్టిన సమ్మెకు మద్దతు ఇస్తున్నట్లు భారతీయ పోస్టల్ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు షేక్ మస్తాన్‌వలి, సిహెచ్. వెంకయ్య, ఎల్. శ్రీనివాసరెడ్డిలు ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఈ సంఘం చేసే ఉద్యమానికి పూర్తి స్థాయిలో అండగా ఉంటామని వారు పేర్కొన్నారు.

మువ్వన్నెల రెపరెపలు



జెండా ఎగురవేస్తున్న దామచర్ల, మాగుంట, టీడీపీ నేతలు





ప్రకాశం, గాంధీ విగ్రహాలకు పూలమాల వేస్తున్న బ్రాహ్మణ, ఆర్యవైశ్య ప్రతినిధులు

ఒంగోలు కార్పొరేషన్ : టీడీపీ స్థానిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్, ఎమ్మెల్సీలు మాగుంట శ్రీనివాసుల రెడ్డి, పోతుల సునీత హాజరయ్యారు. జాతీయ జెండాను దామచర్ల ఆవిష్కరించారు. కార్యక్రమంలో నగర అధ్యక్షుడు కొఠారి నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి దాయినేని ధర్మ, కపిల్‌బాషా, తెలుగు మహిళ అధ్యక్షురాలు ఆర్ల వెంకటరత్నం, టి.అరుణ, తమ్మినేని మాధవి పాల్గొన్నారు.

జేఎంబీ చర్చిలో..

నగరంలోని జువెట్ మెమోరియల్ బాప్టిస్ట్ చర్చిలో స్వాతంత్ర్య దిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. సంఘ కాపరి డాక్టర్ డి. దోరపల్లి జాన్ ఆగస్టీన్ వాక్యోపదేశం చేసి, జెండా ఆవిష్కరణ చేశారు. కార్యక్రమంలో చైర్మన్ పీటర్ బాబు, కార్యదర్శి జయకుమారి, కోశాధికారి పి. జోసఫ్, మాజీ కార్యదర్శులు తేళ్ల ఇమ్మానుయేలు, రావూరి జోసఫ్, ఎస్.అబ్రహం, కమిటీ సభ్యులు సువార్తమ్మ, తిమోతి, సంఘ సభ్యులు పేముల సునీల్, బంగారం, రవి, సుందర్ సింగ్, డి.జె. ఆశీర్వాదం పాల్గొన్నారు.

వీఎన్‌జీ హైస్కూలులో..

సంతపేటలోని వీఎన్‌జీ హైస్కూలులో వేడుకలను వైభవంగా నిర్వహించారు. కరస్పాండెంట్ కొల్లా మాధవరావు త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి, దేశం కోసం పోరాడిన వ్యక్తులు దాంధీ, నెహ్రూ, తిలక్, అంబేద్కర్ వంటి గొప్ప త్యాగమూర్తుల కృషిని విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు ప్రదర్శించిన పలు దేశ భక్తి గీతాలాపన, సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.



ఉమెన్స్ కబ్‌ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ

ఏఎన్‌యూ పీజీ సెంటర్‌లో

ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఒంగోలు పీజీ సెంటర్‌లో వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి క్యాంపస్ స్పెషలాఫీసర్ నిర్మలామణి అధ్యక్షత వహించి, ఉపన్యసించారు. దేశ స్వాతంత్ర్య పోరాటాలను, త్యాగమూర్తుల కృషిని విద్యార్థులకు వివరించారు. అనంతరం జాతీయ జెండా ఎగురవేసి, గౌరవం వందనం స్వీకరించారు. కార్యక్రమంలో అధ్యాపకులు శ్రీనివాసరావు, వెంకట్రావు, అరుణ్‌కుమార్, హర్షప్రీతమ్‌దేవ్, రవికుమార్, సిబ్బంది ప్రేమ్‌కుమార్, రవి, పలువురు అధ్యాపకులు, సిబ్బంది పాల్గొనగా, కళాశాల విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు,

జిల్లా క్రికెట్ సంఘం ఆధ్వర్యంలో..

జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దిన వేడుకలను సీఎస్‌ఆర్ శర్మాకళాశాల క్రీడామైదానంలో ఘనంగా నిర్వహించారు. పీడీసీఏ అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ నామినేని కిరణ్‌కుమార్, చింతపల్లి ప్రతాప్‌కుమార్‌లు జెండా ఆవిష్కరణ చేయగా, పీడీసీఏ ప్రతినిధులు, క్రికెట్ క్రీడాకారులు, పీడీసీఏ గ్రౌండ్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు స్వీట్లు పంచిపెట్టారు.

కార్పొరేషన్ కార్యాలయంలో

ఒంగోలు నగరపాలక సంస్థ కార్యాలయంలో స్వాతంత్ర్య దిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్పొరేషన్ స్పెషలాఫీసర్, కలెక్టర్ వి. వినయ్‌చంద్ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. కమిషనరు సంకురాత్రి వెంకటకృష్ణ అధ్యక్షతన వేడుకలను నిర్వహించగా, వివిధ సెక్షన్‌ల హెడ్‌లు, కార్పొరేషన్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేషన్ పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

మైనార్టీ కార్పొరేషన్‌లో..

ఆంధ్రప్రదేశ్ మైనార్టీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేషన్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి కార్యనిర్వాహక సంచాలకులు సయ్యద్ సిరాజుల్లా అధ్యక్షత వహించగా, ఏపి స్టేట్ మైనార్టీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ కపిల్ బాషా జాతీయ జెండా ఆవిష్యరించారు. పర్యవేక్షకులు కే ధనలక్ష్మి పాల్గొన్నారు.

సంజయ్‌గాంధీ కాలనీలో...

నగరంలోని సంజయ్ గాంధీ కాలనీలో స్వాతంత్ర్య దిన వేడుకల్లో యూత్ ప్రతినిధులు అత్యాల అనీల్ ఆనంద్, అత్యాల్ విజయానంద్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎస్‌జీసీ యూత్ నిరంజన్, ఎస్. విజయ్. పాస్టర్ జాషువా, మహేష్, సీయోను, హేమంత్, చిన్ని, లక్కీ పలువురు కాలనీ సభ్యులు పాల్గొన్నారు.

పలుచోట్ల...

ఒంగోలు కల్చరల్ : స్వాతంత్ర్య దిన వేడుకలు వివిధ సంస్థల ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. మంగమూరు రోడ్ బచ్‌పన్ స్కూల్‌లో జరిగిన స్వాతంత్ర్య దిన వేడుకల్లో లయన్స్ క్లబ్ ఆఫ్ ఒంగోలు ఉమెన్స్ అధ్యక్షురాలు మేడికొండ రచన జాతీయపతాకాన్ని ఎగురవేశారు. కార్యక్రమంలో స్కూలు డైరెక్టర్ ముప్పవరపు గీత, ఉమెన్స్ క్లబ్ కార్యదర్శి గ్రంధె శిరీషారాణి, హేమవతి, బొమ్మరిల్లు రాజ్యలక్ష్మి పాల్గొన్నారు. బ్రాహ్మణ కార్పొరేషన్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో దేవాదాయ ధర్మాదాయ శాఖ సహాయ కమిషనరు వెండిదండి శ్రీనివాసరెడ్డి జాతీయపతాకాన్ని ఎగురవేశారు. కార్యక్రమంలో కార్పొరేషన్ జిల్లా కోఆర్డినేటర్ కె.కుసుమకుమారి, ఎస్‌టికే రాజేష్, మైనంపాటి సాయికుమార్ పాల్గొన్నారు. ధన్వంతరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో దేవుడిచెరువులోని కార్యాలయంలో జరిగిన జాతీయపతాక ఆవిష్కరణలో ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త స్వయంపాకుల యలమంద కోటేశ్వరశర్మ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఫౌండేషన్ అధ్యక్షురాలు అన్నపూర్ణ పాల్గొన్నారు. బ్రాహ్మణ సేవా సమితి ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో భాగంగా సంఘ కార్యవర్గ సభ్యులు లాయర్‌పేటలోని ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో సేవాసమితి అధ్యక్షులు సివియల్ సుబ్రహ్మణ్యం, కార్యదర్శి ధేనువకొండ సుబ్బారావు, బొల్లాపల్లి వెంకట సుబ్బారావు, అగస్త్యరాజు శివ తదితరులు పాల్గొన్నారు.

దళితులు మరో స్వాతంత్ర్య పోరాటం చేయాలి

ఒంగోలు కలెక్టరేట్ : దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 70 ఏళ్లు దాటినా దళితులకు స్వాతంత్ర్యం రాలేదని, అందుకోసం మరో పోరాటం చేయాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు నీలం నాగేంద్రరావు చెప్పారు. స్థానిక సీపీఐ కార్యాలయంలో మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పల్లెల్లో నేటికీ దళితులు పనులు లేక వలసల బతుకులు జీవిస్తున్నారని ఆరోపించారు. ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేయకుండా తీవ్ర అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. ఆహార స్వేచ్ఛలేకుండా చేయడమే మనువాద స్వాతంత్ర్యానికి నిదర్శనమా అని ప్రశ్నించారు. కారంచేడు, నీరుకొండ, చుండూరు, వేంపెంట, లక్ష్మింపేట, గంగపర్రు, దేవరపల్లి దళితులపై నరమేధాలు, భూదమన కాండలు దళితుల స్వాతంత్ర్యానికి నిదర్శమన్నారు. గిరిజన సంఘం జిల్లా కన్వీనర్ గంటా సుబ్బారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కొండమూరి ప్రకాష్, దారా అంజయ్య, వెరిచర్ల సుబ్రహ్మణ్యం, గోసాల హనుమంతరావు, దాసరి రాఘవులు, మేకల హరిబాబు పాల్గొన్నారు.

చర్చి ప్రారంభించిన సురేష్

ఒంగోలు కలెక్టరేట్ : స్థానిక ఇందిరమ్మ కాలనీ ఒకటో లైనులో ది సేవియల్ మినిస్ట్రీస్ చర్చి ఆఫ్ గాడ్ మందిర్‌ను జాయిటివి బీవీ బ్రదర్ సురేష్ కనపర్తి ప్రారంభించారు. అనంతరం ఆయన కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా పాస్టర్ పి.జాన్‌బాబు దైవ సందేశం అందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ విజయకుమారి, శ్రీనివాసరావు, జిల్లా గిరిజన సేవా సంఘం అధ్యక్షుడు గంటా సుబ్బారావు ఎస్. జెరోమ్ పాల్గొన్నారు.



చర్చిని ప్రారంభిస్తున్న సురేష్

నేర వార్తలు

ప్రమాదంలో వ్యక్తికి తీవ్రగాయాలు

ఒంగోలు క్రైం : ప్రమాదంలో వ్యక్తి తీవ్రంగా గాయపడి అపస్మారక స్థితిలోకి వెళ్లిన సంఘటన మంగళవారం తెల్లవారుజామున సత్యనారాయణ పురంలోని విజేత హాస్పిటల్ సమీపంలో చోటుచేసుకుంది. విజయవాడకు చెదిన పూర్ణచంద్రరాజు ఎత్తైన ప్రదేశం నుంచి కిందపడి తీవ్రంగా గాయపడి అపస్మారక స్థితిలో ఉన్నాడు. రాత్రి గస్తీలో ఉన్న కొత్తపట్నం ఎస్సై ఆంజనేయులు గమనించి బాధితుడ్ని రిమ్స్‌కు తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం గుంటూరు తరలించారు. పూర్ణచంద్రరాజు ఒంగోలు ఎందుకు వచ్చాడు. ప్రమాదం ఎందుకు జరిగింది. మిస్టరీగా ఉంది. రిమ్స్ అవుట్ పోస్టు పోలీసులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు తాలూకా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

అక్రమంగా తరలిస్తున్న బియ్యం పట్టివేత

ఒంగోలు రూరల్ : అక్రమంగా తరలిస్తున్న చౌకధరల దుకాణాల బియ్యాన్ని సివిల్ సప్లయిస్ ఎన్‌ఫోర్సువెంట్ ఫుడ్ ఇన్‌స్పెక్టర్ మంత్రి ఉమామహేశ్వరరావు మంగళవారం ముక్తినూతలపాడులో గాంధీబొమ్మవద్ద పట్టుకున్నారు. డీటీ ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ చిన్నగంజాం మండలం రాజుబంగారుపాలేనికి చెందిన ఇద్దరు మహిళలు ఇంటిఇంటికీ తెల్లరేషన్‌కార్డుదాల నుంచి చౌకధరల దుకాణాలకు చెందిన బియ్యాన్ని కేజీ 8నుంచి 12 రూపాయల చొప్పున 730కేజీల బియ్యం కొన్నట్లు గుర్తించారు. ఈ బియ్యాన్ని డీలరు హరిబాబు దుకాణానికి తరలించారు.

జైలులో ఉచిత కంటిపరీక్షలు

ఒంగోలు క్రైం : జిల్లా జైలులో ఖైదీలకు స్వాతంత్ర్య దిన వేడుకలు సందర్భంగా ఉచిత కంటి వైద్యపరీక్షలు నిర్వహించారు. మోడరన్ ఐహాస్పిటల్ డాక్టర్ ఎం.రమణారెడ్డి ఆధ్వర్యంలో కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జైలు సూపరింటెండెంట్ ఐ.ఎన్.హెచ్ ప్రకాష్, జైలురు పి.ఎస్.రామచంద్రరావు, డిప్యూటీ జైలర్ పి.అప్పారావు, ఫార్మసిస్టు ఎం.వి. సురేష్‌బాబు, ఆసుపత్రి బృందం కె.సురేంద్ర, డి. ఉదయ్‌కుమార్ పాల్గొన్నారు.

నేతాజీ కాలనీలో విద్యుత్ మీటర్లు పంపిణీ చేసిన దామచర్ల

ఒంగోలు కార్పొషన్ : నగరంలోని నేతాజి కాలనీలో గృహాలకు విద్యుత్ మీటర్లను ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ మంగళవారం పంపిణీ చేశారు. స్థానికంగా ఏర్పాటు చేసిన స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా దామచర్ల జెండా ఆవిష్కరణ చేశారు. కాలనీ సమస్యలు పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని, నగర అభివృద్ధి, శివారుల కాలనీల్లో మౌలిక వసతుల కల్పన తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని దామచర్ల చెప్పారు. ఈ కార్యక్రమంలో నగర టీడీపీ అధ్యక్షుడు కొఠారి నాగేశ్వరరావు, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పీవీఆర్ విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

ఒంగోలు కార్పొరేషన్ : పీవీఆర్ పాఠశాల పూర్వ విద్యార్థులు 1985-86 బ్యాచ్ ఆధ్వర్యంలో ప్రస్తుతం విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. విద్యార్థుల సంఘం అధ్యక్షుడు, మాజీ కౌన్సిలర్ ఈదర వెంకట సురేష్‌బాబు అధ్యక్షత వహించగా, సూపర్ బజార్ మాజీ చైర్మన్ తాతా ప్రసాద్, పలువురు పూర్వ విద్యార్థులతోపాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
4
అద్దంకి
ప్రకాశం ● బుధవారం
16 ఆగస్టు 2017
అద్దంకి । మేదరమెట్ల । బల్లికురవ । పంగులూరు । సంతమాగులూరు

వేధింపులపై కేసు నమోదు

అద్దంకి: మరో మహిళతో అక్రమ సంబంధం పెట్టుకొని వేధిస్తున్నాడని గద్దె కృపామణి ఫిర్యాదు చేయడంతో ఆమె భర్త శాంత ప్రభుదాసుపై అద్దంకి పోలీసులు మంగళవారం కేసు నమోదు చేశారు. ఎస్ఐ సుబ్బరాజు కథనం మేరకు అద్దంకి పట్టణంలోని కాకానిపాలెంలో నివాసముండే ఆర్టీసి డ్రైవర్ గద్దె శాంతప్రభుదాసు, కృపామణికి 35 ఏళ్ల క్రితం వివాహం జరిగింది. గత నాలుగేళ్లుగా మరో మహిళతో అక్రమ సంబంధం పెట్టుకొని వేధిస్తున్నాడని కృపామణి ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

మహానుభావుల త్యాగాలతోనే స్వాతంత్ర్య ఫలాలు

- ఎమ్మెల్యే రవికుమార్
- విద్య, వైద్యం అందరికీ అందుబాటులో ఉండాలి
- ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం


అద్దంకి కోర్టు ఆవరణలో జడ్జిల జెండా వందనం


అద్దంకిలో మహానుభావుల వేషధారణలో చిన్నారులు


మాట్లాడుతున్న ఎమ్మెల్యే రవికుమార్


భరతమాత వేషధారణలో ఉన్న హర్షితను అభినందిస్తున్న ఎమ్మెల్యే రవికుమార్


అద్దంకిలో బహుమతులు అందజేస్తున్న రోటరీ సభ్యులు


సంతమాగులూరులో బహుమతులు అందజేస్తున్న జడ్పీటీసీ మార్తమ్మ


బల్లికురవలో తహసీల్దార్ సుధాకర్ జెండా వందనం


మేదరమెట్లలో బహుమతులు అందజేస్తున్న జడ్పీటీసీ రావమ్మ


చందలూరు స్కూలు ప్రహరీని ప్రారంభిస్తున్న డాక్టర్ భావన్నారాయణ

అద్దంకి: ఎందరో మహానుభావుల త్యాగాల ఫలితంగా వచ్చిన స్వాతంత్ర్య ఫలాలను నేడు మనం అనుభవిస్తున్నామని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ అన్నారు. 71వ స్వాతంత్ర్యదినోత్సవ వేడుకల్లో భాగంగా మంగళవారం అద్దంకిలోని తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాల వద్ద ఆయన జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అందరూ విద్యావంతులు అయినప్పుడే దేశం మరింత అభివృద్ధి చెందుతుందని, అదే సమయంలో వైద్యం అందరికీ అందుబాటులోకి రావాల్సిన అవసరం ఉందని చెప్పారు. రాష్ట్ర అభివృద్ధికి సీఎం చంద్రబాబు నాయుడు అహర్నిశలు శ్రమిస్తున్నారని, ప్రతి ఒక్కరు తమ వంతు సహకారం అందించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కరి అరుణ, తహసీల్దార్ బ్రహ్మయ్య, ఎంపీడీవో హేమాద్రి నాయుడు, ఎంఈవో విజయ్‌కుమార్, పరమేష్, సందిరెడ్డి రమేష్, శివాజి, సందిరెడ్డి శ్రీనివాసరావు, సోమా శ్రీనివాసరెడ్డి, నర్రా నాగేశ్వరరావు, నర్రా శ్రీనివాసరావు, చెన్నుపల్లి శ్రీనివాసాచారి, లక్ష్మీ స్వెత్లాన్, కొప్పోలు హనుమంతరావు పాల్గొన్నారు. కోర్టు భవనాల సముదాయంలో సీనియర్ సివిల్ జడ్జి సుజాత, నగర పంచాయతీ కార్యాలయం వద్ద చైర్‌పర్సన్ పరమి దయామణి, పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్ఐ సుబ్బరాజు, ప్రభుత్వ వైద్యశాల వద్ద వైద్యాధికారి నాగభూషణం జెండాలను ఆవిష్కరించారు. పలు ప్రభుత్వ కార్యాలయాల వద్ద, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల వద్ద స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. చైతన్య స్కూల్ విద్యార్థులు 180 అడుగుల జాతీయ జెండాతో అద్దంకి పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. విద్యార్థుల వేషధారణలు ఆకర్షణగా నిలిచింది.

అద్దంకిటౌన్ : స్వాతంత్ర దినోత్సవాన్ని పురష్కరించుకుని కాకానిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం నగర పంచాయతీ చైర్ పర్సన్ పరిమి దయామణి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హెచ్ఎం వెంకట్రావు అధ్యక్షతన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ ఖాసీంసాహెబ్, సింగు సుబ్బాయమ్మ, రోటరీ క్లబ్ ఆధ్యక్షురాలు నర్రా శ్రీలక్ష్మి, కార్యదర్శి యర్రమోతు రమేష్‌బాబు, కోశాధికారి అంజద్‌బాషా, మన్నం త్రిమూర్తులు, గోరంట్ల లక్ష్మినారాయణ, బీవీ. కృష్ణారెడ్డి, దేవసహాయం, మలాది శ్రీనివాసరావు, కాకర్ల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. అలాగే శ్రీశింగరకొండ వాసవి ఆర్యవైశ్య ధర్మ స్థాపిత సంఘం ఆధ్వర్యంలో మంగళవారం స్వాతంత్ర దినోత్సవాన్ని పురష్కరించుకుని జెండా ఆవిష్కరణ చేశారు. ఏర్పేడుకు చెందిన సుందర చైతన్యనంద స్వామిజీతో పాటు పీవీఎస్ నాగేశ్వరరావు, నాగసూరి వెంకటరమేష్ బాబు, నేరేళ్ల వెంకటశేషగిరి, శ్రీనివాస రావు తదితరలు పాల్గొన్నారు. అనంతరం శింగకొండలోని వృద్ధుల ఆశ్రమంలో 60 మంది దుస్తులు పంపిణీ చేశారు.

అద్దంకి రూరల్: శంఖవరప్పాడు జడ్పీ పాఠశాలలో హెచ్ఎం జి.రత్నావళి అధ్యక్షతన మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఎంఈవో విజయకుమార్ జెండాను ఎగురవేశారు. గ్రామానికి చెందిన చింతా వెంకటేశ్వరరెడ్డి కుమారుడు శ్రీనివాసరెడ్డి టెన్త్‌లో ప్రతిభ చాటిన విద్యార్థులకు రూ.35 వేల నగదు ప్రోత్సాహకంగా అందజేశారు. కొంచ హనుమారెడ్డి డిక్షనరీలను పంచారు.

సంతమాగులూరు మండలంలో..

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంగళవారం సంతమాగులూరు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ సన్నెబోయిన ఏడుకొండలు, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కాంతారావు, ఎమ్మార్సీ కేంద్రంలో ఎంఈవో కోటేశ్వరరావు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. మక్కెనవారిపాలెం జడ్పీ హైస్కూల్‌లో ఆ గ్రామానికి చెందిన తేళ్ల హరిబాబు వారి తల్లిదండ్రులు ఆంజనేయులు, కాంతమ్మ జ్ఞాపకార్థం రూ.80 వేల వ్యయంతో గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. కామేపల్లి దళితవాడలో గల క్రీస్తు సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులకు సర్పంచ్ బాదినేని తిరుపతయ్య, ఫాస్టర్ బోంతా స్వర్ణరాజు నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. సంతమాగులూరు హైస్కూల్‌లో టెన్త్‌లో ఉత్తమ ఫలితాలు సాధించిన చెన్నుపల్లి రామాంజనేయులు, బోలిశెట్టి లక్ష్మీప్రసన్న కు అదే పాఠశాల పూర్వ విద్యార్థి వట్టికొండ సాంబశివరావు రూ.10 వేలు అందజేశారు. కార్యక్రమంలో పీఆర్ ఏఈ పి.వెంకట్, సూపరిండెంట్ శ్రీనివాసరావు, ఆర్ఐ వెంకటేశ్ పాల్గొన్నారు.

బల్లికురవ మండలంలో..

బల్లికురవ మండలంలో మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సుధాకర్, ఎంఆర్‌సిలో ఎంఈవో వీరరాఘవులు, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ అనూక్, వెలుగు ఆఫీసులో ఏపీఎం సుబ్బారావు జెండాలను ఆవిష్కరించారు. పలు పాఠశాలల్లో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆ కట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు మలినేని గోవిందరావు, ధూళిపాళ్ల హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

కొరిశపాడు మండలంలో..

మేదరమెట్ల జడ్పీ ఉన్నత పాఠశాలలో స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా మంగళవారం జాతీయ జెండాను జడ్పీటీసీ జంపు రావమ్మ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యలో ప్రతిభ చాటిన విద్యార్థులకు నగదు పారితోషికాన్ని అందజేశారు. టెన్త్‌లో 9.8 జీపీఏ సాధించిన కర్నాటి చంద్రశేఖర్‌కు రూ.5 వేలు, ట్రిబుల్ ఐటీలో సీట్లు సాధించిన సూర్యకిరణ్ రామాభిషేక్‌లకు రూ.రూ.5,116 బహూకరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు రావి జాన్సీలక్ష్మీబాయి పాల్గొన్నారు. దైవాలరావూరు హైస్కూల్‌లో రావిపాటి పెద వెంకటసుబ్బయ్య సుమారు రూ. 60 వేలతో డయాస్ నిర్మించగా, పలువురు దాతలు విద్యార్థులకు ప్లేట్లు, పుస్తకాలు పంపిణీ చేశారు. పమిడిపాడు ఉన్నత పాఠశాలలో సర్పంచ్ రావి శ్రీధర్, ఎంపీటీసీ రాఘవరావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. రాచపూడి ప్రాథమిక పాఠశాలలో ఎంపీటీసీ ఉసురుపాటి లక్ష్మయ్య జెండాను ఆవిష్కరించారు. సర్పంచ్ సుబ్బారావు పాల్గొన్నారు. మేదరమెట్ల, కొరిశపాడు పోలీస్‌స్టేషన్‌లలో ఎస్ఐ పాండు రంగారావు జాతీయ జెండా ఎగురవేశారు. మేదరమెట్లలోని అద్దంకి కూడలిలో గాంధీ విగ్రహానికి ఏఎస్ఐ హరిబాబు పూలమాల వేసి జెండా ఎగురవేశారు.

పంగులూరు మండలంలో..

పంగులూరు మండలంలో మంగళవారం స్వాతంత్రదినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల వద్ద మువ్వెన్నల జెండా రెపరెపలాడింది. చందలూరు ఉన్నత పాఠశాలలో ఎంపీపీ నార్నె పార్వతమ్మ, పంగులూరు రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ పి.పార్వతి, స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జడ్పీటీసీ కుక్కపల్లి పద్మ, పంగులూరు, చందలూరు, కొండమంజులూరు, తూర్పు కొప్పెరపాడు గ్రామ పంచాయతీల వద్ద సర్పంచ్ బాచిన నీరజ, రాయని కేశవరావు, చింతల విజయలక్ష్మి, పూనాటి వసంతకుమారిలు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్ఐ నాగరాజు, సబ్ స్టేషన్ వద్ద ఏఈ ఆచారి, పీహెచ్‌సీలో వైద్యాధికారి ప్రమోద్‌లు జెండాలను ఆవిష్కరించారు. చందలూరు ఉన్నత పాఠశాలలో గత ఏడాది 10వ తరగతి పరీక్షల్లో ప్రతిభ చాటిన స్టీఫెన్‌సన్ అనే విద్యార్థికి మద్దినేని అమరేంద్ర జ్ఞాపకార్థం సోదరుడు బంగారు పతకాన్ని బహూకరించారు. చందలూరు పాఠశాల చుట్టూ సుమారు రూ.20 లక్షల వ్యయంతో నిర్మించిన ప్రహరీని గుంటూరు ప్రభుత్వ వైద్యశాల విశ్రాంత సూపరింటెండెంట్ డాక్టర్ పెంట్యాల భావన్నారాయణ ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ పార్వతమ్మ, హెచ్ఎం గుమ్మా శ్రీనివాసరావు, సర్పంచ్ కేశవరావు, గ్రామపెద్దలు బెల్లంకొండ దశరథ, రామలింగస్వామి, స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో కుక్కపల్లి ఏడుకొండలు, రావూరి రమేష్, బాచిన శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కౌంటర్ కేసు నమోదు

అద్దంకి: అద్దంకి మండలం తిమ్మాయిపాలెంకు చెందిన తోకల రామకృష్ణపై సోమవారం రాత్రి దాడి చేసిన సంఘటనపై తోకల సుబ్రహ్మణ్యంపై కేసు నమోదు అయ్యింది. అదే సంఘటనపై తోకల సుబ్రహ్మణ్యంను నోటితో కొరికి గాయపరిచాడని ఫిర్యాదు మేరకు మంగళవారం తోకల రామకృష్ణపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సుబ్బరాజు తెలిపారు.

సినిమా గైడ్

అద్దంకి

కళామందిర్ - జయ జానికీ నాయక
శ్రీరామ - నక్షత్రం
వీఎన్ఎస్- నేనేరాజు-నేనేమంత్రి
మినీవిఎన్ఎస్ - లై

మేదరమెట్ల

నారాయణ
చిత్రాలయ - జయ జానికీ నాయక

బేకరీ దుకాణంలో గ్యాస్‌లీక్

చీరాలటౌన్ : చీరాల నాజ్ థియేటర్ సెంటర్‌లోని ఆకృతిషోరూం పక్కనే ఉన్న పర్నబీసా హుల్‌కు చెందిన బేకరీ దుకాణంలో బేకరీ దుకాణంలో బిస్కెట్లు, కేక్‌లు తయారు చేస్తుండగా గ్యాస్‌లీకై మంటలు వ్యాపించాయి. ఈ సంఘటన మంగళవారం జరిగినంది. సమాచారం అందుకున్న అగ్నిమాపకసిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. అయితే అప్పటికే సామగ్రి దగ్ధమైంది. ఈ సంఘటనలో రూ.50వేలు నష్టం కలిగిందని బాధితుడు వాపోయాడు.

ఘనంగా పంద్రాగస్టు వేడుకలు


చీరాల ఎంపీడీవో కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరిస్తున్న అధికారులు


చీరాల పోలీస్‌స్టేషన్ వద్ద సెల్యూట్ చేస్తున్న పోలీసులు


సెయింట్‌ఆన్స్‌లో న్యూస్‌లెటర్‌ను విడుదల చేస్తున్న లక్ష్మణరావు


మున్సిపాలిటీ కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న చైర్మన్ రమేష్‌బాబు

చీరాలరూరల్ : చీరాల నియోజకవర్గంలో 71వ స్వాతంత్రదినోత్సవం వేడుకలను మంగళవారం పలు ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో, పాఠశాలలు, పంచాయతీల్లో ఘనంగా నిర్వహించారు. చీరాల కోర్టు ప్రాంగణంలో జాతీయ జెండాను సీనియర్ సివిల్ జడ్జి ఎస్.కృష్ణన్‌కుట్టి ఆవిష్కరించారు. స్వాతంత్ర్య పోరాటంలో ఎన్నో త్యాగాలు చేసి అశువులు బాసిన యోధులను స్మరించుకోవడం మన బాధ్యతని ఆయన చెప్పారు. కార్యక్రమంలో అడిషనల్ జూనియర్‌సివిల్‌జడ్జి ఎస్.శ్రీనివాస్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పుల్లయ్యానాయుడు, ఏజీపీ వంకాయలపాటి హరికృష్ణ, న్యాయవాదులు, సిబ్బంది పాల్గొన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన జాతీయజెండా ఆవిష్కరణలో ఎంపీపీ గవిని శ్రీనివాసరావు, ఎంపీడీవో కె.కోటేశ్వరరావు, ఈవోఆర్‌డీ బి.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ మోదడుగు రమేష్‌బాబు జాతీయజెండా ఆవిష్కరించగా కమిషనర్ పి.శ్రీనివాసరావు, కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు. వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో డీఎస్పీ ప్రేమ్ కాజల్ జాతీయజెండాను ఆవిష్కరించగా సీఐ సూర్యనారాయణ, ఎస్‌ఐలు, సిబ్బంది పాల్గొన్నారు. బీజేపీ ఆధ్వర్యంలో జరిగిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో నాయకులు కొప్పోలు సత్యం, బండారుపల్లి హేమంత్‌కుమార్, ఎం.వీ.రమణారావు, వారణాసి మల్లిఖార్జునరావు తదితరులు పాల్గొన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో స్వాతంత్రదినోత్సవాన్ని పురస్కరించుకుని జాతీయజెండా ఆవిష్కరించిన అనంతరం పోటీ పరీక్షలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు తహసీల్దార్ శ్రీనివాసులు బహుమతులు ప్రదానం చేశారు. చిన్నారులకుపోటీ పరీక్షలు నిర్వహించిన రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులను అభినందించారు. కార్యక్రమంలో ఎలక్షన్ డీటీ ఝాన్సీరాణి, సంస్థ సెక్రటరీ హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో మెండు నిషాంత్ జాతీయ జెండా ఆవిష్కరించారు. గుంటి ఆదినారాయణ,ఎస్.అలీమ్‌బాబు, గుంటి శశికళ తదితరులు పాల్గొన్నారు. పాపాయిపాలెంలో ఎంపీటీసీ సూరగాని లక్ష్మి ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ జరిగింది. ఈపూరుపాలెం పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ గుద్దంటి సరోజని పతాకావిష్కరణ చేశారు. చైతన్యమనోవికాస కేంద్రంలో డిప్యూటీ తహసీల్దార్ సహోదరరావు జెండా ఆవిష్కరణ చేశారు. పట్టణంలోని విజ్ఞానభారతి జూనియర్‌కళాశాలలో వన్‌టౌన్ సీఐ సూర్యనారాయణ పతాకావిష్కరణ చేయగా, ప్రిన్సిపాల్ పి.నాగమల్లేశ్వరరావు, కరస్పాండెంట్ మేజర్ తోట రోశయ్య పాల్గొన్నారు. విజ్ఞానభారతి ఉన్నత పాఠశాలలో ప్రిన్సిపాల్ రాధాకృష్ణారెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఏకేఅండ్‌కే పాఠశాలలో స్వాతంత్ర్యదినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యా స్కూల్, కళాశాలలలో అధినేత నారిపెళ్ల సూర్యప్రకాశరావు జెండాను ఎగురవేసి విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు. వీఆర్ఎస్ అండ్ వైఆర్ఎన్ కళాశాలలో జరిగిన వేడుకల్లో సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ అడ్డగడ వేణుగోపాల్, ప్రిన్సిపాల్ డాక్టర్ జె.రేవతి పాల్గొన్నారు. గరల్స్‌హైస్కూల్‌లో జరిగిన పంద్రాగస్టు వేడుకలలో మెరిట్ విద్యార్థినులకు నగదు బహుమతులు అందజేశారు. ఆదినారాయణపురం స్కూల్‌లో జరిగిన స్వాతంత్రదినోత్సవ వేడుకలలో హెచ్‌ఎం బద్రిరెడ్డి పాల్గొన్నారు. లయన్స్‌క్లబ్ వారి ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ జరిగింది. ఎన్ఆర్ అండ్ పీఎం హైస్కూల్, పేరాల ఏఆర్ హైస్కూల్‌లో స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

సెయింట్‌ఆన్స్‌లో..

దేశపురోగతిలో యువత ముందుండాలని సెయింట్‌ఆన్స్ కళాశాల కరస్పాండెంట్ ఎస్.లక్ష్మణరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రవికుమార్ పిలుపునిచ్చారు. స్వాతంత్రదినోత్సవ వేడుకలలో భాగంగా మంగళవారం కళాశాలలో జాతీయజెండాను ఎగురవేశారు. అనంతరం కళాశాల న్యూస్‌లెటర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో డైరెక్టర్ సుబ్బారావు, ఫార్మసీ ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

సీఈసీ క్యాంపస్‌లో..

భారతమాత రుణం తీర్చుకునేందుకు విద్యార్థిదశ నుంచేదేశభక్తిని అలవరచుకోవాలని ఆల్టస్ ఇంటర్నేషనల్ స్కూల్, సీఈసీ కళాశాలల సంయుక్త కార్యదర్శి తేళ్ల అశోక్‌కుమార్ పిలుపునిచ్చారు. సీఈసీ క్యాంపస్‌లోని ఆల్టస్ ఇంటర్నేషనల్‌స్కూల్‌లో స్థాపించిన తొలిసంవత్సరం స్వాతంత్రదినోత్సవం వేడుకలను మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ప్రిన్సిపాల్ సుశీలాకురియాకోస్ జాతీయజెండాను ఎగురవేశారు. విద్యార్థులకు పలు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఆల్టస్ స్కూల్ డైరెక్టర్ ఎం.ఓ.కురియాకోస్, సీఈసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సయ్యద్‌కమాలుద్దీన్ పాల్గొన్నారు.

వేటపాలెం మండలంలో..

వేటపాలెం మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణలో ఎంపీపీ బండ్ల తీరుమలాదేవి స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంగళవారం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో నేతాజీ, ఈవోఆర్‌డీ సుబ్రహ్మణ్యం, సూపరిటెండెంట్ రూతమ్మ తదితరులు పాల్గొన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ మాధవీలత జెండాను ఆవిష్కరించారు. చిన్నారులు జాతీయ గీతాలు ఆలపించారు. అనంతరం విద్యార్థులకు పలకలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆదినారాయణ, వీఆర్వోలు సురేష్, విజయభాస్కర్, సత్యనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు. వేటపాలెం పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ కర్పూరపు రమాదేవి, దేశాయిపేటలో సర్పంచ్ లేళ్ల శ్రీధర్, రామన్నపేటలో బట్టా అనంతలక్ష్మి, కొత్తపేటలో సర్పంచ్ వెంకటేశ్వర్లు, పాపాయిపాలెంలో జంగిలి కోటేశ్వరరావు, పందిళ్లపల్లిలో సర్పంచ్ యాదల సుదాకర్‌రావు జాతీయ పతాకాలు ఆవిష్కరించారు. నాయినపల్లి ఈస్టు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో రోటరీ క్లబ్ అధ్యక్షుడు ఆర్‌వీ రాజేష్ విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. వేటపాలెం ఓఆర్ఎస్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల్లో హెచ్‌ఎం రాంబాబు జాతీయజండా ఆవిష్కరించారు. పలు పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ఊట్ల వెంకటేశ్వర్లు బహుమతులు పంపిణీ చేశారు.


సీఈసీ కళాశాలలో బహుమతులు అందజేస్తున్న ఆల్టస్, సీఈసీ ప్రతినిధులు


చీరాలలో బహుమతులు అందిస్తున్న తహసీల్దార్ శ్రీనివాసులు


వేటపాలెంలో జండా ఆవిష్కరించిన ఎంపీపీ తిరుమలాదేవి

పాతకక్షల నేపథ్యంలో బీరు సీసాలతో దాడి

చీరాలటౌన్ : పాతకక్ష్యలు మనస్సులో పెట్టుకుని ఒక వ్యక్తిపై బీరు సీసాలతో దాడి చేసి గాయపరిచిన సంఘటన పర్చూరు మండలం నూతలపాడులో సోమవారం రాత్రి జరిగింది.

అవుట్‌పోస్ట్ పోలీసులకు బాధితుడు చేసిన ఫిర్యాదు మేరకు నూతలపాడు గ్రామానికి చెందిన పేతురు మరో వ్యక్తికి పాత గొడవలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో వారివురు సోమవారం రాత్రి తప్పతాగి రాజేంద్రప్రసాద్ ఇంటిపై పడ్డారు. బీరుసీసాలతో అతడిపై దాడి చేసి గాయపర్చగా బాధితుడు చికిత్స నిమిత్తం చీరాల ఏరియా వైద్యశాలలో చేరి పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

చీరాలలో సినిమాలు

థియేటర్	సినిమా
మోహన్	జయ జానకి నాయకా
సంగం	లై
సాయిప్యాలెస్	నక్షత్రం
శాంతి	నేనే రాజు-నేనే మంత్రి

వీఆర్వో, సీసీకి ఉత్తమ అవార్డులు

వేటపాలెం: వేటపాలెం మండలం రామన్నపేట పంచాయతీ వీఆర్వో సీహెచ్.సురేష్‌బాబు స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉత్తమ సేవా ప్రశంశాపత్రం దక్కింది. మంగళవారం ఒంగోలులో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవం వేడుకల్లో భాగంగా మంత్రి నారాయణ, కలెక్టర్ వినయ్‌చంద్ చేతుల మీదుగా ఉత్తమ సేవా ప్రశంశాపత్రం అందుకొన్నారు. ఈ సందర్భంగా వీఆర్వోను డిప్యూటీ తహసీల్దార్ మాధవీలత, వీఆర్వోలు ఉదయభాస్కర్, సత్యనారాయణ, సిబ్బంది అభినందించారు.

వెలుగు సీసీకి..

చీరాలరూరల్ : చీరాల మండల వెలుగు సీసీగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న వెంకటస్వామికి బెస్ట్ పెర్ఫామెన్స్ అవార్డును డీఆర్‌డీఏ పీడీ మురళి మంగళవారం ఒంగోలులోని తన కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయనను చీరాల సిబ్బంది అభినందించారు.


సేవా ప్రశంశాపత్రం అందుకుంటున్న వీఆర్వో సురేష్‌బాబు

నంద్యాలలో టీడీపీ విజయం తథ్యం

ముండ్లమూరు : వైసీపీ నేత జగన్‌మోహన్‌రెడ్డి ఎన్ని కుట్రలు చేసిన నంద్యాలలో టీడీపీ పాగా వేయడం ఖాయమని రాష్ట్ర మంత్రి శిద్దా రాఘవరావు అన్నారు.ముండ్లమూరు మంగళవారం వచ్చిన సందర్భంగా స్థానిక టీడీపీ నాయకులతో కొంతసేపు మంత్రి మాట్లాడారు. గత మూడు రోజుల నుంచి నంద్యాలలో టీడీపీ అభ్యర్థి మద్దతుగా ప్రచారం నిర్వహించగా, అపూర్వ స్పందన లభించిందన్నారు. జగన్మోహన్‌రెడ్డి మతిభ్రమించి మాట్లాడుతున్నారని, దీనిని రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని చెప్పారు.దిగజారుడు రాజకీయాలు చేయడం ఆయనకు తగదన్నారు. నంద్యాలలో భారీ మెజార్టీతో టీడీపీ అభ్యర్థి విజయం సాధిస్తారని శిద్దా జోస్యం చెప్పారు..



రాష్ట్ర మంత్రి నారాయణ నుంచి పురస్కారం అందుకుంటున్న సర్పంచ్ ధనలక్ష్మి



ప్రశంసా పత్రం అందుకుంటున్న ఎస్ఐ బాలరంగయ్య



ఉత్తమ అవార్డు అందుకుంటున్న ల్యాబ్ టెక్నీషియన్ శ్రీనివాసరెడ్డి

ఉత్తమ సేవకులకు పురస్కారాలు

దర్శి : తూర్పుచౌటపాలెం సర్పంచ్ మారం ధనలక్ష్మిఉత్తమ పురస్కారాన్ని అందుకున్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పి. నారాయణ, కలెక్టర్ వినయ్‌చంద్ తదితరులు ఒంగోలులో పురస్కారాన్ని అందజేశారు. తూర్పుచౌటపాలెం పంచాయతీని అభివృద్ధి చేసినందుకు ఆమెను అవార్డు వరించింది. అలాగే మండల సర్వేయర్ వై. శ్రీనివాసరావు ఉత్తమ అధికారిగా అవార్డు అందుకున్నారు.

ముండ్లమూరు : స్థానిక ఏపీవో కందుకూరు నాగేశ్వరరావుకు ఉత్తమ పురస్కారం లభించింది. పీడీ పొలప్ప చేతుల మీదగా మంగళవారం ఆయన అవార్డును అందుకున్నారు. మండల పరిషత్ ఉద్యోగి ఈ. చూడామణి, భీమవరం పంచాయతీ కార్యదర్శి ధూళ్ళిపాళ్ళ శ్రీనివాసరావు, టైపిస్ట్ రవికి కూడా పురస్కాలు లభించాయి. వారిని ఎంపీపీ మందలపు వెంకట్రావు, జెడ్పీటీసీ సభ్యులు కొక్కెర నాగరాజు తదితరులు అభినందించారు.

ముండ్లమూరు : ఉత్తమ ఎస్ఐగా ఎంపికైన ముండ్లమూరు ఎస్ఐ పి. బాలరంగయ్యకు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఇంచార్జి మంత్రి నారాయణ పురస్కారాన్ని అందజేశారు. గత ఏడాది మారెళ్ళ సమీపంలోని గుండ్లకమ్మలో యువకుడిని చంపిన కేసులో నిందితులను 24గంటల లోపు గుర్తించినందుకు ఆయనకు అవార్డు లభించింది. మంత్రి నారాయణ, జిల్లా కలెక్టర్ వినయ్‌చంద్ ఎస్పీ సత్యఏసుబాబు చేతుల మీదగా అవార్డు అందుకున్న ఎస్ఐను డీఎస్పీ వీఎస్ రాంబాబు, సీఐ కేవీ రాఘవేంద్ర, ఎంపీపీ మందలపు వెంకట్రావు, జెడ్పీటీసీ సభ్యుడు కొక్కెర నాగరాజు, మండల టీడీపీ అధ్యక్షుడు సోమేపల్లి శ్రీనివాసరావు, దర్శి నియోజకవర్గం సర్పంచుల సంఘం అధ్యక్షుడు మేదరమెట్ల వెంకట్రావు తదితరులు అభినందించారు.

తాళ్లూరు : స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ల్యాబ్‌టెక్నీషియన్ ఇంద్రశ్రీనివాసరెడ్డికి ఉత్తమ పురస్కారం లభించింది. జిల్లాఇంచార్జి మంత్రి చేతులు మీదుగా అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా వైద్యాధికారిణి సుధామణి అభినందించారు. అలాగే తాళ్లూరు తహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ సర్వేయర్‌గా పనిచేస్తున్న ఏడుకొండలకు ఉత్తమ పురస్కారం లభించింది. తహసీల్దార్ కేవీ కృష్ణారావు, డిప్యూటీ తహసీల్దార్ రామ్మోహనరావు అభినందించారు.

కురిచేడు : ఉత్తమ ఉద్యోగిగా ఎంపికైన కురిచేడు 108 అంబులెన్స్ ఈఎంటీ షేక్ మహబూబ్ భాషాకు ఉత్తమ పురస్కారం లభించింది. క్షతగాత్రులకు మెరుగైన సేవలు అందించిన బాషాకు కలెక్టరు వినయ్‌చంద్ పురస్కారాన్ని అందజేశారు. కనిగిరి హౌసింగ్ డివిజన్ డీఈ బాలక్రిష్ణకు ఉత్తమ అవార్డు లభించింది. స్వాతంత్ర దినోత్సవం రోజున కలెక్టరు వినయ్‌చంద్ అవార్డు ఇచ్చి సత్కరించారు. డీఈకి వర్క్‌ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు అభినందనలు తెలియజేశారు.

పేదలందరికీ పక్కా ఇళ్లు : శిద్దా

ముండ్లమూరు : పక్కాఇళ్ల కోసం వివిధ గ్రామాల ప్రజలు విజ్ఞప్తి చేయగా, పేదలందరికీ పక్కా ఇళ్లు నిర్మిస్తామని మంత్రి శిద్దా రాఘవరావు హామీ ఇచ్చారు. మంగళవారం ముండ్లమూరు వచ్చిన మంత్రిని కలిసిన పేదలు ఇళ్ల కోసం వినతి పత్రాలు అందజేశారు. మంత్రిని కలిసిన వారిలో ఎంపీపీ మందపు వెంకట్రావు, మండల టీడీపీ అధ్యక్షుడు సోమేపల్లి శ్రీనివాసరావు, దర్శి నియోజకవర్గం సర్పంచుల సంఘం అధ్యక్షుడు మేదరమెట్ల వెంకట్రావు, మాజీ జెడ్పీటీసీ వరగాని పౌలు, మండల టీడీపీ మాజీ అధ్యక్షుడు సుంకర రాఘవరెడ్డి, మాజీ ఎంపీపీ కె. మస్తాన్‌రావు, డీసీ ఛైర్మన్ గంగినేని శేషగిరిరావు తదితరులు ఉన్నారు.

నంద్యాలలో ముండ్లమూరు నేత ప్రచారం



బ్రహ్మానందరెడ్డిని కలిసిన మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి

ముండ్లమూరు : నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి తరఫున మండల టీడీపీ నాయకులు మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి గత రెండు రోజులుగా నంద్యాల, గోసుపాడు మండలాల్లో ప్రచారాన్ని నిర్వహించారు. రాష్ట్ర మంత్రి శిద్దా రాఘవరావు సూచనల మేరకు బ్రహ్మానందరెడ్డి గెలుపు కోసం ప్రచారం చేస్తున్నారు.ఆయన వెంట కొర్రపాటి శ్రీనివాసరావు కూడా ఉన్నారు.

నిమజ్జనంపై మల్లగుల్లాలు

కంభం : కంభం ప్రాంతంలో ఈ ఏడాది వినాయక ఉత్సవాల నిర్వ హణకు ఆటంకం కలగ నుందా? ఏటేటా ఊరూ వాడా మండపాలు కట్టి వినాయకున్ని ప్రతిష్ఠించి నవరాత్రుల అనంతరం వైభవంగా, ఉత్సాహంగా నిర్వహించే నిమజ్జనానికి ఇబ్బంది తలెత్తనుందా? ప్రస్తుత పరిస్థితులను గమనిస్తే అలానే అని పిస్తుంది. ఆసియా ఖండంలోనే అతి పెద్దదైన చారిత్రాత్మక కంభం చెరువు లోనీరు లేకపోవ డంతో విగ్రహాల నిమజ్జనం ఈ ప్రాంతవాసు లకు పెద్ద చిక్కుగా మారింది. ఈ పదిపదిహే ను రోజుల్లో ఎగువన భారీ వర్షాలు కురిసి చెరువులోకి నీరు వస్తేనే సమ స్యకు పరిష్కా రం దొరుకుతుంది. కంభం పేరు వినగానే చారిత్రాత్మక కంభం చెరువుతోపాటు హైదరాబాద్ తర్వాత వినా యక నిమజ్జనం కార్యక్రమం గుర్తుకొస్తుంది. ఈ ప్రాంతంలో వినాయక ఉత్సవాలు ఏటా ఘనంగా నిర్వహిస్తుంటారు. హిందువులు, ముస్లింలు అధికంగా ఉంటారు. అందువల్ల నిమజ్జనం రోజున కంభం మండలం నుంచే కాక బేస్తవారిపేట, అర్ధవీడు, తర్లుపాడు మం డలాల నుంచి భారీ పోలీసు బందోబస్తు నిర్వహిస్తుంటారు. నిమజ్జనం రోజున కంభం చెరువుకు వేల సంఖ్యలో తరలివెళ్లే గణనాధుల విగ్రహాలను చూసేందుకు రెండు కళ్లూ చాలవు. ఏటా సాధారణంగా ఉదయం 8 నుంచి రాత్రి 2గంటల వరకు కంభం చెరువులో నిమజ్జనం చేస్తారు. ఈ కార్యక్రమాన్ని తిలకించేందుకు జిల్లా నుంచే కాక ఇతర జిల్లాల నుంచి వచ్చే వేలాదిమంది భక్తులతో కంభం చెరువు కట్ట కిటకిటలాడుతుంది. అంతటి ప్రాధాన్య మున్న వినాయక ఉత్సవాల నిర్వహణ అనంతరం విగ్రహాల నిమజ్జనం ఈ ప్రాంత భక్తులకు సమస్యగా మారింది. ఈ ఏడాది చెరువులో ఒక అలుగు వద్ద తప్ప ఎక్కడా చుక్క నీరు లేదు. పండగకు మండపాల్లో విగ్రహాలను ఏర్పాటుచేస్తే నిమజ్జనానికి విగ్రహాలను ఎక్కడికి తరలించాలో భక్తులకు అర్థం కావడం లేదు. ఈ ఏడాది కంభం ప్రాంతంలో వినాయకచవితి పర్వదినం కళ తప్పనుందా అని పలువురు భావిస్తున్నారు. ప్రస్తుతం కంభం చెరువులో పెద్దకంభం తూమువైపు అలుగు సమీపంలో కొంత మేర మాత్రమే నీరు ఉంది. కనీసం ఈ నీటిలోనైనా స్వల్ప సంఖ్యలో విగ్రహాలను నిమజ్జనం చేయాలంటే అలుగువైపు ఉండే దారికి మర మ్మతులు చేయిస్తే వాహనాలలో విగ్రహాలను అక్కడికి తీసుకెళ్లడానికి వీలుంటుంది.



ఉత్తమ సేవా పత్రం అందుకుంటున్న ఏపీవో నాగేశ్వరరావు

గ్రామీణ రహదారులకు మెరుగులు

ముండ్లమూరు : మండలంలోని వివిధ ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణాలు చురుగ్గా జరుగుతున్నాయి. ఉపాధిహామీ పథకం, 14వ ఆర్థిక సంఘం నిధులతో మంత్రి శిద్దా రాఘవురావు ఇప్పటివరకూ 2కిలోమీటర్ల మేరకు సీసీ రోడ్డు వేశారు. అధ్వానంగా ఉన్న గ్రామీణ రోడ్లన్నంటినీ మెరుగుపరచేందుకు విరివిగా నిధులు కేటాయిస్తున్నారు. ఎన్నో ఏళ్ళుగా గ్రామాలలోని అంతర్గత రహదారులు చిందర వందరగా తయారవ్వడంతో గ్రామీణులు రాకపోకలకు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దీనిని గమనించిన మంత్రి ప్రత్యేక నిధులు కేటాయించి సీసీ రోడ్లు ఏర్పాట చేయించారు. కెల్లంపల్లి ఎస్సీ కాలనీ, పెద ఉల్లగల్లు పంచాయతీ పరిధిలోని చిన ఉల్లగల్లు, చిన ఉల్లగల్లు శివాలయం వీధి, వేములలో సీసీ రోడ్లు ఏర్పాటు చేశారు. ఈదర పంచాయతీలోకూడా రహదారులను మెరుగుపరిచారు. 2017-18 ఏడాది 19 పంచాయతీలో రూ.3కోట్ల నిధులతో 10 కిలోమీటర్ల దూరంలో సీసీ రోడ్లు ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందించారు. నెలాఖరులోగా వాటిని పూర్తి చేయాలని నిర్ణయించారు.



కెల్లంపల్లి ఎస్సీ కాలనీలో వేసిన సిమెంట్ రోడ్డు

18న ముండ్లమూరు మండల సమావేశం

ముండ్లమూరు : మండల సర్వసభ్య సమావేశం ఈనెల 18వ తేదీ ఉదయం 11గంటలకు ఎంపీపీ మందలపు వెంకట్రావు అధ్యక్షతన జరుగుతుందని ఎంపీడీవో ఎం. వెంకటరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, మండల స్థాయి అధికారులు హాజరు కావాలని కోరారు.

లాల్‌జాన్‌బాషాకు టీడీపీ నివాళి

ఒంగోలు కార్పొరేషన్ : టీడీపీ నేత, మాజీ ఎంపీ లాల్‌జాన్‌బాషా వర్ధంతి కార్యక్రమాన్ని ఆ పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్య క్షుడు, ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్, ఎమ్మెల్సీలు మాగుంట శ్రీనివాసులరెడ్డి, పోతుల సునీతలు బాషా చిత్రపటానికి పూలమా ల వేసి నివాళులర్పించారు. ఈ సంద ర్భంగా దామచర్ల మాట్లాడుతూ సీని యర్ నాయకులుగా, పార్టీ కోసం ఎనలే ని సేవలు చేసిన ఆయన ప్రమాదవశాత్తు మరణించడం తీరని లోట న్నారు. ఆయన భౌతికంగా లేకపోయినా, ఆయన ఆశయాలు పార్టీ కొనసాగిస్తోం దని చెప్పారు. కార్యక్రమంలో పార్టీ నగర అధ్యక్షుడు కొరారి నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి దాయినేని ధర్మ, తెలుగు మహిళ జిల్లా అధ్యక్షురాలు ఆర్ల వెంకట రత్నం, టి.అరుణ, తమ్మినేని మాధవి, గంగవపు పద్మ, రావుల పద్మజ, నాళం నరసమ్మ, నాయకులు షేక్ సైదా, నం డూరి చంద్ర, పఠాన్ హనీఫ్‌ఖాన్, మ హ్మద్ బాషా, హబీబ్, కరిముల్లా, పలు వురు ముస్లిం, మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

దర్శి సినిమాలు

వెంకటేశ్వర	:	ఫిదా
శ్రీనివాస	:	లై
శివశంకర్	:	జయ జానకి నాయక
భాస్కర్	:	నేనే రాజు నేనే మంత్రి

క్రమశిక్షణతోనే ఉన్నత శిఖరాలు

దర్శి : విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత శిఖరాలు అందుకోవాలని మాజీ ఎంఎల్ఏ నారపుశెట్టి పాపారావు సూచించారు. స్థానిక నార్త్ ప్రాథమిక పాఠశాలకు ఆయన సొంతనిధులతో ఏర్పాటు చేసిన ముఖద్వారం, గేటును మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలకు పూర్తిస్థాయిలో మౌలికవసతులు కల్పించి మెరుగైన విద్య అందేందుకు అందరూ కృషిచేయాలని కోరారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు సందర్భంగా ఎంపీటీసీ మస్తానమ్మ, జాతీయజెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షుడు కె. చంద్రశేఖర్, దర్శి మండల టీడీపీ అధ్యక్షుడు నారపుశెట్టి పిచ్చయ్య పాల్గొన్నారు.


స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలో ప్రమాణం చేసిన పోలీసులు, విద్యార్థులు


ముండ్లమూరులో జాతీయ జెండాను ఎగురవేసిన ఎంపీపీ మందలపు వెంకట్రావు


దొనకొండలో జెండాను ఆవిష్కరించిన తహసీల్దార్ వెంకటేశ్వర్లు

స్వాతంత్ర్య సంబరాలు

దర్శి : మండలంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. సబ్‌కోర్టు ఆవరణలో సీనియర్ సివిల్ జడ్జి ఎస్. రమణయ్య, పోలీస్ సబ్‌డివిజన్ కార్యాలయం ఆవరణలో డీఎస్పీ వీఎస్ రాంబాబు, దర్శి కో-ఆపరేటివ్ సొసైటీ కార్యాలయంలో మాజీ ఎంఎల్ఏ నారపుశెట్టి పాపారావు, మార్కెట్‌యార్డు కార్యాలయంలో ఏఎంసీ చైర్మన్ సూరె చినసుబ్బారావు, తహసీల్దార్ కార్యాలయం, మండల పరిషత్ కార్యాలయాలలో ఎంపీపీ పూసల సంజీవయ్య, సర్కిల్ కార్యాలయంలో సీఐ కేవీ రాఘవేంద్ర, దర్శి మేజర్ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ జీసీ గురవయ్య, ప్రభుత్వ కళాశాల ఆవరణలో ప్రిన్సిపాల్ పి. మనోహరబాబు, కృషి విజ్ఞానకేంద్రంలో ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ డాక్టర్ సీహెచ్ వరప్రసాదరావు, వ్యవసాయ పరిశోధన స్థానంలో ప్రధాన అధికారి డాక్టర్ సునీల్ తదితరులు జాతీయజెండాను ఎగురవేశారు. ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలలో, ప్రభుత్వ కార్యాలయాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక గౌతమి గ్రామర్ స్కూల్ విద్యార్థులు 300 అడుగుల పొడవు గల జెండాను పట్టణంలో ఊరేగించారు.

ముండ్లమూరు : ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఎంపీపీ మందలపు వెంకట్రావు, తహసీల్దార్ కార్యాలయం ఎదుట జెడ్పీటీసీ సభ్యులు కొక్కెర నాగరాజు, జాతీయజెండాను ఎగురవేశారు. వేముల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నృత్యపోటీలు నిర్వహించారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జెడ్పీటీసీ సభ్యులు నాగరాజు జాతీయ జెండాను ఎగురవేశారు. వేముల ప్రాథమిక పాఠశాలలో సర్పంచ్ సూరపురెడ్డి నాగమల్లీశ్వరి, పెద ఉల్లగల్లు, కొత్తూరు ప్రాథమిక పాఠశాలలో ఎంపీటీసీ సభ్యులు గుణపాటి వెంకటేశ్వర రెడ్డి, ముండ్లమూరు, పసుపుగల్లు ప్రాథమిక పాఠశాలలో సర్పంచులు మేదరమెట్ల వెంకట్రావు, ఇందూరి వెంకటనర్సమ్మ, మారెళ్ళ ఉన్నత పాఠశాలలో ఎంపీటీసీ సభ్యులు సుంకర రాఘవరెడ్డి, జమ్మలమడకలో పాఠశాలలో సర్పంచ్ చావా అరుణ కుమారి, సింగనపాలెంలో ప్రాథమిక పాఠశాలలో మానం నరసింహారావు, పులిపాడు పాఠశాలలో వి. రామానాయక్, శంకరాపురంలో యూపీ పాఠశాలలో సర్పంచ్ కూరపాటి శ్రీనివాసరావు జాతీయ జెండాను ఎగురవేశారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్ఐ డి. ఎలీషా, ఆదర్శ పాఠశాలలో ప్రిన్సిపాల్ టి. పద్మావతి, కేజీబీవీ పాఠశాలలో ప్రత్యేకాధికారి సునీత జాతీయ జెండాను ఆవిష్కరించారు.

దొనకొండ : రెవెన్యూ కార్యాలయం, కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాలల్లో తహసీల్దార్ కావేటి వెంకటేశ్వర్లు, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ నాగులపాటి గాలెమ్మ, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ కె.అజయ్‌కుమార్, జెడ్పీ ఉన్నత పాఠశాల, పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ ఎ.అనంత లక్ష్మి, ఆర్సీఎం విద్యాసంస్థల్లో హెచ్‌ఎం వి.థెరేసమ్మ, రైల్వేస్టేషన్, రైల్వే ఇనిస్టిట్యూట్‌ల వద్ద రైల్వేస్టేషన్ సూపరిండెంటెంట్ చంద్రుడునాయక్, రైల్వే పాఠశాల వద్ద రైల్వే ఆరోగ్యకేంద్రం ఫార్మాసిస్టు రవి జెండా ఎగుర వేశారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీపీ నాగులపాటి గాలెమ్మ, శివకోటేశ్వరరావు, జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యులు షేక్ మగ్బూల్‌అహ్మద్, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు పులిమి రమణాయాదవ్, ఎంఈవో ఎన్.సాంబశివరావు, డిప్యూటీ తహసీల్దార్ గోగు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

తాళ్లూరు : తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ కేవీ కృష్ణారావు పోలీస్ స్టేషన్ వద్ద ఎస్ఐ మహేష్, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీజి మోషే, పీఐయు కార్యాలయం వద్ద ఏఈ ఉడుములశ్రీనివాసరెడ్డి, నాగంబొట్లపాలెం జడ్పీస్కూల్ వద్ద జడ్పీటీసీ మారంవెంకటరెడ్డి, తాళ్లూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల, పంచాయతీ కార్యా లయాల వద్ద గ్రామ సర్పంచ్ ఐపెద్దిరెడ్డి, కొత్తపాలెం ప్రాథమిక పాఠశాల, తాళ్లూరు హరిజనవాడ పాఠశాలల వద్ద తాళ్లూరు-2 ఎంపీటీసీ సభ్యురాలు ఐ అచ్యుతరావమ్మ, ప్రభుత్వ వైద్యశాల వద్ద డాక్టర్ సుధామణి, తాళ్లూరు వెంకరెడ్డిపాలెం,జెబిఎస్ పాఠశాలల వద్ద మండల ఉపాధ్యక్షురాలు రమా, కస్తూర్బా పాఠశాలలో ఎస్వో సుజిత, బీసీ హాస్టల్ వద్ద మ్యాట్రిన్ రంగలక్ష్మమ్మ, తూర్పు గంగవరం జెడ్పీ ఉన్నత పాఠశాల వద్ద హెచ్‌ఎం రామారావు, ఐకేపీ కార్యాలయం వద్ద ఏపీఎం జీవరత్నం తదితరులు జాతీయ పతాకాన్ని ఎగుర వేశారు.

కురిచేడు : మండల పరిషత్ కార్యాలయం, తహసిల్దార్ కార్యాలయం, కస్తూర్బా బాలికల ఉన్నత పాఠశాలలో జాతీయ జెండాను ఎంపీపీ గడ్డం వెంకటరత్నమ్మ ఎగురవేశారు. తహసీల్దార్ శ్రీనివాస రావు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ కిశోర్ బాబు, పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ పోతిరెడ్డి నాగిరెడ్డి జెండాను ఆవిష్కరించారు. ప్రధాన కూడలిలో చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు మహాత్మా గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.



తాళ్లూరు పోలీస్ స్టేషన్‌వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎస్ఐ మహేష్ తదితరులు


కురిచేడు పోలీస్ స్టేషన్‌లో జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎస్ఐ కిశోర్ బాబు


ట్రై సైకిళ్లు పంపిణీ చేస్తున్న డీఎస్పీ వీఎస్ రాంబాబు

జనసేన కార్యక్రమాలు స్ఫూర్తిదాయకం

దర్శి : ఎన్‌ఆర్‌ఐ జనసేన సేవా కార్యక్రమాలు స్ఫూర్తిదాయకమని దర్శి డీఎస్పీ వీఎస్ రాంబాబు పేర్కొన్నారు. స్థానిక పీజీఎన్ క్లబ్ ఆవరణలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు సందర్భంగా ఎన్‌ఆర్‌ఐ జనసేన ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని 60 మంది వికలాంగులకు మంగళవారం ట్రై సైకిళ్ళు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ రాంబాబు మాట్లాడుతూ భవిష్యత్ మరిన్ని సేవాకార్యక్రమాలు చేపట్టి యువతకు ఆదర్శంగా నిలవాలని కోరారు. ఒంగోలు జనసేన నాయకుడు దాసరి మధు మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేసేందుకు పవన్‌కళ్యాణ్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ ఆవిర్భవించిందన్నారు.ఎన్‌ఆర్‌ఐ జనసేన కార్యకర్తల సహకారంతో దర్శి నియోజకవర్గంలో వికలాంగులకు ట్రై సైకిళ్ళు పంపిణీ చేస్తామని చెప్పారు. గత వేసవిలో గిద్దలూరు నియోజకవర్గంలో తాగునీటి సమస్య తీర్చేందుకు 2 ట్యాంకర్ల ద్వారా మంచినీరు సరఫరా చేసినట్టు చెప్పారు. పార్టీ అధినేత ఆదేశాల మేరకు 12 నియోజకవర్గాలలో సేవా కార్యక్రమాలు చేపడతామన్నారు. అంతకుముందు దర్శిలో జనసేన కార్యకర్తలు, అభిమానులు భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో జనసేన నాయకులు వైవీ సుబ్బయ్య, కమతం కళ్యాణ్, వెంకటేష్, రాం, షేక్ ఇర్షాద్, అన్నమనేని అయ్యప్ప, కాకర్ల శ్రీహరి, ఉల్లి గురువార్జునరావు పాల్గొన్నారు.

నంద్యాలలో ‘బూచేపల్లి’ ప్రచారం


ఎన్నికల ప్రచారం చేస్తున్న మాజీ ఎంఎల్ఏ ‘బూచేపల్లి’

దర్శి : నంద్యాల ఉప ఎన్నికల ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే, దర్శి నియోజకవర్గం వైసీపీ ఇన్‌చార్జ్ డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు. మాజీ మంత్రి జిల్లా వైసీపీ అధ్యక్షుడు బాలినేని శ్రీనివాసరెడ్డితో కలసి నంద్యాల నియోజకవర్గంలోని గోసుపాడు మండలంలోని ఎం.క్రిష్ణాపురం, గోసుపాడులో ఆయన ప్రచారం చేశారు. ఆయన వెంట దొనకొండ మండల వైసీపీ అధ్యక్షుడు కాకర్ల కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన సేవలు అందించండి

దొనకొండ : ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని రెవెన్యూ సిబ్బందికి ఎంపీపీ గాలెమ్మ సూ చించారు. ఉత్తమ సేవ లు అందించిన పలు వురు రెవెన్యూ ఉద్యో గులకు మంగళ వారం ఆమె బహుమతులు అంద జేశారు. కార్యక్రమంలో నాగులపాటి శివకోటేశ్వరరావు, షేక్ మగ్భూల్‌అహ్మద్ పాల్గొన్నారు.

వైభవంగా కల్యాణ మహోత్సవం

గిద్దలూరు : కృష్ణాష్టమి ముగింపు వేడుకల్లో భాగంగా పట్టణంలోని శ్రీవేణుగోపాలస్వామి దేవస్థానంలో మంగళవారం ప్రత్యేక పూజలతోపాటు శ్రీణుగోపాలస్వామి, రుక్మిణిదేవి, సత్యావతి దేవీల కల్యాణ మహోత్సవం వైభవంగా జరిగింది.

ముండ్లమూరులో మోస్తరు వర్షం

ముండ్లమూరు : మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం సాయంత్రం ఓ మోస్తరు వర్షం కురిసింది. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకూ వరకు ఎండకాసింది. సాయంత్రం ఆకాశం మేఘావృత్తమై వర్షం కురిసింది. ముండ్లమూరుతోపాటు పసుపుగల్లు, పులిపాడు, సింగనపాలెం గ్రామాల్లో కురిసిన వర్షం కంది, పెసర, జొన్న పైర్లకు జీవం పోసినట్టు అయ్యింది.

కాల్వల నిర్మాణంలో జాప్యం

దొనకొండ : దొనకొండ పంచాయతీ యర్రబాలెంలో పంచాయతీ అధికారులు మురుగు కాల్వల కోసం గోతులు తవ్వి నిర్మాణాలు చేపట్టకపోవడంతో పలు సమస్యలు ఏర్పడుతున్నాయి. గ్రామంలోని ప్రధాన రహదారికి ఇరువైపులా కాల్వల నిర్మాణానికి రెండు నెలల కిందట గోతు లు తవ్విన అధికారులు కాల్వలు ఏర్పాటు చేయక పోవడంతో గ్రామస్థులు రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షాల కారణంగా పనులు నిలుపుద ల చేసినట్టు గ్రామ కార్యదర్శి షేక్ మహబూబ్‌భాష వివరణ ఇచ్చారు. త్వరలోనే పనులు పూర్తి చేస్తామన్నారు.


పక్కా కాల్వలకు నోచుకోని యర్రబాలెం గ్రామం

నేడు ఎమ్మెల్యే రామారావు రాక

వలేటివారిపాలెం: మండలంలోని నూకవరం, పోకూరు గ్రామాలలో బుధవారం కందుకూరు శాసనసభ్యులు పోతుల రామారావు పర్యటించనున్నట్లు మండల జన్మభూమి కమిటీ సభ్యులు ఘట్టమనేని సుబ్బారావు తెలిపారు. ఆయా గ్రామాలలో ఎమ్మెల్యే రామారావు పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకొని పరిష్కారం దిశగా కృషి చేయనున్నట్లు సుబ్బారావు తెలియజేశారు.

పిల్లర్ల దశలోనే నిలిచిపోయిన వసతి భవనం

- ఆరేళ్ళ క్రితం మంజూరైన రూ.3కోట్లు
- ఇక్కట్లు పడుతున్న విద్యార్థులు



చుండిలో పిల్లర్ల దశలోనే నిలిచిన వసతి గృహం

చుండి(వలేటివారిపాలెం): కేంద్ర ప్రభుత్వ నిధులతో ఆరేళ్ళ క్రితం ప్రారంభమైన ఆదర్శ పాఠశాలలో సరైన వసతులు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. వసతి గృహం పిల్లర్ల దశలోనే నిలిచిపోయింది. మండలంలోని చుండిలో 2011లో మోడల్ స్కూలు భవనం, హాస్టల్ భవనం నిర్మాణ పనులు ప్రారంభించారు. ఆ పాఠశాలకు రూ. 3 కోట్ల 5లక్షల నిధులు మంజూరు చేశారు. కేంద్రప్రభుత్వ నిధులతో రాష్ట్ర ప్రభుత్వ పర్యవేక్షణలో నిర్వహించేలా ఆదర్శ పాఠశాలను ప్రారంభించింది. కందుకూరు నియోజకవర్గంలోని అప్పటి ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి సహకారంతో వలేటివారిపాలెం, ఉలవపాడు, లింగసముద్రం, కందుకూరు మండలాలకు ఆదర్శ పాఠశాలలు మంజూరయ్యాయి. పేద పిల్లలకు ఆంగ్ల విద్యను ఉచితంగా అందించడమే పాఠశాల లక్ష్యం. 6వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు ఈ పాఠశాలలో పేద విద్యార్థులకు విద్య అందుతుంది. అయితే ఆ పాఠశాలను పట్టించుకునే వారు కరువవడంతో విద్యార్థులు అసౌకర్యాల నడుమ విద్యను అభ్యసిస్తున్నారు. ఆ పాఠశాలకు వసతి గృహం లేకపోవడంతో విద్యార్థులు ప్రతిరోజూ దూర ప్రాంతాల నుండి బస్సులు, ఆటోలలో పాఠశాలకు వచ్చి వెళుతున్నారు. ఆంగ్ల విద్యను నేర్చుకోవాలని స్వగ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలను విడిచి మోడల్ స్కూలుకు వచ్చి చేరడంతో వారి అవస్థలు వర్ణనాతీతం. దూర ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థులు రోజూ ఆటోలలో, బస్సులలో ప్రయాణం చేసి పాఠశాలకు వస్తున్నారు. ఆటోలలో ప్రమాదకరమని తెలిసినా తప్పక ప్రయాణం చేస్తున్నారు. సగం సమయం రాకపోకలకే సరిపోతుందని విద్యార్థులు చెబుతున్నారు.

మండలంలోని చుండి మోడల్ స్కూలు వసతి గృహం పిల్లర్ల దశలోనే నిలిచిపోయింది. వసతి గృహానికి రూ.1.80 కోట్లు మంజూరు చేసింది. అయితే వసతి గృహం పిల్లర్ల దశ దాటలేదు. అప్పటి గుత్తేదారు చేతులెత్తేసి సబ్ కాంట్రాక్టరుకు కూడా చేతులెత్తేశాడు. అయినప్పటికి అధికారులు పట్టించుకోవడం లేదు. దీంతో వసతి గృహానికి మంజూరైన నిధులు మురిగిపోయినట్లు తెలిసింది. విద్యార్థులు మాత్రం వారి ఇంటి వద్ద నుంచే సొంత ఖర్చులతో రోజూ పాఠశాలకు రాకపోకలు సాగిస్తున్నారు. ఈ పాఠశాలలో సుమారు 430 మందికి పైగానే విద్యార్థినీ విద్యార్థులు ఉన్నారు. వీరందరూ ఆంగ్ల విద్య పట్ల ఆసక్తితో ఇక్కడ చేరిన వారే రోజూ వారీ ప్రయాణాలతో అవస్థలు పడుతున్నారు. వసతి గృహంలో ఉండి ఉపాధ్యాయుల పర్యవేక్షణలో విద్యను అభ్యసించాల్సిన విద్యార్థులు వసతి గృహాలు లేకపోవడంతో లక్ష్యాన్ని చేరుకోలేకపోతున్నారు. దీనిపై విద్యార్థుల తల్లిదండ్రులు కూడా తీవ్ర అసంతృప్తి చెందుతున్నారు. అంతేగాకుండా రోజూ ఆటోలలో ప్రయాణిస్తున్న తమ బిడ్డలకు రక్షణ ఎక్కడా అని ప్రశ్నిస్తున్నారు. అంతేగాకుండా మోడల్ స్కూలు చుట్టూ ప్రహరీగోడ లేదు. విద్యార్థులు ఆడుకునేందుకు మంచి క్రీడామైదానాలను అభివృద్ధి చేయలేదు. దీంతో ఆ పాఠశాల విద్యార్థులు ఆడుకునేందుకు మంచి క్రీడామైదానాలను అభివృద్ధి చేయలేదు. దీంతో ఆ పాఠశాల విద్యార్థుళు క్రీడలకు దూరమవుతున్నారు. ఈ పాఠశాలలో నెలకొన్న సమస్యలను సాధ్యమైరనంత వరకు త్వరలో పరిష్కరించేలా పాలకులు చొరవ చూపాల్సిన అవసరం ఉంది. వసతి గృహం ఏర్పాటు చేయాలంటున్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులు పేరుకు ఆదర్శం కాకుండా నిజమైన ఆదర్శ పాఠశాలగా తీర్చిదిద్దాల్సి ఉంది.



ఉత్తమ సేవా ప్రశంసాపత్రం అందుకుంటున్న గిరిబాబు

గిరిబాబుకి ఉత్తమ సేవా ప్రశంసాపత్రం

కందుకూరు : కందుకూరు ఉప విద్యాశా ఖాధికారి కార్యాలయం లో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న ఎవి గిరిబాబుకి ఉత్తమ సేవా ప్రశంసాపత్రం దక్కింది. 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో భాగంగా జిల్లా కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో ఇన్‌ఛార్జ్ మంత్రి పి.నారాయణ, జిల్లా కలెక్టరు వి.వినయ్‌చంద్‌ల చేతుల మీదుగా గిరిబాబు ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. గతసంవత్సరకాలంలో విధి నిర్వహణలో గిరిబాబు సేవలకు గుర్తుగా ఈ ప్రశంసాపత్రం లభించిందని, భవిష్యత్తులోను ఆయన ఇదేవిధంగా తన సేవలను కొనసాగించాలని డిప్యూటి ఇఓ జి.సుబ్బరత్నం, ప్రదానోపాధ్యా యులసంఘం తరపున మర్రి శ్రీనివాసరావుతో పాటు డివిజన్‌లోని పలువురు ఎంఇఓలు, హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు గిరిబాబుకి అభినందనలు తెలిపారు.

ఉత్తమ తహసీల్దార్‌గా సుబ్బారావు ఎంపిక

వలేటివారిపాలెం: వలేటివారిపాలెం మండల తహసీల్దార్ ఎస్ వి సుబ్బారావు ఉత్తమ తహసీల్దార్‌గా ఎంపికయ్యారు. ఉత్తమ తహసీల్దార్‌గా ఎంపికైన సుబ్బారావును జిల్లా కలెక్టరు వాడరేవు వినయ్‌చంద్ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా అభినందించి ప్రశంస పత్రంను అందజేశారు.

మట్టి తవ్వకాలపై ఫిర్యాదులు

గుడ్లూరు: మండలంలోని ఏలూరుపాడు చెరువులో నుంచి మట్టి తవ్వకొని అక్రమ రవాణా చేయడంపై చేవూరుకు చెందిన కొందరు అధికారులకు ఫిర్యాదులు చేయడంతో ఇరు గ్రామాలకు చెందిన ట్రాక్టర్ల యజమానుల మధ్య వాదోపవాదనలు జరిగి ఘర్షణ చెలరేగింది. అనుమతి లేకుండా చేవూరు చెరువులో అదే గ్రామానికి చెందిన ట్రాక్టర్ల యజమానులు మట్టిని ఇతర ప్రాంతానికి తరలించి సొమ్ము చేసుకుంటున్నారని ఏలూరుపాడు గ్రామస్థులు కొందరు రెవిన్యూ అధికారులకు ఫిర్యాదు చేయడంతో స్థానిక విఆర్‌ఓ సంఘటన స్థలం వద్దకు చేరుకొని మట్టి తవ్వకాలను అడ్డుకొని నిలుపుదల చేశారు. అధికారులకు ఫిర్యాదు చేసిన ఏలూరుపాడు గ్రామస్థులు మట్టి యధాతదంగా తరలించడంపై చేవూరు గ్రామస్థులు ఫిర్యాదు చేయడంతో ఇరు వర్గాల మధ్య వివాదం చోటుచేసుకుంది.

భక్తి శ్రద్ధలతో మంగళగౌరీ వ్రతం



సోమేశ్వరాలయంలో మంగళగౌరి వ్రతంలో పాల్గొన్న మహిళలు

కందుకూరు : పట్టణంలోని స్కంధపురి సోమేశ్వరాలయంలో శ్రావణ మంగళవారం సందర్భంగా మంగళగౌరి వ్రతాన్ని ఘనంగా నిర్వహించారు. మహిళలు అధికసంఖ్యలో పాల్గొని భక్తి శ్రద్ధలతో మంగళగౌరి వ్రతాన్ని నిర్వహించారు. ఆలయ ఇఓ ఎన్‌టి రామ్‌కుమార్, ఆలయ ఛైర్మన్ చీతిరాల గోపాల్‌ల ఆధ్వర్యంలో మంగళగౌరి వ్రతానికి ఘనంగా ఏర్పాట్లు జరగ్గా మహిళలు పార్వతీ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి వ్రత మాచరించారు. ఆలయ పూజారి కుమారిస్వామి ఆధ్వర్యంలో మంగళగౌరి వ్రత ప్రత్యేక పూ జలు జరగ్గా మాజీ ఎమ్మెల్యే దివి శివరాం దంపతులు ఈ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. మంగళగౌరి వ్రతంలో పాల్గొన్న భక్తులకు అమ్మవారి చిత్రపటం, ప్రతిమలను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అందజేశారు.

అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా వాసవీ సేవాదళ్ కార్యదర్శి చెక్కా వెంకట కేశవ రావు, ఇస్కాల మధు, ఆలయ కమిటీ సభ్యులు మందలపు మాలకొండయ్య, చవలం కేశవులు తదితరులు పాల్గొన్నారు.

అక్షరఫౌండేషన్ అందిస్తున్న సేవలు మరువలేనివి

లింగసముద్రం: మొగిలిచర్ల అక్షరఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు చేస్తున్న సేవలు మరువలేనివని వైస్ ఎంపిపి గోరంట్ల సింహాద్రి చెప్పారు. మండలంలోని మొగిలిచర్ల జడ్పీ హైస్కూల్‌లో మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా వైస్ ఎంపిపి సింహాద్రి జాతీయజెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా అక్షర ఫౌండేషన్ వారు సమకూర్చిన బహుమతులను విజేతలకు అందజేశారు. అనంతరం విద్యార్థులు మార్చ్‌ఫాస్ట్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం ఎ ఉమామహేశ్వరరావు, ఎస్ఎమ్‌సి ఛైర్మన్ నవులూరి చెంచురాములు, ఎస్ఎంసి సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



ఫౌండేషన్ సభ్యులను అభినందిస్తున్న వైస్ ఎంపీపీ సింహాద్రి తదితరులు

తోటల పెంపకానికి దరఖాస్తు చేసుకోవాలి

గుడ్లూరు: పండ్ల తోటల పెంపకానికి ఆసక్తి ఉన్న రైతులు దరఖాస్తు చేసుకోవాలని వెలుగు ఏపిఎం కృష్ణారావు తెలిపారు. స్థానిక స్త్రీశక్తి భవనంలో రైతు గ్రూపుల శిక్షణ తరగతుల్లో భాగంగా ఏపిఎం కృష్ణారావు మాట్లాడుతూ వివిధ రకాల పంట తోటలను పెంచుకునేందుకు రైతులు ముందుగా ఎన్‌ఆర్‌ఈజిఎస్ కార్యాలయం నుంచి జాబ్‌కార్డు నెంబర్లు తీసుకోవాలన్నారు. మొక్కలను నాటడానికి గుంతలు తీసే దగ్గర నుంచి మూడు సంవత్సరాల పాటు చెట్లు పెంచేవరకు సెర్ఫ్ నుంచి నగదు అందజేయడం జరుగుతుందన్నారు. రైతు పశుగ్రాస క్షేత్రాలు ఏ ర్పాటుకు కూడా ఆసక్తి ఉన్న రైతులు దరఖాస్తు చేసుకోవాలని వారు కోరారు.

మూడవ రోజు కొనసాగిన మౌనిక మౌన దీక్ష

మహిళా సంఘాల సంఘీభావం



మౌనికకు సంఘీభావంగా కూర్చున్న మున్వర్ సుల్తాన్

కందుకూరు : తన భర్తతో కలిసి జీవించే అవకాశం కల్పించటం ద్వారా తనకు న్యాయం చేయాలని కోరుతూ భర్త ఇంటి ముందు మౌన దీక్ష ప్రారంభించిన పొన్నలూరు మండలం రావులకొల్లు గ్రామానికి చెందిన పూనాటి మౌనిక మూడవ రోజు మంగళవారం కూడా తన తల్లితో కలిసి ఆందోళన కొనసాగించింది. రావులకొల్లు గ్రామానికి చెందిన మౌనికకు అదే గ్రామానికి చెందిన పూనాటి ప్రవీణ్‌తో ఐదేళ్ల క్రితం వివాహం కాగా రెండు నెలలకే మనస్పర్థలతో వారు వేరుపడగా అప్పటి నుండి ఇరుకుటుంబాల మధ్య వివాదాలు, ఘర్షణలు జరుగుతున్న విషయం తెలిసిందే. మూడు రోజులుగా తన భర్తతో కలిసి జీవించే హక్కు కల్పించాలని, అత్త మామలే తమను వేరు చేస్తున్నారని విమర్శిస్తూ కందుకూరులోని అత్తవారింటి ముందు మౌనిక మౌన దీక్షకు పూనుకున్నారు. వర్షం కురుస్తున్నా ఆమె అక్కడి నుండి కదలకుండా దీక్ష కొనసాగిస్తుండ గా పలు ప్రజాసంఘాలు, మహిళా సంఘాలు ఆమెకు మద్దతు ప్రకటిస్తూ సంఘీభావంగా దీక్షలో పాల్గొంటున్నాయి. మంగళవారం సిపిఎం మహిళా సంఘం ఐద్వా నాయకులు ఎస్‌కె మున్వర్ సుల్తాన్ తదితరులు మౌనికను కలిసి సంఘీభావం ప్రకటించి ఆమెతో పాటు దీక్షలో పాల్గొన్నారు.

● సినిమాలు

కందుకూరు

రాజ్	- ఫిదా
యువరాజ్	- నేను లోకల్
ప్రశాంతి	- నక్షత్రం
కోటేశ్వర	- నేనే రాజు నేనే మంత్రి
రాఘవ స్క్రీన్-1	- గౌతమ్‌నంద, జయ జానకి నాయక
రాఘవ స్క్రీన్-2	- లై

పేదల నివాస స్థలాలకు పొజిషన్ చూపించాలి : సీపీఎం

కందుకూరు : కందుకూరు పట్టణంలో నిరుపేదలకు గతంలో జారీచేసి ఉన్న నివాస స్థలాలకు పొజిషన్ చూపించాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. పట్టణ కార్యదర్శివర్గ సమావేశం డి.రామమూర్తి అధ్యక్షతన మంగళవారం స్థానిక సుందరయ్య భవన్‌లో జరిగింది. డివిజన్ కార్యదర్శి ఎస్ఏ గౌస్, ఇతర నాయకులు మాట్లాడుతూ గత ఎన్నికలకు ముందు పలు దఫాలు విచారణలు నిర్వహించిన అనంతరం నిరుపేద లబ్దిదారులను గుర్తించి నివాస స్థలాలు మంజూరు చేసి పట్టాలు ఇచ్చారని, అయితే వారికి నేటికీ పొజిషన్ చూయించక పోగా ప్రస్తుతం వారందరినీ జి ప్లస్ 3లోకి మారాలని అధికారులు నిర్ధేశిస్తుండటం సముచితం కాదని విమర్శించారు.



స్వాతంత్ర్య వేడుకలలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పోతుల రామారావు



పతాకాన్ని ఆవిష్కరిస్తున్న ఎంపీపీ అనూరాధ

వాడవాడలా మువ్వన్నెల జెండా రెపరెపలు

కందుకూరు: 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు కందుకూరు పట్టణం, పరిసర గ్రామాలలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. వాడవాడలా త్రివర్ణ పతాకాలు రెప రెపలాడాయి. కందుకూరు మున్సిపల్ కార్యాలయంలో ఇన్‌ఛార్జ్ కమీ షనర్ సిహెచ్ శ్రీనివాసన్ ఆధ్వర్యం లో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్స వ వేడుకలలో ఎమ్మెల్యే పోతుల రామారావు ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ పతకాన్ని ఆవిష్కరించి సందేశమిచ్చారు. ఈ సందర్భంగా ఆయన జాతిపిత మహాత్మాగాంధీ చిత్రపటానికి పూల మాలవేసి నివాళుల ర్పించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. మాజీఎమ్మెల్యే కసుకుర్తి ఆదెన్న, మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ ఉప్పుటూరి శ్రీనివాసరావు, ఉన్నం వీరాస్వామి, పోతుల రాజేంద్రప్రసాదు, బెజవాడ ప్రసాదు, కమీషనర్ శ్రీనివాసన్, డీఈ సుబ్రహ్మణ్యం, ఎఇలు పద్మజ, శానిటరీ ఇన్స్‌పెక్టర్ కొండయ్య, మహర్షి శ్రీను తదితరులు పాల్గొన్నారు. కందుకూరు సబ్ కలెక్టరు కార్యాల యంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో ఆర్డీఓ జి. మల్లిఖార్జునరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యాలయ ఆవరణలోని మహాత్ముని విగ్రహానికి పూలమాల వేసి నివాళుల ర్పించారు. కందుకూరు ఏరియా హాస్పటల్‌లో హాస్ప టల్ అభివృద్ధి కమిటీ ఛైర్మన్ పిడికిటి వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించిన స్వాతంత్ర్య వేడుకలలో కందుకూరు మాజీఎమ్మెల్యే దివి శివరాం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కందుకూరు సబ్ డివిజన్ పోలీసు కార్యాలయంలో డిఎస్‌పి కె.ప్రకాశరావు, సర్కిల్ కార్యాలయంలో సిఐ కె.నరసింగరావులు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. కందుకూరు మండల రెవెన్యూ కార్యాలయంలో తహసిల్దార్ నాగభూషణం, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి గుళ్లా అనూరాధ జాతీయ పతాకాలను ఆవిష్కరించారు.

భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు సిహెచ్ పాండురంగయ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. కందుకూరు పట్టణంతో పాటు రూరల్ మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థలలో మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీలో కరస్పాండెంట్ కంచర్ల రామయ్య ఆధ్వర్యంలో స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ ఆవరణలో ఉన్న తెలుగు విజయం ప్రాంగణంలో మంగళవారం 71వ స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. మాజీఎమ్మెల్యే దివి శివరాం హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్క రించారు. కనిగిరి రోడ్డులోని వైసిపి కార్యా లయంలో స్వాతంత్ర్య వేడుకలను ఆపార్టీ పట్టణ అధ్యక్షుడు షేక్‌రఫి ఆధ్వర్యంలో నిర్వహించారు.

ఉలవపాడు(కందుకూరు)...

మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రవేటు కార్యాలయాల్లో 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. కరేడు, పెదపట్టపుపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో జడ్పీటీసి మల్లవరపు పద్మావతి జాతీయజెండాను ఎగురవేశారు. ఉలవపాడు, కరేడు విద్యుత్ సబ్‌స్టేషన్ కార్యాలయంలో ఏఈ జట్రయ్య జాతీయజెండాను ఎగురవేశారు. ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ ఆవరణలో ఉన్న తెలుగు విజయం ప్రాంగణంలో మంగళవారం 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కందుకూరు మాజీఎమ్మెల్యే దివి శివరాం ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. స్థానిక కనిగిరి రోడ్డులోని వైసిపి కార్యాలయంలో మంగళవారం 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆపార్టీ పట్టణ అధ్యక్షుడు షేక్ రఫి ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు.

గుడ్లూరులో..

స్వతంత్ర స్ఫూర్తితో, అంకితభావంతోనే విద్యార్థులు ఉన్నత ఆశయాలతో చదవాలని ఎంఈఓ సి కల్లయ్య, ఎస్ఐ ఉన్నం వేమన సందేశమిచ్చారు. 71వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రభుత్వ ప్రవేటు పాఠశాలల్లో మువ్వన్నెల జెండాను మంగళవారం ఎగురవేశారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి ఇండ్ల శ్రీనివాసులు జెండా ఎగుర వేశారు. ఎంపీడీవో శ్రీనివాసులు, తహసీల్దార్ ఇందిరాదేవి పాల్గొన్నారు.

లింగసముద్రంలో...

విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఎంపీపీ కల్పన చెప్పారు. మండలంలోని పెదపవని భలేరావు జడ్పీ హైస్కూల్‌లో మంగళవారం 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరిం చారు. మండ లంలోని పెదపవని శ్రీప్రతిభ బాలవిద్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యా యినీలు, విద్యార్థులు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.

వలేటివారిపాలెంలో...

71వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాలలోని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ పాఠశాలల ముందు మంగళవారం జాతీయ జెండాలు రెపరెపలాడాయి.



గుడ్లూరులో జెండా ఎగురవేస్తున్న ఎంపీపీ



లింగసముద్రంలో జెండాను ఎగురవేస్తున్న ఎంపీపీ కల్పన



వలేటివారిపాలెంలో జెండా ఎగురవేస్తున్న జడ్పీటీసి

జీవో నెం.40ను రద్దు చేసేంత వరకూ ఆందోళనల కొనసాగింపు

లింగసముద్రం: రాళ్ళపాడు నీటిని చింతలదీవి కామధేను పశుపునరుత్పత్తి కేంద్రానికి తరలించే జీవో నెం.40ను రద్దు చేసేంతవరకు ఆందోళనలు కొనసాగుతాయని రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బి గోపినాధ్ చెప్పారు. మంగళవారం రాళ్ళపాడు ఆయకట్టు పరిరక్షణ కమిటీ అధ్యక్షులు కాకుమాని మాధవరావు, కె వీరారెడ్డి, జి వెంకటేశ్వర్లు తదితరులు మండలంలోని విఆర్‌కోట, తూనుగుంట, విశ్వనాథపురం, గంగపాలెం, చీమలపెంట, లింగసముద్రం గ్రామాలలో పర్యటించారు. ఈ సందర్భంగా గోపీనాధ్ మాట్లాడుతూ రాళ్ళపాడు ఆయకట్టును ఎడారిగా మార్చే జీవో నెం.40ను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు. ఈ నెల 18, 19 తేదీలలో జీవో నెం.40ను రద్దు చేయాలని కోరుతూ కందుకూరులోని ఆర్డిఓ కార్యాలయం ఎదుట జరిగే రిలే నిరాహార దీక్షలకు ఆయకట్టు పరిధిలోని రైతులు పెద్ద ఎత్తున తరలి రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

సెల్ఫ్ ఫైనాన్స్ స్కూల్స్ చట్టం యోచన విరమించుకోవాలి : యూటీఎఫ్

కందుకూరు : ఉపాధ్యాయుల పిఆర్‌సి బకాయిలను వెంటనే విడుదల చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి కిలారి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. యుటిఎఫ్ ప్రాంతీయ మండలాల సమావేశం స్థానిక యుటిఎఫ్ కార్యాలయంలో మంగళవారం సాయంత్రం జిల్లా కార్యదర్శి సిహెచ్ ఉమామహేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి హాజరైన మరో జిల్లా కార్యదర్శి కిలారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సెల్ఫ్ ఫైనాన్స్ స్కూల్స్ యాక్ట్ 2017 పేరుతో ప్రభుత్వ విద్యారంగాన్ని ప్రైవేటుపరం చేసేందుకు ప్రయత్నిస్తున్నదని, ఈ ప్రయత్నాన్ని ప్రతిఒక్కరూ తీవ్రంగా వ్యతిరేకించాల్సిన అవసరం ఉందన్నారు. విద్యారంగానికి కొఠారి కమీషన్ నివేదిక దిక్సూచి లాంటిదని, విద్యారంగానికి జిడిపిలో 6 శాతం నిధులను, రాష్ట్రాల వార్షిక బడ్జెట్‌లో 30 శాతం నిధులను కేటాయించి ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న డిఏ బ కాయిలను విడుదల చేయాలని, కామన్ సర్వీస్ రూల్స్‌కు అనుగుణంగా పదోన్నతులు కల్పించాలని, కౌన్సిలింగ్‌లో జరిగిన లోపాలను సరిదిద్ధాలని, క్యాడర్ స్ట్రెంగ్త్ వివరాలను డిటిఓ ద్వారా ఎస్‌టిఓకి పంపించేందుకు డిఇఓ తక్షణం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఈ సమావేశంలో తీర్మానాలను ఆమోదించారు. సమావేశంలో యుటిఎఫ్ నాయకులు జి.మధుసూదనరావు, కొమ్మి సుబ్రహ్మణ్యం, టివివి కృష్ణకుమార్, ఎం.కోటేశ్వరరావు, టి.నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

అనంతసాగరం పాఠశాలలో బ్యాగులు, పుస్తకాల పంపిణీ

కందుకూరు : మండలంలోని అనంతసాగరం ప్రాథమిక పాఠశాలలో మంగళవారం నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో గ్రామవాసి, దాత గోనుగుంట రమణయ్య విద్యార్థినీ విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, నోటు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో త్వరలో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయటానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. పాఠశాల అభివృద్ధికి ఎటువంటి సహకారం కావాలన్నా తాను అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన సర్పంచ్ సలహాదారు భైరపనేని కోటయ్య మాట్లాడుతూ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం కోర్సుని ప్రారంభిస్తే తనవంతు సహకారం అందిస్తానన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం నిర్మల, ఉపాధ్యాయుడు పొన్నగంటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

వెంకట్రావుకు ఉత్తమసేవా ప్రశంసాపత్రం

లింగసముద్రం: స్వాతంత్ర్య దినోత్సవానికి పురస్కరించుకొని లింగసముద్రంలోని బీసి బాలుర వసతి గృహంలో అటెండర్‌గా విధులు నిర్వహిస్తున్న చెన్నంశెట్టి వెంకట్రావు అందించిన సేవలను గుర్తించి ఒంగోలులో మున్సిపల్ శాఖామంత్రి పి నారాయణ ఉత్తమ సేవా ప్రశంసాపత్రాన్ని అందజేశారు. జిల్లాలోని 4వ తరగతి ఉద్యోగుల విభాగంలో 300ల మందికిగాను ఈ ప్రశంసాపత్రం వెంకట్రావును వరించింది. ఈ సందర్భంగా వెంకట్రావును బీసి బాలుర హస్టల్ వార్డెన్ కె రత్నాకర్ అభినందించారు.

లింగసముద్రం వాటర్‌షెడ్ కమిటీకి ఉత్తమ సేవా ప్రశంసాపత్రం

లింగసముద్రం: వీఆర్‌కోట మెగావాటర్‌షెడ్ పరిధిలోని లింగసముద్రం వాటర్‌షెడ్ తనిఖీ చేసిన ఉత్తమ సేవను సాధిస్తూ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా డ్వామా పీడి పోలప్ప మంగళవారం ఒంగోలులో సర్పంచ్ ఉమ్మడిశెట్టి నాగేశ్వరరావు ఉత్తమ సేవా ప్రశంసప త్రంను అందజేశారు. లింగసముద్రం వాటర్‌షెడ్ కమిటీ ఆధ్వర్యంలో నీటి నిల్వల కోసం కందకాలు, చెక్‌డ్యాంలు, నీటికుంటలు, పంటసంజీవని కుంటలతో పాటు మొక్కల పెంప కం, వాన నీటి నిల్వలకు చేసిన కార్యక్రమాలను గుర్తించి ఉత్తమసేవా ప్రశంస పత్రం అందించారు. మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు యు.నాగేశ్వరరావు తదితరులు అభినందించారు.


టంగుటూరులో జెండా ఎగురవేసి వందనం చేస్తున్న సర్పంచ్ జయంత్‌బాబు, ఎంపీపీ

మురిసిన మువ్వన్నెల జెండా


కొండపిలో తహసీల్దార్ జెండా వందనం

కొండపి: దేశం కోసం అమరులైన వీరుల ఆశయాలు, త్యాగాల స్ఫూర్తితో భావితరం సాగాలని కొండపి ఎంపీడీవో ఎ.ప్రభాకరరావు అన్నారు. మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఎంపీపీ దేపూరి రత్నమ్మ జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రావిపాటి మధుసూదనరావు మాట్లాడుతూ స్వాతంత్ర్య ఫలాలు అందరికీ దక్కేలా ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయన్నారు. కార్యక్రమంలో ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో రేవు ధనుంజయవర్మ, పీఆర్ ఏఈ ఇమ్మానియేల్, ఎంఈవో కె.సురేఖ, దాసరెడ్డిపాలెం స్కూల్ హెచ్ఎం వై.లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు. తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో తహసీల్దార్ జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో ఎంఆర్ఐ ఉమామహేశ్వరి, వీఆర్వోలు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేశారు. ఐసీడీఎస్, పోలీస్‌స్టేషన్‌లో, సీహెచ్‌సీలో, జెడ్పీహెచ్ఎస్, పాఠశాలలు, కాలేజీల్లో జెండా ఎగురవేశారు. కొండపి, పెరిదేపి గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో జాతీయ జెండాలను ఎగురవేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

కె.ఉప్పలపాడులోని జడ్పీ హెచ్ఎస్‌లో మాజీ సర్పంచ్ వాకా శ్రీనివాసరెడ్డి 40 మంది దివ్యాంగులకు బస్ పాస్‌లు అందజేశారు. గడచిన ఏడాది పదో తరగతిలో వరుసగా మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు రూ.13 వేలు వాకా కోటిరెడ్డి, రావమ్మ జ్ఞాపకార్థం అందజేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వాకా కోటేశ్వరమ్మ, జడ్పీటీసీ సభ్యురాలు పోకూరి సౌజన్య, స్కూల్ హెచ్ఎం ప్రభాకర్ పాల్గొన్నారు.

టంగుటూరు: స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు అన్ని గ్రామాల్లో సంబరంగా నిర్వహించారు. మండల పరిషత్, తహసీల్దార్ కార్యాలయాలలో ఎంపీపీ చదలవాడ చంద్రశేఖర్ జాతీయ జండాను ఎగురవేశారు. కార్యక్రమాల్లో తహశీల్దార్ కామేశ్వరరావు, ఎంపీడీవో హనుమంతురావు, ఎంపీటీసీ భారతి, పద్మ, సర్పంచ్ బెల్లం జయంత్‌బాబు, టీడీపీ నాయకుడు బెజవాడ వెంకటేశ్వర్లు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల్లో సర్పంచ్ జయంత్‌బాబు త్రివర్ణపతాకాన్ని ఎగురవేశారు. కార్యక్రమంలో ఎంపీపీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ జెండాను ఎగురవేశారు. ఎంపీపీ, పంచాయతీ కార్యదర్శి హరిబాబు పాల్గొన్నారు. క్యాండీపోర్టుల్లో మక్కెన కోటేశ్వరరావు, పోలీస్ స్టేషన్‌లో, రెండు పొగాకు వేలం కేంద్రాల్లో, ప్రభుత్వ వైద్యశాల, ఎంఈవో కార్యాలయంలో జాతీయ జండాను ఎగురు వేశారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో జెండాను ఎగురవేశారు. భాష్యం హైస్కూల్లో హెచ్ఎం నారాయణదత్తు జెండాను ఆవిష్కరించారు. శరత్ శాతవాహన విద్యా సంస్థలో కరస్పాండెంట్ రావూరి సతీష్‌బాబు జెండాను ఎగురవేశారు. న్యూలైఫ్ పరిశుద్ధ ఆరాధనా మందిరం వారి ఆధ్వర్యంలో పంద్రాగస్టు వేడుకలు శ్రీ లక్ష్మీ శ్రీనివాస కల్యాణ మండపంలో ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో రెవరెండ్ ఎన్.సుదర్శన్‌బాబు, సంఘ విశ్వాసులు పాల్గొన్నారు.

సింగరాయకొండ: వాడవాడలా మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. ఏఎంసీ కార్యాలయంలో చైర్మన్ గొర్రెపాటి రామయ్య జాతీయ జెండాను ఆవిష్కరించారు. ప్రభుత్వ వైద్యశాలలో అభివృద్ధి కమిటీ చైర్మన్ సన్నెబోయిన శ్రీనివాసులు, స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ పుల్లారావు, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ సీహెచ్. హజరత్తయ్య, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ యాటగిరి శోభారాణి జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురికి స్వీట్లు, మిఠాయిలు పంచిపెట్టారు. ఏఆర్‌సీజీవీఆర్ ప్రభుత్వ కళాశాలలో 70వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు జాతీయ జెండాను ఎగురవేశారు. స్థానిక చైతన్య టెక్నో పాఠశాలలో 50 మీటర్ల జాతీయ జెండాను ప్రదర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులు 50 మీటర్ల జాతీయ జెండాతో పలు వీధుల్లో ప్రదర్శనలు చేశారు. అనంతరం ప్రిన్సిపాల్ లక్ష్మణ్ జెండాను ఎగురవేశారు. రవీంద్రభారతి స్కూల్లో ప్రిన్సిపాల్ అర్జునరావు జాతీయ జెండాను ఎగురవేశారు. భాష్యం స్కూలు నందు ప్రిన్సిపాల్ షేక్ సిరాజ్ జాతీయ జెండాను ఎగురవేశారు.

సింగరాయకొండ రూరల్: ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలలు, కార్యాలయాల్లో పంద్రాగస్టు వేడుకలను ఘనంగా నిర్వహించారు.

జరుగుమల్లి: స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఎంపీపీ పోటు పద్మావతి మండల పరిషత్ కార్యాలయంవద్ద జెండా ఎగురవేశారు. చిరికూరపాడు ఉన్నత పాఠశాలలో ప్రసన్న అనే విద్యార్థికి విద్యాబోధనకు అయ్యే ఖర్చును భరించేందుకు జిల్లా డెయిరీ డైరెక్టర్ కంచర్ల ప్రసాద్ ముందుకొచ్చారు. చిరికూరపాడు ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు వెంకటేశ్వర్లు, కోటమ్మ జ్ఞాపకార్థం ప్లేట్లు, గ్లాసులు బహూకరించారు. ఇదే పాఠశాలకు ఉపాధ్యాయుడు చెంచురామయ్య, కథల పుస్తకాలు బహూకరించారు. కార్యక్రమంలో ఎంఈవో బి. నాగేంద్ర వదన్, మండల పరిషత్ సూపరింటెండెంట్ రామక్రిష్ణ, ఈవోఆర్డీ కల్పన, పీఆర్ఏఈ హనుమంతరావు, వెలుగు ఏపీఎం గోపి, ఏపీవో బుల్లియ్య, జన్మభూమి కమిటీ సభ్యుడు సోమయ్య, పోటు పెదబాబు పాల్గొన్నారు.

పొన్నలూరు: స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ప్రజలు, అధికారులు మంగళవారం ఆనందంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయం, జడ్పీ పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఎంపిపి మండవ వీరకుమారి జాతీయ జెండాను ఎగురవేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత ఏడాది పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో మొదటిస్థానం సాధించిన ఇద్దరిని పొన్నలూరు ఆంజనేయులు జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు రూ.1116లు ఎంపీపీ వీరకుమారి చేతుల మీదుగా అందజేశారు. వెల్లటూరు ప్రాథమిక పాఠశాలలో మాజీ ఎంపీపీ కొండ్రగుంట శ్రీనివాసరావు జెండాను ఆవిష్కరించారు.


వెలుగు సిబ్బందికి ప్రశంసాపత్రాలు అందిస్తున్న ఎంపీపీ పద్మావతి

మర్రిపూడి : తహసీల్దార్ ఎం.సుబ్బారావు ఎంఆర్ఐ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఎంపీడీవో కార్యాలయంలో సింగిల్ విండో అధ్యక్షుడు ఎర్రమోతు శ్రీనివాసులు, వెలుగు కార్యాలయంలో ఏపీఎం హనుమంతరావు, జడ్పీ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం సుబ్బారావు, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ శ్రీహరి, పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ శ్రీనివాసులు, తంగెళ్ల పాఠశాలలో ఎంపీటీసీ సుబ్బయ్య, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు గొంతు హనుమారెడ్డి, కాకర్ల ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ రేగుల వీరనారాయణ, ఉన్నత పాఠశాల తనిఖీ అధ్యక్షుడు కె.హనోకు, అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


పొన్నలూరులో జెండా ఎగురవేస్తున్న ఎంపీపీ వీరకుమారి


సింగరాయకొండలో జెండా ఎగురవేస్తున్న గొర్రెపాటి

కళా ప్రాంగణం ప్రారంభం


ప్రారంభమైన కళాప్రాంగణం

జరుగుమల్లి: మండలంలోని చింతలపాలెం పంచాయతీలో నూతనంగా నిర్మించిన కళా ప్రాంగణాన్ని మాజీ ఎంపీపీ, మాజీ ఎఎంసీ బెల్లం సత్యనారాయణ ప్రారంభించారు. రూ.2లక్షల పంచాయతీ నిధులతో కళా ప్రాంగణం నిర్మించారు.గ్రామంలో ఎటువంటి సభలు, సమావేశాలు, కళా ప్రదర్శనలు నిర్వహించినా ఇబ్బందులు లేకుండా ఉంటాయన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఈశ్వరమ్మ, ఎంపీటీసీ సరస్వతి, మాజీ సర్పంచ్ బెల్లం సుబ్బారావు,టిడిపి నాయకులు నలమోతు వెంకటేశ్వర్లు, ఆరికట్ల శ్రీరామ్మూర్తి, కంచర్ల మాలకొండయ్య, బెల్లం ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు రూ.75 వేల అందజేత

వెన్నూరు (కొండపి): మండలంలోని వెన్నూరు జడ్పీహెచ్ఎస్‌లో 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. స్కూల్ హెచ్ఎం కాట్రగడ్డ రవి జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో 2016-17 సంవత్సరంలో పదో తరగతిలో స్కూల్‌లో ప్రథమ స్థానంలో నిలిచిన గాయిత్రికి 30వేల రూపాయలు, ద్వితీయస్థానంలో నిలిచిన సుష్మకు 25 వేల రూపాయలు, తృతీయ స్థానంలో నిలిచిన పి. భానుప్రకాష్‌కు 20 వేల రూపాయలు మొత్తం 75 వేల రూపాయలు ప్రతి ఏటా మాదిరిగానే గ్రామానికి చెందిన పారిశ్రామిక వేత్త పోలినేని హరిప్రసాద్ ప్రకటించి డీడీలు ఇచ్చారు. వాటిని హరిప్రసాద్ కుమార్తె సింధు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు అనూరాధ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


పంద్రాగస్టు వేడుకల్లో పాల్గొన్న టీచర్లు

పేదలకు చంద్రన్న బీమా వరం


చెక్కును అందజేస్తున్న హనుమారెడ్డి

మర్రిపూడి : ప్రతి నిరుపేద కుటుంబానికి చంద్రన్న బీమా పథకం వరంలాంటిదని మండల పరిషత్ ఉపాధ్యక్షుడు గొంతు హనుమారెడ్డి అన్నారు. మంగళవారం మర్రిపూడి ఎస్సీ కాలనీలో 3 రోజుల క్రితం విద్యుత్ షాక్‌తో మృతి చెందిన నరసయ్య కుటుంబానికి మట్టి ఖర్చులు కింద రూ.5వేలు నగదును ఆయన అందజేశారు. ఈ సందర్భంగా హనుమారెడ్డి మాట్లాడుతూ ప్రమాదవశాత్తు కుటుంబ యాజమాని మరణిస్తే ఆ కుటుంబ పరిస్థితి దయనీయంగా మారకుండా చంద్రన్న బీమా పథకం ఆసరాగా నిలుస్తుందన్నారు. నరసయ్య కుటుంబానికి త్వరలో మరో రూ.4లక్షల 20వేలు నగదు అందివ్వనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏపీఎం హనుమంతరావు, సీసీ బ్రహ్మయ్య, ఎస్సీ సెల్ నాయకులు దేవసహాయం, పోవయ్య, నరసయ్య కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నగదు ప్రోత్సాహం

ఆలకూరపాడు(టంగుటూరు): ఆలకూరపాడు జిల్లా పరిషత్ హైస్కూల్లో గత ఏడాది 10 వతరగతి పరీక్షల్లో ప్రథమ స్థానంలో నిలచిన విద్యార్థి పి.వేణుకు ఎంపీటీసీ సభ్యుడు వేణు రూ5వేలు నగదు ప్రోత్సాహక బహుమతి అందించారు. అలాగే పాతూరి వెంకట్రావు రూ.1,116లు బహుకరించారు. రెండవ స్థానం దక్కించుకున్న విద్యార్థికి వీరు రూ.1,116లు అందించారు. పూర్వ విద్యార్థి పి.వేణు అతని తండ్రి తిరుమలరావు హైస్కూలుకు బీరువా బహుకరించారు. ముందుగా జాతీయ జెండాను సర్పంచ్ ఉప్పలపాటి వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ వేణు, స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ సభ్యుడు వేణులు సంయుక్తంగా ఎగుర వేశారు. కార్యక్రమంలో హెచ్ఎం మహాలక్ష్మి, ఉపాధ్యాయులు సత్య సుధాకర్, శ్రీధర తదితరులు పాల్గొన్నారు.



చాగొల్లు గ్రామంలో విక్రయానికి సిద్ధంగా ఉన్న వినాయక ప్రతిమలు

గణనాథులు సిద్ధం

సింగరాయకొండ రూరల్: వినాయక చవితి పర్వదినం సందర్భంగా కొలువుదీ రేందుకు విఘ్నేశ్వరుని ప్రతిమలు ఉల వపాడు మండలం చాగొల్లు గ్రామంలో సిద్ధ మయ్యాయి. ఇక్కడ నుంచి ఏటా నెల్లూరు ప్రకాశం, గుంటూరు జిల్లాలకు తరలి స్తున్నారు. విగ్రహాలను ఫిబ్రవరి నుంచే తయారు చేయడం మొదలు పెట్టారు. కావలి ఒంగోలు మార్గంలో చాగొల్లు జాతీయ రహదారి సమీపంలో పెద్ద సంఖ్యలో అమ్మకానికి విగ్రహాలను తీర్చిదిద్దారు. పలు ప్రాంతాల నుంచి వినాయక ప్రతిమలు కొనుగోలు చేసేందుకు చాగొల్లు చేరుకుం టున్నారు. వివిధ రూపాల్లో గణనాథలు ప్రతి మలు ఆకట్టుకుం టున్నాయి. తెలుగు ప్రజల మొదటి పండుగైన వినాయకచవితి ఈ నెల 25న జరుపు కుంటుండడంతో అందుకు ఉత్స వాలు నిర్వహించే క్రమంలో గణేష్ ప్రతిమ లు సిద్ధమయ్యాయి. ఒకప్పుడు పట్టణాలకే పరిమితమైన వినాయకచవితి ఉత్సవాలు గ్రామాల్లో నిర్వహిస్తున్నారు. నవరాత్రి ఉతక్షొవాలను భారీగా నిర్వహించేందుకు యువత ఇప్పటి నుంచే ఏర్పాట్లలో నిమత్నమైంది. ఇందు కోసం విగ్ర హాలు దొరుకుతాయో లేదో అన్న సందేహం లో విగ్రహాలకు అడ్వాన్సులు ఇచ్చి మెరుగులు దిద్దించుకుంటున్నారు. పట్టణంలో ప్రధాన కూడలిలో భారీగా విగ్రహాలు పెట్టేం దుకు నిర్వాహకులు సిద్ధమౌతున్నారు. రైల్వే రోడ్డు వీధిలో ప్రతి ఏడాది వినూత్న వినాయకుల ప్రతిమ ఏర్పాటు చేస్తారు. పట్టణానికి అదే ఆకర్షణీయంగా నిలుస్తోంది. పట్టణంలోని యువతే కాకుండా న్నారులు కూడా విగ్ర హాలు పెట్టేందుకు సిద్ధమౌతున్నారు. చాగొల్లు ప్రాం తంలో రూ.3వేల నుంచి రూ. 40 వేల వరకు విగ్రహాలు అందుబాటులో ఉన్నాయి.

కార్పొరేట్ కుట్రలపై మరో పోరాటం



మాట్లాడుతున్నవామపక్ష సంఘ నేతలు

కొండపి:స్వాతంత్ర్యం వచ్చి 71 సంవత్సరాలు అవుతున్నా సంక్షేమ ఫలాలు పేదలకు అందడం లేదని వామపక్ష నాయకులు అభిప్రాయపడ్డారు. మంగళవారంనాడు కొండపిలోని యూటీఎఫ్ కార్యాలయంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో వామ పక్ష అనుబంధ సంఘాల నాయకులు పా ల్గొని చర్చించారు. 80శాతం ఉన్న పేదలకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందడం లేదని ఈ సందర్భంగా వారు విమర్శించారు. ప్రభుత్వాలు ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ చేస్తూ పేదలకు అన్యాయం చేయాలని చూస్తున్నాయన్నారు. కార్పొరేట్ శక్తుల జోక్యం, ప్రమేయం కారణంగా సం క్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు క్రమంగా కను మరుగవుతున్నాయని, కార్పొరేట్ కుట్రలపై మరో స్వాతంత్ర్య పోరాటం సాగించాల్సిందేనని నాయకులు అభిప్రాయపడ్డారు. సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం డివిజన్ కార్యదర్శి కేజీ మస్తాన్, రైతు సంఘం జిల్లా నాయకుడు నన్నూరి గురవయ్య, పీవైఎల్ జిల్లానాయకుడు నాగరా జు, డీబీ ఎంఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు కోం డ్రు కోట య్య, దళిత సంఘం నాయకుడు నాగభూ షణం, సీఐటీయూ డివిజన్ కా ర్యదర్శి వందనం, రూబెన్, పేతురు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

వైసీపీ బూత్ లెవల్ కమిటీ ఎంపికలో వరికూటి



మాట్లాడుతున్న వరకూటి అశోక్‌బాబు

సింగరాయకొండ: పార్టీ బలోపేతానికి కార్యకర్తలు, బూత్‌లెవల్ కమిటీ సభ్యులు సైనికుల్లా పనిచేయాలని వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు పేర్కొన్నారు. శ్రీ సాయి శ్రీనివాస ఫంక్షన్ హాల్‌లో మంగళవారం నిర్వహించిన కొండపి నియోజకవర్గ స్థాయి వైసీపీ బూత్‌లెవల్ కమిటీల ఎంపిక కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైఎస్సార్ ప్రవేశపెట్టిన పథకాలను ప్రస్తుత ప్రభుత్వం పచ్చచొక్కాలకే పరిమితం చేసిందన్నారు. వైసీపీ అధికారంలోకి రాగానే నవరత్న పథకాలను కచ్చితంగా అమలు చేస్తుందన్నారు. అనంతరం బూత్‌లెవల్ కమిటీలను ఎంపిక చేశారు. కార్యక్రమంలో వైసీపీ నాయకుడు ఢాకా పిచ్చిరెడ్డి, డా.అశోక్‌కుమార్‌రెడ్డి, రైతు భరోసా నాయకులు ఆరికట్ల వెంకటేశ్వర్లు, కోమటి రాజశేఖరరెడ్డి, మల్లిఖార్జున, రాఘవరెడ్డి, సత్యనారాయణ, ఈశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అధికారులకు ప్రశంసాపత్రాలు



ఉత్తమ వాటర్‌షెడ్ కమిటీ చైర్మన్‌గా సర్పంచ్ వెంకటేశ్వర్లు



మంత్రి నారాయణ నుంచి అవార్డు అందుకుంటున్న సర్పంచ్ జయంత్

పెదకండ్లగుంట (కొండపి): కొండపి వాటర్ షెడ్ పరిధిలోని పెదకండ్లగుంట వాటర్‌షెడ్ కమిటీ చైర్మన్, గ్రామ సర్పంచ్ తానికొండ వెంకటేశ్వర్లుకు ఉత్తమ వాటర్ షెడ్ కమిటీగా అవార్డు వచ్చింది. ఆమేరకు అవార్డును మంగళవారం ఒంగోలులో జరిగిన కార్యక్రమంలో తానికొండ వెంకటేశ్వర్లుకు మంత్రి నారాయణ అందజేశారు. వాటర్ షెడ్ కార్యక్రమాల నిర్వహణలో పారదర్శకత, జవాబుదారీతనం పాటించడంతో మంత్రి కమిటీ చైర్మన్ వెంకటేశ్వర్లును ప్రశంసించారు.

ఉత్తమ పంచాయతీగా సింగరాయకొండ

సింగరాయకొండ: జిల్లా ఉత్తమ పంచాయతీగా సింగరాయకొండ పంచాయతీ ఎంపికైంది. 2016-17 సంవత్సరానికిగాను మండలంలో పారిశుధ్యం, అభివృద్ధి కార్యక్రమాలు వీధిలైట్ల నిర్వహణ తాగునీరు తదితర అంశాలకు సంబంధించి ఉత్తమ ప్రతిభ కనబరిచినందున జిల్లా ఉత్తమ పంచాయతీ అవార్డుకు సింగరాయకొండ ఎంపికైంది. మంగళవారం మంత్రి నారాయణ, కలెక్టర్ వినయ్‌చంద్ చేతుల మీదుగా సింగరాయకొండ సర్పంచ్ డా. కుంభా నాగమణి అవార్డును అందుకున్నారు.

ఉత్తమ సీఐగా భీమానాయక్



అవార్డును అందుకున్న సీఐ భీమానాయక్

సింగరాయకొండ: సీఐ భీమా నాయక్ ఉత్తమ అధికారిగా ఎంపికయ్యారు. మంత్రి నారాయణ, కలెక్టర్ వినయ్‌చంద్, ఎస్పీ సత్యఏసుబాబు చేతుల మీదుగా నాయక్ అవార్డును అందకున్నారు.

ఉత్తమ సర్పంచ్‌గా బెల్లం

టంగుటూరు: ఉత్తమ సర్పంచ్‌గా ఎంపికైన టంగుటూరు సర్పంచ్ బెల్లం జయంత్‌బాబు మంత్రి నారాయణ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. పంచాయతీలో పారిశుధ్య చరలుఉ, తాగునీటి సమస్యకు తావు లేకుండా చేపట్టిన చర్యలు, సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణంతోపాటు ప్రజలకు మెంపతైన సేవలందించినందుకు గాను సర్పంచ్ బెల్లంకు ఉత్తమ సేవా పురస్కారం అందింది. ఈ సందర్భంగా బెల్లం జయంత్‌బాబును ఎంపీపీ చదలవాడ చంద్రశేఖర్, జడ్పీటీసీ సభ్యులు పటాపంజుల కోటేశ్వరమ్మ, టీడీపీ నాయకులు బెజవాడ వెంకటేశ్వర్లు, పంచాయతీ పాలకులు, అధికారుల, ప్రజలు అభినందనలు తెలిపారు.

ఉత్తమ ఎస్సైగా వెంకటేశ్వర్లు

టంగుటూరు ఎస్సై చిరుమామిళ్ల వెంకటేశ్వర్లుకు ఉత్తమ ఎస్సై అవార్డు దక్కింది. మంత్రి నారాయణ చేతులు మీదుగా ఎస్ఐ ఈ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా సహచర అధికారులు అభినందించారు.

ఉత్తమ ఏపీఎంగా రాజారావు

ఉత్తమ ఏపీఎంగా వెలుగు-డీఆర్‌డీఏ ఏపీఎం తూమాటి రాజారావుకు అవార్డు లభించింది. డీఆర్‌డీఏ పీడీ మురళి ఒంగోలు డీఆర్‌డీఏ కార్యాలయంలో ఈఅవార్డును రాజారావుకు ప్రదానం చేశారు. విధుల నిర్వహణలో ముందున్న రాజారావుకు అవార్డు దక్కింది. తనకు అవార్డు రావడంలో సహకరించిన తన సహచర సిబ్బంది, అధికారులకు రాజారావు కృతజ్ఞతలు తెలిపారు. సిబ్బంది రాజారావును అభినం దించారు.



ఉత్తమ పంచాయతీ అవార్డును అందుకున్న సర్పంచ్ నాగమణి



అవార్డును అందుకుంటున్న టంగుటూరు ఎస్సై వెంకటేశ్వర్లు

రోడ్డు ప్రమాదంలో దెబ్బతిన్న కారు



జరుగుమల్లి : జాతీయరహదారిపై కె.బిట్రగుంట సమీపంలో మంగళవారం జరిగిన రోడ్డు ప్ర మాదంలో ముందువెళ్తున్న వాహనాన్ని ఢీకొట్టడంతో ప్రమాదంలో వాహనం దెబ్బతింది. వాహనంలో ఉన్న డ్రైవర్‌కు స్వల్పగాయాలు కావడంతో 108 ద్వారా రిమ్స్‌కు తరలించారు. జరుగుమల్లి ఎస్ఐ సోమశేఖర్ కేసు నమోదు చేశారు.

ఆర్టీసీ బస్సు సేవలు పునరుద్ధరించాలి

వలేటివారిపాలెం: మారుమూల గ్రామాలైన అంకభూపాలపురం, రామచంద్రాపురం, లింగపాలెం, కట్లెమ్మపాలెం, వీరన్నపాలెం, చిన్నఅమ్మపాలెం తదితర గ్రామాలకు రహదారుల సౌకర్యం ఉన్నా తెలుగు వెలుగు బస్సులు వెళ్లడంలేదు. ఆయా గ్రామాలకు కోట్లాది రూపాయలతో రహదారులు నిర్మించారు. తెలుగువెలుగు బస్సులు వెళ్లడం లేదు. రోడ్డున్న ప్రతిపల్లెకు బస్సు నడుపుతామన్న అధికారుల మాటలు నీటిమూటలుగానే మిగిలాయి. గతంలో కందుకూరు నుంచి వలేటివారిపాలెం మీదుగా అంకభూపాలపురం, కట్లెమ్మపాలెం, వీరన్నపాలెంనకు ఆర్టీసి బస్సు నడిచేది. కందుకూరు నుంచి చిన్నఅమ్మయపాలెంనకు కూడా బస్సు తిరిగేది. ఆయా గ్రామాలకు రహదారుల సౌకర్యం లేక ఆర్టీసీ సేవలు నిలిపివేసింది. ఇప్పుడు కోట్లాది రూపాయలతో ఆయా గ్రామాలకు తారురోడ్లు సౌకర్యం కల్పించారు. అయినా బస్సులు నడపడంలేదు. వెంటనే బస్సు సేవలను పునరుద్ధరించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరినా ఫలితం లేకపోయింది. బస్సులు ఎక్కకుండా ఆటోలను ఆశ్రయిస్తున్నారని, అందుకే బస్సులు తిప్పలేమని అధికారులు చెప్తున్నారు. బస్సులు సక్రమంగా తిరిగితే ఆటోలను ఎక్కాల్సిన అవసరం తమకు లేదని గ్రామస్తులు అంటున్నారు. మరోపక్క బస్సు పాసులున్న విద్యార్థులు బస్సులు రాక అధిక ధరలు చెల్లించి ఆటోల్లో వెళ్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఆయా గ్రామాలకు ఆర్టీసీ బస్సులు నడపాలని కోరుతున్నారు.



పూసల కాలనీలో గుడారాల్లోనే కాపురాలు



సాగర్‌నీటి కోసం బిందెలతో ఎదురుచూస్తున్న మహిళలు

పూసల కాలనీపై చిన్నచూపు

కనీస సదుపాయాలు కరువు : పట్టించుకోని పంచాయతీ అధికారులు

పామూరు : పామూరు పంచాయతీ పూసల కాలనీలో మౌలిక వసతులకు నోచుకోవడం లేదు. అక్కడ సుమారు 20 కుటుంబాలు నివసిస్తున్నాయి. అక్కడివారికి ప్రభుత్వం గృహ సదుపాయం కల్పించకపోవడంతో గుడారాలు వేసుకొని కాలం గడుపుతున్నాయి. కాలనీలో కనీసం వీధిలైట్లను ఏర్పాటు చేయలేదని మండల పూసల సంఘం అధ్యక్షుడు చప్పల్లి రాజా ఆవేదన వ్యక్తం చేశారు. అక్కడి చేతివృత్తులు, ముఖ్యంగా మట్టిగాజులు తయారు చేసుకొని బతుకుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. గత్యంతం లేక చిమ్మచీకట్లో కాలం గడుపుతున్నామని అక్కడివారు ఆవేదన వ్యక్తం చేశారు. పక్కాగృహాలు మంజూరు కాకపోవడంతో చీరెలతో గుడారాలు వేసుకొని కాలం గడుపుతున్నామని మహిళలు చెబుతున్నారు. ఆ కాలనీకి సాగర్ నీరు విడుదలకాకపోవడంతో చేతి పంపులను ఆశ్రయిస్తున్నారు. స్వచ్ఛభారత్ కింద మరుగుదొడ్ల నిర్మాణానికి అక్క డివారు దరఖాస్తు చేసుకున్నా, ఇంత వరకూ ప్రభుత్వం నిధులు మంజూరు చేయలేదు. మరుగుదొడ్ల కోసం ఇప్పటికే గుంతలు తీసి వరలు దింపినా ఫలితం లేకపోయిందని నర్సమ్మతెలిపారు.తమకు పింఛన్ మంజూరు చేయడం లేదని 73 ఏళ్ల వృద్ధుడు సీహెచ్ వెంకటేశ్వర్లు తెలిపారు.



ఆరుబయటే వంటావార్పు

వసతులు లోపం

చప్పల్లి రాజా, మండల పూసల సంఘం అధ్యక్షుడు.పామూరు.



పూసల కాలనీలో కనీస వసతులు లేకపోవడంతో అక్కడివారు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయాన్ని ఎన్నిమార్లు పంచాయతీ అధికారులకు తెలియజేసినా ఫలితం లేకపోయింది.

వీధిలైట్లు లేవు

- నర్సమ్మ, కాలనీ వాసి, పామూరు.

మా కాలనీకి విద్యుత్ సౌకర్యం కోసం స్తంభాలు వేసుకున్నా దీపాలు వెలిగించడం లేదు. ఈ విషయాన్ని పంచాయతీ దృష్టికి పలుమార్లు తీసుకెళ్లినా ఇంతవరకూ ఏర్పాటు చేయలేదు. పక్కా గృహాలు లేకపోవడంతో ఎండకు ఎండుతూ, వానకు తడుస్తున్నాం.



ఉపాధ్యాయుల కొరత

విద్యా శాఖ నిర్వాకంతో పెద ఇర్లపాడు పాఠశాల విద్యార్థులకు పాట్లు

పీసీపల్లి : మారుమూల ప్రాంతమైన పెద ఇర్లపాడు జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత నెలకొంది.దీంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఈ పాఠశాలలో మూడు పోస్టులను బ్లాక్ చేయడంతో ఈ దుస్థితి నెలకొంది. ఇటీవల జరిగిన బదిలీ కౌన్సిలింగ్‌లో భాగంగా పెద ఇర్లపాడు జడ్పీ ఉన్నత పాఠశాలలో తెలుగు, సోషల్, డయాలాజికల్ బోధించే ఉపాధ్యాయ పోస్టులను జిల్లా విద్యాశాఖాధికారులు బ్లాక్ చేశారు. అత్యవసర పరిస్థితుల్లో ఏ పోస్టయినా బ్లాక్ చేయాల్సి వస్తే ఒక్కొక్క పాఠశాలలో ఒక్కొక్క పోస్టును మాత్రమే బ్లాక్ చేయాలి. అయితే అందుకు విరుద్ధంగా పరిస్థితులు నెలకొన్నాయి. ఈ పాఠశాలల్లో ఒక్కొక్క సబ్జెక్టును ఇద్దరు ఉపాధ్యాయులు ఇంగ్లీష్, తెలుగు మీడియంలో బోధించేవారు, ఉండేవారు. ప్రస్తుతం మూడుపోస్టులను బ్లాక్ చేయడంతో ఉపాధ్యాయ పోస్టుల కొరత ఏర్పడింది. దీంతో ఒకే ఉపాధ్యాయుడు రెండు మాధ్యమాలకు సంబంధించిన సబ్జెక్టులను బోధించాల్సిన దుస్థితి ఏర్పడుతోంది. మెరుగైన బోధన అందకపోవడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలల్లో తమ పిల్లలను చేర్పించేందుకు దృష్టిసారిస్తున్నారు. ఇప్పటికైనా విద్యాశాఖ ఉన్నతాధికారులు స్పందించి బ్లాక్ చేసిన పోస్టులను ఆన్‌చేసి, త్వరలో జరగబోయే వర్క్ అడ్జెస్ట్‌మెంట్ ద్వారా ఖాళీలను భర్తీచేయాలని పలువురు కోరుతున్నారు.

డీఈవో దృష్టికి తీసుకెళ్తా

- ఎం. నరసింహరావు, ఎంఈవో, పీసీపల్లి



పెద ఇర్లపాడు జెడ్పీ ఉన్నత పాఠశాలలో మూడు పోస్టులు బ్లాక్ చేసిన మాట వాస్తవమే. ఉన్నతాధికారులు ఏ కారణంచేత బ్లాక్ చేశారో తెలియడంలేదు. దీనివల్ల విద్యార్థులకు నష్టకలుగతోంది. ఈ విషయాన్ని డీఈవో దృష్టికి తీసుకెళ్ళిపోస్టులు ఓపెన్ చేయించేలా చర్యలు తీసుకుంటాను.

సినిమాలు

కనిగిరి

శ్రీనివాస : జయ జానకి నాయక

పశువైద్యం గగనం

పీసీపల్లి వైద్యశాలకు సిబ్బంది కొరత : ఇబ్బంది పడుతున్న పశు పోషకులు



సిబ్బందికి నోచుకోని పీసీపల్లి పశు వైద్యశాల

పీసీపల్లి : అంగట్లో అన్ని ఉన్నా అల్లుడు నోట్లో శనిలా ఉంది పీసీపల్లి పశువైద్యశాల పరిస్థితి. ప్రభుత్వ భవనంతోపాటు అన్ని వసతులు ఉన్నా నాలుగేళ్ళుగా పశువైద్యాధికారితోపాటు వెటర్నరి అసిస్టెంట్, ఆఫీసు గుమస్తా లేకపోవడంతో ఈ దుస్థితి నెలకొంది. దీంతో పశువులకు చికిత్సచేసేందుకు గోపాలమిత్రలే దిక్కైయ్యారు. మండలంలోని 18 పంచాయతీలో 24,300 గేదెలు, 34,700 గొర్రెలు, 14400 మేకలు ఉన్నాయి. పీసీపల్లి పశువైద్యశాలతోపాటు పెద అలవలపాడులో పశువుల ఆరోగ్య ఉపకేంద్రం కూడా ఏర్పాటు చేశారు. ఈ వైద్యశాలలో డాక్టర్‌తోపాటు వెటర్నరి అసిస్టెంట్, ఆఫీసు గుమస్తా మూడు పోస్టులు ఉన్నాయి. ఈ ఆస్పత్రికి వైద్యాధికారిని నియమించిన డాక్టర్ సరిత నాలుగేళ్ల నుంచి సీతారామపురంలో డిప్యూటేషన్‌పై విధులు నిర్వహిస్తున్నారు.వెటర్నరి అసిస్టెంట్, ఆఫీసు గుమస్తాలు వేరేచోటకు బదిలీపై వెళ్ళారు. ఈ ప్రాంతంలో వర్షాభావ పరిస్థితులు నెలకొనడంతో రైతులు ఆకలితో ఉండలేక..వేరే ప్రాంతాలకు వెళ్లలేక పాడిపరిశ్రమను ఎంపిక చేసుకున్నారు. పశువులకు సీజనల్ వ్యాధులు వచ్చినా రెగ్యులర్ డాక్టర్ లేకపోవడంతో అందుబాటులో ఉన్న గోపాలమిత్రలే వారికి దిక్కయ్యారు. ఒక్కొక్కసారి సరైన వైద్యం లభించకపోవడంతో పశువులు మృత్యువాత పడుతున్నాయి. ప్రస్తుతం పెద అలవలపాడులో పనిచేస్తున్న నరేంద్రరెడ్డిని ఇన్‌చార్జి వైద్యాధికారిగా నియమించారు. ఈయన రెండుచోట్ల విధులు నిర్వహించడం కష్టంగా తయారైంది. లైవ్‌స్టాక్ అసిస్టెంట్‌గా ముప్పలపాడులో పనిచేస్తున్న డానియేల్‌ను ఇక్కడ డిప్యూటేషన్‌గానియమించినప్పటికి వారంలో మూడురోజులు మాత్రమే పనిచేస్తున్నారు. ఆఫీసు గుమస్తా కూడా డిప్యూటేషన్ కావడంతో సరైన సమయంలో పశువైద్యం లభించక పశుపోషకులు విలవిల్లాడిపోతున్నారు. ఇప్పటికైన రెగ్యులర్ డాక్టర్‌ను నియమించి పశువులకు మెరుగైన వైద్యం అందేలా చూడాలని పలువురు కోరుతున్నారు.

రెగ్యులర్ డాక్టర్ లేక ఇక్కట్లు

ఎన్. వెంగమ్మ, పెద్దన్నపల్లి.



పీసీపల్లిలో రెగ్యులర్ పశువైద్యాధికారిని నియమించాలి. పశువులు వ్యాధులకు గురైనప్పుడు గోపాలమిత్రలతో చికిత్సచేయించినా ఫలితం లేకపోతోంది.సీజనల్‌లో వ్యాధులు సోకినప్పుడు పశుపోషకులకు పాలు పోవడం లేదు. ఇప్పటికైనా రెగ్యులర్ డాక్టర్‌ను నియమించాలి.

రెండు చోట్ల సేవలు

నరేంద్రరెడ్డి,

ఇన్‌చార్జి పశువైద్యాధికారి, పీసీపల్లి



నేను పెద అలవలపాడు సబ్‌సెంటర్‌లో వైద్యాధికారినైనప్పటికీ, పీసీపల్లి పశువైద్యశాలకు ఇంచార్జిగా వ్యవహరిస్తు న్నాను. సాధ్యమైనంత వరకు రెండు ప్రాంతాల్లో వైద్యసేవలు అందిస్తున్నాను. సీజనల్‌లో వ్యాధులు సోకినప్పుడు ఒకే ప్రాంతంలో ఉన్న సమయంలో రెండవ ప్రాంతానికి ఇబ్బంది ఏర్పడుతోంది.

వర్షాల కోసం వరుణ యాగం

మార్కాపురం వన్‌టౌన్ : మార్కాపురంలో నెలకొన్న తీవ్ర వర్షాభావ పరిస్థితులు అధిగమించాల ని కోరుతూ ఈ నెల 18 నుంచి వరుణ యాగం నిర్వహించనున్నట్టు మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి తెలిపారు. స్థానిక జవహర్ నగర్‌లోని ఆయన స్వగృహంలో మంగళవారం రాత్రి నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 18 నుంచి 20వ తేదీ వరకు యాగాన్ని స్థానిక చెరువు సమీపంలోని చెన్నరాయునిపల్లి వద్ద గల చెన్నకేశవుని విగ్రహం వద్ద నిర్వహిస్తామన్నారు. శృంగేరి పీఠానికి చెందిన పీఠాధిపతులు, రుత్వికులు కార్యక్రమంలో పాల్గొంటారని, కులాలు, మతా లు, పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరూ హాజరై జయప్రదం చేయాలని కోరారు.

ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

పొదిలి : పొదిలిలో కృష్ణాష్టమి వేడుకలను మంగళవారం ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఎస్‌వీకేపీ డిగ్రీ కళాశాల సమీపంలోని శ్రీకృష్ణ గో సంరక్షణ కేంద్రంలో పూజలు నిర్వహించారు. ఉదయం నుంచే మహిళలు అధిక సంఖ్యలో గోశాల వద్దకు చేరుకొని శ్రీ కృష్ణుని విగ్రహం వద్ద కొబ్బరి కాయలు కొట్టారు. గోమాతకు పూజలు చేసి, నవరత్నాలు తినిపించారు. గురుస్వాములు గాయ త్రి హోమం చేయించారు. సరస్వతీ శిశుమందిర్ విద్యార్థుల కోలాట ప్రదర్శన ఆకట్టుకుంది. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు సాయిరాజేశ్వరరావు, గోశాల నిర్వహకులు అప్పల సత్యం, లక్ష్మణ్‌నాయుడు, యాదాల మోహన్, నిర్మమహేశ్వరదేవస్థాన చైర్మన్ సామంతపూడి నాగేశ్వరరావు, మా జీ ఏఎంసీ చైర్మన్ ఎర్రమోతు శ్రీనివాసరావు, జిల్లా ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు గునుపూడి భాస్కర్ పాల్గొన్నారు.

కంటి అపరేషన్లకు 55 మంది ఎంపిక

కనిగిరి : కంటి ఆపరేషన్లకు 55 మందిని ఎంపిక చేశారు. మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో పెదకాకాని శంకరా నేత్రాలయ ఆస్పత్రికి వారిని మంగళవారం తరలించారు. స్థానిక సెయింట్ జోసఫ్ స్కూల్‌లో ఇటీవల జరిగిన మెగా వైద్యశిబిరంలో 398 మందిని కంటి అపరేషన్లకు ఎంపిక చేయగా, రెండో విడత కింద 79 మంది అపరేషన్లకు వెళ్లాల్సి వుండగా 55 మందిని తరలిస్తున్నట్టు ఉగ్ర క్యాంపుకార్యాలయ ప్రతినిధి తెలిపారు. శస్త్రచికిత్స అనంతరం వారిని కనిగిరి తీసుకొస్తామన్నారు. రెండో విడత మరికొందర్ని తీసుకెళ్తామని ఆయన తెలిపారు.



వెలిగండ్లలో జాతీయ జెండాను ఎగుర వేసిన ఏఎంసీ డైరెక్టర్ మీరాకుమారి



ఏఎంసీలో జాతీయ జెండాను ఎగుర వేసిన ఎమ్మెల్యే కదిరి బాబూరావు



పీసీపల్లి పోలీస్ స్టేషన్ వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎస్‌హెచ్‌వో

పేదరిక నిర్మూలనతోనే అభివృద్ధి

ఎమ్మెల్యే కదిరి బాబూరావు : ఘనంగా పంద్రాగస్టు వేడుకలు

కనిగిరి టౌన్ : స్వాతంత్రోద్యమ స్ఫూర్తితో అభివృద్ధికి అందరూ పాటు పడాలని ఎమ్మెల్యే కదిరి బాబూరావు పిలుపునిచ్చారు. స్థానిక ఏఎంసీ ఆవరణలో జాతీయ జెండాను ఎగుర వేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కదిరి మాట్లాడుతూ దేశంలో పేదరిక నిర్మూలన జరిగినప్పుడే అభివృద్ధి సాధ్యమన్నారు. అనంతరం మున్సిపల్ , మండల పరిషత్, పోలీస్ స్టేషన్, ప్రభుత్వాసుపత్రి, కస్తూర్బా బాలికల ఉన్నత, బాలుర ఉన్నత పాఠశాలల్లో ఎమ్మెల్యే కదిరి జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో లిడ్‌క్యాప్ ఛైర్మన్ గూడూరి ఎరిక్షన్‌బాబు, ఏఎంసీ ఛైర్మన్ దారపనేని చంద్రశేఖర్, వైస్ ఛైర్మన్ ఐవీ నారాయణ, మున్సిపల్ ఛైర్మన్ షేక్ చిన మస్తాన్, వైస్ ఛైర్మెన్ చిరంజీవి, ఎంపీపీ నంబుల వెంకటేశ్వర్లు, మండల దేశం అధ్యక్షుడు భేరి పుల్లారెడ్డి, గాయం తిరుపతిరెడ్డి, దొడ్డా వెంకటసుబ్బారెడ్డి, రాచమల్ల శ్రీను, చింతం శ్రీను,ముచ్చుమారి చెంచిరెడ్డి, ఫయాజ్, జిలానీ, అహ్మద్, దిల్‌షాద్ బేగం, వాజీదా, రహీం, బొగ్గరపు శ్రీలత, సద్గురు, సుబ్బమ్మ, రోషన్ సందానీ, కోఆప్షన్ బుజ్జా పాల్గొన్నారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయం, సబ్‌రిజస్ట్రార్ కార్యాలయం. సబ్‌ట్రెజరీ కార్యాలయం, ఆర్టీసీ డిపో, విద్యుత్ కారాల్యలయం, జూనియర్ సివిల్ జడ్జికోర్టు, అటవీ కారాల్యయంలో ఆయా శాఖల అధికారులు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు.

కనిగిరి : స్థానిక కేటీఆర్ టెక్నో స్కూల్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు, కృష్ణాష్టమి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో మున్సిపల్ ఛైర్మన్ షేక్ చినమస్తాన్, యాసిన్, స్కూల్ ఛైర్మన్ కుందురుతిరుపతిరెడ్డిపాల్గొన్నారు. ప్రగతి పాఠశాలలో జరిగిన స్వాతంత్ర్యదినోత్సవ వేడుకల్లో చిన్నపిల్లల వైద్యులు డాక్టర్ సీహెచ్ గురుబ్రహ్మం, పాఠశాల అధినేత కె. ప్రభాకరరావు పాల్గొన్నారు.

వెలిగండ్లలో :

స్థానిక జడ్పీహెచ్‌ఎస్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగాజరిగాయి. ఏఎంసీ డైరెక్టర్ మల్లెబోయిన మీరాకుమారి, జడ్పీటీసీ సభ్యులు తిరుపతిరెడ్డి, స్కూల్‌హెచ్ఎంవిజయభాస్కర్‌రెడ్డి, హెచ్ఎం సుబ్రమణ్యం పాల్గొన్నారు.

పామూరు : మండల పరిషత్ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా జరిగింది. ఏఎంసీ ఛైర్మన్ దారపనేని చంద్రశేఖర్, ఎంపీపీ ఆవుల నాగేశ్వరరావు పాల్గొన్నారు. పోలీస్ సర్కిల్ కార్యాలయంలో సీఐ ఎం.రాజేష్‌కుమార్, ప్రభుత్వ వైద్యశాలలో హెచ్‌డీఎస్ కమిటీ ఛైర్మన్ టి.అహ్మద్‌ఉస్మాన్, డాక్టర్ పీ.రాజశేఖర్ తదితరులు జాతీయ దినోత్సవాన్ని నిర్వహించారు. పామూరు మదర్‌సాలో నిర్వాహకులు మౌలానా షరీఫ్ జాతీయ ఎగురవేసి స్వాతంత్ర్యదినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

పీసీపల్లి : తహసీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ షేక్ మౌలాసాహెబ్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ బత్తుల అంజయ్య, పోలీసు స్టేషన్‌లో ఎస్‌హెచ్‌వో షేక్ గౌస్‌బాషా, వైద్యాధికారి డాక్టర్ సుజనాలు జాతీయ జెండాను ఎగురవేశారు.

కనిగిరి : స్థానిక బీజేపీ కార్యాలయ ఆవరణలో బీజేపీ కమిటీ అధ్యక్షుడు గోపిదేశి బాల అంకయ్య జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో ఎం ప్రసాద్, డి కృష్ణమూర్తి, ఎస్ ప్రసాదు, పీ కామేశ్వరరావు, కె కృష్ణ, సీఎచ్ సుబ్రహ్మణ్యం, కెజగన్, మోహన్, వీ ప్రసాదు, కెసుబ్బమ్మ, మాల్యాద్రి పాల్గొన్నారు.

సీయస్‌పురం : శీలంవారిపల్లిలోని వ్యవసాయ కళాశాల ఆవరణలో ఎమ్మెల్యే కదిరి బాబూరావు జాతీయ జెండాను ఎగురవేశారు. ఆటల పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. మండల పరిషత్, తహసీల్దార్, కార్యాలయంలో జాతీయ జెండాలు ఎగురవేశారు. అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



పామూరు ఎంపీడీవో కార్యాలయం వద్ద జెండాను అవిష్కరిస్తున్న ఏఎంసీ దారపనేని, ఎంపీపీ ఆవుల



మదర్‌సా కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేసిన మౌలానా షరీఫ్



కనిగిరి నగరపంచాయతీలో జెండాను ఎగుర వేసిన ఎమ్మెల్యే కదిరి బాబూరావు

యానదయ్య మృతికి సంతాపం



నివాళులు అర్పిస్తున్న ఏఎంసీ దారపనేని

పామూరు : ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో కందురోల్లపల్లికి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు యారవ యానదయ్య మృతి చెందడంతో ఆయన మృతదేహానికి ఏఎంసీ ఛైర్మన్ దారపనేని చంద్రశేఖర్ మంగళవారం సందర్శించారు.ఈ సందర్భంగా నివాళులు అర్పించి, ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చారు. యానదయ్య అకాలమృతి టీడీపీ పార్టీకి తీరని లోటు అన్నారు. నివాళులు అర్పించిన వారిలో కోటపాటి జనార్ధన్, ఎంపీపీ ఆవుల నాగేశ్వరరావు, వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, సీపీఐ జిల్లా సహాయకార్యదర్శి ఎంఎల్ నారాయణ తదితరులున్నారు.

ఏడుగురికి గాయాలు

పీసీపల్లి : పీసీపల్లిలో మంగళవారం పిచ్చికుక్కసైర్వవిహారం చేసి ఏడుగురిని గాయపరిచింది. బుడ్డారెడ్డిపల్లి, పీసీపల్లిలో కనిపించిన వారిపై దాడి చేసి కరిచింది. స్థానిక విశ్వశాంతి పాఠశాలలో నర్సరీ చదువుతున్న సీహెచ్ భవ్య పాఠశాల బయట అడుకుంటుండగా ఆమె ముఖాన్ని కరిచింది. పాఠశాల కరస్పాండెంట్ రామారావు వెంటనే మెరుగైన వైద్యం కోసం చిన్నారిని ఒంగోలులోని ప్రైవేట్ వైద్యశాలకు తరలించారు. బుడ్డారెడ్డిపల్లిలో రాజాల బ్రమ్మయ్య అనే దివ్యాంగుడిని కరిచింది. ప్రభుత్వవైద్యశాలలో పనిచేస్తున్న తిరుపాలు అనే వ్యక్తిపై దాడిచేసి గాయపరిచింది. తరువాత అవినాష్ అనే యువకుడి చేతిని గాయపరిచింది. గాయపడ్డవారికి స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స చేశారు.

మద్యం బాటిళ్ల స్వాధీనం

సీయస్‌పురం : సీయస్‌పురంలోని బెల్టుషాపుపై పోలీసులు మంగళవారం దాడులు చేశారు. 96 మద్యం బాటిళ్ళను స్వాధీనం చేసుకున్నారు. నిర్వాహకుడు సుదర్శనాన్ని ఏఎస్ఐ శ్రీనివాసులు అరెస్టు చేశారు.

టీచర్ మృతికి ఎమ్మెల్యే సంతాపం

కనిగిరి టౌన్ : ఎస్జీవో కాలనీలో టీచర్‌గా పనిచేస్తున్న షేక్ షాకీర్ మంగళవారం మృతి చెందడంతో ఎమ్మెల్యే కదిరి బాబూరావు సంతాపం వ్యక్తం చేశారు. షాకీర్ భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. కుటుంభ సభ్యులకు సానుభూతి తెలిపారు. సంతాపం తెలిపిన వారిలో లిడ్ క్యాప్ ఛైర్మన్ గూడూరి ఎరిక్షన్‌బాబు, దొడ్డా వెంకటసుబ్బారెడ్డి , ఎం చెంచిరెడ్డి , రాచమళ్ళ శీను ఉన్నారు. షేక్ షాకీర్ మృతికి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి నివాళులు అర్పించారు.

ఉత్తమ పోలీసులకు అవార్డులు



అవార్డు అందుకుంటున్న సీఐ సుబ్బారావు

కనిగిరి : ఉత్తమ ఇన్‌స్పెక్టర్‌గా ఎంపికైన కనిగిరి సీఐ ఎం. సుబ్బారావుకు పురస్కారం లభించింది. మంత్రి నారాయణ, జిల్లా ఎస్పీ సత్యఏసుబాబు చేతులు మీదుగా అవార్డు అందుకున్నారు. హనుమంతునిపాడు మండలంలోని మహమ్మదాపురం గ్రామ సమీపంలో ఒక మహిళ హత్య కేసుకు సంబంధించి నిందితుడిని వెంటనే అరెస్ట్ చేయడం, సర్కిల్ పరిధిలో చోరీ సొత్తును రికవరీ చేయడంలో ముందున్న సుబ్బారావుకు అవార్డు లభించింది. ఈ సందర్భంగా ఎస్ఐలు ఉప్పు శ్రీనివాసులు, డి. రామకృష్ణ, చౌడయ్య, హరిబాబులు అభినందనలు తెలియజేశారు.

హనుమంతునిపాడు : హత్యకేసు నిందితులను అరెస్ట్ చేయడంలో కీలక పాత్ర పోషించిన ఎస్ఐ హరిబాబుకు మంత్రి నారాయణ, జిల్లా ఎస్పీ సత్యఏసుబాబు ఉత్తమ పురస్కారాన్ని అందజేశారు.



పురస్కారం అందుకుంటున్న ఎస్ఐ హరిబాబు

పౌరాణిక పద్యపఠన పోటీలకు స్పందన

ఇంకొల్లు : మండల కళాకారుల ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం రోటరీగంగ భవనంలో పౌరాణిక పద్యపఠన పోటీలు నిర్వహించారు. ప్రథమబహుమతి రూ.1516లు ప్రేమ్‌కుమార్(వంకాయలపాడు), ద్వితీయబహుమతి రూ.1116లు ఖాజావలి(దగ్గుబాడు), తృతీయ బహుమతి రూ.816లు సుబ్బారావు(పందిళ్ళపల్లి)లు అందుకున్నారు. కన్సోలేషన్ బహుమతులు ఎస్.లక్ష్మీనారాయణ, రమణారావు, బ్రహ్మయ్యలు అందుకున్నారు.

వాడవాడలా మువ్వన్నెల రెపరెపలు





పర్చూరులో జెండాను ఎగురవేస్తున్న సీనియర్ సివిల్‌జడ్జి ఫజులుల్లా, ఇంకొల్లులో 200 అడుగుల జెండాతో ప్రదర్శన, చినగంజాం మండలం పల్లెపాలెం పాఠశాలలో భారతమాత వేషధారణలో విద్యార్థులు

పర్చూరు: మండలంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, పార్టీ కార్యాలయాలలో పతాకాలను ఎగురవేశారు. పర్చూరులోని కోర్టు భవనాల సముదాయంలో సీనియర్ సివిల్ జడ్జి డాక్టర్ మహ్మద్ ఫజులుల్లా జాతీయ జండాను ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలిపారు. తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దార్ బిట్రా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో బి.ప్రమీలాదేవి, సీడీపీవో కార్యాలయంలో సీడీపీవో పి.విజయగౌరి, వ్యవసాయ కార్యాలయంలో ఏవో కె.శివనాగప్రసాద్, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై కె.రామకృష్ణ, వెలుగు కార్యాలయంలో ఏపీఎం కె.రామకృష్ణ, హౌసింగ్ కార్యాలయంలో ఏఈ షేక్ ఖాదర్‌వలి జాతీయ జండాలను ఆవిష్కరించారు. పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ యద్దనపూడి సరోజిని, మండల విద్యావనరుల కేంద్రంలో ఎంఈవో దామా నాగేశ్వరరావు, చైల్డ్ చిల్డ్రన్ హోమ్‌లో తహసీల్దార్ బి.శ్రీనివాసరావు జండా ఆవిష్కరణ చేశారు. స్టేట్‌బ్యాంక్ ఆవరణలో సిబ్బంది జాతీయ జండాలను ఆవిష్కరించి విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు. శ్రీ శాతవాహన హైస్కూల్‌లో రోటేరియన్ గడ్డిపాటి శ్రీనివాసరావు, శారదా హైస్కూల్‌లో ఎస్సై కె.రామకృష్ణ, ఆమంచి నరసింహం బాలికల పాఠశాలలో కరస్పాండెంట్ క్రిష్టంశెట్టి రమేష్‌బాబు, ప్రగతి పబ్లిక్ స్కూల్‌లో సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ బిరుదు నాగేశ్వరావు, ఎంఆర్ఆర్ ఇంగ్లీషు మీడియం పాఠశాలలో నిర్వహకులు చెందు శ్రీనివాసరావు, ఆక్స్‌ఫర్డ్ హైస్కూల్‌లో అంజిరెడ్డి, జయరామిరెడ్డి ఆధ్వర్యంలో స్వాత్రంత్ర వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. టీడీడీ కార్యాలయంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు అగ్నిగుండాల వెంకటకృష్ణారావు, మండలపార్టీ అధ్యక్షుడు షేక్ జమాలుద్దీన్ ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

విద్యార్థులకు బహుమతుల ప్రదానం

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా శ్రీ శాతవాహన హైస్కూల్‌లో నిర్వహించిన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు రోటేరియన్ గడ్డిపాటి శ్రీనివాసరావు బహుమతులను అందజేశారు.

మార్టూరు మండలంలో...

మండలంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ తాళ్లూరి మరియమ్మ, తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ మధుసూదనరావు, వ్యవసాయ శాఖ కార్యాలయం వద్ద ఏవో కె.వెంకటకృష్ణ, స్టేట్ బ్యాంక్ వద్ద బ్రాంచి మేనేజర్ పొట్లూరి రమేష్, మార్కెట్ యార్డు వద్ద సెక్రటరీ సిహెచ్. రామాంజనేయులు, గ్రామ పంచాయతీ వద్ద సర్పంచ్ కేళావత్తు దేవుని దయానాయక్, కోనంకి యూపీ పాఠశాల వద్ద మండల ఉపాధ్యక్షురాలు కోటపాటి కోమలి జెండాను ఎగురవేశారు. శారదా నికేతన్‌లో రోటరీ క్లబ్ అధ్యక్షుడు లింగా ఆంజనేయులు, కార్యదర్శి షేక్ హుస్సేన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. రాజుగారిపాలెం గ్రామానికి చెందిన వసుధ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎంపీడీవో సింగయ్య పుస్తకాలు పంపిణీ చేశారు. చిన్మయ మిషన్ వద్ద 11 మంది విద్యార్థులకు కమ్మ రజనీ ఆధ్వర్యంలో బ్యాగ్‌లు పంపిణీ చేశారు.

చినగంజాం మండలంలో...

మండలంలో 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. మండల ప్రజాపరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ ఆసోది భాగ్యలక్ష్మి, తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ హరిబాబు, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై సురేష్, మండల విద్యావనరుల కేంద్రం వద్ద ఎంఈవో వెంకటేశ్వరరావు, చినగంజాం జడ్పీ పాఠశాల వద్ద మండల ఉపాధ్యక్షుడు గెల్లి వెంకటలక్ష్మీనారాయణ, సోపిరాల రైల్వేగేటు సెంటర్‌లోని బీజేపీ కార్యాలయం వద్ద బీజేపీ పర్చూరు అసెంబ్లీ కన్వీనర్ శిఖరం కోటయ్య, సహారా ఇండియా కార్యాలయం వద్ద మేనేజర్ పి.అబ్దుల్‌ఖాదర్, చినగంజాం పీహెచ్‌సీ వద్ద వైద్యాధికారి జాతీయ పతాకాలను ఎగురవేశారు. అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద సర్పంచ్‌లు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. చినగంజాం జడ్పీ పాఠశాలలోని విద్యార్థులకు సూరిబోయిన వెంకటరమణారెడ్డి స్వీట్లు పంపిణీ చేశారు. పెదగంజాం గ్రామపంచాయతీ పరిధిలోని పల్లెపాలెం ప్రాథమిక పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు పాఠశాల ఎస్‌ఎంసీ చైర్మన్ దండుప్రోలు తిరుపతిరావు, హెచ్‌ఎం ఎం.మల్లారెడ్డిలు బహుమతులు అందజేశారు. పాఠశాలలో విద్యార్థులు భారతమాత వేషధారణలో అలరించారు. చినగంజాం జడ్పీ పాఠశాలలో 2016-17 విద్యాసంవత్సరంలో పదో తరగతిలో అత్యధిక పాయింట్లు సాధించిన విద్యార్థులకు రిటైర్డ్ తహసీల్దార్ సీతారామాంజనేయులు, నీలం ఛారిటబుల్ ట్రస్టు వారు, వలివేటి కృష్ణమూర్తి జ్ఞాపకార్థం ఆయన కుమారుడు అప్పారావులు నగదు బహుమతులు అందజేసినట్లు హెచ్‌ఎం టి.ప్రసాద్ తెలిపారు.

ఇంకొల్లు మండలంలో...

పట్టణంలో ఆదర్శ విద్యాసంస్థల ఆధ్వర్యంలో 200 అడుగుల జాతీయజెండాతో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఆయా విద్యాసంస్థలలో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.

యద్దనపూడి మండలంలో...

యద్దనపూడి తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ మరియమ్మ, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో జాకీర్‌హుస్సేన్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై నాగేశ్వరరావు, ఎంఈవో కార్యాలయంలో ఎంఈవో సుబ్రహ్మణ్యేశ్వరరావు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు.

చదువుతో పాటు సేవా దృక్పథం కలిగి ఉండాలి

పర్చూరు: విద్యార్థులు చదువుతో పాటు సేవా దృక్పథంతో సమాజాభివృద్ధిలో భాగస్వాములు కావాలని రోటరీ అధ్యక్ష, కార్యదర్శులు పోలిశెట్టి చంద్రశేఖరరావు, పాబోలు వెంకటేశ్వర్లు కోరారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పర్చూరు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో నాలుగు మండలాల స్థాయిలో రోటరీ భవనంలో పాఠశాల స్థాయిలో విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలువురు వక్తలు మాట్లాడుతూ రోటరీ సేవలను కొనియాడారు. అనంతరం పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. మొదటి బహుమతి పర్చూరు శారదా విద్యార్థులు కైవసం చేసుకోగా, ఎంఆర్ఆర్ విద్యార్థులు ద్వితీయ స్థానం, ఇంకొల్లు నివేదిత విద్యార్థులు తృతీయ కైవసం చేసుకున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రోటరీ ప్రతినిధులు మాదిరాజు రామ్మోహన్‌రావు, క్రిష్టంశెట్టి రమేష్‌చంద్ర, పాబోలు ఉదయభాస్కర్, పి.సదానందరెడ్డి, కోటా శ్రీనివాసరావు, గడ్డిపాటి శ్రీనివాసరావు, దండా శ్రీనివాసరావు, రావి సత్యన్నారాయణ, మద్దాల శ్రీనివాసరావు, ఆయా పాఠశాలల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



బహుమతులను అందజేస్తున్న రోటరీ సభ్యులు

ఉత్తమ డిప్యూటీ తహసీల్దారుగా ప్రభాకరరావు

పర్చూరు: ఉత్తమ డీప్యూటీ తహసీల్దార్‌గా జె.ప్రభాకర్‌రావు ఎంపికయ్యారు. ప్రజలకు అందించిన ఉత్తమ సేవలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన అవార్డుల జాబితాలో ప్రభాకర్‌రావు చోటు కైవసం చేసుకున్నారు. ఒంగోలులోని పోలీస్ గ్రౌండ్స్‌లో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మంత్రి నారాయణ, జిల్లా కలెక్టర్ వాడరేవు నవీన్‌చంద్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు. రెవెన్యూ సిబ్బంది ఆయనకు అభినందనలు తెలిపారు.

పాల ఉత్పత్తిని పెంచి ఆర్థికాభివృద్ధి చెందాలి

చినగంజాం : పశుపోషకులు పాల ఉత్పత్తిని పెంచి తద్వారా ఆర్థికాభివృద్ధి చెందాలని కడవకుదురు విద్యా మిల్క్‌లైన్ సొసైటీ అధ్యక్షుడు మర్రి సాంబశివరావు అన్నారు. మండలంలోని కడవకుదురు విద్యా మిల్క్‌లైన్ సొసైటీలోని పాల ఉత్పత్తిదారులకు మంగళవారం బోనస్ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సాంబశివరావు మాట్లాడుతూ 2016-17 సంవత్సరానికి సంబంధించి 116 మంది పాల ఉత్పత్తిదారులకు రూ.1,46,966లు పంపిణీ చేసినట్లు తెలిపారు. పాల ఉత్పత్తిదారుల నుంచి 89 వేల లీటర్ల పాలు సేకరించినట్లు తెలిపారు. లీటరుకు రూపాయిన్నర చొప్పున బోనస్ అందజేసి పాలకేంద్రంలో పనిచేస్తున్న సిబ్బందికి ఒక నెల జీతం బోనస్‌గా ఇచ్చినట్లు తెలిపారు. 14 ఏళ్ల నుంచి పాల ఉత్పత్తిదారులకు బోనస్ పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. పాల ఉత్పత్తిదారులకు బోనస్ ఇచ్చేందుకు ఇంకొల్లు విద్యా మిల్క్‌లైన్ వారు సొసైటీకి రూ.40 వేలు అందించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కడవకుదురు విద్యా మిల్క్‌లైన్ సొసైటీ సభ్యులు వడ్లమూడి వెంకటేశ్వర్లు, గుద్దేటి రాములు, నక్కల శేషయ్య, అనంత గోపాలరావు, నక్కల సుబ్బారావు, సొసైటీ కార్యదర్శి కడియం వెంకటరామయ్య, సిబ్బంది, పాల ఉత్పత్తిదారులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను నిరుపేదలకు అందించాలి

పర్చూరు: టీడీపీ ఆధ్వర్యంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి నిరుపేదలకు అందించే విధంగా కార్యకర్తలు కృషిచేయాలని మండల పార్టీ అధ్యక్షుడు షేక్ జమాలుద్దీన్ అన్నారు. పార్టీ కార్యాలయంలో మంగళవారం మండల పార్టీ సమావేశం జరిగింది. తొలుత జాతీయ జండాను ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షు డు అగ్నిగుండాల వెంకటకృష్ణారావు, ఉపాధ్యక్షుడు తలారి శివయ్య, నాయకులు రావి రమణయ్యచౌదరి, చిట్టినేని రామకృష్ణ, ఎంపీడీసీ షేక్ షంషుద్దీన్, కొండ్రగుంటి శివనాగేశ్వరావు, కొల్లా శివరాం ప్రసాద్, కోటా భాస్కర్, రేగులగడ్డ పున్నయ్య, పఠాన్ సమీర్, నల్లగొర్ల రవి, ఇజ్రాయెల్ నూతలపాటి, దరియా హుస్సేన్, బాజి, షేక్ హుస్సేన్, హస్సేన్ పాల్గొన్నారు.

ద్వారకపాడులో వివాహిత ఆత్మహత్యాయత్నం

మార్టూరు: మండలంలోని ద్వారకపాడు గ్రామంలో వివాహిత యువతి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. ఇంటిలో గాజులు పగులగొట్టి సీసా పెంకుల ముక్కలు మింగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా ఆమెను చికిత్స నిమిత్తం 108లో గుంటూరు తరలించారు.

హెడ్ కానిస్టేబుల్‌కు ప్రశంసాపత్రం

మార్టూరు: మార్టూరు పోలీసుస్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న కె.విజయ్‌కుమార్ మంగళవారం ఒంగోలులో ఎస్పీ చేతుల మీదగా ఉత్తమ ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. మార్టూరు ఎస్సై నాగమల్లేశ్వరరావు, హోంగార్డు నాగూర్‌లు ఎంపికైనప్పటికీ రాజమండ్రికి విధుల నిమిత్తం వెళ్లగా అందుకోలేకపోయారు.

దాతల చేయూత స్ఫూర్తిదాయకం

చినగంజాం : ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థుల విద్యాభివృద్ధికి దాతలు అందిస్తున్న సాయం స్ఫూర్తిదాయకమని కొత్తపాలెం గ్రామసర్పంచ్ కొణసం వెంకటేశ్వరరెడ్డి అన్నారు. కొత్తపాలెం గ్రామ పంచాయతీ పరిధిలోని మూలగానివారిపాలెం ప్రాథమిక పాఠశాలలో మంగళవారం నోటుపుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. దాతలు అందిస్తున్న సహకారాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ కోరారు. అనంతరం పాఠశాలలోని 1 నుంచి 5వ తరగతి వరకు చదువుతున్న 65 మందికి గ్రామానికి చెందిన సూరిబోయిన జంగంరెడ్డి జ్ఞాపకార్థం ఆయన కుటుంబసభ్యులు అందజేసిన నోటుపుస్తకాలు, పెన్నులను సర్పంచ్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రసాద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మూతపడిన ఆంధ్రా బ్యాంకు ఏటీఎం

నాగులుప్పలపాడు: వరుసగా నాలుగు రోజుల పాటు సెలవులతో బ్యాంకులు మూతపడ్డాయి. దీంతో నగదు అందక ప్రజల ఇక్కట్లు పడ్డారు. ఉప్పుగుండూరులో ఆంధ్రాబ్యాంకు ఏటీఎం మూతపడింది. బ్యాంకు సెలవుల్లో నగదు ఇబ్బందులు లేకుండా ఏటీఎంల ద్వారా అందించాల్సిన బ్యాంకు సిబ్బంది ఆవైపుగా దృష్టి సారించలేదు. ఏటీఎం పాడైందని, బ్యాంకు ఉన్నతాధికారులు చర్యలు తీసుకొని మరమ్మతులు చేయించాలని ఖాతాదారులు కోరుతున్నారు.



మృతుడు గోపాల్‌రామ్ జాట్

గ్రానైట్ కార్మికుడి మృతి

చీమకుర్తి: మండల పరిధి బూదవాడ సమీపంలోని షాహినీ గ్రానైట్ ఫ్యాక్టరీలో పనిచేస్తున్న కార్మికుడు మంగళవారం మృతి చెందాడు. పాలిషింగ్ ఫ్యాక్టరీలో ఏడాదికి పైగా కార్మికుడిగా పనిచేస్తున్న రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన గోపాల్‌రామ్ జాట్ (25) ప్రమాదవశాత్తు గ్రానైట్ ముడిరాయిపై నుంచి పడి మృతి చెందినట్లు ఎస్సై జి.వి.చౌదరి తెలిపారు. సంఘటనాస్థలాన్ని పరిశీలించి కేసునమోదు చేసి విచారణ చేస్తున్నట్లు తెలిపారు.

ఉత్తమ ఏపీవోగా బులెన్‌రావు

నాగులుప్పలపాడు: ఉపాధి హామీ పథకం నాగులుప్పలపాడు మండల ఏపీఓ ఎ.బులెన్‌రావు ఉత్తమ ఏపీవోగా అవార్డు అందుకున్నారు. మంగళవారం ఒంగోలులో జరిగిన స్వాత్రంత్య వేడుకల్లో డ్వామా జిల్లా ప్రాజెక్టుడైరెక్టర్ పోలప్ప చేతుల మీదుగా అవార్డు తీసుకున్నారు. వీరితో పాటు చదలవాడగ్రామం ఫీల్డ్‌అసిస్టెంట్‌గా పనిచేస్తున్న జజ్జర సంజీవరావును ఉత్తమ ఫీల్డు అసిస్టెంటుగా ఎంపిక చేసి ప్రశంసాపత్రం ఆందజేశారు.

జ్వరాలకు కారణమైన బావి పూడ్చివేత

చీమకుర్తి : పాటిమీద పాలెం గ్రామంలో విషజ్వరాలు వ్యాప్తి చెందడానికి కారణమైన పాడుబడిన బావిని మంగళవారం పూడ్చివేశారు. ఎంపీడీవో ప్రసాదు, ఇతర అధికారులు దగ్గరుండి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

నిస్వార్థ రాజకీయనాయకుడు రామస్వామి

మద్దిపాడు : నిస్వార్థ రాజకీయ నాయకుడు నల్లూరి రామస్వామి అని సీపీఐ పట్టణ కార్యదర్శి ఉప్పుటూరి ప్రకాశం అన్నారు. మంగళవారం పెదకొత్తపల్లి పాఠశాలలో నల్లూరి రామస్వామి వర్థంతి సందర్భంగా విద్యార్థులకు నగదు పురస్కారం అందజేశారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు నల్లూరి చంద్రశేఖర్, పావులూరి అంజయ్య, ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.

ఆత్మీయకలయిక

మద్దిపాడు: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1961-62 బ్యాచ్ పూర్వ విద్యార్థులు మంగళవారం ఆత్మీయంగా కలుసుకున్నారు. పాతగుర్తులు నెమరువేసుకున్నారు. పాఠశాల అబివృద్ధి పనులకు తోడ్పాటు అందిస్తామని వారు తెలిపారు. కార్యక్రమంలో పచ్చిపులుసు రంగనాయకులు , డాక్టర్ అంజయ్య, జైపాల్‌రెడ్డి, మోదుకూరి వెంకటేశ్వర్లు, గంగిశెట్టి నరసింహారావు, వావిలాల వరలక్ష్మి, అంజమ్మ,పి.పుల్లయ్య తదితరులుపాల్గొన్నారు.

ముువ్వన్నెల జెండా రెపరెపలు

వాడవాడలా 71వ స్వాతంత్ర్య వేడుకలు

చీమకుర్తి : స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం వాడవాడలా ముువ్వన్నెల జెండాలు రెపరెపలాడాయి. నగర పంచాయతీ కార్యాలయ ఆవరణలో చైర్మన్ కౌత్రపురాఘవరావు ,వైస్‌చైర్మన్ కందిమళ్ళ గంగాధరరావు, కమిషనర్ ఆముదాల పల్లి ఆదినారాయణ ,కౌన్సిలర్లు, మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఎంపీపీ మేదరమెట్ల ఈశ్వరమ్మ జెండాలను ఎగురవేసి శుభాకాంక్షలు తెలిపారు. ఇంకా ఎంపీడీవో ప్రసాదు, ఎంఈఓ కిషోర్‌బాబు, పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్సై జి.వి. చౌదరి, తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో తహసీల్దార్ ఆశోక్‌వర్ధన్, రోటరీ క్లబ్ ఆఫ్ చీమకుర్తి ఆధ్వర్యంలో జాతీయ జెండాలను ఎగురవేశారు. బీవీఎస్.ఆర్ ఇంజనీరింగ్ కళాశాల, ఎంఎస్ఆర్ , ప్రభుత్వ జూనియర్ కళాశాలలు , ప్రభుత్వ పాఠశాలల్లో జెండా ఎగువేశారు. ఙ

సంతనూతలపాడులో..

సంతనూతలపాడు: మండలంలోని పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలలో మంగళవారం స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల అభివృద్ధి కార్యాలయంలో ఎంపీపీ మాదాల అనిత జాతీయ జెండాను ఎగురవేసి గౌరవందం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్‌పీటీసీ సభ్యుడు భ్యులు తన్నీరు శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ ఖాజా శ్రీనివాసరెడ్డి, టీడీపీ అధ్యక్షుడు చెరుకూరి శ్రీనివాసరావు , కార్యదర్శి టి. నరసింహారావు తదితరులు పాల్గొన్నారు. పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ ఆర్. అంకారావు, మైనంపాడు ప్రభుత్వ ఉన్నత



ఎన్‌జీపాడు మండల కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న ఎంపీపీ ముప్పవరపు వీరయ్య చౌదరి

పాఠశాలలో సర్పంచ్ ఆళ్ళ హైమావతి, పేర్నమిట్ట ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు ప్రయోదిని, పేర్నమిట్ట సుబ్బయ్య స్కూలులో కరస్పాండెంట్ బొడ్డు కోటిలింగం, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఆర్.ప్రభాకరరావు జాతీయ జెండాలను ఎగురువేసిగౌరవవందనం చేశారు.

నాగులుప్పలపాడులో..

నాగులుప్పలపాడు: మండలంలో 71వ స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా జరిగాయి. మండలపరిషత్ కార్యాలయం, అమ్మనబ్రోలు రెసిడెన్షియల్ స్కూల్లో ఎంపీపీ ముప్పవరపు వీరయ్య చౌదరి జాతీయ జెండాను ఎగురవేసి శుభాకాంక్షలు తెలిపారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ జి. సుజాత ,నాగులుప్పలపాడు, ఆమ్మనబ్రోలు , కనపర్తి, వినోదరాయునిపాలెం జిల్లాపరిషత్ హైస్కూళ్లలో జడ్పీటీసీ సభ్యురాలు షేక్ ఇమాంబీ జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం వినోదరాయునిపాలెంలో ప్రతిభ సాధించిన విద్యార్థులకు టీడీపీ మండల అధ్యక్షుడు షేక్ ఖాజావలి బహుమతులు అందజేశారు. నాగులుప్పలపాడు పోలీసు స్టేషన్‌లో ఎస్సై అజమ్‌బాబు, పంచాయతీలో సర్పంచ్ మారెళ్ళ రాజ్యలక్ష్మి ,శాంత, ఉప్పుగుండూరులో పంచాయతీలో సర్పంచ్ ఎం.పెద్దబ్బాయి జెండాలను ఎగురవేశారు. ఇంకా చీర్వానుప్పలపాడు, అగ్రహారం, చదలవాడ, మద్దిరాలపాడు, బి.నిడమానూరు, తిమ్మసముద్రం తదితరగ్రామ పంచాయతీలు, పాఠశాలల్లో జెండాలు ఎగురవేశారు



ఎస్ఎన్‌పాడు ఎంపీడీవో కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేస్తున్న ఎంపీపీ మాదాల అనిత

మద్దిపాడు రూరల్లో..

మద్దిపాడురూరల్: మండలంలో మంగళవారం స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా జరిగాయి. గుండ్లాపల్లి, రాచవారిపాలెం, తెల్లబాడు, పెదకొత్తపల్లి, ఇనమనమెళ్లూరు, లింగంగుంట ఉన్నత పాఠశాలల్లో, శ్రీప్రతిభ, శ్రీనాగార్జున, సరస్వతి హైస్కూళ్లలో జెండాలను ఎగురవేసి విద్యార్థులకు స్వాతంత్ర్య దినోత్సప ప్రాముఖ్యతను వివరించారు. కొలచనకోట, వెల్లంపల్లి గ్రామాల ప్రాథమిక పాఠశాలల్లో ఎంపీటీసీ మండవ జయలక్ష్మి, సర్పంచి శివపార్వతిలు జాతీయ జెండాలను ఎగురవేశారు. మండల టీడీపీ అధ్యక్షుడు మండవ జయంత్‌బాబు, నాయకులు దేవాభక్తిన ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

పెదకొత్తపల్లిలో

మండలంలోని పెదకొత్తపల్లిలో అన్ని ప్రాథమిక పాఠశాలల్లో మండల తెలుగుయువత అధ్యక్షుడు పోతినేని శ్రీనివాసరావు స్వాతంత్ర్య దినోత్సవం, తన పుట్టిన రోజు సందర్భంగా విద్యార్థులకు అవసరమయిన పుస్తకాలు, ఇతర సామగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక ఎస్ఐ రాజేష్ మాట్లాడుతూ యువత సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని ప్రశంసించారు.



నగర పంచాయతీ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న చైర్మన్ కౌత్రపు రాఘవరావు

మద్దిపాడులో...

మద్దిపాడు: తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కె.ఎల్. నరసింహారావు , ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ నారా విజయలక్ష్మి , ఎంపీడీవో కృష ,పోలీస్ స్టేషన్‌లో ఎస్సై రాజేష్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ చంద్రశేఖర్‌బాబు, పశువైద్యశాలలో డాక్టర్ మల్లేశ్వరి, అంగన్‌వాడీ కేంద్రంలో సీడీపీవో భారతి జాతీయ జెండాలను ఆవిష్కరించారు. కడియాల యానదయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ సాంబశివరావు, ఉన్నత పాఠశాలలో ప్రదానోపాధ్యాయుడు గంగాధరరావు జెండాలను ఆవిష్కరించారు.



పెద్దకొత్తపల్లిలో విద్యార్థులకు పుస్తకాలు అందజేస్తున్న తెలుగుయువత అధ్యక్షుడు పోతినేని శ్రీనివాసరావు

మహనీయుల త్యాగాన్ని మరువ కూడదు

గాంధీ, సరస్వతీ దేవి విగ్రహాల ఆవిష్కరణ

చీమకుర్తి : స్వాత్రంత్య కోసం పోరాడిన మహనీయుల త్యాగాన్ని నేటి తరం మరువ కూడదని కృష్ణసాయి గ్రూప్ ఆఫ్ కంపెనీస్ అధినేత శిద్దా వెంకటేశ్వరరావు అన్నారు. గాడిపర్తివారిపాలెం, రంగసాయిపురంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణల్లో జాతిపిత మహాత్మ గాంధీ, సరస్వతీ దేవి విగ్రహాలను మంగళవారం ఆయన ఆవిష్కరించారు. పాఠశాల ఆవరణలో బాత్‌రూమ్‌ల పరిశుభ్రతకు , చేతుల శుభ్రం చేసుకోవడం కోసం కల్పించిన రన్నింగ్ వాటర్ సదుపాయాన్ని ఆయన ప్రారంభించారు. ప్రముఖ కాంట్రాక్టర్ మేదరమెట్ల శ్రీనివాసులు, ఆద్దెపల్లి మోహనరావు, నారిపెద్ది వెంకట్రావు, జ్యోతి చిన అంజనేయులు పాల్గొన్నారు.



గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న కృష్ణసాయి గ్రూప్ ఆఫ్‌కంపెనీస్ అధినేత వెంకటేశ్వరరావు

వేణుగోపాలస్వామి ఆలయంలో కృష్ణాష్టమి వేడుకలు

ఉప్పుగుండూరు (నాగులుప్పలపాడు): శ్రీరుక్మిణీ సత్యభామ సమేత వేణుగోపాలస్వామి ఆళ్వారురాజుల స్వామి ఆలయంలో వైఖానస ఆగమ శాస్త్ర ప్రకారం మంగళవారం కృష్ణాష్టమివేడుకలు ఘనంగా నిర్వహించారు. అర్చకులు దివిశ్రీధర్‌బాబు స్వామివార్లకు విశేషపూజలు చేశారు. సాయంత్రం గ్రామ వీధుల్లో స్వామివారిని ఊరేగించారు. మనగుడి కార్యక్రమం క్రింద ఉప్పుగుండూరు, నాగులుప్పలపాడు, కనపర్తి, ఆలయాల్లో కృష్ణాఅష్టమి పురస్కరించుకొని నగర సంకీర్త, ఆలయ శుద్ధి, గోపూజ, ఉట్టికొట్టే కార్యక్రమాలు నిర్వహించారు. సమరత సేవా ఫౌండేషన్ మండల కన్వీనర్ పెంట్యాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కార్యక్రమాలు జరిగాయి.

విద్యార్థులకు బెల్టుల పంపిణీ

ఈదుమూడి (నాగులుప్పలపాడు) : ఈదుమూడి జిల్లాపరిషత్ హైస్కూలులో మంగళవారం స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా 200 మంది విద్యార్థులకు బెల్టులు, టైలు, ఐడీకార్డులను బాచిన ఆశోక్‌బాబు ,హరిబాబు సొంత నిధులతో విద్యార్థులకు అందజేశారు. మండల పరిషత్ ఉపాధ్యక్షుడు కొండ్రగుంట రంగారావు, సర్పంచ్ కూనం సత్యవాణి వెంకటరావు,ప్రధానోపాధ్యాయుడు , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు నిత్యావసరాల పంపిణీ

చీమకుర్తి: పట్టణంలోని ఎస్.కె.ఆర్ మానసిక వికాస కేంద్రం దివ్యాంగ విద్యార్థులకు నిత్యావసర సరుకుల పంపిణీని మంగళవారం చేపట్టారు. ఏపీ ఎండీసీ పీవో రమణ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి పాల్గొని సరుకులు అందజేశారు. ఉమాదేవి, అంజిరెడ్డి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
12
ఒంగోలు
ప్రకాశం ● బుధవారం 16 ఆగస్టు 2017


జాతీయజెండాకు సెల్యూట్ చేస్తున్న ఏడీ వెంకటేశ్వరరావు ఏపీఆర్వోలు మల్లేష్, రాజు

ఘనంగా స్వాతంత్ర్య దిన వేడుకలు

ఒంగోలు కలెక్టరేట్ : నగరంలో స్వాతంత్ర్య దిన వేడుకలు ఘనంగా జరిగాయి. వివిధ ప్రభుత్వ కార్యాలయాలతో పాటు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, వివిధ సంస్థల కార్యాలయాల వద్ద జాతీయ జెండాలను ఆవిష్కరించారు.

◆ అంజయ్య రోడ్డులోని రవీంద్రభారతి స్కూలులో జాతీయ జండాను ఎస్‌బీఐ మెనేజర్ ఐజే నెహ్రూ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎ. సూరిబాబు, ప్రిన్సిపాల్ టి. పద్మావతి, డీన్ రెడ్డి ప్రవీణ్ పాల్గొన్నారు.

◆ శివాని పబ్లిక్ స్కూలులో అధినేత ఎన్. నాగేశ్వరరావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

◆ ఒంగోలు పబ్లిక్ స్కూలులో ముఖ్యఅతిథులు సి.ఎస్.ఆర్. శర్మ, వి. చిరంజీవి, శాస్త్రిలు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్కూలు డైరెక్టర్ నల్లూరి క్రాంతికుమార్, పి. కదిరేషన్, జి. కవితాలత, ఎం. శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ పి. జమీమాలు పాల్గొన్నారు.

◆ హ్యూమన్‌రైట్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఉలూమ్‌హసనాతుల్ అబ్‌రాబ్ మదర్సాలో జాతీయ జెండాను సౌత్ ఇండియా రీజియన్ ఛైర్మన్ షేక్ ఖలీఫాతుల్లా బాషా ఆవిష్కరించారు. మదర్సా కరస్పాండెంట్ మౌలానా సయ్యద్ రఫీ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంఈవో చెంచుపున్నయ్య, పఠాన్ సాజిద్‌ఖాన్, జిల్లా ఖాజి పఠాన్ అబ్దురహిమ్‌ఖాన్ పాల్గొన్నారు.

◆ రామనగర్‌లోని భాష్యం లిటిల్ చాంప్స్‌లో జాతీయ జెండాను ప్రిన్సిపాల్ సుశీల ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

◆ ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఒంగోలు క్యాంపస్‌లో స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ ఎన్.నిర్మలామణి జాతీయ జెండాను ఆవిష్కరించారు.

◆ కేంద్రీయ విద్యాలయంలో జాతీయ జెండాను యూనియన్ బ్యాంకు చీఫ్ మేనేజర్ వి. వేణుగోపాల్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బి శేఖర్, ఉపాధ్యాయులు ఎం.ఎం.చెట్టి, పి. లూథర్, బి. దిబ్బయ్య పాల్గొన్నారు.

◆ దళిత సేన కార్యాలయంలో జాతీయ జెండాను జిల్లా అధ్యక్షుడు పి. మధుసూదనరావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నారాయణ, బి. కోటేశ్వరరావు, ఆర్. వెంకటేశ్వర్లు, మల్లికార్జునరావు, కోటయ్యస్వామి, జి. వీరభద్రాచారి, కె.వి. సుబ్బారావు, పి.వై. రత్నం పాల్గొన్నారు.

◆ హైదరీక్లబ్‌లో జాతీయ జెండాను క్లబ్ సీనియర్ సభ్యులు పి. శాంతారామిరెడ్డి ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి కే వెంకటరెడ్డి, టీవీ సుబ్రహ్మణ్యేశ్వర్ పాల్గొన్నారు.

◆ స్థానిక సీవీఎన్ రీడింగ్ రూం ఆవరణలో క్లబ్ స్పెషల్, ఎన్నికల అధికారి ఈదుపల్లి గురునాథం, సీనియర్ న్యాయవాది మల్లికార్జున శాస్త్రిలు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఘంటసాల, కొప్పరపు రామారావు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో డి. క్రిష్టఫర్, పి. రాఘవరావు, యు. శేషబాబు, టి. రామస్వామి, ఆర్. తిరుపతిరావు, సత్యనారాయణ, జి.సురేష్, చల్లా శ్రీనివాస్, పి. సుబ్బారావు పాల్గొన్నారు.

◆ శ్రీ శారద సువర్ణ, రజిత రత్నపనివారల సంఘం ఆధ్వర్యంలో జాతీయ జెండాను సంఘం సీనియర్ సభ్యులు కే శ్రీనివాసులు ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో పి. కోటయ్య, మహ్మద్ అబ్దుల్ కలీమ్, పి. అజయ్, పిఎస్‌బాబు, ఎ. సుబ్బారావు పాల్గొన్నారు.

◆ స్థానిక ఆర్యవైశ్య భవన్‌లో జిల్లా అధ్యక్షుడు జి. భాస్కర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిధులుగా శిద్దా వెంకటేశ్వరరావు, చలువాది బదరీనారాయణలు పాల్గొని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళుల అర్పించారు. ఈ కార్యక్రమంలో రవా సుబ్బారావు, అమరా సుబ్బారావు, బి. గౌరీశంకర్, పబ్బిశెట్టి శ్రీనివాసరావు, పేర్ల సుబ్బన్న, కే రంగా, మిరియాల కృష్ణ, నాగమయ్య పాల్గొన్నారు.

◆ స్థానిక దేవుడు చెరువు పార్కులో కమిటీ అధ్యక్షుడు ఎం. అంజిరెడ్డి, మోహన్ రావు, బాలాజి, సుధాకర్ రెడ్డి, గురునాధరావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పార్థసారధి అయ్యం జాతీయజెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జి. బాబురావు, చిమటా రాము, రాణి, నిర్మల జ్యోతి, నగేష్, నెల్సన్, శివ, పూర్ణ, హిమ, పవన్ పాల్గొన్నారు.

◆ ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఆధ్వర్యంలో స్థానిక దత్తాత్రేయ కాలనీలో రైట్స్ జిల్లా అధ్యక్షుడు రావులపల్లి నాగేంద్రయాదవ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కే జక్రయ్య, పీ సుబ్బమ్మ, కే శ్రీనివాసరావు పాల్గొన్నారు.

◆ లయన్స్ క్లబ్ ఆఫ్ ఒంగోలు ఉమెన్స్ సిటిజన్స్ ఆధ్వర్యంలో స్థానిక మంగమూరు రోడ్డులోని బచ్‌పన్ స్కూలులో సిటిజన్స్ అధ్యక్షురాలు మెడికొండ రచన ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు ఈదా సుధాకర్‌రెడ్డి, శిరీషారాణి, హేమవతి, రాజ్యలక్ష్మి, ఖాసీం పాల్గొన్నారు.


గౌతమ్ మోడల్ స్కూలులో విజేతలకు బహుమతులు అందజేస్తున్న కొండయ్య, పద్మజ

◆ పేస్ ది గ్లోబల్ స్కూలులో ప్రముఖ విద్యావేత్త పి.హెచ్.జి. కృష్ణరాజు జాతీయ జెండాను ఎగుర వేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ దిగ్విజయ్ పాల్గొన్నారు.

◆ రామనగర్‌లోని రత్నం హైస్కూలులో కరస్పాండెంట్ వి. వెంకటేశ్వర్లు గుప్తా జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

◆ అన్నవరప్పాడులోని శ్రీ సూర్య విద్యానికేతన్‌లో కరస్పాండెంట్ రామాల వెంకట రామిరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఐ. రంగనాయకమ్మ, అకడమిక్ డైరెక్టర్ బి.ఎస్.ఆర్. శాస్త్రి పాల్గొన్నారు.

◆ స్థానిక అంజయ్య రోడ్డులోని ఆంధ్రకేసరి విద్యా కేంద్రం జూనియర్ కళాశాలలో జరిగిన వేడుకల్లో పాలక వర్గ అధ్యక్షుడు బాలు సుబ్బారావు జాతీయజెండాను ఎగురవేశారు. కళాశాల ప్రిన్సిపాల్ ఏవీ రమణయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కే. నరసింగరావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

గౌతమ్ మోడల్ స్కూలులో...

ఒంగోలు నగరం : స్థానిక గౌతమ్ మోడల్ స్కూల్లో నిర్వహించిన స్వాతంత్ర దిన వేడుకల్లో డాక్టర్ గుండవరపు రాఘవ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం వివిధ పోటీల్లోని విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో స్కూలు కరస్పాండెంట్ కొండయ్య, ప్రిన్సిపాల్ పద్మజ పాల్గొన్నారు. స్వాతంత్ర్య దిన వేడుకలను ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలోనూ ఘనంగా నిర్వహించారు.

పల్లెపాలెంలో...

కొత్తపట్నం మండలంలో స్వాతంత్ర్య దిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కొత్తపట్నం పల్లెపాలెం పాఠశాలలో జెండాను శ్రీరాం ఆసుపత్రి వైద్యురాలు చాపల శాంతకుమారి ఆవిష్కరించారు. పరీక్షల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు డాక్టర్ చాపల వంశీకృష్ణ దంపతులు, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు జయశేఖర్ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచి ప్రభుప్రకాష్ పాల్గొన్నారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఎంపీపీ లంకపోతు లక్ష్మి, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సుబ్బారావు, పోలీసుస్టేషన్‌లో ఎస్ఐ ఆంజనేయులు జెండాలను ఆవిష్కరించారు.


మాట్లాడుతున్న జడ్పీ ఛైర్మన్ ఈదర

బ్రిలియంట్‌లో...

ఒంగోలు విద్య : స్థానిక అంజయ్య రోడ్డులోని బ్రిలియంట్ కంప్యూటర్ ఎడ్యుకేషన్ సంస్థల్లో స్వాతంత్ర్య దిన వేడుకలు నిర్వహించారు. కోర్సు కోఆర్డినేటర్ కోటేశ్వర రావు, మేనేజర్ అంజాద్‌ఖాన్‌లు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. షేక్ న్యామతుల్లాబాషా మాట్లాడుతూ 50మందికి ఉచిత శిక్షణ ఇస్తున్నామన్నారు. కంప్యూటర్ శిక్షణ పొందాలనుకునే వారు ఈనెల 18వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు, పాల్గొన్నారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు.

బాపూజీ కాంప్లెక్స్ కమిటీ ఆధ్వర్యంలో

నగరంలోని బాపూజీ కాంప్లెక్స్ కమిటీ ఆధ్వర్యంలో మహ్మాత్మగాంధీ విగ్రహం వద్ద జాతీయ పతాకాన్ని కాంప్లెక్స్ కమిటీ అధ్యక్షుడు తాతా వెంకట చెంచయ్యగుప్తా ఎగురవేశారు. కార్యదర్శి ఇస్కాల వేణుగోపాల్, కమిటీ ఇతర సభ్యులు పాల్గొన్నారు. అలాగే నగరంలోని కోటీస్ షాపింగ్ మాల్‌వద్ద మోడరన్ ఐహస్పిటల్ వైద్యుడు డాక్టర్ ఎం.రమణారెడ్డి జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా బొమ్మరిల్లు, బ్లైండ్ స్కూలు విద్యార్థులు 70అడుగుల జాతీయ జెండాను ప్రదర్శించారు.

రూరల్ మండలంలో...

ఒంగోలు రూరల్ : ఒంగోలు మండల తహసీల్దార్ కార్యాలయం, మండల అభివృద్ధి కార్యాలయాల దగ్గర స్వాతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ కె.వి.శశికుమార్, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ రాధ జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎం.వెంకటేశ్వరరావు, ఈఓఆర్‌డీ ఎ.బాలచెన్నయ్య, డిప్యూటీ తహసీల్దార్ శివకుమార్, ఆర్ఐ అశోక్, ఎ.ఆర్ఐ వేణు, పీఆర్ ఏఈ శివప్రసాదు, వీఆర్వోలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. ఒంగోలు గ్రామ పంచాయతీ వద్ద, ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల వద్ద ఈ వేడుకలను సర్పంచ్‌లు, ప్రధానోపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. దేవంపాడులో సర్పంచ్ చుంచు దశరథరామయ్య, ఉలిచిలో సర్పంచ్ యర్రంనేని అంజమ్మ, జడ్పీ ఉన్నత పాఠశాలలో జడ్పీటీసీ సభ్యురాలు వై.అన్నపూర్ణమ్మ, కరవదిలో సర్పంచ్ జి.దుర్గాదేవి, మండవారిపాలెంలో కె. ఉదయభాస్కర్, వలేటివారిపాలెంలో సర్పంచ్ నల్లమోతు శేషగిరిరావులు ఆవిష్కరించారు. జడ్పీ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం కాశీవిశ్వేశ్వరశర్మ, కరవదిలో జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని సుధారాణి పాల్గొన్నారు. ఒంగోలు నగర విలీన గ్రామపంచాయతీల్లోనూ వేడుకలు జరిగాయి.

విజేత స్కూలులో...

ఒంగోలు లీగల్ : స్థానిక రైలుపేటలోని విజేత స్కూలులో జాతీయ జెండాను స్కూలు కరస్పాండెంట్ వీవీ రమణ ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రసన్నకుమార్, ఉపాధ్యాయులు కోటేశ్వరరావు, రాంబాబు, మరియదాసు, మురళీ, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

సినిమా గైడ్

థియేటర్ --- సినిమా

సత్యం --- ఫిదా

రత్నమహల్---లై

గోపి ---జయజానకి నాయక

సాయిసరోజ్ -- లై

తులసీరాం --- జయ జానకి నాయక

జయరాం ---దువ్వాడ జగన్నాథం

గోరంట్ల సినిమాస్ స్క్రీన్స్‌లలో----

నక్షత్రం, గౌతమ్‌నంద, లై, జయజానకి నాయక, టాయ్‌లెట్, నేనే రాజు నేనేమంత్రి,


సీవీఎన్ క్లబ్ వద్ద గాంధీ విగ్రహానికి పూలమాల వేస్తున్న క్లబ్ సభ్యులు


విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న వైద్యులు వంశీకృష్ణ, శాంతకుమారి


ఎంపీడీవో కార్యాలయంలో జండా ఎగురవేస్తున్న ఎంపీపీ, ఎంపీడీవో తదితరులు